తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
28-1-2018 ఆదివారం సంపుటి :23 సంచిక : 357 పేజీలు :16 వెల : 6.00

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


శనివారం కాబూల్‌లో క్షతగాత్రులను తరలిస్తున్న దృశ్యం

కాబూల్‌లో ఘోరం

అంబులెన్స్ బాంబు దాడిలో 95 మందికి పైగా దుర్మరణం

మరో 130 మందికి పైగా తీవ్రగాయాలు

2లో

ఇంజినీరింగ్‌కు గడ్డుకాలం!

తెలుగు రాష్ట్రాల్లో భారీగా భర్తీ కాని సీట్లు!

తెలంగాణ, ఎపి సహా ఆరు రాష్ట్రాల్లో 30% భర్తీ!

అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కోతతో..

ఇంజినీరింగ్‌పై విద్యార్థులకు తగ్గుతోన్న ఆసక్తి!

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత రెండు సంవత్సరాలుగా ఇంజినీరింగ్ కాలేజీల్లో కేటాయించిన సీట్లలో కేవలం 30 శాతమే అడ్మిషన్లు జరిగినట్లు.. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ గణాంకాలు ఈ వాస్తవాలను వెల్లడించాయి. తెలంగాణలోని 266 ఇంజినీరింగ్ కాలేజీల్లో 112 ఇంజినీరింగ్ కాలేజీ తక్కువగా సీట్లు భర్తీ అయ్యాయి. 2016-17 విద్యా సంవత్సరానికి ఈ కాలేజీల్లో మొత్తం 41,628 సీట్లలో..2874 సీట్లు భర్తీ అయ్యాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని 325 ఇంజినీరింగ్ కాలేజీల్లో కేటాయించిన మొత్తం 47,640 సీట్లలో 5,687 భర్తీ మాత్రమే అయినట్లు ఆశాఖ స్పష్టం చేసింది. ఈనేపథ్యంలో ఇక ముందు ఈరెండు రాష్ట్రాల్లో కొత్త ఇంజినీరింగ్ కాలేజీలకు ఇకముందు అనుమతి ఇవ్వకూడదని.. సీట్లు భర్తీకాని కాలేజీల్లో సీట్లను తగ్గించాలని 'ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్' (ఏఐసిటిఇ) తెలంగాణ, ఏపి ప్రభుత్వాలను ఆదేశించింది. అయితే డీమ్డ్ వర్సిటీల్లోని ఇంజినీరింగ్ సీట్లకు లక్షల కొద్ది ఫీజులు, డొనేషన్లు చెల్లించి మరీ విద్యార్థులు చేరుతున్నారని కౌన్సిల్ గుర్తు చేసింది. ఇందుకు కారణం ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో విద్యా ప్రమాణాలు.. స్టాఫ్, మౌలిక సదుపాయాలు సరిగ్గా లేకపోవడమేనని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ≫2

కల్వకుర్తి ప్రాజెక్టు పెండింగ్ పనులు వర్షాకాలంలోగా పూర్తి

నీటిపారుదల మంత్రి హరీష్‌రావు

6లో







జిఎస్‌టి పన్నురేట్లు మరింత తగ్గింపు!

ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ



న్యూఢిల్లీ, జనవరి 27: వస్తుసేవలచట్టం అమలయిన స్వల్పవ్యవధిలో నేక్రమబద్దీకరణ జరిగిందని, భవిష్యత్తులో కూడా పన్నురేట్లను మరింత హేతుబద్ధం చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ సంకేతాలిచ్చారు. దేశంలోని పరోక్ష పన్నులరంగంలో జిఎస్‌టి అమలు భారీ సంస్కరణలను తెచ్చిందని అన్నారు. భారత్‌లో స్వల్పవ్యవధిలోనే జిఎస్‌టి స్థిరీకరణ జరిగిందన్నారు. ఇతర దేశాల్లో ఇప్పటికీ పటిష్టం కాలేదని చెప్పారు. రానున్నరోజుల్లో జిఎస్‌టిబేస్‌ను మరింతపెంచుతామని, నిర్మాణక్రమాన్ని మరింత హేతుబద్ధం చేస్తామని అన్నారు. అంతర్జాతీయ కస్టమ్స్‌డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి మాట్లాడుతూ జిఎస్‌టిలో ప్రస్తుతం 5,12,18,28 వంటి నాలుగు శ్లాబ్‌లు న్నాయని, ≫2

వానాకాలం సాగుకు సిద్ధం కావాలి

విస్తీర్ణంపై వాస్తవ వివరాలు సేకరించండి: మంత్రి పోచారం

6లో

భార్య మందలించిందని భవనంపై నుంచి దూకి ఆత్మహత్య

2లో





కాబూల్‌లో ఘోరం

అంబులెన్స్ బాంబు దాడిలో 95 మందికి పైగా దుర్మరణం

మరో 130 మందికి పైగా తీవ్రగాయాలు

కాబూల్, జనవరి 27: ఆఫ్గనిస్తాన్ రాజధాని కాబూల్‌లో జరిగిన అంబులెన్స్ బాందుదాడిలో కనీసం 95 మందికి పైగా చనిపోగా మరో130 మందికి పైగా తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ పేలుళ్లకు తామే బాధ్యులమని తాలిబన్‌ప్రకటించింది. కాబూల్‌లోని ఇంటర్‌కాంటినెంటల్ హోటల్‌పై దాడిజరిన వారం రోజులకే మళ్లీ కాబూల్‌లో అంబులెన్స్ పేలుడు భయభ్రాంతులకు గురిచేసింది. హోటల్‌పై జరిగిన దాడిలో 20 మంది ప్రజలు చనిపోయారు. తాజాగాడిలో దుండగులు అంబులెన్స్ వాహనాన్ని వినియోగించారు. హైసెక్యూరిటీ చెక్‌పాయింట్‌ను సైతం అధిగమించారు. పోలీ సులకు ఒక పేషెంట్‌ను ఆసుపత్రికి తీసుకెళుతున్నామనిచెప్పి చెక్ పాయింట్‌ను దాటిపోయారని అంతర్గత మంత్రిత్వశాఖ అధికారప్రతి నిధి నస్రాత్ రెహిమీ వెల్లడించారు. ఆ తర్వాత దుండగుడు తన మందుపాతరలను రెండో చెక్‌పాయింట్‌వద్ద వదిలాడని రహిమి వెల్లడించారు. తాలిబన్ అధికార ప్రతినిధి జెబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ ఈ పేలుళ్లకు తామే కారణమని ప్రకటించారు. ప్రభుత్వ అంతర్గత మంత్రిత్వ శాఖ భవనానికి సమీపంలోనే ఈ పేలుడు జరిగింది. దట్టమైన పొగ పైకిలేచిరావడంతో పేలుళ్ల జరిగాయనే పరిసరవాసులు భయభ్రాంతులయ్యారు. ఈప్రాంతానికి సమీపంలోనే యూరోపియన్ యూనియన్, భారత్ దౌత్యకార్యాలయాలున్నాయి. వారంరోజులక్రితమే తాలిబన్ మిలిటెంట్లు నగరంలోని ఇంటర్ కాంటినెంటల్ హోటల్‌పై దాడిచేసి 22మందిని చంపి వేసారు. వీరిలో 14 మంది విదేశీయులున్నారు. 150మందికిపైగా విదేశీయులు ఈ తుపాకుల యుద్ధంలో తప్పించుకోగలిగారు. పైఅంతస్తుల నుంచి బెడ్‌షీట్ల సాయంతో కిందికి దూకిపరారయ్యారు. అమెరికా హోంశాఖ మాత్రం ఈ దాడిలో పలువురు అమెరికా పౌరులు చనిపోతే మరికొంతమంది తీవ్ర గాయాలపాలయ్యారని వెల్లడించింది. గత ఏడాది డిసెంబరు 28న కూడా ఒక ఆత్మాహుతి బాంబర్ ఇతరపేలుడు సామగ్రితో షితేసాంస్కృతిక కేంద్రం పైగా దాడిచే యడంతో 41మంది చనిపోయారు. ఇస్లామిక్ స్టేట్‌గ్రూప్ ఈ దాడులకు పాల్పడినట్లు ప్రకటించింది. ఇరాన్ సానుకూలవాదుల శిబిరాన్నే లక్ష్యంగా చేసుకుని ఈ భవనంపై దాడి చేసినట్లు అప్పట్లో ప్రకటించింది.

ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులోకి ఆధార్!

2017లో ఎక్కువగా వాడిన హిందీ పదంగా రికార్డు

జైపూర్ లిటరసీ ఫెస్టివల్‌లో ఆధార్‌కు గుర్తింపు



జైపూర్,జనవరి27,ప్రభాతవార్త: ఆధార్ పదానికి ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులలో చోటు దకి ్కంది. గత కొద్ది ఏళ్లగా ప్రంచంలో ఎక్కువ మందికి తెలిసిన పదంగా, ఉచ్చరించిన పదంగా రికార్డులు సృష్టిస్తున్న ఆధార్ పదం జైపూర్ లిటరసీ ఫెస్టివల్‌లో 2017కిగాను ఉత్తమ హిందీ పదంగా ఎంపిక అయింది. ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులలో ఆధార్‌కే కాక నోట్‌బంది,గోరక్షక్,మిత్రోం వంటి పదాలకు చోటు దక్కింది. హింది ఇంగ్లీషు కలగలసిన కొన్ని పదాలు జనసామాన్యంలోని వాడకు ప్రాతిపదికమీద ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులలో చోటు దకి ్కంచుకున్నాయి. పదాలలో ఉన్న శబ్దాల పొందిక, అమరిక, వాడుక, ఉచ్ఛారణను బట్టి అర్థం మారుతూ ఉంటుందని.. కేవలం జన సామాన్యంలో వాడుకులో ఉందన్న కారణంగా పలు పదాలకు నిఘంటువులలో చోటు దక్కటం కొంత ఇబ్బందిగానే ఉందని జైపూర్ లిటరసీ ఫెస్టివల్‌లో పాల్గొంటున్న పలువురు భాషా నిపుణుల అభిప్రాయ వ్యక్తం చేసారు. అయితే భాష వాడుక ద్వారానే మనగలుగుతుందన్న సూత్రానికి ఏ భాషా మినహాయింపు కాదని తెలిపారు. మారుతున్న జీవన ప్రమాణాలు, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి వాడుకం వల్ల భాషలో కూడా విప్లవాత్మ క మార్పులు కిచిడి భాష ,భావం రావటం సహజమని నిపుణులు తెలిపారు.

వార్తాఫలం

మేషం: వ్యాపారంలో తగ్గుదలకు అవకాశం. అధికార సందర్శన చేస్తారు. కొన్ని కుటుంబ సమస్యలకు అవకాశం.

వృషభం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. మనోవ్యధలకు అవకాశం.

మిథునం: వృత్తియందు సామాన్య విజయాలను పొందుతారు. పాతరుణాలను తీరుస్తారు. సామాన్య ధనలాభాలను పొందుతారు.

కర్కాటకం: శుభకార్యప్రాప్తి, ధనప్రాప్తి, గృహయోగం. కోర్టు వ్యవహారాలు ఇబ్బంది పెట్టే అవకాశం.

సింహం: ఆరోగ్యం బాగుంటుంది. వాహనయోగం, గృహసౌఖ్యాన్ని పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం.

కన్య: గృహసౌఖ్యం, వాహనయోగం ఉంటుంది. ఆరోగ్యసమస్యలు ఉండవు. వృత్తవ్యాపారంలో ధన లాభాలను పొందుతారు.

తుల: బంధువులను దర్శిస్తారు. సౌఖ్యాన్ని పొందుతారు. ఉద్యోగ ప్రాప్తి. సుఖసౌఖ్యాలను పొందుతారు. ప్రమోషన్స్ పొందగలరు.

వృశ్చికం: రుణాలు తీరుస్తారు. ప్రమోషన్స్ పొందుతారు. వాహన యోగం. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఉద్యోగప్రాప్తి.

ధనుస్సు: వృధాసంచారం చేస్తారు. ధనం కోసం అన్వేషణ చేస్తారు. సామాన్య ఫలాలను పొందుతారు.

మకరం: సంఘగౌరవాన్ని పొందుతారు. వృత్తియందు ధనలాభాలను పొందుతాడ. వస్తు వస్త్రభూషణలు కొనుగోలు చేస్తారు.

కుంభం: దారిద్ర్య బాధలకు అవకాశం. రుణాలు చేస్తారు. చర్చలు చేస్తారు. ధనవ్యం చేస్తారు. శత్రువులపై విజయాన్ని పొందుతారు.

మీనం: వృత్తియందు సంతోష లాభాలను పొందుతారు. శుభ కార్య వ్యయాలు చేస్తారు. భార్యపుత్ర విరోధాలకు అవకాశం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



తెనెటీగలంటే ఏనుగు భయం!

హనీబీ ఫైట్‌లో ఆసియా ఏనుగుల తెలివి!

వార్త, సైన్స్‌డెస్క్: ఈ భూమిమీద అతి పెద్ద జంతువు ఏనుగు. భయం అంటే ఎరగని ప్రాణి భూమిమీద ఏనుగు ఒక్కటే. సింహానికి భయపడుతుంది కదా..అంటారా? నిజానికి సింహాన్ని గట్టిగా ఎదిరించలేదుట. అంతే తప్ప భయపడదుట. ఇవన్నీ మనకు తెలిసిన విషయాలే. కానీ ఏనుగు కూడా భయపడుతుందని జువాలజిస్టులు పరిశోధనలు చేసి మరీ కనుగొన్నారు. అంటే... ఓ కొండంత జంతువుకు భయపడుతుంది అనుకుంటున్నారా? కానేకాదు. ఏనుగుకు తేనటీగలు అంటే చచ్చే భయమట. తేనెటీగ కాటు ఏనుగుని ఏమీ చేయలేకపోయినా...అవి చెవులు, కళ్ల దగ్గర రొద చేస్తూంటే ఏనుగుకు చిర్రెత్తు కొస్తుందట. కానీ.. తేనెటీగ లాగా ఎటు పడితే అటు పోలేదుకదా! తేనెటీగలు తొండంలో దూరి ఏనుగుని నిలువనీయవట. దాన్ని ఎదిరించలేక సతమతమవుతుందట. చాలా కష్టపడి జువాలజిస్టులు ఆఫ్రికా అడవులలో వందలాది ఏనుగులపై పరిశోధనలు చేసి కనుగొన్న విషయాలివి. ఆఫ్రికా ఏనుగులు తేనెటీగలపై గట్టిగా అరుస్తూ, ఘీంకారాలు చేస్తూ..తప్పించుకు పారిపోతాయట. అవి తొండంలోకి దూరితే మాత్రం చేతులెత్తేస్తాయట. ఆసియా ఏనుగులు తెలివిగా గుంపులు గుంపులుగా తిరుగుతూ ఒకరిని ఒకరు కస్తీ పట్టినట్టుగా కొట్టుకుంటూ, ఒకరి తొండాలలో ఇంకొరి తొండాలు చేర్చి తేనెటీగలకు సందుల్లో దూరే ఛాను ్స ఇవ్వవుట. దీంతో తేనెటీగలు పరార్!! పంటపొలాలపై ఏనుగుల దాడి ఎక్కువగా ఉన్న ఆఫ్రికా,ఆసియా ఖండాలలో రైతులు హాయిగా తేనెటీగల పెంపకం చేపట్టవచ్చని జంతు శాస్త్రవేత్తలు సలహా ఇస్తున్నారు. కడివెడంత గుమ్మడికాయ చిన్ని కత్తిపీటకు లొకువ అన్నట్టు.. అంత పెద్ద ఏనుగు...ఇంత చిన్న జీవికి పరార్. ఇదే సృష్టి విచిత్రం!



శనివారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద గాంధీజీకి నివాళులర్పిస్తున్న కంబోడియా ప్రధాని హున్సేన్ దంపతులు

ఇంజినీరింగ్‌కు గడ్డుకాలం!

ఈదశలో ఏఈ రాష్ట్రాల్లో ఇంజినీరింగ్ కాలేజీల్లో విద్యా ప్రమాణాలు..మంచి ఫా ్యకల్టీ, ల్యాబ్స్, లైబ్రరీ ఇతర సౌకర్యాలు ఉండేలా పర ్యవేక్షించాలనీ..లేనివాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ రెండు ప్రభుత్వాలకు సూచించింది. ఇందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరం నిబంధనల మేరకు విద్యా ప్రమాణాలు, ఫ్యాకల్టీ, ఇతర సౌకర్యాలు లేని కాలేజీల అప్లియేషన్లను తెలంగాణలోని ఇంజినీరింగ్ కాలేజీలను పర్యవేక్షించే 'జవహర్‌లాల్ టెక్నికల్ యూనివర్సిటీ, హైదరాబాద్' (జెఎన్‌టియూహెచ్) చాలా జాగ్రత్తగా పరిశీలించి ఇచ్చింది. కొన్నింటికి అప్లియేషన్లను ఇవ్వలేదు. దంతో గత సంవత్సరం కంటే ఈఏడాది ఇంజినీరింగ్ కాలేజీ..సీట్లు కూడా తగ్గిపోయాయి.

తెలంగాణ, ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు..మరో నాలుగు రాష్ట్రాలు కూడా ఇంజినీరింగ్ కాలేజీల్లో సీట్లు భర్తీకాని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ గణాంకాల ప్రకారం దేశంలోనే అత్యధిక ఇంజినీరింగ్ కాలేజీ ఉన్న తెలంగాణ, ఏపిలోలతోపాటు.. మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు, మధ్యప్రదేశ్‌లలో కూడా కేటాయించిన ఇంజినీరింగ్ కాలేజీ సీట్లు 30 శాతం వరకు సీట్లు గత రెండు సంవత్సరాలుగా భర్తీ కావటంలేదని పేర్కొంటున్నాయి. కేవలం 64 శాతం సీట్లే ఈ ఇంజినీరింగ్ కాలేజీ భర్తీ అవుతోన్నాయి. గత విద్యా సంవత్సరంలో 40 వేల మంది విద్యార్థులు విదేశాల్లో వివిధ ఇంజినీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్లు తీసుకున్నారని కూడా సదరు శాఖ పేర్కొంది. దేశం మొత్తంలో 1,267 ఇంజినీరింగ్ కాలేజీలు ఉండగా..ఇందులో 811 ఇంజినీరింగ్ కాలేజీ ఈ 6 రాష్ట్రాల్లోనే ఉన్నాయి. వీటిల్లో 3.28 లక్షల సీట్లను కేటాయించగా..42,791 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. వీటిలోపాటుగా న్యూఢిల్లీలో కూడా 2013 నుంచి 2016 వరకు ఇంజినీరింగ్ కాలేజీ 30 శాతమే సీట్లు భర్తీ అయ్యాయి. అలాగే గోవా, జమ్మూ, కాశ్మీర్ మేఘాలయ, సిక్కిం, త్రిపుర రాష్ట్రాల్లో కూడా 30 శాతమే ఇంజినీరింగ్ కాలేజీ సీట్లు భర్తీ కావడం గమనార్హం. కాగా ఇటీవల కాలంగా అమెరికా సహా, పలు విదేశాల్లో భారత దేశానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను అక్కడి ప్రభుత్వాలు తొలగించడం..కొత్తగా ఆయా దేశాలకు విద్య, ఉద్యోగాలకు వెళ్లే వారికి ఇబ్బందికర నిబంధనలు విధించడంతో ఈ రాష్ట్రాల్లో గతంలో ఎక్కువగా ఉండే ఇంజనీరింగ్ విద్యపై ఆసక్తి సదరు విద్యార్థుల్లో తగ్గిపోతోందని విద్యారంగ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఆయా రాష్ట్రాల్లో కేటాయించిన సీట్లు.. భర్తీ సీట్ల వివరాలు

	2015-16		2016-17	
రాష్ట్రం	కేటాయించినవి	భర్తీ సీట్లు	కేటాయించినవి	భర్తీ సీట్లు
తెలంగాణ	62,454	4,726	41,628	8,274
ఏపి	50,490	6,662	47,640	5,687
యూపి	56,948	8,870	74,538	10,327
టిఎన్	59,493	9,050	77,509	12,399
మహారాష్ట్ర	40,980	5,750	43,338	6,135
మధ్యప్రదేశ్	39,288	5,357	42,135	5,369



శనివారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో భేటీ అయిన మయన్మార్ ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌శాన్ సుకీ

28-1-2018 ఆదివారం
హేవళంబి నామ సంవత్సరం
ఉత్తరాయణం, పుష్యమాసం శుక్లపక్షం
ఏకాదశి ఉ. 8.27
ఉపరి ద్వాదశి తె 5.17
మృగశిర రా. 1.42
రా. సా. 4.30-6.00
యమ. మ. 12.00-1.30
వ. ఉ. 9.08-10.34
వారం - వర్జ్యం

SINGAM KUIL WHITE SATURDAY
Draw No:137 DrawDate on:27/01/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 225910
2nd Prize Rs.7000/- 80885
3rd Prize Rs.3500/-
14915 17753 18144 31841 41029
48417 52328 63460 67192 77839
4th Prize Rs.200/-
3758 4536 4647 6077 7521 7604 7655
8034 8454 9523
5th Prize Rs.100/-
2408 2561 2564 3733 5728 6533 6915
7962 8103 9476
6th Prize Rs.50/-
0023 1332 3078 4493 6735 8241 9408
0282 1427 3322 4596 6791 8248 9429
0289 1475 3520 4688 6838 8249 9548
0498 1628 3704 4716 6946 8280 9573
0571 1685 3789 4935 7419 8300 9636
0673 1719 3808 5106 7579 8390 9683
0775 2129 3868 5282 7782 8598 9718
0808 2224 3922 5402 7812 8627 9721
0847 2273 3971 5426 7823 8693 9884
0851 2313 4154 5652 7928 8767 9947
0888 2647 4281 5663 8043 8859
1017 2897 4384 6133 8060 8940
1039 2948 4422 6161 8150 8977
1090 2984 4451 6271 8162 9331
1151 3054 4486 6587 8193 9395

KUIL SERIES
1st Prize Rs.50000/- 476047
2nd Prize Rs.7000/- 02386
3rd Prize Rs.3500/-
17673 18826 30238 31901 41190
44358 73962 93034 96076 97913
4th Prize Rs.200/-
0693 1380 2694 4622 5286 5467 5736
6401 7124 9644
5th Prize Rs.100/-
0123 0167 0202 0957 3578 3706 3814
5650 6342 8966
6th Prize Rs.50/-
0011 1317 2659 3823 5412 6891 8494
0094 1633 2686 3883 5480 7093 8500
0107 1678 2747 3969 5664 7096 8998
0111 1708 2770 3983 5751 7403 9379
0150 1806 3011 4240 6253 7453 9447
0261 1857 3118 4268 6259 7476 9517
0274 1876 3206 4377 6336 7557 9574
0577 2005 3268 4496 6474 7581 9647
0690 2035 3333 4529 6511 7633 9657
0807 2117 3449 4756 6531 7692 9876
1158 2213 3516 4827 6610 7803
1175 2280 3618 5092 6715 8146
1176 2507 3681 5157 6772 8223
1273 2609 3776 5189 6789 8281
1315 2624 3821 5207 6859 8291

ROSA DEER DIAMOND SATURDAY
Draw No:137 DrawDate on:27/01/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 283537
2nd Prize Rs.7000/- 36210
3rd Prize Rs.3500/-
03432 23048 28306 47511 62568
81878 88659 93464 94137 99014
4th Prize Rs.200/-
1223 3314 4397 4459 5220 5712 5929
8274 8311 8714
5th Prize Rs.100/-
0079 3728 4836 5115 6738 6958 7946
8048 8072 8660
6th Prize Rs.50/-
0069 1662 2855 3757 5517 7161 8594
0071 1743 2872 3882 5679 7362 8783
0198 1775 2902 3927 6007 7366 8832
0413 1902 3020 4111 6015 7429 8922
0428 2004 3204 4237 6066 7458 9328
0440 2012 3231 4295 6213 7559 9508
0481 2067 3259 4410 6265 7610 9535
0580 2142 3279 4438 6273 7639 9772
0738 2169 3291 4509 6421 7811 9914
0943 2254 3393 4785 6524 8190 9937
1231 2294 3400 5127 6719 8205
1271 2419 3492 5166 6857 8326
1313 2448 3506 5204 6878 8537
1396 2701 3599 5374 6880 8549
1443 2746 3740 5506 7022 8576

DEER SERIES
1st Prize Rs.50000/- 124814
2nd Prize Rs.7000/- 02315
3rd Prize Rs.3500/-
09868 14452 33230 38788 39887
43577 63358 72432 84852 88232
4th Prize Rs.200/-
0493 0786 0974 2475 3626 5655 6230
9194 9530 9906
5th Prize Rs.100/-
0594 1307 1500 2253 3203 3252 3435
4874 6678 6741
6th Prize Rs.50/-
0225 1147 2182 3670 5144 6599 9100
0229 1281 2218 3783 5336 7011 9158
0230 1374 2242 4017 5560 7128 9422
0433 1423 2287 4245 5735 7167 9440
0480 1441 2376 4291 5819 7257 9569
0528 1570 2409 4301 6168 7852 9618
0608 1671 2516 4373 6200 7855 9694
0661 1674 2856 4579 6345 8167 9764
0721 1727 3030 4588 6361 8260 9783
0791 1834 3065 4610 6372 8313 9822
0892 1913 3134 4711 6378 8477
0934 2063 3144 4876 6381 8602
1012 2072 3317 4924 6553 8800
1060 2087 3414 5004 6565 8817
1125 2160 3543 5012 6594 8852

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:137 DrawDate on:27/01/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 165924
2nd Prize Rs.7000/- 44523
3rd Prize Rs.3500/-
04755 11331 37567 48723 56583
74494 76907 84719 86562 90641
4th Prize Rs.200/-
1033 3212 3440 6913 7346 7608 8455
8934 8973 9920
5th Prize Rs.100/-
0037 0376 3273 3493 4344 4532 4999
5073 5434 6058
6th Prize Rs.50/-
0120 1709 2844 4287 5782 7307 8550
0207 1849 2849 4357 5938 7318 8570
0259 1881 2955 4412 6103 7344 8858
0323 2051 2962 4794 6127 7666 8874
0380 2336 3112 4832 6148 7961 8907
0550 2348 3131 4838 6154 8078 8972
0640 2362 3146 4861 6429 8108 9584
0737 2456 3241 4868 6433 8172 9879
1006 2590 3397 5015 6570 8202 9934
1316 2688 3431 5083 6732 8206 9944
1417 2710 3579 5250 6847 8289
1547 2718 3669 5349 7050 8322
1604 2739 3677 5371 7138 8395
1645 2743 3977 5535 7211 8491
1659 2782 4124 5588 7273 8520

NALLANERAM SERIES
1st prize Rs.50000/- 615918
2nd Prize Rs.7000/- 34120
3rd Prize Rs.3500/-
02852 07193 09719 28549 31587
40261 49615 72694 75830 98669
4th Prize Rs.200/-
0522 1691 2563 4627 5056 5917 6493
7573 9817 9911
5th Prize Rs.100/-
0762 1063 3810 3953 4820 5745 5813
6736 7515 8805
6th Prize Rs.50/-
0183 1814 2930 4943 6472 7768 8967
0362 1914 2937 5051 6613 7799 8976
0387 1923 3651 5154 6822 7804 9027
0405 1941 3748 5179 6829 7816 9130
0450 1951 3763 5245 6841 7822 9389
0533 1952 3764 5350 7159 8050 9465
0613 2070 3910 5645 7194 8254 9553
0817 2484 3992 5708 7198 8357 9665
1008 2502 4145 5727 7231 8380 9765
1113 2526 4290 5809 7402 8420 9987
1187 2554 4322 5892 7449 8483
1265 2759 4488 5989 7471 8752
1442 2760 4558 6159 7509 8774
1646 2801 4695 6209 7599 8840
1739 2868 4773 6316 7660 8913

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:137 DrawDate on:27/01/18

KUMARAN SERIES
1st prize Rs.50000/- 429556
2nd Prize Rs.7000/- 30586
3rd Prize Rs.3500/-
00035 17541 41320 48050 50610
58788 59371 78272 81390 85271
4th Prize Rs.200/-
0725 3282 3741 6198 6251 6893 7310
7460 7906 9214
5th Prize Rs.100/-
1955 3058 3336 3946 5085 5149 5932
6412 7373 8101
6th Prize Rs.50/-
0043 1251 2664 4674 5959 7165 9159
0129 1412 2787 4698 6092 7456 9233
0171 1477 2909 4744 6105 7478 9500
0399 1484 2978 4782 6121 7687 9531
0401 1528 3074 4886 6196 7780 9577
0421 1549 3143 4927 6423 7901 9586
0426 1615 3262 5029 6581 7909 9645
0511 1718 3304 5275 6592 7998 9760
0578 1751 3459 5337 6598 8035 9797
0601 1861 3474 5411 6671 8224 9831
0692 1865 3856 5413 6849 8459
1118 2472 3994 5496 6962 8643
1130 2604 4046 5504 6978 8898
1215 2622 4404 5711 6999 8906
1216 2649 4568 5935 7118 9119

VISHNU SERIES
1st prize Rs.50000/- 395345
2nd Prize Rs.7000/- 14989
3rd Prize Rs.3500/-
11712 33833 55163 56001 67645
69973 77780 82796 84657 99770
4th Prize Rs.200/-
1342 2882 3815 4428 4437 4660 5331
5540 9701 9890
5th Prize Rs.100/-
1114 3013 3347 4234 4560 4776 7111
8166 9146 9491
6th Prize Rs.50/-
0061 0986 2788 4013 4955 6451 8220
0132 1030 2809 4025 5008 6723 8341
0140 1128 2954 4057 5027 6933 8510
0189 1370 3050 4143 5227 7027 8820
0244 1449 3096 4200 5292 7033 9122
0316 1450 3236 4282 5366 7208 9128
0320 1993 3245 4285 5502 7255 9251
0388 2027 3364 4333 5769 7284 9359
0523 2114 3372 4340 5771 7367 9703
0649 2193 3410 4554 5903 7387 9903
0670 2238 3443 4613 5957 7536
0735 2263 3450 4624 6029 7770
0763 2504 3680 4837 6132 7800
0832 2621 3879 4898 6197 8055
0915 2751 3918 4933 6379 8130



రిపబ్లిక్ డే నాడు శకటాల ప్రదర్శనలో పాల్గొన్న ఎన్‌సిసి కేడెట్లతో శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీ

జిఎస్‌టి పన్నురేట్లు మరింత తగ్గింపు!

గడచిన నవంబరునెల సమావేశంలో జిఎస్‌టి మండలి ఉత్రే రక ఉత్పత్తులు, వస్తువులను మాత్రమే 28 శాతం పన్నుబ్రాకెట్‌లో ఉంచాలని నిర్ణయించిం దన్నారు. అంతేకాకుండా అతిఎక్కువ పన్నుశ్లాబ్‌నుంచి 178 ఉత్పత్తులను 18శాతంశ్లాబ్‌కిందకు తెచ్చామన్నారు.

13 ఉత్పత్తులను 18శాతంనుంచి 12శాతం పన్నుశ్లాబ్‌లో చేర్చామని,మరో ఎనిమిది ఉత్పత్తులను 12నుంచి ఐదుశాతం శ్లాబ్‌లోనికి చేర్చామని, ఆరు ఉత్పత్తులను 18శాతంనుంచి ఐదుశాతం పన్నుబ్రాకెట్‌లోనికి తీసుకురాగా మరో ఆరు ఉత్పత్తులను ఐదుశాతం నుంచి అసలు పూర్తిగా పన్ను మినహాయించామని జైట్లీ వివరించారు.

200 ఉత్పత్తులపై పన్నుశ్లాబ్‌లు తగ్గించడం వల్ల నవంబరునలో 80,808 కోట్ల రూపాయల రాబడులు వచ్చాయని అన్నారు. రెండునెలల క్షీణత అనంతరం వసూళ్ల డిసెంబరునెలలో 86,703 కోట్లకు పెరిగాయన్నారు. మొత్తం ఇఎస్‌ఇ వసూళ్ల అక్టోబరులో 83 వేలు కోట్లుకాగా సెప్టెంబరులో 92,150 కోట్లవరకూ వచ్చిందని మంత్రి వివరించారు.

భార్య మందలించిందని భవనంపై నుంచి దూకి ఆత్మహత్య

చిక్కడపల్లి, జనవరి 27 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కార్ఖానా పోలీసుస్టేషన్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో దారుణం చోటుచేసుకుంది. భార్య తనను మందలించిందని ఓ భర్త మూడో అంతస్తుపై నుంచి దూకి ఆత మ్మహత్య చేసుకున్నాడు. కార్ఖానాకు చెందిన దంపతులు రవి(42), మహేశ్వరి(35) గత కొద్దికాలంగా గొడవ పడుతున్నారు. రెండేళ్ళ క్రింత రవి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లోనే ఉంటున్నాడు. మహేశ్వరి స్థానిక మెడికల్ షాపులో పనిచేస్తోంది. ఈ ఉదయం ఇద్దరి మద ్య గొడవ జరిగడంతో మనస్థాపానికి గురైన రవి బలవన్మరణానికి పాల్పడ్డారు. భవనం మూడో అంతస్తుపై నుంచి దూకి తీవ్ర గాయాలపాలయ్యాడు. రవి భవనం నుంచి దూకుతుండగా అటుగా వెళ్తున్న ఓ వ్యక్తి సెల్‌ఫోన్‌లో వీడియో తీశాడు. గాయాలైన వ్యక్తిని స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కాసేపటికి రవి మృతి చెందాడు. రెండు సంవత్సరాల కింద రవికి ప్రమాదం జరగడంతో అప్పటి నుంచి రవి మానసికస్థితి సరిగాలేదని, తరచూ భార్యను వేదిస్తూ కొట్టేవాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రవి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు జరుపుతున్నారు.



వృత్తంలో భవనం పై నుండి దూకుతున్నవ్యక్తి

ఇన్ఫార్మర్ నెపంతో యువకుడి నరికివేత

- మరో యువకుడికి బుల్లెట్ గాయాలు
- ఉమేష్‌చంద్ర నగర్‌లో మావోయిస్టుల విధ్వంసకాండ
- నాలుగు లారీలు, రెండు పొక్లెయిన్లు, ట్రాక్టర్ దగ్ధం



దగ్ధమవుతున్న వాహనాలు

మణుగూరు, జనవరి 27, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో మవోయిస్టులు విద్వంసం సృష్టించారు. పోలీసుల ఏమరుపాటుతనాన్ని ఆసరాగా తీసుకుని ఒక్కసారిగా సుమారు 50 మంది మావోయిస్టులు మండలంలోని మూడు చోట్లా ఏకకాలంలో విరుచుకుపడ్డారు. శుక్రవారం అర్ధరాత్రి మావోయిస్టులు జరిపిన ఈ దాడిలో యువకుడు మరణించగా, మరో యువకుడికి బుల్లెట్ గాయాలై ఆసుపత్రి పాలయ్యాడు. పినపాక మండలం దుగినేపల్లి పంచాయతీ పరిధిలోని ఉమేష్‌చంద్రనగర్‌లో మడకం జోగయ్య(45) వలస కోయ యువకుడిని గొడ్డళ్ళతో నరికి హత్య చేశారు. మరో బృందం భూపతిరావుపేట సమీపంలోని సుందరయ్యనగర్‌లో మడి రమేష్ అనే యువకుడిని ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో కుటుంబ సభ్యులు వారించిన వినకుండా బయటకు తీసుకువచ్చి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రమేష్ ఎడమ చేతి పై భాగంలో బుల్లెట్ దూసుకెళ్లడంతో గాయాలపాలై తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోగలిగాడు. మరో బృందం గోదావరి నది తీరంలో ఇసుక ర్యాంపు నిర్వహణపై దాడి జరిపి ఇసుక రవాణకు వచ్చిన నాలుగు లారీలను, అక్కడే ఉన్న రెండు ప్రొక్లెయిన్లను ట్రాకర్‌ను దగ్ధం చేశారు. దాడి జరిగినంత సేపు గ్రామాల్లోని ప్రజలతోపాటు ఇసుక ర్యాంపు వద్ద కూలీలను ఒక్క చోటకు చేర్చి విషయం బయటకు పొక్కకుండా అత్యంత జాగ్రత్త వహించారు. చర్ల మండలం ఎదిర రేవునుంచి మావోయిస్టులు భూపతిరావుపేటకు చేరుకున్నట్లుగా తెలుస్తుంది. ఉమేష్‌చంద్రనగర్‌లో జోగయ్యను నరికి హత్య చేసిన ప్రదేశంలో మణుగూరు ఏరియా మావోయిస్టు కమిటీ పేరుతో లేఖను వది వెళ్లారు. మావోయిస్టుల దాడిలో మరణించిన జోగయ్య గాయపడిన రమేష్ ఇద్దరు గతంలో మావోయిస్టు పార్టీకి అనుబంధంగా పనిచేసిన వారే కావడం విశేషం. సంఘటనా స్థలంవద్ద మావోయిస్టులు వదిలిన లేఖలో సంఘటనా స్థలంవద్ద తెల్లం రమేష్ ఇన్ఫార్మర్ అయినందుకు చంపామంటూ పేర్కొనా న్నరు.

చత్తీష్‌ఘడ్ రాష్ట్రం సుకుమా జిల్లా చందా గ్రామానికి చెందిన తెల్లం రమేష్ ప్రజావ్యతిరేక విధానాలు చేపటడ్డంతోపాటు పోలీసు ఇన్ఫార్మర్‌గా మారి గిరిజన గ్రామాల్లో పెత్తనం చెలాయించడంతో రెండు పర్యాయాలు ప్రజా కోర్టులో శిక్షించినట్లుగా లేఖలో పేర్కొన్నారు. ఈ సంఘటనలతో అక్కడి నుంచి పారిపోయిన రమేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో స్థిరపడటంతోపాటు సిపిఎం పార్టీలో చేరి పోలీసు ఇన్ఫార్మర్‌గా పని చేస్తున్నాడని లేఖలో పేర్కొన్నారు. సిపిఎం పార్టీని అడ్డుగా పెట్టుకుని కోయగూడేలలో ఆదివాసీయులను పోలీసు ఇన్ఫార్మర్‌గా తయారు చేస్తూ మావోయిస్టు పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించడంతో తెల్లం రమేష్‌ను ఖతం చేశామంటూ మావోయిస్టులు వదిలిన లేఖలోని సారాశం. కాగా మావోయిస్టు దాడిలో జగయ్య మరణించగా రమేష్ బుల్లెట్ గాయాలతో బయటపడ్డాడు. జోగయ్యను చంపిన వదిలిన మరో లేఖలో జోగయ్య అలియాస్ పొడియం జోగాల్ బొట్టెం ఎన్‌కౌంటర్‌కు ప్రధాన కారకుడైనందునే ఖతం చేశామంటూ మవోయిస్టులు పేర్కొన్నారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో సుకుమా జిల్లా ఎర్రం గ్రామానికి చెందిన జోగాల్ మావోయిస్టు పార్టీ అనుబంధ జనతన సర్కార్‌లో కీలక భూమిక పోషించాడన్నారు. ప్రజలను, పార్టీని నమ్మిస్తూ జనతన సర్కార్‌తోపాటు దళాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు చేరవేసి 2016 మార్చి 1న బొట్టెం వద్ద తొమ్మిది మంది మావోయిస్టులు అమరులవ్వడానికి కారకుడయ్యాడని ఆరోపించారు. ఎన్‌కౌంటర్ అనంతరం అనారోగ్యంగా నటిస్తూ భద్రాద్రి జిల్లాకి వలస వచ్చి దండకారణ్యంలో పోలీసు నెట్ వర్క్‌ను విస్తృతం చేస్తుండటంతో జోగాల్‌ను ఖతం చేశామన్నారు.

శుక్రవారం జరిగిన ఈ సంఘటనతో ఏజెన్సీ మొత్తం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మావోయిస్టులు దాడి జరిగిన పోలీసు స్టేషన్ పరిధిలో ఒక్క రోజు ముందు జిల్లా ఎస్పి ఏడూళ్ల బయ్యారం, కరకగూడెం పోలీసు స్టేషన్లను అకస్మి తనిఖీలు చేసి మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరించడం గమనార్హం. మావోయిస్టుల ఉనికి లేదుంటూ ఇన్నాళ్లు భావిస్తూ పోలీసు శాఖ మణుగూరు సబ్‌డివిజన్‌లో కూంబింగ్ నిర్వహించిన దాఖలాలు లేవు. మణుగూరు సబ్‌డివిజన్‌లో పోలీసు, మావోయిస్టుల మధ్య ఎదురుదాడులు, కాల్పులు జరిగినప్పటికీ ప్రాణనష్టం మినహా ఆస్తుల విద్వంసం జరిగిన సంఘటనలు అరుదనే చెప్పాలి. శుక్రవారం మావోయిస్టులు దాడి జరిపిన ప్రదేశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓఎస్డీ ఉదయ్ కుమార్‌రెడ్డి, మణుగూరు డిఎస్పీ సాయిబాబతో కలిసి సందర్శించారు. జరిగిన సంఘటనను మావోయిస్టుల పిరికిపంద చర్యగా ఒఎస్డి అభివర్ణించారు. మావోయిస్టు దాడిలో మరణించిన జోగయ్య గాయపడిన రమేష్‌లకు తమకు ఎటువంటి సంబంధం లేదని ఓఎస్డీ స్పష్టం చేశారు.

ప్రశాంత వాతావరణంలో తమ ఉనికిని చాటుకోవడంకోసం ఇటువంటి అలజడులు సృష్టించడం తగదన్నారు. ఇదిలా ఉండగా మావోయిస్టులు దాడికి తెగ బడవచ్చు అన్నరీతిన గురువారం చర్లలో విడు దలైన లేఖలను బట్టి స్పష్టమవుతుంది. టిఆర్ఎస్ ప్రభుత్వ విదానాలను వ్యతిరేకిస్తూ మణుగూరు- పాల్వంచ ఏరియా కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కార్యదర్శి సుజాత పేరిట విడు దలైన లేఖ పలు హెచ్చరికలు చేసినప్పటికీ పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించపోవడంవల్లే ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు భావిస్తున్నారు. మావోయిస్టులు దాడికి తెగబడిన పినపాక మండ లానికి చెందిన నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు ఆదివాసీ భూములను ఆక్రమిస్తు న్నారంటూ సుజాత ఆరోపణ చేసింది. అప్రమత్తం కావాల్సిన పోలీసుశాఖ లేఖలో పేర్కొన్న సమాచా రాన్ని ప్రభుత్వ వ్యతిరేఖ ఆరోపణలుగా పరిగణించ డంతో ఆ శాఖ ఏమరుపాటు గమనించిన మావో యిస్టులు ఒక్కసారిగా దాడికి తెగబడ్డారు.

క్రీడా వ్యాపారాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: క్రీడా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న తీరును నిరసిస్తూ ఈనెల 29వ తేదీన ఐపిఎల్ దిష్టిబొమ్మను దహనం చేయనున్నట్లు ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఎస్ కరుణకుమార్, ఎం అనిల్‌కుమార్‌లు తెలిపారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటనలో అంగట్లో సంతల్లా క్రీడాకారులను కొని వ్యాపారా ప్రయోజనాలను ఐపిఎల్ ఆర్జిస్తోందని వారు ఆరోపించారు. ఇందుకు నిరసనగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఐపిఎల్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. దేశాల మధ్య స్నేహ సంబంధాలు కలిగి ఉండేవిధంగా, దేశభక్తిని, యువతో మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని పెంపొందిచే విధంగా ఉండాలని, కానీ దేశంలో క్రీడలు వ్యాపారవేత్తల చేతుల్లోకి వెళ్లడం సరికాదన్నారు. ఐపిఎల్ క్రీడల కోసం 150 మందిని సంతలో పశువులను కొనుగోలు చేసినట్లు చేసి ఐపిఎల్ 11 మ్యాచ్ కోసం దాదాపు 640 కోట్ల రూపాయలతో 570మంది స్వదేశీ, విదేశీ ఆటగాళ్లను కొనుగోలు చేసినట్లు చేయడాన్ని నిరసిస్తున్నట్లు వారు తెలిపారు.

మన కూరగాయలకు మార్గదర్శకాలు

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: తెలంగాణలో మన కూరగాయల పథకానికి సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకలను విడుదల చేసింది. వీటికి సంబంధించి శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తాము పండించిన కూరగాయలను రైతులే నేరుగా మార్కెటింగ్ చేసుకోవడం, కూరగాయలను సమర్థవంతంగా సరఫరా చేసి రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవడం, నాణ్యమైన కూరగాయలను సరసమైన ధరలకు వినియోగదారులకు అందించడమే మన కూరగాయల ప్రాజెక్టు ముఖ్యఉద్దేశమని తెలిపింది. ఐదు గ్రామాలకు తక్కువ కాకుండా కొనుగోలు రోజుకు ఒక మెట్రిక్ టన్ను సామర్థ్యం కలిగిన చోట్ల కలెక్షన్ల సెంటర్లను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. అలాగే రైతుల అమ్మకం ధరల పాలసీ, మార్కెట్ కనుగోలు పాలసీ, రిటైల్ అమ్మకం ధరల పాలసీ, ఇన్వాయిస్ రేట్లు తదితర వాటికి సంబంధించిన విధివిధానాలను ఆ ఉత్తర్వుల్లో తెలిపింది. మన కూరగాయల ప్రాజెక్టుకు నోడల్ ఏజెన్సీగా మార్కెటింగ్ శాఖ వ్యవహరిస్తుంది.

నేడు కర్ణాటకలో అతిపెద్ద బిందుసేద్యం ప్రాజెక్టు



హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: ఆసియాలోనే అతి పెద్ద బిందు సేద్యం ప్రాజెక్టు కర్నాటకలోని రాంతాల్ మరోళాలో ఆదివారం ప్రారంభం కానుంది. మేఘనా ఇంజనీరంగ్ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ లిమిటెడ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టును కర్నాటక సాగునీటిశాఖ మంత్రి ఎంబీ పాటిల్ ప్రారంభించనున్నారు. ఈ ప్రజెక్టుకు ఇజ్రాయెల్‌కు చెందిన నెటాఫిమ్ సంస్థ సాంకేతిక సహకారాన్ని అందించింది. ఈ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలను మేఘా సంస్థ ఐదు ఏళ్లపాటు చూడనుంది. ఇ ప్రజెక్టుకు 2150 కిలోమీటర్ల పైప్‌లైన్ వేశారు. రాంతాల్‌మరోళా ప్రాంత రైతులు సాగునీరు సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందుల పాలయ్యేవారు. ఆయకట్టు చివరి రైతుల పరిస్థితి దారుణంగా ఉండేది. ఆయకట్టు ఆరంభంలో ఉన్న రైతులు ఏడాదికి రెండు పంటలు పండిస్తే చివరన ఉన్న రైతులు ఒక పంట కూడా గగనంగా ఉండేది. దీన్ని చక్కదిద్వాని కృష్ణాభాగ్యజలనిగమ నిర్ణయించింది. ఆ బాధ్యతను మేఘా సంస్థకు అప్పగించింది. ఆల్‌మట్టి ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌ను ఈ ప్రాజెక్టు ద్వారా సద్వినియోగం చేసి రైతుల ఇబ్బందులను తీర్చేందుకు సిద్ధమైంది. ఈ ప్రాజక్టుకు అవసరమైన భూమిని అప్పగించేందుకు తొలుత నిరాకరించిన రైతులను ఒప్పించి దీన్ని చేపట్టింది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతీ రైతు తమ పొలంలో ఏర్పాటు చేసిన సిలెండర్ ద్వారా నీటిని నేరుగా బిందు సేద్యంతో పంటలకు అందించుకోవచ్చు. ఎరువులు, పురుగుమందులనుకూడా ఈ సిలెండర్ ద్వారానే వేసుకోవచ్చు. కృష్ణా నది నుండి వచ్చే వ్యర్థాలను సైతం శుభ్రపం చేసి పంటలకు అందించే నూతన సాంకేతిక పరిజ్ఞానాని ఈ ప్రాజెక్టులో వినియోగించారు. సాధారణంగా బిందు సేద్యానికి ఉపయోగించే పైపులకు భిన్నంగా భూమిలోపల నుంచి ఫైబర్ ఆప్టిక్‌తో తయారు చేసిన పైపులను వేశారు. వీటి జీవితకాలం 50 సంవత్సరాలు. భూమిలోపల నుండి పైపులను వేయడం వల్ల రైతులకు ఎటువంటి నష్టం లేదు. ఐదు సంవత్సరాల నిర్వహణ అనంతరం బిందు సేద్య ప్రాజెక్టును రైతులకు అప్పగించనుంది. ఆ తర్వాతనే దాని నిర్వహణ బాధ్యతలను చేపటడతారు. ఒందుకుగాను రైతులు ఒకొక్కరు ప్రతీ ఏటా ఎకరాలకు దాదాపు 1300 రూపాయలను వసూలు చేసుకుని బ్యాంకులో భద్ర పరుచుకుంటారు. ఐదు ఏళ్ల తర్వాత ఏదైనా అవసరమైన పక్షంలో ఆ మొత్తం నుండి వినియోగించుకుంటారు.

మేడారానికి 16 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే 16 ప్రత్యేక రైళ్లు నడపనుంది. సికింద్రాబాద్ నుంచి వరంగల్ వరకు ఎనిమిది రైళ్లు, ఖాజీపేట నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు రెండు రైళ్లు, సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి ఖమ్మం వరకు ఆరు రైళ్లు నడపనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లు అన్ని ప్రధాన స్టేషన్‌లలో అగుతాయి. 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు దక్షిణమధ్య రైల్వే ఈ రైళ్లు నడపనుంది.

గిట్టుబాటు ధరకు చట్టం తేవాలి

- దెబ్బతిన్న దేశ ఆర్థిక వ్యవస్థ
- ఇలా అయితే బంగారు తెలంగాణ సాధ్యమేనా?
- సిపిఐఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు



శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న రాఘవులు, చిత్రంలో తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని సిపిఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి మోడీ తీసుకున్న నిర్ణయాలు దేశాన్ని మాద్యంలోకి నెట్టాయని ఆరోపించారు. హైదరాబాద్‌లోని సిపిఐఎం రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసేవిధంగా మరింత వేగవంతంగా సంస్కరణలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోందన్నారు. త్వరలో ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్‌లో ఈ సంస్కరణలకు సంబంధించిన ప్రతిపాదనలు తేనున్నట్లు సమాచారం ఉందన్నారు. అంతేకాకుండా రానున్న బడ్జెట్ కారణంగా ద్రవ్య లోటు మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలకు అమలుచేసే సబ్సిడీలో కోతపెట్టే విధంగా ప్రతిపాదనలు తెస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారని ఆయన చెప్పారు. పెట్టుబడికి రెండున్నర రెట్లు కనీస మద్దతు ధరలను కల్పించాలని తెలిపారు. గిట్టుబాటు ధరలులేక రైతులు తీవ్ర నష్టాలతో ఉన్నారని, రైతులకు న్యాయం చేకూరేవిధంగా బడ్జెట్‌లో వ్యవసాయానికి అవసరమైన నిధులను కేటాయించాలని వెల్లడించారు. వ్యవసాయ రంగానికి, రైతులకు భరోసా ఇచ్చేలా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న కేంద్రం 2018-19 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతోందని, ఇది ప్రజలకు ఏమాత్రం ప్రయోజనాన్ని కలిగిస్తుందనేది సందేహమేనని వ్యాఖ్యానించారు. బడ్జెట్ కేటాయింపులకు, సవరించిన అంచనాలకు భారీగా వ్యత్యాసం ఉంటోందన్నారు. బడ్జెట్‌లో చేస్తున్న ప్రతిపాదనలకు వాస్తవ కేటాయింపులకు 15 శాతం మేర కత్తిరింపులు చేశారని తెలిపారు. ప్రధాని వ్యవసాయ రంగాన్ని విస్మరించారని, ఈ రంగానికి చేసే ఖర్చుల్లో కోతలు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థ తిరోగమనం వైపు వెళుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాగా తెలంగాణ ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలను తీసుకుంటోందని విమర్శించారు. టిఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను, వాగ్దానాలను పూర్తి చేస్తేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలతో బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు సముద్ర తీరం లేదని, రాష్ట్రంలో హైదరాబాద్, జడ్చర్ల, భువనగిరి, తామచర్ల ప్రాంతాల్లో నాలుగు డ్రైపోర్టులను ఏర్పాటు చేస్తామని చెప్పి వాటిపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదన్నారు. వాటిని సాధించేందుకు కేంద్రంపై వత్తిడి తేవడం లేదని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత రాష్ట్రం నుండి 15 వేల కోట్ల రూపాయల మేర ఎగుమతులు తగ్గిపోయాయని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చే వాటిని కూడా తెలంగాణ ప్రభుత్వం ఉపయోగించుకోలేకపోతోందన్నారు. తెలంగాణకు రైల్వే మార్గాలు, ఆధునీకరణ తదితర వాటికి కేంద్రాన్ని గట్టిగా అడిగితేనే కాని రావని రాఘవులు స్పష్టం చేశారు.

కెసిఆర్‌ది తొందరపాటు నిర్ణయాలు: తెలంగాణ కార్యదర్శి వీరభద్రం

కెసిఆర్ ప్రభుత్వం తొందరపాటు, తప్పుడు నిర్ణయాలు తీసుకుంటోందని సిపిఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి వీరభద్రం విమర్శించారు. తాము చేసిన పాద యాత్ర భవిష్యత్‌కు ఒక పునాది అవుతుందన్నారు. ఓట్ల రాజకీయం తప్ప పూర్తి స్థాయిలో రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న ప్రయత్నాలు ఏవీ లేవని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో పేరుతో జిల్లాల ఏర్పాటును ఇష్టార్యాంగా చేశారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అఖిలపక్షలతో సంప్రదించకుండా వారి అభిప్రాయలను తీసుకోకుండా ఏకపక్షంగా భూ సర్వే, పంట పెట్టుబడి తదితర వాటిని అమలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ఏకపక్ష నిర్ణయాలు చేయడం సరికాదని, అఖిలపక్షాల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుని పంచాయితీ, రెవెన్యూలలో మార్పులు చేయాలని చెప్పారు. పంచాయితీ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఆర్‌వో, ఆర్డీవోఉల నిర్వహించే మెజిస్ట్రేట్ కోర్టులను యదాతధంగా ఉంచాలని, ఈ రెంటింటిని రద్దు చేసి కేవలం కలెక్టర్లకే నిర్ణయాధికారలను ఇవ్వడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సవరణలు చేస్తూ తెచ్చిన 2017 భూ సేకరణ చట్టాన్ని రద్దు చేసి 2013 భూ సేకరణ చట్టం ద్వారా భూమిని తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐఎం రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఫిబ్రవరి 4 నుండి 7వ తేదీ వరకూ నల్లగొండ పట్టణంలో జరగనున్నాయన్నారు. ఈ మహాసభలకు పార్టీ అఖిల భారత నాయకులు సీతారం ఏచూరి, ప్రకాష్‌కారత్, బివి రాఘవులు, వి శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు.

ఎఫ్ఆర్‌డిఐ బిల్లుతో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం: బ్యాంక్ ఉద్యోగుల క్యాండిల్ ర్యాలీలో రాఘవులు

ఎఫ్ఆర్‌డిఐ బిల్లుతో కేంద్రం దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసే ప్రయత్నం చేస్తోందని సిపిఐఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు విమర్శించారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్నా రాఘవులు మాట్లాడుతూ ఎఫ్ఆర్‌డిఐ బిల్లు పాస్ అయితే దేశవ్యాప్తంగా లక్షల కోట్ల రూపాయలమేర డిపాజిటర్లకు భద్రత లేకుండాపోతుందన్నారు. అందరం కలిసి దీన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న ఈ ఎఫ్ఆర్‌డిఐ బిల్లును బ్యాంకు ఉద్యోగులు సంఘటితంగా అడ్డుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

కొల్హాపూర్ వద్ద నదిలో పడిన మినీబస్

- 13 మంది మృతి, ముగ్గురుకి గాయాలు



మహారాష్ట్రషలోని కొల్హాపూర్ వద్ద పంచ గంగా నదిపై ఉన్న శివాజీ బ్రిడ్జినుండి నదిలో పడిన బస్సు

కొల్హాపూర్ (మహారాష్ట్రష), జనవరి 27, ప్రభాత వార్త: మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో శుక్రవారం రాత్రి ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన మినీబస్ నదిలో పడిన ఘటనలో 13 మంది ప్రయాణీకులు చనిపోగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి సమారు 11.30 నిమిషాల ప్రాంతంలో పూణే నుండి కొల్హాపూర్ వస్తున్న టెంపో ట్రావెలర్ (ఎమ్‌హెచ్ 12 ఎన్ఎక్స్ 8550) కొల్హాపూర్ సమీపంలో పంచ గంగా నదిమీద అదుపు తప్పి శివాజిబ్రిడ్జి గోడను ఢీకొట్టి నదిలో పడిపోయింది. మినీ బస్ అదుపు తప్పటానికిగల సరైన కారణాలు తెలియరాలేదు. మృతులలో 3 మహిళలు, 3 పురుషులు, 7 పిల్లలు ఉన్నాట్లు కొల్హాపూర్ పోలీసులు తెలిపారు. మూడు కుటుంబాలకు చెందినవారు మహారాష్ట్రలో తీర్థయాత్రకు బయలుదేరారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు అని, పూణేలోని హింజ్‌వడి, బాలేవాడీ ప్రాంతానికి చెందిన వారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ప్రమాదం జరిగిన సమయంలో డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా, నిద్ర ఆపుకోలేక పోయాడా? అన్న కోణంలో విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. గాయపడిని వారికి ఛత్రపజి ప్రమీలా రాజే సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మహారాష్ట్ర మంత్రి చంద్రకాంత్ పాటిల్ ప్రమాద స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలను పర్యవేక్షించారు.

తెలంగాణలో తగ్గిన రోడ్డు ప్రమాదాలు

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు 2016 సంతవ్సరం కంటే.. గతˆసంవత్సరం (2017) కొంత తగ్గుముఖం పట్టాయని ప్రభుత్వ గణాంకాలు తెలుపుతున్నాయి. 2016 జనవరి నుంచి డిసెంబరు వరకు రాష్ట్రవ్యాప్తంగా 22,811 రోడ్డు ప్రమాదాలు జరిగి 7,219 మంది మృతి చెందారు. మరో 24,217 మంది గాయాలకు గురయ్యారు. అలాగే 2017 జనవరి నుండి డిసెంబరు వరకు రాష్ట్రంలో 20,378 యాక్సిడెంట్లు జరిగితే 5,963 మంది చనిపోయారు. మరో 21,697 మంది క్షతగాత్రులయ్యారు. ఇక అంతకుముందు సంవత్సరాల రోడ్డు ప్రమాదాల వివరాలు ఇలా ఉన్నాయి.

ఏడాది	రోడ్డు ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2014	20,078	6,906	21,636
2015	21,252	7,110	22,948

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్లకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం.. కొత్త రోడ్ల నిర్మాణానికి, సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేయటం, డబుల్ రోడ్లను నాలుగు లైన్లుగా మార్చటానికి ప్రణాళికలు రూపొందించి కోట్లాది రూపాయలు వ్యయంచేస్తూ పూర్తి చేస్తున్నది. అంతేకాక ప్రతి గ్రామానికి సిసిరోడ్డు, వాటిని మండలానికి అనుసంధానం, మండల నుంచి నియోజకవర్గానికి, అక్కడి నుంచి జిల్లా కేంద్రానికి, హైదరాబాద్‌కు అన్ని రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాక అనేక రాష్ట్ర రోడ్లను నేషనల్ హైవేలుగా అభివృద్ధి చేస్తున్నామని అందుకే గతంతోపోల్చితే కొంత రోడ్డు యాక్సిడెంట్లు తగ్గాయని సంబంధిత అధికారులు తెలిపారు. దీంతోపాటు ఆర్టీసీ, రవాణా శాఖలుకూడా రోడ్డు ప్రమాదాలపై ప్రతి జనవరి చివరి వారంలో రోడ్డు భద్రతా వారోత్సవాలపేరిట వాహనదారులకు ప్రమాదాలకు గురికాకుండా నివా రణ చర్యలపై ప్రచారం, అవగాహన కల్పిస్తున్నారని వారు వెల్లడించారు.

బౌలింగ్ చేస్తూ క్రికెటర్ మృతి



పంజాగుట్ట, జనవరి 27, ప్రభాతవార్త: బౌలింగ్ చేస్తూ మైదానంలోనే ఓ యువకుడు ప్రాణాలు విడిచిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బంజారాహిల్స్‌లోని జహీర్‌నగర్‌లోని ఖాళీస్థలంలో క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నారు. శుక్రవారం లాయిడ్ ఆంథోని(23) అనే యువకుడు టోర్నమెంట్‌లో పాల్గొని బౌలింగ్ చేశాడు. అయితే బౌలింగ్ చేస్తున్న సమయంలో మైదానంలోనే ఒక్కసారిగా ఛాతీనొప్పితో కుప్పకూలాడు. దీంతో అక్కడున్న టోర్నమెంట్ ఆర్గనైజర్‌లు, ప్రేక్షకులు, స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించేలోపే అతని మృతిచెందాడు. మృతుడు ఓ హోటల్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అడవికి రక్షణ కల్పించే పులిరాజా

పెట్ల వెంకటేశం

తెలంగాణాలో పెద్దపులుల సంఖ్య ఒకప్పుడు చాలా ఎక్కువగా ఉండేది. నిజాంకాలంలో మహబూబ్‌నగర్, వరంగల్ అడవుల్లో ఎక్కువగా వన్యమృగాలు సంచరించేవి. నిజాం పాలకులు ప్రత్యేకంగా వేటకు వెళ్లి పులులను పట్టుకోవడం ఒక నైపుణ్యంగా భావించేవారు. చాలా పులులు ఈ వేటవినోదానికి బలవుతుండేవి. నిజాం పాలన ముగిశాక ప్రజాప్రభుత్వం వచ్చినా వేటను అరికట్టే చర్యలు అంతగా తీసుకోలేదు. అయితే రానురాను నగరీకరణ విస్తరించి, ప్రాజెక్టుల నిర్మాణం ఎక్కువై అడవులు తరిగిపోవడంతో వన్యప్రాణుల ఉనికికి ముప్పు ఏర్పడింది. తెలంగాణలో పులుల సంఖ్య తగ్గుతు వచ్చింది. ఇప్పుడు జాతీయ స్థాయిలో వన్యప్రాణుల గణనకు రక్షణకు చర్యలు చేపట్టడం ఎంతైనా ముదావహం. ప్రస్తుతం తెలంగాణలో పులులు 20కిపైగానే ఉన్నట్టు పరిశోధనలో గణనలో వెల్లడయింది. ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ పరిధిలో ఆరు, అమ్రాబాద్ అడవుల్లో 14 వరకు ఉన్నట్లు భావిస్తున్నారు. 2014లో జరిగిన వన్యప్రాణుల గణనతో పోలిస్తే పులుల సంఖ్యలో పెద్దగా తేడా లేకపోయినా ఇతరరాష్ట్రాల్లోని అడవులకు రాకపోకలు పెరిగినట్లు బయటపడింది. ప్రతి నాలుగేళ్లకోసారి జరిగే వన్యప్రాణుల గణన ఈనెల 22 నుంచి దేశవ్యాప్తంగా మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా మూడువేలకుపైగా ఉన్న ఫారెస్ట్ బీట్లలో అటవీ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు గణనలో పాల్గొంటున్నారు. సేకరించిన అడుగుల ఆధారంగా ఆదిలాబాద్, అమ్రాబాద్ (నల్లమల) అడవుల్లో 20కిపైగానే పులులున్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.

ఈ గణనలో పులల విసర్జితాలు, కాలి అడుగుల గుర్తులను సేకరించారు. ఈ వివరాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఫారాలను భర్తీ చేసి పంపుతారు. వాటికి పులి పగ్‌మార్క్స్ ఫొటోలను, విసర్జితాల ఫొటోలను జత చేస్తారు. ఇవి పులి విసర్జితాలా కాదా అని హైదరాబాద్‌లోని సీసీఎంబీ పరిశీలిస్తుంది. దీని తరువాత అడవుల్లో ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా వాటి ఫొటోలను తీస్తారు. పులలు సంచరిస్తున్నట్లు తేలితే ఆయా ప్రాంతాల్లో వాటికి నీరు, ఆహారం కల్పించే ఏర్పాట్లు చేస్తారు. పులల సంఖ్యను లెక్కించడానికి అటవీ అధికారులు అడవుల్లో తిరుగుతుండగా ఈ నెల 23న కాగజ్‌నగర్ ప్రాంతంలో బస్సు ప్రయాణికులకు పులి రోడ్డుదాటుతూ కనిపించింది. పెంచికల్‌పేట ప్రాంతంలోని అడవుల్లో పులి రోడ్డుదాటుతూ కనిపించిందని చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పులులసంఖ్య తగ్గిపోతున్నా వాటి సంరక్షణ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు బాగా ఉన్నాయి. మహారాష్ట్ర నుంచి ఇక్కడకు పులులు వస్తున్నా, అవి కూడా క్షీణిస్తున్నాయి. పొరుగునున్న మహారాష్ట్రలో, కర్ణాటక, ఆంధ్రరాష్ట్రాల్లో పులుల రక్షణకు ప్రత్యేకశ్రద్ధ తీసుకొంటు న్నారు. అందుకనే అక్కడ వీటి సంఖ్య పెరుగుతోంది. 2006లో మహారాష్ట్రలో 103 పులులుండగా 2014 నాటికి 190కి సంఖ్య పెరిగింది. కర్ణాటకలో 2006లో 290 పులులుండగా 2014లో 406వరకు సంఖ్య పెరిగింది. తెలంగాణ, ఆంధ్రరాష్ట్రాల్లో వరంగల్, ఖమ్మం, తూర్పు పశ్చిమ గోదావరి, విశాఖ జిల్లాల్లో దట్టమైన అడవులు విస్తారంగా ఉన్నప్పటికీ పులుల సంఖ్య క్షీణించడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో ఒకానొకప్పుడు 40వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో పులులు నివసించేవి. కానీ ఇప్పుడా విస్తీర్ణం 22 వేల చదరపు కిలో మీటర్లకు తగ్గిపోయింది. తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్ కొంతవరకు మెరుగు అనే చెప్పాలి. నాగార్జున సాగర్ శ్రీశైలం పులుల సంరక్షణ జోన్ (ఎన్ఎస్‌టిఆర్)లో 50 నుంచి 60 వరకు పులులు ఉన్నాయి. దాంతో పోలిస్తే తెలంగాణలో మొత్తం 15 నుంచి 20 కన్నా పులులు లేవు. తెలంగాణలోని ఆదిలా బాద్ జిల్లా మహారాష్ట్రకు ఆనుకుని ఉంది. కానీ పులుల సంఖ్య క్షీణత నిరంతరం సాగుతోంది. కనీసం 10 పులులైనా మహారాష్ట్ర నుంచి ఆదిలాబాద్ అడవుల్లోకి రావడం పరిపాటి. వాటిలో రెండ యినా 'కవాల్' అభయారణ్యంలోకి ప్రవేశించే వీలుంది. కానీ మొత్తం పులులన్నీ మాయమై ఒక్కటే అభయారణ్యంలో సంచరిస్తోంది. చాలా పులులు తిరిగి మహారాష్ట్రకు వెళ్తుంటాయి. ఇష్టం ఉన్నా లేకపోయినా మహారాష్ట్రలో పులుల సంఖ్య ఎక్కువగా ఉండ డంతో అక్కడికే చేరుకుని వాటితో కలిసి మసలుతున్నాయి.

తూర్పు కనుమల్లో పాపికొండలు, గూడెం మర్రిపాకలు, భద్రాచలం నుంచి విశాఖపట్నం వరకు విస్తరించిన అటవీ ప్రాంతాలు దేశంలోనే పెద్దవని చెప్పవచ్చు. కానీ విచ్చలవిడిగా వేట సాగించడం, మావోయిస్టుల బెడద, అటవీ భూముల అక్రమ, ఆక్రమణలు, ఇవన్నీ పులుల స్వేచ్ఛకు ప్రతిబంధకంగా తయారయ్యాయి. పులుల సంతతి సంచారం, మనుగడకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి సిసిటివి కెమెరాలు ఉపయోగిస్తున్నారు. కాలిముద్రలను ఇతర గుర్తులను పరిశీలిస్తున్నారు. పశువుల మందపై ఎక్కడ పులులు దాడి చేస్తున్నాయో కనుగొనగలుగుతున్నారు. అయితే మొత్తం అటవీ ప్రాంతంలో పులులు ఎక్కడెక్కడ ఎలా సంచరిస్తున్నాయో పరిశీలించడా నికి ఇప్పుడు అమర్చిన సిసిటివి కెమెరాలు చాలడం లేదు. పులి అడుగుల ముద్రలను కనుగొనడానికి తగిన సాంకేతిక పరిజ్ఞానం ఇంకా అందుబాటులో లేదు. చెంచుజాతి గిరిజనులు మాత్రం ఎక్కడ పులులున్నాయో ఎలా మసలుతుంటాయో చెప్పగలరు. అడవిలోనే పెరిగే చెంచులను అటవీశాఖ అధికారులు సరిగ్గా వినియోగించుకుంటే అనుకున్న ఫలితాలు లభిస్తాయి. తెలంగాణలోని 'కవల్' పులుల అభయారణ్యంలో ఏడాది లోగా దాదాపు 10పులులు అదృశ్యమయ్యాయి. పెద్దపులులుగా చెప్పుకొనే ఇవి అదృశ్యం కావడానికి అనేక కారణాలు ఉన్నాయి. వేటాడడం వల్లకానీ లేదా అవితిరిగి మహారాష్ట్రకు వెళ్లిపోవడం కానీ జరిగిందని



అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ఇవి కనిపిం చకపోవడానికి రకరకాల కారణాలు వినిపిస్తున్నా దాదాపు 2500 కోట్ల రూపాయల నష్టం రాష్ట్రానికి ఏర్పడిందన్నది వాస్తవం. వన్య మృగ పర్యాటకం దెబ్బతినడమేకాక, పర్యాటకానికి ఈ రాష్ట్రం అనువైనది కాదని తేలడమేకాక ఆర్థిక విలువ పరంగా ప్రతి పులి పర్యావరణ సేవలను అందించే అవకాశం కోల్పోయినట్టు స్పష్టమవు తోంది. జాతీయ పులుల సంరక్షణ అథారిటీకి అటవీ యాజమాన్య నిర్వహణ సంస్థ అందించిన నివేదిక ప్రకారం పులుల అభయా రణ్యంలోని ప్రతి హెక్టారుస్థలం పర్యావరణపరంగా 50వేల నుంచి 1,90,000 రూపాయల విలువ చేస్తుంది. ప్రతిపులిని సంరక్షించ డానికి ఆ మేరకు ప్రయోజనాలు కల్పించడానికి ఏటా 250 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి వస్తుంది. దీని ఉద్దేశ్యం ఏమిటంటే పులిని ఎప్పుడైతే సంరక్షిస్తామో మొత్తం అడవి అంతా రక్షించినట్టే అవుతుంది. ఉదాహరణకు కవల్ వంటి పులుల అభయారణ్యాల వల్ల రాష్ట్రానికి ఏటా 10వేల కోట్ల రూపాయల వరకు ఆర్థిక ప్రయోజనాలు సిద్ధిస్తాయని హైదరాబాద్ టైగర్ కన్వరేషన్ సొసైటీ వెల్లడించింది. ఏదేలాగున్నా తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అటవీ విస్తరణకు సంబంధమయిన 'హరితహారం' కార్యక్రమంపై దృష్టి కేంద్రీకరించడంతో వన్యమృగ సంరక్షణ కార్యక్రమాలపై పర్యవేక్షణ లేకుండా పోయింది. ఇది పులుల సంరక్షణకు విఘాతం కలిగి స్తుందన్న అభిప్రాయం ఉంది. అటవీశాఖకు చెందిన ప్రతి అధికారి రాష్ట్రంలో మొక్కలు నాటడంలో అనుకున్న లక్ష్యాలు సాధించే కార్య క్రమానికే అంకితమవుతున్నారు. దేశంలో ఎక్కడా కూడా పులులు సంరక్షణ సిబ్బంది వేరే పనిలో ఉండడం లేదు. ఈ సిబ్బంది విధి పులులను సంరక్షించడం, వీటిసంతతి రెట్టింపు అయ్యే వాతావరణం అడవిలో కల్పించడమే. తెలంగాణలో మాత్రం ఈ సిబ్బంది పులుల సంరక్షణ తప్ప మిగతా పనులన్నీ చేయవలసి వస్తోందన్న విమర్శ వినిపిస్తోంది. తెలంగాణలోని మరో పులుల అభయారణ్యం అమ్రాబాద్ 2166చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో ఉంది. పులుల సంరక్షణకు సంబంధించి తెలంగాణలో ఇదొక్కటే కొన ఆశగా మిగిలింది. 'కవల్' అభయారణ్యం కన్నా ఇది కాస్త మెరుగని చెప్పవచ్చు. 2014లో ఇక్కడ 17 పులులు కనిపించాయి. జాతీయస్థాయిలో ఇది తక్కువ సంఖ్యే. అయితే అమ్రాబాద్‌లో పరిస్థితులు మారుతున్నాయి. ఈ అభయారణ్యంలోని రెండు బ్లాక్‌ల్లో 12 పులులు కనిపించడం కొన ఆశగా పులులు సంరక్షణ అధికారి చెప్పారు. ప్రపంచం మొత్తం మీద ప్రస్తుతం పులుల సంఖ్య నాలుగువేలలోనే ఉండగా ఇందులో సగానికి పైగా భారత్‌లోనే ఉన్నాయి. మనదేశం తరువాత రష్యా, ఇండోనేషియా, మలేసియా దేశాలలో పులులు సంచరిస్తున్నాయి. మనదేశంలో దాదాపు50వరకు పులుల అభయారణ్యాలు ఉన్నాయి. వీటిలో మధ్యప్రదేశ్‌లోని బంధల్ఘర్‌నేషనల్ పార్కు, కన్హానేషనల్ పార్కు, సాత్పురా నేషనల్ పార్కు, రాజస్థాన్‌లోని రణథంబోర్ నేషనల్ పార్కు, ఉత్తరాఖండ్‌లోని జిమ్‌కార్బెట్ నేషనల్‌పార్కు ప్రము ఖమైనవి. పులుల గణాంకాలను సేకరించడానికి అటవీ సిబ్బంది విలక్షణమైన పద్ధతిని అనుసరిస్తుంది. 1973లో ఈ మేరకు ప్రాజెక్టు టైగర్ ప్రారంభమయిన తరువాత పులుల పాదముద్రలను శాస్త్రీయంగా సేకరించడం జరుగుతోంది. మనిషికీ మనిషికి మధ్య వేలిముద్రలు ఏవిధంగా భిన్నంగా ఉంటాయో పులికి, పులికి మధ్య పాదముద్రలు భిన్నంగా ఉంటాయి. అడవిలోపులి అడుగుజాడ కనిపిస్తే దాని అంచుల ఆక్రుతిని కాగి తంపై ట్రేస్‌లా గీసుకుని ప్లాస్టర్ ద్రవాన్ని ఆట్రేస్ నుంచి తీసిన మూసలోపోసి, అది గట్టిపడిన తరువాత తీసి భద్రపరుస్తారు. మొత్తం మీద ఎన్నిరకాల పాదముద్రలు లభించాయో లెక్క చూసుకుని పులుల సంఖ్యను గణిస్తారు. అయితే ఈ విధంగానే పులులను అంతటా గణిస్తారని చెప్పలేం. రణదంబోర అభయారణ్యంలో కంప్యూటర్ సాయంతో పులుల పాదముద్రలను గణిస్తారు. కర్ణాటక అభయారణ్యంలో రేడియో కాలర్ విధానాన్ని రహస్య కెమెరాల సా యంతో పరారుణకిరణాల ఆధారంగా పులుల ఫొటోలు తీస్తారు. వైల్డ్‌లైఫ్ (ప్రొటె క్షన్) అమెండ్‌మెంట్ యాక్ట్ 2006 ప్రకారం దేశంలో ఎక్కడైనా సరే పులులను వేటాడితే తొలిసారి నేరానికి మూడు ఏళ్ల నుంచి ఏడు ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. 50వేల నుంచి రెండులక్షల వరకు జరిమానా విధి స్తారు. రెండోసారి ఈ నేరం చేస్తే ఏడు ఏళ్ల వరకు జైలు శిక్ష, ఐదు లక్షల నుంచి 50 లక్షలవరకు జరిమానా విధిస్తారు. ప్రపంచం మొత్తం మీద వందేళ్లక్రితం వరకు లక్ష పులు లుండేవి. అడవులు నశించడం, అక్రమంగా వేటలుసాగించడంవల్ల పులుల సంఖ్య రాను రాను క్షీణించడం జరుగుతోంది. మూడు నుంచి నాలుగు వేలకు మించి ఇప్పుడు పులులులేవు. గతంలో పులుల్లో తొమ్మిది జాతులుం డేవి. ఇప్పుడు ఆరుజాతులే మిగిలాయి. ఆ ఆరు జాతుల్లో రాయల్ బెంగాల్ టైగర్ ఒకటి ప్రముఖమైన తెగ. అదే మన జాతీయ జంతు వుగా గుర్తింపు పొందింది. శరీర భాగాలకు ప్రపంచ మార్కెట్లో డిమాండ్ ఎక్కువ. భారతదేశంలో ఈ శరీరభాగాల వ్యాపారం ముమ్మరంగా సాగుతోంది. మనదేశం కన్నా చైనాలో పులి చర్మాలు, శరీర భాగాల టోకు వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతోంది. భారత దేశం నుంచి చైనాకు అక్కడ నుంచి జపాన్, దక్షిణకొరియా, తైవాన్ వియత్నాం దేశాలకు పులుల శరీరభాగాలు రవాణా అవుతుం టాయి. వచ్చే కాలంలో భారతదేశంలో పెద్ద ఛాలెంజ్ ఏమిటంటే గ్రామీణ ప్రాంత ప్రజలను వన్యప్రాణ సంరక్షకులుగా మార్చడం. ఎందుకంటే మనదేశ జనాభా అడ్డూఅదుపులేకుండా పెరగడం, పులుల సంఖ్యను పెంపొందించడం ఇదంతా సంఘర్షణ వాతా వరణాన్ని మరింత సంక్లిష్టం చేస్తుంది. గ్రామీణుల్లో జంతువులపై భయాన్ని ప్రేరేపించడం కన్నా నరమాంసాహార పులులతో మచ్చికగా ఉండేలా చేయడమే ఉత్తమ మార్గం. అయితే అది నెరవేర్చడంలో వైఫల్యమే కనిపిస్తోంది.

ఢిల్లీ

న్యాయయుద్ధమా? ప్రజాయుద్ధమా?

మిట్టపల్లి శ్రీనివాస్

దేశరాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు మరో దెబ్బ తగిలింది. ఇది మామూలుది కాదు. తనకున్న 67 మంది ఎమ్మెల్యేల్లో 20 మందిని ఒకేసారి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఎన్నికల కమిషనర్ ఎకెజోతి సిఫారసుపై అనర్హులను చేయడం కేజ్రీవాల్‌ను రాజకీయ అయోమయంలోనికి నెట్టింది. ఇప్పటికిప్పుడు ప్రభుత్వానికి మెజార్టీ కోల్పోయే పరిస్థితిలేదు. కానీ ముమ్ముందు జరిగే రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయోనని ఆయన ఆందోళన చెందుతున్నారు. తనపార్టీ ఎమ్మెల్యేలను రాజకీయ కుట్రతో అనర్హులను చేసారని ఆయన ఆరోపిస్తూ న్యాయయుద్ధం చేస్తున్నారు. ఒకవైపు ఢిల్లీ కోర్టులో రాష్ట్రపతి కోవింద్ ఆదేశాలను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లువేయడమే కాకుండా అవసరమైతే బిజెపిని రాజకీయంగా సవాల్‌చేయడానికి మధ్యంతర ఎన్నికలకు కూడా సిద్ధమవుతున్నట్లుగా రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. అయితే దీనిపై రాజకీయ లాభనష్టాలపై ఆమ్ ఆద్మీపార్టీలో ఉన్నతస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. 2015లోఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఇక్కడ 70 సీట్లు ఉండగా 67 సీట్లను ఆమ్ ఆద్మీపార్టీ గెలుచుకుని దేశంలోనే చారిత్రక సంచలన విజయాన్ని సాధించింది. ఇందులో ప్రస్తుతం 20మందిని అనర్హులుగా ప్రకటించారు. అంటే ఇంకా 47మంది ఎమ్మెల్యేలుగా కొనసాగుతారు. ఢిల్లీఅసెంబ్లీలో సాధారణ మెజార్టీ అంటే 36మంది ఉంటేచాలు. దీనికంటే 11 మంది ఎమ్మెల్యేలు ఎక్కువగానే ఉన్నారు. అందుకే తక్షణంగా రాజకీయంగా కేజ్రీవాల్‌ప్రభుత్వానికి మైనార్టీ సమస్యలేదు. కానీ రాష్ట్రపతి నిర్ణయంవెనుక కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజకీయం ఉందని కేజ్రీవాల్ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ,ఆమ్ ఆద్మీకి మధ్యఢిల్లీలో ఎంతోకాలంగా రాజకీయ ఘర్షణలు జరుగుతున్నాయి. కేంద్ర పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉన్న ఢిల్లీలోనే ఆమ్ ఆద్మీ గెలవడమే కాకుండా ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు బిజెపి ప్రభుత్వాన్ని నరేంద్రమోడీని, ఆపార్టీ అధ్యక్షుడు అమిత్‌షా విధానాలను పనితీరును ఎక్కడ వీలుంటే అక్కడ విమర్శిస్తున్నారు. దీనికి ప్రతిస్పందనగా బిజెపికి కూడా వీలున్న అన్నిచోట్లా ఆమ్ ఆద్మీప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నాన్ని గతంలో చేసింది. ప్రస్తుతం కూడా చేస్తున్నది. కేజ్రీవాల్ తీసుకున్న అనేక విధాననిర్ణయాలను కేంద్రం కనుసన్నల్లోనడిచే లెఫ్టినెంట్ గవర్నర్ పలుసార్లు అడ్డుకున్నారు. చివరకు రాష్ట్రపతికూడా కేజ్రీవాల్‌నిర్ణయాలకు ఆమోదాలు తెలపలేదు. దీనితో పలు నిర్ణయాల విషయంలో కేజ్రీవాల్‌ముందుకు వెళ్లలేకపోతున్నారు. ఈ కారణంగా కేజ్రీవాల్‌కు కేంద్రానికి మధ్యఘర్షణ తప్పడం లేదు. ప్రస్తుతం 20 మంది ఎమ్మెల్యేల అనర్హతకు కారణం ఒక అడ్వకేట్ చేసిన ఫిర్యాదే. ఈ ఫిర్యాదును పరి



కేజ్రీవాల్



ఎకె జోతి

శీలించిన ఎన్నికల సంఘం కమిషనర్ ఎకెజోతి కేజ్రీవాల్ నియమించిన 20 మంది ఎమ్మెల్యేలుపార్లమెంటరీ కార్యదర్శులుగా లాభదాయకపదవుల్లో ఉన్నారని తేల్చారు. ఎమ్మెల్యేలుగా వేతనం పొందుతూ అదనంగా పార్లమెంటరీ సెక్రటరీలుగా ప్రభుత్వంనుంచి వివిధ రూపాల్లో ఆర్థికసాయం అందుకుంటున్నారని అందుకే ఇది లాభదాయక పదవులని ఆయన రిటైర్‌మెంట్ కావడానికి ఒకరోజుముందు కోవింద్‌కు సిఫారసులు పంపించారు. రిటైర్‌మెంట్‌కు ముందు జోతి చేసిన సిఫారసు వెనక కేంద్రం రాజకీయ కుట్ర ఉందని కేజ్రీవాల్ ఆయన ఎమ్మెల్యేలు ఆరోపిస్తూ ఆందోళన చేస్తున్న సమయంలోనే రాష్ట్రపతి కోవింద్ ఆసిఫారసుకు తక్షణమే ఆమోదం తెలపడం, సంబంధిత ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించడంకొన్నిరోజుల వ్యవధిలోనే జరిగిపోయాయి. దీనిపై తనవాదనలు వినిపించే అవకాశం ఎవ్వరూ ఇవ్వలేదని కేజ్రీవాల్ అంటూ రాష్ట్రపతి నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో న్యాయయుద్ధం చేస్తున్నారు. హైకోర్టు ఈ విషయంలో ఎలాంటి తీర్పు ఇస్తుందనేది దేశమంతటా ఉత్కంఠను రేపుతుంటే ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం పలురాష్ట్రాల్లో కలకలంరేపుతున్నది. ఎమ్మెల్యేలుగా ఉన్నవారికి అదనంగా ప్రభుత్వఖర్చుతో పదవులు ఇవ్వడం లాభదాయక పదవి అని చట్టం చెపుతున్నది. కానీ దేశంలో ఒక ఢిల్లీప్రభుత్వమే కాకుండా అనేక ప్రభుత్వాలు తనఎమ్మెల్యేలను అదుపులో ఉంచడానికి వారిని సంతోషపరచడానికి పార్లమెంటరీ కార్యదర్శులు లాంటి పోస్టులను సృష్టిస్తున్నాయి. ఈ కార్యదర్శులు ఆయా మంత్రిత్వశాఖలకు అనుబంధంగా పని చేస్తారు. వీరికి సెక్రటేరియట్‌లో కార్యాలయాలుంటాయి. మంత్రిత్వశాఖ వాహనాలను రవాణాకు ఉపయోగించుకుంటారు. కొన్నిచోట్ల అదనపువేతనాలను కూడా ఇస్తున్నారు. కానీ తన ప్రభుత్వం 20మంది ఎమ్మెల్యేలను పార్లమెంటరీకార్యదర్శులుగా నియమించినా ఎలాంటి వేతనాలను అదనపు భత్యాలను ఇవ్వడం లేదని ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థికభారం లేదని కేజ్రీవాల్ చెపుతున్నారు. కానీ ఆప్‌ప్రభుత్వం నియమించిన ఎమ్మెల్యేలు పార్లమెంటరీ కార్యదర్శులుగా ప్రభుత్వ ఖర్చుతోఆఫీసు కార్యాలయాన్ని, వాహనాలను వినియోగించుకుంటున్నారని ఇది లాభదాయక పదవులకిందకే వస్తుందంటూ జోతి తన సిఫారసును రాష్ట్రపతికి అందించడం దానిని ఆయన చకచకా ఆమోదించడంతో అనర్హతవేటు పడిపోయింది. ఇందులో కేబినెట్‌లో రవాణాశాఖమంత్రిగా ఉన్న కైలాస్ గెహ్లాట్ కూడా ఉన్నారు. దీనితో కేజ్రీవాల్ ఒకవైపు న్యాయయుద్ధంచేస్తూ మరోవైపు దీనిపై ప్రజల్లో వచ్చిన సానుభూతి ఆధారంగా మధ్యంతర ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని తన సన్నిహితులతో చర్చలు జరుపుతున్నారు. కానీ మెజార్టీఎమ్మెల్యేలు కేజ్రీవాల్ ప్రతిపాదనలు తిరస్కరిస్తున్నారు. మరోసారి మధ్యంతరంగా ఎన్నికలంటూ జరిగితే దానిని బిజెపి అవకాశంగా తీసుకుని తమను రాజకీయంగా దెబ్బతీయడం ఖాయమని వారంటున్నారు. నిజానికి కేజ్రీవాల్ ప్రభుత్వా నికి 2020దాకా గడువు ఉంది. 20మంది అనర్హులైనా 47 మందితో ఆయన ప్రభుత్వానికి ఎలాంటి ఢోకాలేదు.

అమెరికా


గండం గడిచిందా!

ఎ.వి.వి. ప్రసాద్

అమెరికా గత వారం ఒక అనూహ్యమైన సంక్షోభాన్ని చవిచూసింది. మొత్తం ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయాయి. ఆర్థిక లావాదేవీలన్నీ నిలిచిపోయాయి. గతఐదేళ్లలో ఎప్పుడు ఎరుగనంతటి ఆర్థిక సంక్షోభం, దానికి ప్రధాన కారణం – ఫెడరల్ ప్రభుత్వ మనుగడకు అవసరమైన స్వల్పకాల వ్యయానికి వీలుకల్పించే బిల్లుకు సెనెట్ అనుమతి ఇవ్వకపోవడం. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పదవిని చేపట్టి సరిగ్గా ఒక ఏడాది పూర్తయిన సందర్భంలోనే ఈ పరిణామం సంభవించడంతో ఆయన ప్రభుత్వం కూడా తొలిసారి సంక్షోభంలో చిక్కుకొంది. ప్రతిపక్ష డెమొక్రాట్లతో కొందరు అధికార రిపబ్లికన్లు కుమ్మక్కవడమే దీనివెనుక జరిగిన రాజకీయ నాటకంగా భావిస్తున్నారు. రిపబ్లికన్లకు అడుగడుగునా అడ్డుతగులుతూ ట్రంప్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టిస్తున్న డెమొక్రాట్లు ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం సమయంలో తమ ప్రతాపం చూపడంతో ట్రంప్ ప్రభుత్వానికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది.

రక్షణ శాఖకు, ఇతర ఫెడరల్ సంస్థలకు స్వల్పకాలిక సేవలు అందించడానికి ఉద్దేశించిన కీలక బిల్లును గత గురువారం (18, జనవరి) సెనెట్‌లో ప్రవేశపెట్టారు. ఇది ఆమోదానికి నోచుకొని ఉంటే దాదాపు ఫిబ్రవరి నెలాఖరుదాకా ప్రభుత్వానికి నిధుల కొరత ఏర్పడి ఉండేదికాదు. ఈ బిల్లును గట్టెక్కించడానికి చివరి నిముషంలో అటు డెమొక్రాట్లు, ఇటు రిపబ్లికన్లతో సమావేశాలు నిర్వహించినప్పటికి ప్రయోజనం లేకపోయింది. బిల్లు ఆమోదానికి అవసరమైన 60 ఓట్లు కూడా లభించని పరిస్థితి ఏర్పడడంతో ట్రంప్ ప్రభుత్వం గత పన్నెండు నెలల్లో మొదటిసారిగా పెను సంక్షోభంలోకి జారిపోయింది. అనుకూలంగా 48 ఓట్లు, వ్యతిరేకంగా 50ఓట్లు వచ్చాయి. ఈ అంశంలో డెమొక్రాట్లకు కొందరు రిపబ్లికన్లు సహకరించడం వల్లనే బిల్లుకు వ్యతిరేక ఓట్లు పెరిగాయి. ఇక్కడ ఇంకో కారణం కూడా కనిపిస్తోంది. అమెరికా నుంచి గెంటివేత ముప్పును ఎదుర్కొంటున్న అ క్రమ వలసదారుల అంశంపై ట్రంప్ తమతో చర్చలకు వచ్చేలా చేయడానికి డెమొక్రాట్లు బిల్లును అడ్డుకొనడానికి మరో కారణమై ఉంటుందని కూడా భావిస్తున్నారు. అందుకే డెమొక్రాట్లు అలాంటి ఎత్తుగడ వేసి ఉంటారని కూడా విశ్లేషకులు భావిస్తున్నారు.

పన్ను కోతలతో తాము సాధించిన అద్భుత విజయాలను ఓర్వలేకనే డెమొక్రాట్లు ఈ కుయుక్తులకు పాల్పడ్డారన్నది హిల్లరీ అనుచరుల అభిప్రాయం. 'అధ్యక్షుడుగా ఏడాది పూర్తవుతున్న నాకు డెమొక్రాట్లు ఇవ్వాలనుకొన్న కానుక ఇది' అంటూ ట్రంప్ చాలా నిర్వేదంగా భావించారంటే ఈ పరిణామంతో ఆయన ఎటువంటి కలత చెందారో అర్థమవుతుంది.



వైట్‌హౌస్


ప్రభుత్వం స్తంభించిపోయిన నేపథ్యంలో దాదాపు ఆరు లక్షల మంది ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులకు హాజరుకాలేని పరిస్థితిఏర్పడింది. ఈ ప్రతిష్టంభన సమయంలో వారికి వేతనం కూడా లభించని దుస్థితి. అత్యవసర సర్వీసు లు మినహా మిగిలిన అన్నిరకాల సర్వీసులు స్తంభించిపోవడంతో వివిధ ప్రాంతాల్లో వేల కోట్ల నష్టం వాటిల్లి తుదకు మార్కెట్లన్ని కూడా స్తంభించిపోయాయి. గత సోమవారం నుంచి ఈ ప్రతికూల ప్రభావం ఎక్కువవడంతో అమెరికా ఆర్థిక వ్యవస్థ మొత్తంగా కుప్పకూలే పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వ కార్యకలాపాలు ఇలా స్తంభించిపోయిన ఘటన చివరిసారి 2013లో సంభవించింది. అప్పటితో పోల్చితే ఇప్పటి ప్రజలకు ఎక్కువ ఇబ్బందులు తలెత్తలేదనీ, సైనిక కార్యకలాపాలు యధావిధిగా కొనసాగాయనీ అంటున్నారు. గతంలో 2013లో ఇలాంటి ఆర్థిక సంక్షోభం తలెత్తినపుడు దాదాపు 16 రోజులు ప్రభుత్వ కార్యకలాపాలన్ని స్తంభించిపోయాయి. దానితో పోల్చితే ఈసారి తీవ్రత ప్రభావం ఎక్కువే ఉన్నదనిపిస్తుంది. దానికంటె ముందు 1995-96లో కూడా ఇలాంటి పెనుసంక్షోభమే తలెత్తిందిగాని కొద్ది రోజుల్లోనే సమసిపోయింది. అయితే ఈసారి సంక్షోభ తీవ్రత అధికంగా ఉండడంతో నెల రోజులుపైనే ప్రజలు గడ్డుపరిస్థితులను ఎదుర్కొనవలసి ఉంటుందని అనుకొన్నారు గాని మూడు రోజుల్లోనే తిరిగి అదుపులోకి వచ్చింది. డెమొక్రాట్లు పునరాలోచించుకొని బిల్లుకు మద్దతు తెలపడంతో సమస్య ప్రస్తుతానికి సద్దుమణిగింది.

మొదట ససేమిరా అన్న డెమొక్రాట్లు చివరికి ఆ బిల్లును ఆమోదిస్తామని తెలుపడంతో సెనెట్81-18 ఓట్లు, ప్రతినిధుల సభలో 266-150 ఓట్లు వచ్చాయి. ఆకారణంగానే ట్రంప్ ప్రభుత్వం తిరిగి బతికిబట్టకట్టగలిగింది. చిన్న పిల్లలుగా ఉన్నప్పుడు అమెరికాలోకి వలస వచ్చిన వేలాది మంది వలసదారుల భవిష్యత్తుపై డెమొక్రాట్లతో ఒక ఒప్పందానికి రావడానికి ట్రంప్ అంగీకరించడం వల్లనే అమెరికా ద్రవ్యసంక్షోభం నుంచి గట్టెక్కినట్లుగా తెలుస్తోంది. ఫిబ్రవరి రెండో వారం వరకే సమస్య పరిష్కారమైందనీ, ఈలోగా ట్రంప్ ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి ప్రజా సమస్యలపై సరైన విధంగా స్పందించాలనీ డెమొక్రాట్లు అంటున్నారు. ట్రంప్ వైఖరి ఎలా ఉంటుందనే విషయంపైనే అమెరికన్ల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కూడా తెలుస్తోంది.

హఠాత్తుగా అమెరికా సంక్షోభంలో పడడంతో ట్రంప్ రాజీనామా చేస్తారనే ఊహాగానాలు కూడా వెల్లువెత్తాయి. అయితే మూడు రోజుల్లోనే ఆ సంక్షోభం పరిష్కారమవడంతో ట్రంప్ ప్రస్తుతానికి గండం నుంచి బయట పడినట్లుగా భావిస్తున్నారు. ఇక్కడ గమనించవలసిన విషయం ఒకటి ఉంది. ఏడాది క్రితం ఎన్నికల సమయంలో కేవలం సాధారణ మెజారిటీతో ట్రంప్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ ఏడాది పొడవునా ఆయన తీసుకొన్న నిర్ణయాలన్నీ వివాదాస్పదమైనవే కావడంతో క్రమంగా సంక్షోభంవైపు ఒరిగిపోయింది. మరో మూడేళ్ల పాటు ట్రంప్ ప్రభుత్వం కొనసాగాలంటే మరోసారి సంక్షోభంరాకుండా జాగ్రత్తపడవలసి ఉంది. రూపాయి ఖర్చు చేస్తే నాలుగు రూపాయలు రావాలను కొనే వ్యాపారవేత్త ట్రంప్‌కు ఇది తెలియదనుకోగలమా!

పేరుకి ప్రజాస్వామ్యమైనా పెత్తనం ఐఎఎస్‌లదే?



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

'హోలి రోమన్ ఎంపైర్ అని గొప్పగా చెప్పుకోవడమే కాని పాలనలో హోలి (పవిత్రత)కాని, రోమన్ (రోమనత్వం) కాని, ఎంపైర్ (రాజ్యం)కాని కనిపించదని ప్రముఖ తత్త్వవేత్త వాల్టేర్ వ్యాఖ్యలను భారత తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ ఇండియన్ సివిల్ సర్వీస్‌ను ప్రస్తావిస్తూ ఇండియన్ సివిల్ సర్వీస్‌లో భారతీయత (ఇండియన్)కాని, పౌరులు(సివిల్) కాని, సేవ (సర్వీస్) కాని కనిపించదు' అని వ్యాఖ్యానించారు. ఇండియన్‌సివిల్ సర్వీస్ ప్రస్తుతం ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌గా పేరు మార్చుకోవడం మినహా వాస్తవంలో ఎటువంటి మార్పులేకుండా తొలి ప్రధాన మంత్రి వ్యాఖ్యానించినట్టుగానే నేటికి కొనసాగుతుందని చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఐఎఎస్‌ల వైఖరికి నిరసనగా తానే స్వయంగా ధర్నా నిర్వహిస్తానని వ్యాఖ్యానించడం అందుకు నిదర్శనం. స్వాతంత్ర్యం లభించిన ఈ ఆరున్నర దశాబ్దాల పాలన పరిగణలోకి తీసుకొంటేపేరుకి ప్రజాస్వామ్యమైనా పెత్తనం మాత్రం అధికారులదే కొనసాగుతోంది. పురుషులందు పుణ్యపురుషులు వేరయా అన్నట్టుగా అధికారుల్లో ఐఎఎస్‌లు వేరని ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకొన్న అంశాలు చెబుతున్నాయి. అయితే ఇందుకు మన రాజకీయ వ్యవస్థ, నాయకత్వ స్థానాలలో ఉన్న నేతలు ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుంది.

బ్రిటిషుకాలంలో సివిల్ సర్వీస్ అధికారులు బ్రిటిషు రాణి ప్రతినిధులుగా పాలనపరమైన సూచనలు, సలహాలు ఇస్తూ విపరీతమైన అధికారాలు కలిగి పెత్తందారి స్వభావంతో వ్యవహరించేవారు. స్వాతంత్ర్య భారతదేశంలో నేడు ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రులకు ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారని చెప్పకతప్పదు. ఐఎఎస్‌లందరూ కేంద్రం పరిధిలో ఉంటారు. రాష్ట్రానికి కేటాయించిన ఐఎఎస్‌లు మాత్రం ముఖ్యమంత్రి నియంత్రణలో ఉంటారు. ఐఎఎస్‌లను ఏ విభాగంలో వినియోగించుకోవాలనే నిర్ణయంతోపాటు సర్వీస్ రికార్డులపై రిమార్క్స్ రాసే అధికారం రాష్ట్రంలో కేవలం ముఖ్యమంత్రికి మాత్రమే ఉంటుంది. అందుకే వారు ముఖ్యమంత్రులకు మాత్రమే జీహుజూర్ అంటారు. ముఖ్యమంత్రికి అనుగుణంగా వుంటూ ముఖ్యమంత్రి ఏ పనిచెప్పినా, 'వై' అని ప్రశ్నించకుండా 'ఎస్'అని అంటారు. ముఖ్యమంత్రి సమక్షంలో 'ఎస్' అని అంటే ఇక తమకు తిరుగులేదని వారికి తెలుసు. అంతేకాకుండా ముఖ్యమంత్రులు కూడా శాసనసభ్యులు లేదా ప్రతిపక్షపార్టీలు తనపై ఒత్తిడి చేయకుండా వుండటం కోసం ఐఎఎస్‌లకు అవసరా నికి మించి అధికారాలు ఇస్తున్నారు. కలెక్టర్లు ఎట్లాను తన చెప్పుచేతలలో వుంటారు. తన ఇష్టమైన పనులు చెప్పి చేయించుకోవచ్చు. ఇష్టం లేని పనులవిషయంలో ఆ నెపాన్ని ఐఎఎస్‌లపై నెట్టవచ్చుననే భావనవారిలో కనిపిస్తోంది. దాంతో ఐపిఎస్‌లైనా, శాసనసభ్యులైనాపాలనపరంగా తమపై ఆధారపడటం మినహా వారికి వేరే గత్యంతరం లేదని, పాలనా వ్యవహారాలు తమకు తెలిసినట్టుగా ఎవరికీ తెలియవనే భావనలో ఉంటారు. అందుకు ఇటీవల ఐపిఎస్‌లకు పాలనాపరమైన బిజినెస్ వ్యవహారాలు తెలి యవని ఐఎఎస్‌ల సంఘం నేతలు వ్యాఖ్యానించడం నిదర్శనం.

మనకు బ్రిటిషువారి నుంచి సంక్రమించిన వ్యవస్థ లలో సివిల్ సర్వీస్ ఒకటి. బ్రిటన్‌లో ఈ వ్యవస్థ సమూలంగా మార్పు చెందినా భారత్‌లో మాత్రం బ్రిటిషుకాలం నాటి విధానాలే కొనసాగు తున్నాయి. బ్రిటన్‌లో సివిల్ సర్వీస్ వ్యవస్థ ప్రారంభంకావడానికి ముందు హెచ్ఎంసిఎస్ (హర్‌మెజిస్టి సివిల్ సర్వీస్) వ్యవస్థ వుండేది. ఈ సివిల్ సర్వీస్‌అధికారులు పార్లమెంటుకు జవాబుదారీ కాదు. బ్రిటిషు రాణికి మాత్రమే జవాబుదారీగా వుండేవారు. రాణిగారి తరపున ఈ అధికారులే పాలన కొనసాగించేవారు. తర్వాత కాలంలో ఈస్ట్ ఇండియా కంపెనీ విస్తరించిన నేపథ్యంలో వ్యాపార దక్షతతోపాటు పాలనా వ్యవహారాలను చూడ టానికి అధి కారుల అవసరం ఏర్పడింది. ఆ నేపథ్యంలో ఈస్ట్ ఇండియాకంపెనీ లండన్ సమీపంలో1806లో ది ఈస్ట్ ఇండియా కంపెనీ సివిల్ సర్వీస్ కాలేజీని ప్రారంభించింది. అప్పటికే చైనాలో కొన సాగుతున్న సివిల్ పరిమితమైన హర్ మెజిస్టీ సివిల్ సర్వీస్ స్థానంలో ఇంపీరియల్ సివిల్ సర్వీస్ (ఐసిఎస్) వ్యవస్థ ప్రారంభమైంది. భారత దేశం విషయానికి వస్తే 1857 సిపాయిల తిరుగుబాటు ముందు వరకు ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన కొనసాగింది. సిపాయిల తిరుగుబాటు నేపథ్యంలో కంపెనీ స్థానంలో నేరుగా బ్రిటన్ ప్రభుత్వం భారతదేశ పాలనాపగ్గాలు చేపట్టి 1858లో ఇంపీరియల్ సివిల్ సర్వీస్ అధికారును భారతకు పంపడం ప్రారంభించారు. ఆ తర్వాత స్వదేశీ ఉద్యమాల నేపథ్యంలో భారతీయులను సంతృప్తిపరచడానికి ఇంపీరియల్ సివిల్ సర్వీస్ పేరును 1886-87లో ఇండియన్ సివిల్ సర్వీస్‌గా మార్చారు. స్వాతంత్ర్యం లభించి, దేశ విభజన జరిగి పాకిస్థాన్ ఏర్పడిన సమ యంలో భారత్‌లో ఇండియన్ సివిల్ సర్వీస్ కొనసాగినా పాకిస్థాన్ మాత్రం పేరును సివిల్‌సర్వీస్ ఆఫ్ పాకిస్థాన్ (సిఎస్‌పి)గా మార్పు చేసుకొంది. అపరిమితమైన అధికారాలు కలిగిన సివిల్ సర్వీస్ వ్యవస్థ బ్రిటన్‌లో గాడి తప్పింది. తమకున్న అపరిమిత మైన అధి కారాలను దుర్వినియోగం చేయడం, ఆస్తులు కూడపెట్టు కోవడం ఆనవాయితీగా మారింది. 1979లో మార్గెట్ థాచర్ ప్రధాన మంత్రి బాధ్యతలు స్వీకరించే నాటికి మంత్రులకంటే సివిల్ సర్వీస్ అధికారులే ఎక్కువగా అధికారాన్ని చెలాయించడాన్ని గమనించింది. బడ్జెట్ కేటాయింపులలో ప్రజాప్రతినిధుల కంటే అదికారుల మాటే చెల్లుబాటు అయ్యేది. దాంతో సివిల్ సర్వీస్ వ్యవస్థను సంస్కరించా లనే భావనకు వచ్చారు. అందులో భాగంగా సివిల్ అధికారుల సంఖ్య 7,32,000నుంచి 5,94,000లకు తగ్గించారు. మార్క్స్, స్పెన్సర్ సంస్థలకు సిఇఓగా పనిచేసిన డెరెక్‌రెనర్ ప్రధాని థాచర్‌కు సలహాదారుగా నియమితులయ్యారు. ఆతర్వాత రెనర్ చేసిన అధ్యయనం ద్వారా సివిల్ సర్వీస్ ద్వారా ఎదురవుతున్న ఇబ్బందులను

> బ్రిటన్‌లో సివిల్ సర్వీస్ వ్యవస్థ ప్రారంభం కావడానికి ముందు హెచ్ఎంసిఎస్ (హర్‌మెజిస్టి సివిల్ సర్వీస్) వ్యవస్థ వుండేది. ఈ సివిల్ సర్వీస్ అధికారులు పార్లమెంటుకు జవాబుదారీ కాదు. బ్రిటిషు రాణికి మాత్రమే జవాబుదారీగా వుండే వారు. రాణిగారి తరపున ఈ అధికారులే పాలన కొనసాగించే వారు. తర్వాత కాలంలో ఈస్ట్ ఇండియా కంపెనీ విస్తరించిన నేపథ్యంలో వ్యాపార దక్షతతోపాటు పాలనా వ్యవహారాలను చూడటానికి అధికారుల అవసరం ఏర్పడింది. ఆ నేపథ్యంలో ఈస్ట్ ఇండియాకంపెనీ లండన్ సమీపంలో1806లో ది ఈస్ట్ ఇండియా కంపెనీ సివిల్ సర్వీస్ కాలేజీని ప్రారంభించింది. అప్పటికే చైనాలో కొనసాగుతున్న సివిల్ పరిమితమైన హర్ మెజిస్టీ సివిల్ సర్వీస్ స్థానంలో ఇంపీరియల్ సివిల్ సర్వీస్ (ఐసిఎస్) వ్యవస్థ ప్రారంభమైంది.

తెలుసుకొన్నారు. చివరకు1981లో సివిల్ సర్వీస్ అధికారా లను ప్రధాన మంత్రి, కేబినెట్ కార్యాలయానికి దాఖలు చేస్తూ సివిల్ సర్వీస్ వ్యవస్థను రద్దు చేస్తున్నట్లు థాచర్ ప్రకటించారు. తర్వాత సివిల్ సర్వీస్ స్థానంలో 'మినిస్' అనే వ్యవస్థను ఏర్పాటు చేశారు. అయితే థాచర్ సంస్కరణలు కూడా కొంత మేరకు ఫలితాలు ఇచ్చినా అధికారులలో ఇంకా బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం కొనసాగడాన్ని గుర్తించి 1992నుంచి సిటిజన్ చాప్టర్ విధానం ప్రవేశపెట్టారు. ఈవిధంగా సివిల్ సర్వీస్ వ్యవస్థ ప్రారంభమై బ్రిటన్‌లో సివిల్‌సర్వీస్ వ్యవస్థను ఎప్పటికప్పుడు సంస్క రిస్తుండగా భారత్‌లో మాత్రం బ్రిటిష్ కాలం నాటి విధానాలతో సివిల్ సర్వీస్‌అధికారులు తమ పెత్తనాన్ని కొనసాగిస్తున్నారని చెప్పడంకోసమే ఈవివరాలన్నీ చెప్పాల్సి వచ్చింది. ముఖ్యమంత్రి స్వయంగా ధర్నాచేస్తానని ప్రకటించారంటే ఇక వివిధ శాఖల మంత్రుల పరిస్థితి ఎలా వుంటుందో ప్రజలు అర్థం చేసుకొంటున్నారు. ఐఎఎస్‌ల ఈ తీరుకు ఒక విధంగా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నేతలే కారణంగా చెప్పాల్సి ఉంటుంది. రాష్ట్రంలో జరిగే ప్రతి పని తన కనుసన్నలలోనే జరగాలనే భావన, రాజకీయ అభద్రత భావంతో మంత్రులు నిర్వహించాల్సిన పనులను ఆయా శాఖలకు సంబంధించిన ఐఎఎస్‌ల ద్వారా నిర్వహించడం వల్లఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఐఎఎస్‌లకు అపరిమితమైన అధికా రాలను అప్పగించడం వల్ల మంత్రులు డమ్మీలుగా మారుతున్నారు. మేము మీ (ముఖ్యమంత్రుల) కనుసన్నలలో పనిచేస్తున్నప్పుడు ఆ మాత్రం అధికారం చెలాయించకుండా ఎలా వుంటామనే ధోరణి ఐఎఎస్‌లలో కనిపిస్తోంది. నేతల అభద్రత, రాజకీయ ఎత్తుగడల నేపథ్యంలో పేరుకు ప్రజాస్వామ్యం అయినా అధికారం మొత్తం ఐఎఎస్‌ల చేతిలోనే వుంటోంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినతర్వాత మండలవ్యవస్థ ప్రారంభమైనప్పుడు నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత ఇచ్చిఐఎఎస్ అధికారుల అపరిమితమైన అధికారాలను కొంత తగ్గించాలని ప్రయత్నించారు. జిల్లా ప్రజాపరిషత్ వ్యవస్థ ప్రారంభమైనప్పుడు జిల్లాకలెక్టర్లు జిల్లాపరిషత్ సమావేశాలకు కేవలం ఆహ్వానితులుగా మాత్రమే వచ్చేవారు. కలెక్టరుకు ఓటింగ్ హక్కు వుండేది కాదు. కొంతకాలం జిల్లా సమీక్షమండలి సమావేశాలకుజిల్లాపరిషత్ ఛైర్మన్ అధ్యక్షునిగా, కలెక్టరును కన్వీనరుగా చేశారు. అదే విధంగా గ్రామాధికారుల వ్యవస్థను రద్దుచేయడం ద్వారారెవెన్యూ విభాగం మూలాలను కూడా సంస్కరించే ప్రయత్నం చేశారు. అయితే తర్వాత కాలంలో ముఖ్యమంత్రిగా వచ్చిన చంద్రబాబు నాయుడు అధికారులకు అపరిమితమైన ప్రాధాన్యత ఇచ్చారు ఏకం గా తానుకూడా ఒక అధికారి (సిఇవో)ననే తరహా వ్యవహరించారు. నాడు బ్రిటిషు రాణిసివిల్ సర్వెంట్లను తన ప్రతి నిధులుగా భావించినట్లుగా చంద్రబాబు నాయుడుతోపాటు కాంగ్రెస్ హయాంలోని మెజారిటీ ముఖ్యమంత్రులు ఐఎఎస్ అధికారాలను పబ్లిక్ సర్వెంట్ అనే ధోరణిలో కాకుండా తనప్రతినిధులుగాను, తనకు వ్యతిరేకంగా పనిచేసేరాజకీయ నాయకులను నియంత్రించ డానికి వినియోగించే వ్యవస్థగా భావించారు. పర్యవసానంగానే నేడు ఐఎఎస్ అధికారాలను ప్రశ్నించే అవకాశం కూడా లేకుండా పోతోంది. ఎంతటి అధికారి అయిన ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే.

పథకం ప్రకారమే యోగా టీచర్ హత్య

ఆర్థిక, వివాహేతర సంబంధాలే కారణం
నిందితుడు రమణ ఓ పాత్రికేయుడు
హతుడు, నిందితుడి మధ్య పాత గొడవలు
హత్యలో ముగ్గురుకి పైగా ప్రమేయం
కీలకం కానున్న సిసి పుటేజీలు


వెంకటరమణ(ఫైల్)

ప్రభాతవార్త, విశాఖపట్నం: విశాఖనగరం నేర ప్రవృత్తి పట్టణంగా మారుతోంది. నగరంలో వేళ్ళూనుతున్న హత్యాసంస్కృతిపై దృష్టి సారించక పోతే మరిన్ని దారుణాలు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా శుక్రవారం రాత్రి 10 నుంచి 11 గంటల మధ్య మ(ద్రిపాలెం సమీపంలో ఓ యోగా టీచర్‌ను అత్యంత దారుణంగా దుండగులు హతమార్చారు. పాత కక్షలతోపాటు వివాహేతర సంబంధాలు కూడా ఈ హత్యకు కారణమై ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. సీసీ పుటేజీల ఆధారంగా హత్యలో సుమారు మూడు నుంచి నలుగురు పాల్గొన్నట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఎంతో కక్ష పూరితంగా రాడ్లతో తలపై మోది హత మార్చారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెలితే యోగా టీచర్ వెంకటరమణ మ(ద్రిపాలెం పోలీసు క్యార్టర్స్ సమీపంలో నివాసముంటున్నాడు. శుక్రవారం రాత్రి పది గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు అతని ఇంటికి వెళ్లి మాట్లాడే పని ఉందని ఇంటి నుంచి కూత వేటు దూరంలోకి తీసుకు వెళ్ళారు. వారి మధ్య కొంత సేపు వాగ్వాదం జరిగింది. అనంతరం ఇనుప రాడ్లు తీసి వెంకటరమణపై వరుస దాడి చేసి హతమార్చేశారు. మృతుడు రమణకు ఇద్దరు భార్యలుగా తెలుస్తోంది. వీరిలో మొదటి భార్య సత్యవేణి కాగా రెండవ భార్య పద్మ. సత్యవేణి విడాకులు తీసుకున్న అనంతరం యోగా నేర్చే సహ ఉద్యోగిని పద్మను రమణ ఇష్టపడి రెండవ వివాహం చేసుకున్నట్టు తెలుస్తోంది. అయితే పద్మకు కూడా గతంలో వివాహం జరిగి భర్తను వదిలి దూరంగా ఉంటూ వెంకటరమణకు దగ్గరైనట్టు స్థానికులు చెప్తున్నారు. అయితే వీరి మధ్య ఆర్థిక లావాదేవీలు వివాహేతుర సంబంధాలు కూడా ఉండడంతో ఈ హత్య జరిగి ఉంటుందని తెలుస్తోంది. వియత్నాంలో యోగా టీచర్‌గా వెంటకరమణ పని చేసేవాడు. అయితే అతని తల్లి మృతి చెందడంతో గత ఏడాది వియత్నాం నుంచి స్వదేశానికి వచ్చాడు. ఆసమయంలోనే కిలపర్తి వెంకటరమణ అనే పాత్రి కేయుడితో కొన్ని గొడవలు జరిగాయి. గోపాలపట్నం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ సమయంలో మృతుడి పాస్‌పోర్టును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో విదేశాలకు వెళ్ళలేని పరిస్థితులు లేకపోవడంతో మృతుడువిశాఖలోనే ఉండాల్సి వచ్చింది. వీరి మధ్య తగాదాలు రాజీకి రావాలంటే కిలపర్తి వెంకటరమణ కేసు ఉప సంహరించు కోవాలి, ఇందుకుగాను ఆయన రెండు లక్షల రూపాయలు సెటిల్‌మెంట్ కోరాడు. ఇంతలో హత్య జరగడంపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. కిలపర్తి వెంకట రమణ, పాత్రికేయుడు కిలపర్తి వెంకటరమణ ఈ హత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. వాస్తవానికి కిలపర్తి కొడుకు ప్రస్తుతం వియత్నాంలో యోగా టీచర్‌గా పని చేస్తు న్నాడు. ఒక వేల కేసు వాపస్ తీసుకుంటే మృతుడు వెంకటరమణ తిరిగి వియత్నాంకు వెళ్ళే అవకాశాలు ఉంటాయని అదే జరిగితే తన కుమారుడికి ఉద్యోగం పోయే అవకాశం ఉంటుందన్న భావనతోనే కిలపర్తి ఈ హత్యకు రూపకల్పన చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. సీసీ కెమెరా పుటేజీల ఆధారంగా నలుగురు వ్యక్తులు కలిసి హత్య చేసినట్టు పోలీసులు గుర్తించారు. సంఘటనా ప్రాంతానికి వెళ్ళిన ఏసీపీ ఎల్ అర్జున్, సిఐ మళ్ళ శేషు కేసు దర్యాప్తు చేస్తున్నారు. అయితే కిలపర్తి వెంకట రమణపై గతంలో కూడా కేసులు ఉండడంతో ఆయా కేసులకు సంబంధించి పోలీసులు కూపీ లాగుతున్నారు.

గతంలో కూడా రౌడీ షీటర్ గేదెలరాజు హత్య కేసులో క్షత్రియభేరి పత్రిక ముసుగులో భూపతి రాజు శ్రీనివాసరాజు హత్యకు తెగబడడాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ కేసును పోలీసులు ప్రతిష్టాత్మకంగా దర్యాప్తు చేస్తున్నారు.


శనివారం అమ్మవారి మెమొంటో ప్రవీణ్ తొగాడియాకు అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మను దర్శించుకున్న ప్రవీణ్‌బాయ్ తొగాడియా

విజయవాడ (ఇంద్రకీలాద్రి) జనవరి 27, ప్రభాతవార్త: విహెచ్‌పి వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ బాయ్ తొగాడియా శనివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయంలో ఆయనకు పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకర్, ఎఇఓ అచ్యుతరామయ్యలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం పలుకగా, వెలగపూడి శంకర్, అచ్యుత రామయ్యలు అమ్మవారి మెమొంటో, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

అవినీతిరహిత సమాజ స్థాపనకు ప్రజల సహకారం అవసరం

ఎసిబి నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి అమరనాథ్‌రెడ్డి


శనివారం నెల్లూరు ఎసిబి నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు, తదితరులు

నెల్లూరుక్రైం, జనవరి 27 ప్రభాతవార్త: అవినీతి లేని సమాజ స్థాపనకు అన్నీ వర్గాల ప్రజల సమిష్టి సహకారం అవసరమని రాష్ట్ర పరిశ్రమలశాఖ, జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి ఎన్ అమరనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మూలాపేట బట్వాడిపాళెం వద్ద రూ.95లక్షలతో నిర్మించిన అవినీతి నిరోధకశాఖ నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ గతంలో నూతన రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)కు ఎక్కడ స్వంత భవనాలు లేవని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏసీబీ స్వంత భవనాల నిర్మాణానికి రూ.16కోట్లును మంజూరు చేశారని తెలిపారు. తక్కువ సమయంలోనే నెల్లూరులో అత్యాధునికంగా ఏసీబీ భవనాన్ని నిర్మించారన్నారు. భవన నిర్మాణాన్ని ఎప్పటికప్పుడు ఆ శాఖ డీజీ ఠాకూర్ పర్యవేక్షిస్తూ ఎంతోగానో కృషిచేశారని, ఈ సందర్భంగా ఆయనను ప్రత్యేక అభినందించారు. అదేవిధంగా త్వరలో నెల్లూరులో నూతన ఏసీబీ కోర్టు కూడా నిర్మించాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్ర మున్సిపల్‌శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ 3300 చదరపు అడుగుల వైశాల్యంలో అతిస్వల్పకాలంలో ఏసీబీ భవనాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో నాలుగు జిల్లాలో స్వంత భవనాలు నిర్మించామని, అందుకు అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ జనరల్ ఆర్‌పి ఠాకూర్ కృషి ఎంతో ఉందన్నారు. త్వరలో 13 జిల్లాలో ఏసీబీ స్వంత భవనాలను నిర్మించడం జరుగుతుందన్నారు. వ్యవసాయశాఖమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి కేసులు తగ్గాలని అభిలషించారు. అవినీతి వల్ల పేద ప్రజలు నష్టపోకూడదని, అందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. అవినీతి తగ్గిపోయి నిజాయితీతో కూడిన సమాజం ఏర్పడటమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ జనరల్ ఆర్‌పి ఠాకూర్ మాట్లాడుతూ అవినీతి నిరోధకశాఖ చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరిస్తూ ముఖ్యమంత్రి ప్రోత్సాహంతోనే తాము ముందుకు వెళుతున్నామన్నారు. సిఎం ఏసీబీ భవనాల నిర్మాణానికి రూ.16కోట్లు విడుదల చేశారని, ఇప్పటి వరకు రూ.10కోట్లతో 4 భవనాలను నిర్మించుకున్నామని తెలిపారు. 2017లో తమశాఖ అతిపెద్ద అవినీతి అధికారులను పట్టుకోవడం జరిగిందని, ఒక స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టం ద్వారా తాము పనిచేస్తున్నామన్నారు. అలాగే 1100 ఫోన్ ద్వారా తాము అనేక చర్యలు తీసుకుంటున్నామని డీజీ ఠాకూర్ తెలిపారు. అనంతరం ఏసీబీ కార్యాలయ ఆవరణంలో మంత్రులు, డీజీ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి, ఏసీబీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ పి హరికుమార్, జిల్లా కలెక్టర్ ఆర్ ముత్యాలరాజు, జిల్లా ఎస్పి పిహెచ్‌డి రామకృష్ణ, మేయర్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి, జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చాట్ల నరసింహారావు, టిడిపి అధికార ప్రతినిధి నూనె మల్లికార్జునయాదవ్, ఓఎస్‌డి అబ్రహం ఎరికన్, ఏసీబీ డిఎస్పీలు పరమేశ్వరరెడ్డి, తిరుమలేశ్వరరెడ్డి, తోట ప్రభాకర్, నగర డిఎస్పీ మురళికృష్ణ, ఇంటెలిజెన్స్ డిఎస్పీ చెంచుబాబు, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎసిబి వలలో అవినీతి ఇంజినీర్

రూ.15వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన కార్పొరేషన్ డిఇ



స్వాధీనం చేసుకున్న డబ్బు. డిఇ సుబ్రమణ్యంను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న ఏసిబి అధికారులు

కర్నూలు, జనవరి 27, ప్రభాతవార్త: కర్నూలు నగరంలోని కల్లూరుకు చెందిన డి భాష కర్నూలు కార్పొరేషన్‌లో ఏవన్ కాంట్రాక్టర్‌గా కొనసాగుతున్నాడు. నగరశివార్లలోని 20 వార్డు పరిధిలోని నిర్మల్‌నగర్‌లో రూ.45లక్షలతో సిమెంట్ రోడ్డు వేసేందుకు 2016లో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం టెండర్లను పిలిచింది. టెండర్లలో 22 శాతం లెస్‌కు దాఖలు చేసి బాష ఆ పనులను దక్కించుకున్నాడు. నిర్ణీత సమయం మేరకు అటు ఇటుగా పని పూర్తి చేశాడు. చేసిన పనికి రూ.21.37 లక్షల బిల్లు కోసం అధికారికి మొర పెట్టుకున్నాడు. పని ముగియడంతో ఏఇ స్థాయి నుంచి డిఇ వరకు బిల్లు వెళ్లింది. అయితే ఈ పనులకు బిల్లు చేయాలంటే తనకు రూ.30 వేల వరకు లంచం ఇవ్వాలని డిఇ సుబ్రమణ్యం డిమాండ్ చేశాడు. సిసి రోడ్డు పని లెస్‌కు దాఖలు చేసి పూర్తి చేయడంతో తనకు ఎటువంటి లాభం లేకపోగా, నష్టం కలిగిందని, లంచం ఇవ్వలేనని చేతులెత్తేశాడు. దీంతో చేసేది లేక భాష బిల్లులను పై స్థాయి అధికారుల వద్దకు పంపకుండా తన వద్దే ఉంచుకున్న డిఇ సుబ్రమణ్యం అదిగో,ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ వచ్చాడు. ఆరు నెలలుగా తన వద్దే బిల్లులు ఉంచుకోవడంతో ఈ విషయంపై పలుమార్లు డిఇని బాష నిలదీశాడు. అయితే తను కోరిన విధంగా లెక్క ఇస్తే తప్ప బిల్లులను పైకి పంపేది లేదంటూ కరాఖండిగా చెప్పడంతో చేసేది లేక కాంట్రాక్టర్ కర్నూలు జిల్లా అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించాడు. డిఇ కోరిన విధంగా కాకుండా రూ.15వేలు లంచం ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్న కాంట్రా క్టర్ అవినీతి నిరోధక శాఖ అధికారులు వేసిన ఉచ్చు మేరకు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో డిఇ సుబ్రమణ్యంకు నగర పాలక సంస్థలోని కార్యాలయంలో రూ.15వేలు లంచం ఇస్తుండగా ఏసిబి డిఎస్‌పి జయ రామ రాజు, సిఐలు ఖాదర్ బాష, నాగభూషణం తమ సిబ్బందితో కలిసి వల పన్ని పట్టుకున్నారు. దీంతో ఒక్కసారిగా విస్తు పోయిన డిఇ చేసేది లేక తన అవినీతి బాగోతాన్ని ఒప్పుకున్నాడు. దీంతో అతన్ని వెంటనే అదుపు లోకి తీసుకున్న ఏసిబి అధికారులు తమ కార్యాలయానికి తరలించారు. అతన్ని అవినీతి చిట్టాను పూర్తిస్థాయిలో విప్పే యత్నం చేస్తున్నారు.

ఏది ఏమైన కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలో రూ.కోట్ల పనులు జరుగు తుండగా,వీటి నాణ్యతను బేరీజు వేసి బిల్లులకు పంపాల్సిన ఇంజనీర్లు ఇవన్ని పట్టక తమ జేబులు నింపుతే చాలన్నట్లుగా పర్సంటేజీల మత్తులో మునిగి తేలుతున్నారు. ఈ క్రమంలో అవినీతి నిరో ధక శాఖ అధికారుల ఉచ్చులో ఏకంగా డిఇ స్థాయి ఇంజనీర్ చిక్కడంతో కర్నూలు కార్పొరేషన్ లోని వివిధవిభాగాల్లోని ఉద్యోగుల్లో గుబులు నెలకొంది.

వార్త, హైదరాబాద్, ఆదివారం, జనవరి 28, 2018

ఇరిగేషన్ ప్రాజెక్టులకు అంతర్జాతీయ ప్రశంసలు

46వేల చెరువులను దశల వారీగా పునరుద్ధరణ చేస్తున్నాం

చెరువులపై ఆధారపడే వారికి జీవన భృతి దొరుకుతుంది

దేశంలో అధికంగాచెరువులు ఉన్న తెలంగాణ: ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.కె.జోషి

19దేశాల ప్రతినిధులతో సమావేశం, జలసౌధలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్



శనివారం హైదరాబాద్‌లో పవర్ ప్రజెంటేషన్ ఇస్తున్న ప్రభుత్వ ప్రత్యేకాధికారి ఎస్‌కె.జోషి

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: రాష్ట్రంలో చేపడుతున్న మిషన్ కాకతీయ పథకం, కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి అంతర్జాతీయంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇరిగేషన్ రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, చేపట్టిన పథకాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.కె.జోషి జలసౌధ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 19దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అధ్యయనం కోసం నాలుగు వారాల పర్యటనలో భాగంగా వారు హైదరాబాద్ చేరుకున్నారు. ఇందులో భాగంగానే ఇరిగేషన్ రంగంలో ప్రగతిని తెలుసుకునేందుకు అడ్మినిస్ట్రేటీవ్ కాలేజ్ ఆఫ్ ఇండియా విదేశీ ప్రతినిధులు పర్యటనను సమన్వయం పరుస్తున్నారు. సాగునీటి పథకాలపై ప్రభుత్వం ఇచ్చిన ప్రజెంటేషన్ పట్ల విదేశీ ప్రతినిధులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మూడున్న సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఇరిగేషన్ రంగంలో సాధించిన ప్రగతిని వారికి వివరించారు. తెలంగాణ ఏర్పడకముందు సుమారు 80,000 చిన్న నీటి పారుదల వనరులు ఉండగా, అర్బనైజేషన్, తదితర కారణాల వల్ల అందులో సగం కనుమరుగు అయ్యాయన్నారు. గొలుసుకట్టు చెరువులతో పాటు మొత్తం చిన్న నీటి వనరులను పరిరక్షించేందుకు, వాటిని పునరుద్ధణకు, పునర్మించడానికి చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రూపకల్పన చేశారన్నారు. 46,000 చెరువులను దశల వారీగా పునరుద్ధించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. మిషన్ కాకతీయ కార్యక్రమం అమలులో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయ న్నారు. తెలంగాణ గ్రామీణ ఆర్థిక, సామాజిక స్థితి గతులలో అనూహ్యమైన మార్పులు వస్తున్నాయని సిఎస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి చెరువును నిండుకుండా మార్చేందుకు చేపట్టిన బృహత్ యజ్ఞం అన్నారు. ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు ఈ పథకం విజయవంతానికి ప్రతి వారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్నామన్నారు. నిరంతరం పర్యవేక్షిస్తున్న కారణంగా సానుకూల ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. చెరువు మీద ఆధారపడి వ్యవసాయం చేసే రైతుతో పాటు, ఆ చెరువును నమ్ముకున్న రజక, బెస్త, ముదిరాజులకు జీవన భృతికి దొరుకుందని జోషి వివరించారు. తెలంగాణలో జలవనరులు, నీటి లభ్యత పెంచడమే మిషన్ కాకతీయ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. దేశంలోనే అత్యధిక చెరువులున్న రాష్ట్రంగా తెలంగాణాకు చరిత్ర ఉందన్నారు. యేడాదికి 25శాతం చెరువుల చొప్పున మిషన్ కాకతీయ కింద అభివృద్ధిపరుస్తూ, నాగుళ్లేలో మొత్తం చెరువులకు పూర్వవైభవం తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ సమాజం కూడా మిషన్ కాకతీయ గ్రేటర్ అటూ అధయనం చేస్తుందన్నారు. మిచిగాన్ యూనివర్సిటీ విద్యార్థులు కొందరు తెలంగాణలో పర్యటించి రిసెర్చ్ కూడా చేశారని జోషి వివరించారు. తెలంగాణ ప్రజలు, రైతుల జీవితాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయబోతున్న కాళేశ్వరం ప్రాజెక్టు గురించి విదేశీ ప్రతినిధులకు ప్రభుత్వం స్పెషల్ చీఫ్ సెక్రటరీ వివరించినప్పుడు ఆయా ప్రతినిధులు విస్తుబోయారు. 80వేల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తమ ప్రభుత్వం చేపట్టిందన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం దగ్గర మూడు చోట్ల నిర్మిస్తున్న భారీ బ్యారేజీలు, మూడు పంపుహౌజ్‌లు, పొడవైన సొరంగాలు, భూగర్భంలో అబ్బురపరిచే సర్జ్ పూల్స్ గురించి జోషి వివరించారు. 90రోజుల పాటు రోజు రెండు టిఎంసిల ఎత్తిపోయడానికి ఈభారీ ఇరిగేషన్ పథకాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. 18.26లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి తీసుకురావడం, మరో 18.82 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యమన్నారు. మొత్తంగా 40లక్షల ఎకరాలకు సాగునీరు అందనుందని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి దాని ప్రయోజనాల గురించి కూడా జోషి వివరించారు. దక్షిణాఫ్రికా, ఇథియోపియా, శ్రీలంక తదితర దేశాల ప్రతినిధుల తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కాళేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టుకు ఆర్థిక వనరులు సమకూర్చుకున్న విధానాలు, ఇలాంటి ప్రాజెక్టు వల్ల విశాల ప్రాతిపదికన రైతులు, ఇతర రంగాల వారికి ఒనగూరుతున్న ప్రయోజనాలు, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసే తీరు వంటి అంశాలపై ప్రభుత్వం సిఎస్ అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న కారణంగా వార్షిక బడ్జెట్‌లో 2.5శాతాన్ని ఈ రంగానికే కేటాయిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌తో పాటు కూడా కమిషనర్ డా.మలూ స్ర్ మైనర్ ఇరిగేషన్ సిఇలు సురేష్‌శ్యాం సుందర్, ఆస్కి ప్రోగ్రాం డైరక్టర్ డా.పి.సుభాషిణి, రాజ్ కిరణ్‌లు పాల్గొన్నారు.



శనివారం హైదరాబాద్‌లో ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సిద్దిపేట నేతలు

సిఎంకు అహంకారం ఎక్కువైంది

పదవి పోయే రోజులు దగ్గరలోనే: పిసిసి చీఫ్ ఉత్తమ్

ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెల్‌లో చేరిన సిద్దిపేట నేతలు

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు అహంకారం ఎక్కువైందని, ఆయనను ప్రజలు గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఉత్తమ్ సమక్షంలో సిద్దిపేట్ జిల్లాకు చెందిన వందలాది నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసి యావత్తు తెలంగాణను దోచుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మందకృష్ణ మాదిగ తన ఇంట్లో దీక్ష చేస్తుంటే అరెస్టు చేసి జైల్లో పెట్టారని విమర్శించారు. నేరెళ్లలో దళితను, ఖమ్మంలో గిరిజనులను మల్లన్న సాగర్‌లో రైతులను అణచివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నియంతల పాలనకు తీసిపోదన్నారు.సిఎం కొడుకు సూటు బూటు వేసుకుని విదేశాలు తిరుగుతన్నారని, ఇప్పటి వరకు ఒక్కపైసా పెట్టుబడులు రాలేదన్నారు. కెసిఆర్ రూ.500కోట్లతో భవనం కట్టుకుని విలాసాలు చేస్తున్నారని విమర్శించారు. సిఎం నియోజకవర్గంలోనే ఆత్మహత్యలు ఎక్కువైయ్యాని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి చేనేత విభాగం చైర్మన్ గూడురు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి ప్రాజెక్టు పెండింగ్ పనులను వర్షాకాలంలోపు పూర్తిచేయాలి: మంత్రి హరీష్‌రావు



శనివారం జలసౌధలో అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: కల్వకుర్తి ప్రాజెక్టు కింద పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని వచ్చే వర్షాకాలం నాటికి పూర్తిచేయాలని ఇరిగేషన్‌శాఖ మంత్రి హరీష్‌రావు అధికారులను ఆదేశించారు. శనివారం జలసౌధలో నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి పనులను సమీక్షించారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యుడు మర్రి జనార్ధన్‌రెడ్డి ఇటీవల జరిపిన జలవిజయ యాత్ర సందర్భంగా వచ్చిన విజ్ఞప్తులను మంత్రి పరిశీలించారు. సుమారుగా 60కి పైగా వచ్చిన విజ్ఞప్తులపై వెంటనే స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెల్కపల్లి మండలం లక్నారం గ్రామం నుంచి ఎంఎల్ఎ పాదయాత్ర జరిపారు. నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పరిధిలోని నాగర్ కర్నూల్, బిజినేపల్లి, తిమ్మాజిపేట, తాడూరు, తెల క్పల్లి మండలాల్లో కల్వకుర్తి ప్యాకేజీ 29,30ల పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. 2016-17 సంవత్సరంలో కల్వకుర్తి కింద 280 చెరువులు నింపగా, ఈ యేడాది 350 చెరువులను నింపినట్లు అధికరాఉలు తెలిపారు. అందులో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 120 చెరువుల నింపినట్లు తెలిపారు. కల్వకుర్తి కింద మొత్తం ఆయకట్లు 4.25లక్షల ఎకరాలు కాగా గత యేడాది యాసంగిలో రెండు లక్షల ఎకరాలకు సాగునీటిని సరఫరా చేసినట్లు ఇరిగేషన్ అధికారులకు తెలిపారు. 29,30 ప్యాకేజీలలో మిగిలపోయిన డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ పనులు వచ్చే వానాకాలం నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. ఒప్పందం ప్రకారం గడువులోపు ఈ పనులను చేయకపోతే నిబంధనల ప్రకారం సంబంధిత ఏజెన్సీని తొలగించి ఇతర ఏజెన్సీలతో పనులు చేయించాలని ఆదేశించారు. వెంటనే ఏజెన్సీని పిలిపించి మాట్లాడాలని కోరారు. కల్వకుర్తి మెయిన్ కెనాల్‌తో సహా డిస్ట్రిబ్యూటరీ కింద మిగిలిన పనులన్నింటిని ఖరీఫ్ నాటికి పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్ఏ మర్రి జనార్ధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ సిఈ ఖగేందర్‌రావు, ఎస్ఈ భద్రయ్య, జెడ్‌పిటిని, ఎంపిటిసి సర్పంచులు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కాకతీయ కెనాల్‌కు గండి

కరీంనగర్, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాకతీయ కాల్వకు అనుబంధ కాల్వైన డి 83/డి ఉపకాల్వ శనివారం తెల్లవారుజామున గండీ పడింది. కాల్వ సామర్థ్యం 180 క్యూసెక్యూలు కాగా శుక్రవారం రాత్రి 170 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ధర్మారం శివారు యూటి దగ్గర బలహీనంగా వున్నా ఆనకట్టకు గండీపడి నీరు వృదాగా పోయింది. సమీప గ్రామాల ప్రజల సమాచారం మేరకు సంబంధిత అధికారులు డి 83 ప్రధాన ద్వారం వద్ద గెట్లు మూసివేసి నీటి వృదాను అరికట్టారు. సమాచారం అందుకున్న ప్రభుత్వ ఛీఫ్‌విప్ కొప్పుల సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి సమీపించారు. వెంటనే మరమత్తులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

వరంగల్ స్మార్ట్ సిటీ పనులపై సమీక్ష

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: వరంగల్ స్మార్ట్ సిటీ పనులను గడువులోపు పూర్తిచేయాలని అదనపు సెక్రటరీ సమీర్ శర్మ అధికారులకు సూచించారు. శనివారం స్మార్ట్ సిటీ పనులకు సంబంధించి మున్సిపల్ శాఖ కార్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ అరవిద్‌కుమార్, ఎంఎయుడి డైరక్టర్ డా.టి.కె.శ్రీదేవి, వరంగల్ మేయర్ ఎన్.నరేందర్, కమిషనర్ శృతి ఓజాతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులు, భద్రకాళి చెరువు, హెరిటేజ్ వాక్, స్మార్ట్ లైబ్రరీ, వెయ్యి స్థంబాల గుడి, పద్మాక్షి టెంపుల్, ఇంకుడు గుంతలు, వరద నీటి కాలు పనులను సంబంధించి అంశాలపై ఆయన సీమక్షించారు. ప్రాంతాల వారీగా రహదారుల అభివృద్ధి సమీక్షించారు. ఈసందర్భంగా మొదటి దశలో ఉన్న రహదారులను ఈ యేడాది చివరి నాటికి పూర్తిచేయాలన్నారు. రెండో దశకు సంబంధించి స్మార్ట్ రోడ్లకు టెండర్లను వచ్చే నెలలో పిలువాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళిక చేయాలన్నారు. కాకతీయ మ్యుజికల్ గార్డెన్ ఐకానిక్‌గా మార్చాలన్నారు.

భవనంపైనుంచి పడి మహిళ మృతి

పెంచుకున్న కుక్క కారణంగానే ప్రమాదం జరిగింది: మృతురాలి భర్త

అల్లుడే తమ కూతుర్ని పోట్టన పెట్టుకున్నాడు: మృతురాలి బంధువుల ఆరోపణ

మలేషియన్ టౌన్ షిప్, జనవరి 27 ప్రభాతవార్త: అనుమా నాస్పద స్థితిలో ఓ ఇల్లాలు భవనం పై నుంచి పడి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి శ్రీనిధి గార్డెన్ అపార్టుమెంట్‌లో సాయిప్రసాద్ ముదిరాజ్ కుటుంబం నివాసం ఉంటుంది. సోమాజీగూడలోని రాజేష్ బండారి కుమార్తె లాడ్లి ముదిరాజ్ (24) 2015 లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం సాయిప్రసాద్ ఓ ప్రైవేటు సంస్థలో టెంకాలర్ పని చేస్తున్నాడు. లాడ్లి ఆమేజాన్ సంస్థలో పని చేస్తుంది. శుక్రవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో సాయిప్రసాద్ అతని సోదరి సుధారాణి, లాడ్లి, భవనం ఐదో అంతస్తుకు పెంపుడు కుక్కతో కలిసి చేరుకున్నారు. సరదగా మాట్లాడుతుండగా లాడ్లి భవనం రేలింగ్ పై కూర్చునేందుకు ప్రయత్నించగా అదే సమయంలో తమ పెంపుడు కుక్క లాడ్లి పైకి దూకగా ఈ క్రమంలో లాడ్లి భవనం పై నుండి కిందపడిందని, సాయిప్రసాద్ అతని సోదరి సుధారాణి తెలిపారు. వెంటనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. లాడ్లి తండ్రి రాజేష్ బండారి మాత్రం తమ కూమార్తె చావుకి అల్లుడే కారణం అంటూ పోలీసులకు ఫిర్యాదు చేయగా నింధితుడు సాయిప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు

ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచడంలో ప్రభుత్వం విఫలం: టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ



శనివారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ

మలేషియన్‌టౌన్‌షిప్, జనవరి 27, ప్రభాతవార్త: ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెందిందని టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ అన్నారు. శనివారం కెపిహెచ్‌బికాలనీలో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావుతో కలిసి టిడిపి బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నర యేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వ ం ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. ప్రజల సోమ్ముతో ప్రగతి భవన్‌ను నిర్మించుకొన్న ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుంటే ప్రజాంధోళనలు చేస్తామన్నారు. అనంతరం బస్తీలలో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కార్మిక నాయకుడు పెద్దిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రభుత్వానికి తగిన గుణపాఠవ చెప్పాలన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ చౌదరి, అశోక్‌గౌడ్, హరిచందర్, కట్టా నర్సింగ్‌రావు, నాని, నారాయణరాజు, భద్రం, మైనార్టీ నాయకులు సత్తార్, మస్తాన్, శ్రీను, రామయ్య, మణి, లత, భారతీ, ఇందిరతో పాటు కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో 'రాష్ట్ర ప్రభుత్వంపై ఎలుగెత్తిన గళం-దళిత్ అదాలత్' కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో 'రాష్ట్ర ప్రభుత్వంపై ఎలుగెత్తిన గళం-దళిత్ ఆదాలత్' కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నారు. దీనికి సంబందించిన వాల్ పోస్టర్‌ను శనివారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేశారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ మాట్లాడుతూ ఎస్సీ ఉద్యోగ రిజర్వేషన్ల అమలు తీరుపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్లులేని దళితులకు రెండు పడకల ఇళ్లు నిర్మించి ఇస్తామని కేసిఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినా, నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. స్పెషల్ డ్రైవ్ కింద ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి కుమారి బంగారు శృతి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి జాజుల గౌరి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ప్రతాప్, గంగరాజు, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌బాగ్దే, అధికార ప్రతినిధులు రామకృష్ణ, పరిమల్‌కుమార్, వాల్మీకి సెల్ కన్వీనర్ సతీష్, కాంతిలాల్, ఎస్సీ మోర్చా నగర అధ్యక్షులు మాదరి చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

వానాకాలం సాగుకు సిద్ధం కావాలి

విస్తీర్ణంపై వాస్తవ వివరాలు సేకరించండి: మంత్రి పోచారం



శనివారం హైదరాబాద్‌లో అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి పోచారం

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: వచ్చే ఖరీఫ్ సాగుకు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని వ్యవసాయ శాఖా మంత్రి పిశ్రీనివాసరెడ్డి అన్నారు. క్షేత్ర స్థాయిలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా వ్యవసాయ ఉత్పాదకాల విషయంలో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి కూడా ప్రోత్సాహకరంగా ఉందని, ప్రాజెక్టుల కింద నీటి సదుపాయం ఉన్న చోట్ల సెంటు భూమి కూడా వృద్ధాపోకుండా సాగు చేపట్టాలన్నారు. సాగు విస్తీర్ణాన్ని వాస్తవంగా సేకరించాలని ఆదేశించారు. గత సారి వానాకాలం కన్నా యాసంగిలోనే సాగు ఎక్కువైందని చెప్పారు. పత్తి, కంది, మిరప, పసుపు పంటలు కొనసాగుతున్న చోట కాకుండా మిగిలిన చోటల్లా యాసంగిలో పంటలు వేశారన్నారు. కాగా మార్చి 11న రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను ఇవ్వబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈలోగా రైతుకున్న మొత్తం విస్తీర్ణంలో సాగుకు యోగ్యం కాని భూముల వివరాలను పక్కగా సేకరించాలని సూచించారు. వచ్చేనెల మొదటి వారంలో 851 ఎఒఓ పోస్టులతో కలిపి మొత్తం 2,638 ఎఇఒలతో జిల్లాల వారీగా సమావేశ్వాలు ఏర్పాటు చేసి వారికి దిశానిర్దేశం చేయనున్నట్లు వివరించారు. రైతు సమన్వయ సమితులతో కూడా సమావేశాలను నిర్వహిస్తామన్నారు. పచ్చిరొట్ట వేసుకునేలా రైతును ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. యాసంగి పంట అయిన వెంటనే పచ్చిరొట్టకు కావాల్సిన విత్తనాల అంచనాల వివరాలను తెలియచేయాలన్నారు. పిఎం కెఎస్‌వై నిధులతో గ్రామాల్లో భూగర్భ జలాలు పెంచేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఫసల్ బీమా యోజన గడువు తేదీల విషయమై కేంద్రంతో సంప్రదిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. యాసంగి పంటలు కోతకు వచ్చే లోగా పంట కోత యంత్రాలను అందచేయాలని సూచించారు. వచ్చే నెల 17వ తేదీన ఖమ్మం, కొత్తగూడెంలో వెయ్యి ట్రాక్టర్లను పంపిణీ చేస్తామన్నారు. అదేవిధంగా మిగిలిన జిల్లాల్లో ట్రాక్టర్ మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారధి, కమిషనర్ డా.ఎం.జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల నుండి నట్టల నివారణ మందుల పంపిణీ: మంత్రి తలసాని



శనివారం సచివాలయంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: వచ్చే నెల నుండి నట్టల నివారణ మందులను పంపిణీ చేయనున్నట్లు పశుసంవర్థక శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ చెప్పారు. రానున్న వేసవిలో జీవాలకు గ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. సచివాలయంలో శనివారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ గడ్డి సాగు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. జీవాల ఆరోగ్య పరిరక్షణ పట్ల తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య సేవల కోసం కాల్‌సెంటర్లపై వత్తిడి పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఉన్న సిబ్బందిని పెంచాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పెరిగిన గొర్రెల సంఖ్యను గమనంలోకి తీసుకుని ప్రతీ పశు వైద్య శాలల్లో జీవాలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ముందుల విషయమై పర్యవేక్షించాలని ఆదేశించారు. పంపిణీ చేసిన గొర్రెలన్నింటికీ బీమా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గోపాలమిత్రులకు కనీస భృతి చెల్లించేందుకు అధ్యయనం చేయాలని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న గొర్రెల పెంపకం దార్ల ఎక్స్ గ్రేషియా చెల్లింపును పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని వెల్లడించారు. గొర్రెల షెడ్డు నిమిత్తం ప్రభు త్వం లక్ష రూపాయల ఆర్థిఖ సాయాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. చేపల విక్రయానికి ఇంటి గ్రేటెడ్, హోల్‌సేల్, రిటైల్ మార్కెట్ల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని తెలియచేశారు. పర్యాటక ప్రాంతాలు, పార్కులు, హైవేల వెంట చేపల వంటకాల విక్రయాలు జరిగేవిధ:గా కియోస్కులు ఏర్పాటు చేయాలన్నారు. విజయ డెయిరీ విక్రయాలను పెంచేందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పశుసంవర్థక శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, మత్స్య శాఖ కమి షనర్ సువర్ణ, విజయ డెయిరీ ఎండి నిర్మల తది తరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతులకు తిలోదకాలు ఇస్తున్న సిఎం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడి

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: పరుషపద జాలంతో దూషించారనే నెపంతో ఐపిసి 506,507 సెక్షన్ కింద నేరంగా గుర్తించి, న్యాయ స్థానం విచారణ లేకుండానే కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజాస్వామ్య పద్ధతులకు ముఖ్యమంత్రి తిలోదకాలు ఇస్తున్నారన్నారు. ఇప్పటికే పోలీసులు విచ్చల విడిగా ఉద్యమాలను అణిచి వేయడానికి అక్రమ కేసులతో జైలు పాలుచేస్తున్నారన్నారు. 506,507 సెక్షన్లు కాగి ్నజబుల్‌గా చేస్తే పోలీసులకు పట్టపగ్గాలుండవన్నారు. ప్రభుత్వ పెద్దలు కూడా ప్రతిపక్షల మీద పరుషపదజాలం ఉపయోగించారనే నెపంతో కేసులు పెట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇది కేవలం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడకుండా గొంతు నొక్కేందుకు ఉద్దేశించినదే కాదన్నారు. కావున 506,507 సెక్షన్‌లకు కోర్టు అనుమతితోనే కేసు నమోదు చేసే విధానాన్నే కొనసాగించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు.

తెలంగాణ గెజిటెడ్ అధికారులందరూ

బంగారు తెలంగాణ కోసం పాటుపడాలి: ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన గెజిటెడ్ అధికారులు బంగారు తెలంగాణ నిర్మాణం కోసం అహర్నిశలు పాటుపడాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఛైర్మన్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే వి. శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఈసందర్బంగా అధ్యక్షురాలు వి. మమత మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రాల్లో హెచ్‌ఆర్ఎ 20% ఇవ్వాలని అన్ని శాఖల్లో క్యాడర్ సంఖ్య పెంచాలనీ, కొత్త జిల్లాల ప్రతిపాదికన ఉద్యోగాల తుది కేటాయింపులు చేసి బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కాగా 31 జిల్లాలు ఏర్పడిన తర్వాత కొత్త జిల్లాలకు కొన్నింటికి సంఘం కమిటీలను ఏరాపటు చేసిందని, అయితే కొన్ని జిల్లాల అధ్యక్షులు అక్కడి అధికారుల సమస్యలు, పర్యవేక్షణ మొదలైన కార్యక్రమాల సత్వర పరిష్కారానికి సమన్వయకర్తలుగా ఉమ్మడి జిల్లాల ప్రతిపాదికన నియమించామన్నారు. వి. శ్రీనివాస్‌గౌడ్, టిజవోస్ అధ్యక్షురాఉల వి. మమతల చేతుల మీదుగా సంబంధిత జిల్లా సమన్వయకర్తలకు నియామకపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎ. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రవిందర్‌కుమార్, కృష్ణమూర్తి, మోహన్‌సింగ్, జగన్‌మోహన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

రైతులు రూపొందించిన విత్తన చట్టంపై అవగాహన పెంపొందించాలి: వ్యవసాయశాఖ కార్యదర్శి సి.పార్ధసారధి

రాజేంద్రనగర్, జనవరి 27 ప్రభాతవార్త: రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో రైతులు తాము ఏళ్ల తరబడి సాగుచేస్తున్న పంట రకాలు మేథో సంపత్తి హక్కుల కోసం నమోదుచేయడంపై వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు,కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి సి.పార్ధసారధి అన్నారు.రైతుల హక్కులు వ్యవసాయ జీవ వైవిధ్యంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం,పంట రకాల సంరక్షణ,రైతు హక్కుల సాధికారత సంస్థ,భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ప్రాంతీయ సదస్సును ఆయన శనివారం ప్రారంభించారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వాతావరణ పిరిస్థితులకు అనుగుణంగా ఎన్నో ఎళ్ళుగా రైతులు తమ పొలాల్లో సాగుచేస్తున్న పంటలపై హక్కులు పొందడానికి సి.పి.వి అండ్ ఎఫ్.ఆర్‌లో నమోదు చేసుకోవడానికి ఉన్న నిబంధనలు,ధరఖాస్తులు నింపడంవంటి పలుఅంశాలలో రైతులలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల హక్కులను కాపాడటంపై రూపొందించిన ఈ చట్టం యొక్క అంశాలపై స్థానిక భాషలలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రచరణలు తీసుకు రావాల్సి ఉందని సూచించారు. సి.పి.వి అండ్ ఎఫ్.ఆర్ అథారిటీ చట్టంపై పెద్ద ఎత్తున రైతులలో అవగాహన పెంచడానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి సీడ్స్ ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ అథారిటి చైర్మెన్ డా.బి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలపై అణచివేతను ఖండించిన స్త్రీవాదం

'ఏ వరూ ఆడవాళ్లుగా పుట్టరు, తయారవుతారు' అంటారు ప్రసిద్ధ ఫ్రెంచి స్త్రీవాద రచయిత్రి సిమోన్‌దబూవుఆర్ తన గ్రంథం 'సెకండ్ సెక్స్'లో. ఆ విషయాన్ని వివరిస్తూ ఆమె ఇంకా ఇలా అంటుంది. 'సంఘంలో ఈనాటి స్త్రీ రూపాన్ని ఏ జీవ, మానసిక, ఆర్థిక కారణాలూ నిర్ణయించవు. ఈ నాగరికతే మొత్తంగా ఆమె రూపాన్ని తయారు చేసింది. పురుషుడికీ కొజ్జాకీ మధ్య ఉన్న మనిషి ఆమె. ఆమెనే ఈ సమాజం ఆడదంటుంది. ఆమె ద్వితీయ' అంటారామె. మగ ఆడ జాతుల మధ్య సంబంధం రెండు ఎలక్ట్రిక్ పోల్‌ల మధ్య సంబంధం వంటిది. మగవాడు ధనతటస్థ శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తాడు. మనిషి అంటే సాధారణంగా మగవాడనే అర్థం గనుక. కాని స్త్రీ మాత్రం ఋణశక్తికి మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుంది. ఆమెను పరిమిత పరిధిలోనే నిర్వచిస్తారు...' అంటారామె. సంసార జీవితంలో భార్య భర్త ఆస్తి. ఆమెను ఒక వ్యక్తిగాగాక, సుఖాను భవాన్నిచ్చే ఒక వస్తువుగా భావిస్తాడు. సెక్స్ కోరికలు ఇద్దరికీ సమానమే అయినా, ఆ కోరికను ఆమె వ్యక్తం చెయ్యకూడదు. అలా వ్యక్తం చేస్తే బరి తెగించిందిగా భావిస్తాడు. స్త్రీకి ఎలాంటి వ్యక్తిత్వం ఉండకూడదు. తండ్రో కొడుకో ఏది చెబితే అది చెయ్యాలి. సొంత ఆలోచనలు పనికిరావు. ఆమె గట్టిగా నవ్వకూడదు. గట్టిగా మాట్లాడకూడదు. పరాయి వ్యక్తులవంక చూడకూడదు. తల ఎత్తి రోడ్డు మధ్య నడిస్తే మగరాయుడంటారు. ఈ కాలంలో ఆర్థికావసరాల రీత్యా కొందరు స్త్రీలు బయటకు వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నా, ఆమె సంపాదన భర్తదే. ఆమె జీతాన్ని ఎలా ఖర్చుపెట్టాలో అతడే నిర్ణయిస్తాడు. ఆస్తిపై కూడా ఆమెకు ఎలాంటి హక్కు లేదు. కొత్త చట్టాల వల్ల ఆమెకూ తండ్రి ఆస్తిలో హక్కు కల్పించినా, అది ఎంత వరకూ అమలు జరిగేదీ సందేహాస్పదమే. రిజర్వేషన్ల వల్ల కొన్ని రాజకీయ పదవులకు స్త్రీలు ఎన్నికవుతున్నా, వాటిని నిర్వహించేది వారి భర్తలే!



శ్రమ విషయానికి వస్తే స్త్రీలను అబలగా చూస్తుంది సమాజం. ఆమె శ్రమ లేనిదే ఇల్లు గడవకపోయినప్పటికీ, దాన్నొక శ్రమగా గుర్తించదు. శ్రామికవర్గం చేసే పనుల్లో కూడా ఆమె ఎంతో దోపిడీకి గురవుతుంది. పురుషులకన్నా తక్కువవేతనమిచ్చి ఆమె శ్రమ శక్తిని మరింత దోచుకుంటున్నారు. పుష్పవతి కావడం, గర్భధారణ ఆమె బలహీనతలుగాను, అవి లేకపోవడం తమ ఆధిక్యతకు చిహ్నం గాను పురుషులు భావిస్తున్నారు. అయితే అవి ప్రకృతి సహజమైనవి. ప్రకృతి నిర్దేశించిన అంశాలబట్టి అల్పత్వం, ఆధిక్యం ఉండదు. స్త్రీని అణచి ఉంచి ఆమెను తమ బానిసగా నిలిపి ఉంచుకోవడానికి పురుషాధిక్యత సమాజం ఎన్నో సాధనాలు కనిపెట్టింది. స్త్రీకి సిగ్గు, శీలం, పాతివ్రత్యం, సహనం వంటి గుణాలు సహజమైనవిగా పురాణ, మత గ్రంథాల ద్వారా ప్రచారం చేశారు. పురుషుడికి సుఖాన్నిచ్చి, పిల్లల్ని కని అతని వంశాన్ని ఉద్ధరించి, చాకిరీ చేసి, పైగా విధేయురాలిగా పడి ఉండటమే తమకు సహజ సిద్ధమైన విధి అని స్త్రీలే భావించేట్లుగా ఆ భావజాలం పని చేసింది.

అయితే స్త్రీకి పురుషుడి అవసరం ఎంత ఉందో, పురుషుడికి స్త్రీ కూడా అంతే అవసరం! అటువంటప్పుడు ఆమె తక్కువా కాదు, అతడు ఎక్కువా కాదు. ఇద్దరూ మానవులన్న గుర్తింపు, సమానమన్న భావన ఉన్నప్పుడు సమస్యలు లేకుండా కుటుంబం సుఖసంతోషాలతో జీవించవచ్చు. ఘర్షణ లేని ప్రశాంత జీవితం గడపవచ్చు. అటువంటి సమానత్వాన్ని సాధించడం కోసం, తమపై సాగుతున్న అణచివేతను ప్రతిఘటించడానికి ఆధునిక స్త్రీ పోరాడుతోంది. దాన్ని సమర్థించాల్సిన బాధ్యత విజ్ఞులైన అందరిమీదా ఉంది.

వివక్ష: స్త్రీలపై రకరకాలుగా వివక్ష ప్రదర్శించ బడుతుంది. కుటుంబంలోనే వివక్షకు గురవుతుంది. స్వతంత్రంగా ఆమె ఏ పనీ చెయ్యకూడదు. అలా చేసే హక్కు పురుషుడిదే. పురుషులచేత వివక్షకు గురయ్యే స్త్రీలే ఇతర స్త్రీలను పురుషుల కన్నా తక్కువగా చూడటం ఈ పితృస్వామ్య మాయాజాలం! పెళ్ళైన తర్వాత స్త్రీ పుట్టింటి నుండి భర్తింటికి వెళ్ళడం కూడా వివక్షవల్లే కదా!

శ్రీమతి రాసిన 'పెద్దవ్వనీ చెప్తా' కవితలో తల్లే తన పిల్లల్లో మగ పిల్లల పట్ల పక్షపాతాన్ని ప్రదర్శిస్తూ, ఆడ పిల్లల పట్ల వివక్ష చూపడాన్ని విమర్శిస్తారు. మగ పిల్లల్ని 'ప్లస్'లుగాను, ఆడపిల్లల్ని 'మైనస్'లుగాను భావించడం ఈ అణచివేతలో ఒక భాగమే. తన తమ్ముడితో పాటు తనను కూడా సమానంగా ఆదరించడానికి తాతయ్యతో దెబ్బలాడిన అమ్మే, కొడుకుని ఆదరిస్తూ, తనని నిరాదరించడాన్ని ఆ చిన్నారి జీర్ణించుకోలేక నిస్సహాయతతో ఇలా అనుకుంటుంది.

'కానీ ఇప్పుడు నేనేం చెయ్యగలను, పెద్దయ్యాక ఓ ప్రయత్నం చేస్తా
నాకూ ఒకమ్మాయి పుట్టాక, అమ్మకు తన తప్పేమిటో తెలిసేలా చేస్తా'

అత్తింటి నుంచి చుట్టం చూపుగా పుట్టింటికి వచ్చి, ఆ పుట్టింట్లో గడిచిపోయిన బాల్య స్మృతుల్ని నెమరు వేసుకుంటున్న ఓ కూతురి గురించి కె.వరలక్ష్మి 'ఆ ఇంట్లోనే' అనే కవిత రాశారు. 'ఆ మూల మూలల్లో నా బాల్యం దాక్కొంది' అంటారామె. చిన్నప్పటి అనుభవాలు ఎవరికైనా మధురంగానే ఉంటాయి. పెళ్ళైన ఆడపిల్లకి మరింత మధురంగా ఉంటాయి. చిన్నప్పటి అల్లరి, తమ్ముణ్ణి ఎత్తుకోబోయి కింద పడెయ్యడం, దొంగతనంగా వెన్న తినడం, వీధి మెట్లమీద అమ్మ జడ వెయ్యడం, పందిరి కింద తమ్ముడూ తాను ఒకరికొకరు అన్నం ముద్దలు తినిపించుకోవడం అన్నీ ఆమెకు గుర్తే. ఆ రోజులు తిరిగి రావని బాధపడుతుందామె. అయితే తమ్ముడు మాత్రం వాటన్నింటినీ మర్చిపోయాడు.

'వాడిప్పుడు అనుభూతుల్ని ఆదమరచిన, రెక్కలొచ్చిన పక్షి' తాను మాత్రం వాటిని తల్చుకుంటూ దుఃఖిస్తున్న 'రెక్కలు కత్తిరించి మరో గూటికి తరలించబడిన నిస్సహాయ తూనీగని' అంటారామె. రజియా బేగం రాసిన 'అలాగే అన్నారు' అనే చిన్న కవితలో స్త్రీలు చిన్నప్పట్నుంచి స్వతంత్రంగా పని చేయడాన్ని ఎలా నిరోధిస్తున్నారో చెబుతారామె. బాల్యంలో 'చిన్న పిల్లవి నీకేం తెల్సు కూర్చో' అన్నారు. వృద్ధాప్యంలో 'ముసల్దా నివి ఇంకేం చేస్తావ్ కూర్చో'! అన్నారంటారామె. అంజన రాసిన 'అమ్మ-బొమ్మ' అనే మినీ కవితలో బాల్యంలో బొమ్మలాటలో అమ్మ పాత్ర ధరించినందుకు సంతోషించిందామె. అయితే నిజ జీవితంలో అమ్మ అయినా, భర్త చేతిలో బొమ్మలా మారడాన్ని' ఇపుడు అమ్మను నేనే? బొమ్మను నేనే' అంటూ విమర్శిస్తారు.

శిక్షణ

భర్తలకి లొంగి ఉండేట్లు స్త్రీలకి చిన్నప్పట్నుంచే శిక్షణ ఇస్తారు. రకరకాలుగా భయపెట్టే మొగుడి మాటకు ఎదురు చెప్పకుండా అణిగి మణిగి ఉండేలా తర్ఫీదు చేస్తారు మగవాళ్లతో పాటు ఆడవాళ్లు కూడా. ఈ విభాగంలో గల ఒకే ఒక్క చిన్న కవిత 'బందిపోట్లు'లో ఈ విషయాన్ని సావిత్రి వివరిస్తారు. 'పాఠం ఒప్పచెప్పకపోతే పెళ్ళిచేస్తా'నని పంతులుగారు; **'ఆఫీసులో నా మొగుడున్నాడు అవసరమొచ్చినా సెలవివ్వడ'**ని అన్నయ్య; 'వాడికేం మగమహారాజు' అని ఆడామగా-అన్నప్పుడే 'పెళ్ళంటే' 'పెద్ద శిక్ష' అని, 'మొగుడంటే' స్వేచ్ఛా భక్షకుడ'ని అర్థమయిందనీ అంటారామె.


నిజస్థితి: స్త్రీని దేవతగా పరిగణిస్తున్నట్లు పురాణాల్లో ఒక పక్క పైకి కనిపించినా, ఆమె వాస్తవిక స్థితి అత్యంత హీనమయినదన్న విషయం మరోపక్క ఆ కథల్లోనే కనిపిస్తుంది. ఆమె స్థితి జంతువులకన్నా హీనంగా ఉన్నదని వ్యంగ్యంగా ఏలూరి పార్వతి ఒక చక్కటి చిక్కటి కవితలో వల్లించడం 'సిగ్గు సిగ్గు' అనే కవితలో కనిపిస్తుంది. వ్యర్థ పదం ఒక్కటి కూడా లేకుండా, భావాన్ని సూటిగా స్పష్టంగా తక్కువ పదాల్లో చెప్పడాన్ని శిల్పంగా విమర్శకులు పరిగణిస్తారు.

'ఛ! ఏం బతుకిది ఇంత కంటే జంతువు జన్మ నయమని/గోడమీద గొంగళి పురుగునడిగా కొన్నాళ్లు నాలా జీవించమని అంతటి స్తబ్ద జీవితం నేగడప లేనంది' అంటూ, స్త్రీల బతుకు గొంగళి పురుగుకన్నా స్తబ్దంగా, గాడిదకన్నా సహనంగా, కుక్కకన్నా విశ్వాసంగా ఉంటూ, ప్రేమను పంచి ప్రాణాలిస్తున్నా, వారి మీద పురుషుడు కృతఘ్నుడై అత్యాచారాలు చేస్తూండడాన్ని ఒక ఉల్లేఖా లంకారం సహాయంతో శక్తి వంతంగా వర్ణించారామె. అసంకల్పితంగా, అంత ర్నిహితంగా ఉన్న ఈ అలంకారం శిల్పానికి గుదిబండలాకాక, సహజ సౌందర్యా న్నిచ్చింది.

గుర్తింపు: స్త్రీకూడా పురుషుడివలె సాటి మనిషే అయినా, రెండవ తరగతి పౌరురాలి గానే చూడబడుతోంది. ఇంటిలో అయినా, సమాజంలో అయినా ఆమెకు గుర్తింపు పురుషుడి ద్వారా తప్ప, సొంతంగా లేదు. పురుషుడి వెన్నంటి ఉండే నీడలా చూడబడుతోంది. ఇది నేటి ఆధునిక స్త్రీకి దుర్భరంగా ఉండటంలో ఆశ్చర్యంలేదు. ఈ విభాగంలో మొదట ఎన్ జయ రాసిన రెండు కవితలు చూద్దాం. అందులో మొదటిది 'నీడలు' అనే కవి. తండ్రిగా, భర్తగా, కొడుకుగా పురుషుడి సాహచర్యాన్ని ఆమె 'నీడ'గా అభివర్ణిస్తూ, ఆ నీడ దుష్ప్రభావాన్ని' 'సర్వపరిష్వంగంగా చెబుతారామె.

'నీడ చల్లని రక్షణ ఇస్తేనేమి? బతుకు ఓడిపోయిన యుద్ధ ఖైదీ మర్రి చెట్టునీడలో మొక్క ఎదుగదు'

పురుషుడి ద్వారా వచ్చే గుర్తింపును 'నుదుటిపై మిసెస్ సో అండ్ సో పచ్చబొట్టు' గా చమత్కరిస్తారామె. ఈమె రెండో కవిత 'సగం ప్రపంచం'లో వెలుగు యొక్క నీడే చీకటి అయినట్లుగా స్త్రీలు కూడా పురుషుడి నీడలా ఉంటున్నారంటారు. అర్థనారీశ్వరుడు కూడా పురుషుడి ఆధిక్యతకు చిహ్నంగానే ఉన్నట్లు, ఆకాశంలో సగంగా స్త్రీని సంభావించినా, అందులో కూడా పురుషాధిక్యతే ఉందంటారామె. 'తివాచీ' అనే కవితలో వాణీరంగారావు పురుషుడికి యవ్వనం వీడిన స్త్రీ నీడగా మారుతుం దంటారు. చిన్నప్పుడు ప్రతి ఆడపిల్ల పుట్టింటిని 'ఆ ఇంటిగోడలో దాకున్న ప్రతి ఇటుకా నాదే న న్నం



త పిచ్చి గా ప్రేమి స్తుందట. అయితే ఆడపిల్ల పుట్టినప్పుడే 'తండ్రికి వేదన', 'తల్లి గుండెకు మొదటి చిల్లు' పడుతుం దంటా రామె.

హింస: స్త్రీలపై అణచివేతకు స్పష్టమైన రూపం హింస. భర్త ఎంత హింసించినా భార్య మౌనంగా భరించాలి. ఎదురు తిరిగితే ఆమె గయ్యాళిదవుతుంది. పతి వ్రతా ధర్మాన్ని తిరస్కరించినట్లవుతుంది. ఏం చేసినా భరిస్తూ, అతనికి సేవలు చేస్తూ, పడక సుఖాన్నందించాలి.

హింసకు పరాకాష్ట చంపడం. వ్యాపార సంస్కృతి ముదిరి డబ్బు వ్యామోహం పెరిగిపోయి వరకట్న హత్యలు సామాన్య మయిపోయాయి. తాగుడు మొదలగు వ్యవసనాల్లో చిక్కుకుని భార్యల్ని హింసించడం సాధారణ మయింది.

తన్నడం: ఇంట్లో భార్యని చావగొడుతూ, బయట వేదాంతం బోధించడాన్ని పరిసరాల్ని బట్టి రంగులు మార్చే ఊసరవెల్లితో పోల్చుతూ తుర్లపాటి రాజేశ్వరి 'ఊసరవెల్లి' కవిత రాశారు.

'తాళి కట్టిన మృగం. తాగి ఇంటికి వచ్చి చేసే ఉన్మాద క్రియల్లో-' కంచం దూరంగా ఎగిరి పడటం, భార్య చేతి గాజులు బద్దలయి ఒంటికి గుచ్చుకుని గదంతా పరుచుకోవడం, ఆపైన తిట్ల పురాణం సాగించి అలసి నిద్రపోవడం, మల్లెమొగ్గ లాంటి ఆమె గాయాలతో ముద్దమందారమయితే, వాడు గాడిద రూపం వదలి, ఏనుగ్గా మారి వీధి మొగలో 'తత్త్వోపన్యాసం' చేస్తాడంటారామె.

\- నాగ

బలమైన శక్తిగా ఎదిగిన యువత

"ఒకజాతి బలమూ, ప్రగతి ఆ జాతి యువత తెలివితేటల మీద ,సౌశీల్యం మీదా ఆధారపడి ఉంటుంది." -హావెన్

యువతపైనే ఇపుడు అన్ని వ్యవస్థలూ ఆశలు పెంచుకుంటున్నాయి. రాజకీయం నుంచి, ఆధ్యాత్మికం వరకూ, సినిమాల నుంచి ఫ్యాషన్ల వరకూ అన్ని మాధ్యమాలూ దృష్టిని యువతపైనే కేంద్రీకరించాయి. కోట్లాది రూపాయల పెట్టుబడులన్నీ కూడా యువతను ఆకర్షించి, వారినే లక్ష్యంగా చేసుకొని వ్యాపారాలు రూపొందుతున్నాయి.

ఇప్పటికే యువతర సమాజంలో కీలకభూమిక పోషిస్తోంది. అయితే అది సరైన దిశలో వెళ్లేలా చేయడంలోనే లోపం ఉంది. దీన్ని సవరించి, సరి చేసే కృషి, ప్రణాళిక ఎవరూచేస్తోన్న దాఖలాలు లేవు. అయినా సరే యువతరం వారికి నచ్చినట్లు బతకడం,వారికి నచ్చిందే చేయడం అలవాటు చేసుకున్నారు. రోజుకోరకంగా కన్పించాలని, పూటకో డ్రెస్ వేసుకోవాలని, నిత్యం బైకులు, మొబైల్‌ఫోన్లు మార్చాలని ఆరాటపడుతున్నారు.

చేతిలో టచ్‌స్క్రీన్ ఫోన్, తిరగడానికి హైహార్స్ పవర్ బైక్ ఉంటే చాలు ప్రపంచంలో ఏమైనా సాధించవచ్చనే ఏకైక లక్ష్యంతో యువత ఉంది. మారే ఫ్యాషన్ ప్రపంచాన్ని శాసించే దిశగా యువత వెళ్లిందంటే వారి ప్రభావం ఏమేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలా యువకులు ఉంటే, యువతులు కూడా చేతిలో సెల్‌ఫోన్, చెవిలో ఇయర్‌ఫోన్, హైహీల్స్ వేసుకొని, టైట్ ఫ్యాంట్, టీషర్టులతో ఉద్రూతలూ గించేలా సిద్దపడుతున్నారు. పబ్‌లు, షికార్లు, పార్కులు, పిజ్జాల హట్స్‌లో జోరుగా షికారు చేయడం ఇపుడు సర్వ సాధారణం అయింది.

పాశ్చాత్య సంస్కృతిని పూర్తిగా వంటబట్టించుకున్నట్లుగా మన యువత ఉంది. దీని ప్రభావం మన నిత్య జీవితంలో అన్ని చోట్లా ప్రత్యక్షం అవుతోంది. అంతులేనంత స్వేచ్ఛ, అర్థం చేసుకోలేని ప్రేమాభిమానాలు, జేబునిండా కరెన్సీ నోట్లు, అమిత వేగంగా వెళ్లేంత వాహనాల్ని వారికి సొంతం చేయడం మినహా తల్లిదండ్రులు వారిని చైతన్యం చేసి, బాధ్యతలు నేర్పే



సమయం,సహనం లేకుండా పోయింది.

అందుకే ఖాళీ దొరికితే ఇంటికి వెళ్లాలనుకునే రోజులనుంచి, క్లాసులు సైతం ఎగ్గొట్టి, గర్ల్‌ఫ్రెండ్‌తో పబ్‌కు వెళ్లితే ప్రశాంతంగా ఉంటుందనే స్థాయికి మన యువత వచ్చిందంటే వారి మనోభావాల్ని ఎలా అర్థం చేసుకోవాలో ఆలోచించాలి.

ఇల్లు విడిచిన పావురాలు

ఇపుడు ఉమ్మడి కుటుంబాలు దాదాపు క్షీణిం చాయి. ఇల్లు అంటే పూర్వం అమ్మ, నాన్న, అన్న, తమ్ముడు, అక్క, చెల్లెళ్లతో పాటు తాతయ్య, నానమ్మ, బాబాయ్, పెదనాన్న, పెద్దమ్మ, పిన్ని, వాళ్ల పిల్లలు వంటివారితో కళకళలాడేది. ఇపుడు చూసినా ఇంట్లో పండుగ వాతావరణం నెలకొనేది.

ఇంట్లోఎవరి మనసు కష్టంకల్గినా, ఎవరికి ఆనందం వేసినా పంచుకోవడానికి పక్కనే పది మంది ఉండేవారు. ఇపుడు వీటిని పంచుకోవడానికి కన్న తల్లిదండ్రులే పక్కన లేని ఒంటరితనం యువత అనుభవిస్తోంది. పుట్టింది మొదలు లక్షల్లో ఖర్చు పెట్టి రెసిడెన్సిల్ స్కూళ్లలో వేసి, వారిని మనోవైకల్యానికి గురి చేస్తున్నారు.

అప్యాయతల నడుమ పెరిగి, మంచిని పెంచి బంగారు భవిష్యత్‌ను సొంతం చేసుకోవాల్సిన పసి మనసులు, అక్షరాల విషపు కౌగిలిలో నలిగి, నుజ్జు నుజ్జయి అలమటిస్తున్నారు. అందుకే యువతలో నిస్తేజం, నిరాశ విరాజిల్లుతు న్నాయి. "నీవు కష్టాల్లో ఉన్నపుడు భుజం తట్టి ముందుకు నడిపిం చేందుకు ఒక్క మనిషిని కూడా నీను సంపాదించు కోలేక పోతే నీ జన్మ వృధా... అలాగే నీకు సంతోషం కల్గినపుడు నిన్ను మెచ్చు కునే నాలుగు చేతులు కూడా నీకు సమీపంలో లేకపోతే నీజన్మకు సార్థకత లేదు" అని పెద్దలు పేర్కొంటారు.

మహాత్మాగాంధీ చెప్పినా, స్వామి వివేకానంద చెప్పినా యువకులపైనే దేశభవిష్యత్ ఆధారపడి ఉందనేది నగ్నసత్యం. కారణం వారిలో ఉండే శక్తి సామర్థ్యాలు, వారిలో రగిలే కాంక్ష అలాంటిది. జనాభాలో సగం మందియువకులే నిండి ఉన్నారు. వీరి సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గదు. అయితే యువతను సరైన మార్గంలో పయనింపజేసి, వారికి మంచి ఆలోచనల్ని కల్గించేలా, స్వీయక్రమ శిక్షణ వనగూరేలా చేయాల్సిన బాధ్యత ముందుగా ఇంటినుంచే ఆరంభం కావాలి. ❐

ఈ వంటల్లో మేలెంత?

నాగరికత పెరిగే కొలదీ రుచులు పెరుగుతున్నాయి. జిహ్వాచాపల్యం తీర్చడానికి అనేక రకాల వంటలను సిద్ధం చేస్తున్నారు. కానీ, ఆరోగ్యాన్ని చేకూర్చే వంటలకు ప్రాధాన్యత తగ్గింది. మా 'ఇంటి వంట' దారి ఎక్కడా లేదనేది వాస్తవం. బజారు ఫుడ్స్‌లో నాణ్యత లోపిస్తుంది. శుచి, శుభ్రత కానరావు. ఆహారపదార్థాలలో కొన్నింటిని బాగా ఉడికించాలి. మరి కొన్నింటిని అనువైన పాత్రలలోనే వండాలి. ఏ వంటలు ఆరోగ్యానికి మేలో తెలుసుకుందాం.

స్టీమింగ్: స్టీమింగ్‌లో ఉడికిస్తే ఆరోగ్యానికి మేలు. పోషకపదార్థాలు వ్యర్థం కావు. వేడిగా తినటానికి అనువుగా ఉంటాయి. కూరగాయలైనా, పళ్లయినా స్టీమ్ చేస్తే పౌష్టికత లోపించదు.

బాయిలింగ్ (ఉడికించటం): ఉర్లగడ్డలు, అన్నం, చికెన్, మాంసంలను ఉడికించాలి. కూరగాయలను స్టీమింగ్ చేసినట్లు చేయరాదు. ఉడికేదాకా పొయ్యిపై ఉంచాలి. అయితే అతిగా ఉడికిస్తే విటమిన్లు కోల్పోతాయి.

బేకింగ్: వేయించటానికి బదులు బేకింగ్ పౌష్టికతను కాపాడుతుంది. తక్కువ వేడిలో వండాలి. బేకింగ్‌లో ఎక్కువ సమయం పడుతుంది. భేల్‌పూరీ లాంటి పూరీలు మాంసం బేకింగ్ చేస్తే నయం. వేపుడు కంటే బేకింగ్ మేలు.

సాటింగ్: వేపుడుకు ప్రత్యామ్నాయం సాటింగ్. మంచి రుచి, నూనెలో వండాలనుకున్నప్పుడు కూరగాయలను సాటింగ్ చేయాలి. తక్కువ నూనె పడుతుంది. ఆలివ్ ఆయిల్ ఆరోగ్యానికి మంచిది. ఎక్కువ నూనె ఆరోగ్యానికి హానికరం.

పోచింగ్: మాంసాన్ని నీళ్లలోకానీ, కూరలతో ఉడికించటం, స్టీమింగ్ కంటే తొందరగా ఉడుకుతుంది. మాంసానికి కూరలను చేర్చటం వల్ల పౌష్టికత లోపించదు. ముఖ్యంగా మాంసాహారాన్ని పోచింగ్ విధానంలో ఉడికించాలి. ❐



స్తుతిలోని శక్తి అద్భుతం

'నీవు నవ్వితే లోకమంతా నీతో కలిసి నవ్వుతుంది. నీవు ఏడిస్తే మాత్రం ఒంటరిగా ఏడ్వాల్సి వుంటుంది' అన్న సూక్తి నిజమే. కొంతవరకు ఇది మంచి ఉపదేశమే. కానీ దేవుని స్తుతించడమనేది మన వైఖరిలోని మార్చుకుంటే ఇంకా అధికమైన ఉన్నతమైన అంశం. మన స్తుతి పలుకులలో స్వభావికమైన శక్తి లేదు. అలాగే మనం వందనాలు చెల్లించే, సంతోషవైఖరిలో కూడా శక్తిలేదు. మన పరిస్థితిలో సమస్తమైన శక్తి దేవుని నుండే ఉద్భవిస్తుంది. ఈ సత్యాన్ని మాటిమాటికి మనం మననం చేసుకోవాలి. లేనట్లయితే ఒక ప్రత్యేకమైన ప్రార్థనా పంథా ద్వారా మనమంతట మనమే మన పరిస్థితిని మార్చుకోవచ్చును. లేక ఏదైనా సాధించుకోవచ్చుననే భ్రమాత్మకమైన తలంపు అనే ఉచ్చులోకి మనం పడిపోయే ప్రమాదముంది. ఒక పరిస్థితిని దేవుడే మన జీవితంలోనికి అనుమతించాడని నమ్మి మనసారా ఆ పరిస్థితిని అంగీకరించి అందునుబట్టి దేవునికి వందనాలు చెల్లించినప్పుడు అట్టి మన పరిస్థితిలోనికి దేవుని మానవాతీతమైన అద్భుతశక్తి విడుదల చేయబడిన సహజసిద్ధమైన రీతిలో వివరించలేని ఒక ప్రత్యేక విధానంలో మన పరిస్థితిలో గొప్ప మార్పును సంభవింపచేస్తుంది. ఫోర్డ్‌బెన్నింగ్, జార్జియాలో ఒక సేవకుడు యుద్ధ సైనికులకు పాస్టర్‌గా పనిచేస్తున్నప్పుడు ఒక యువసైనికుడు తన భార్యను సేవకుడి సహాయం కోరుతూ వచ్చాడు. ఆమె మాదక ద్రవ్యాలకు (మత్తుమందులకు) బానిసైపోయి వాటి భయంకరమైన విషపూరిత పరిణామాలను అనుభవిస్తూ ఉండేది. ఆ సమయంలో డాక్టర్లెంతమాత్రం ఆమెకు ఆ పరిస్థితిలో సహాయపడలేకపోయారు. తీవ్రమైన భయం, నొప్పి అనేవి ఆమె అందమైన ముఖాన్నంత ముడతలతో గజిబిజి గీతలు, రేఖలతో నింపివేసాయి. ఆమెను చూసిన సేవకుడు అతని భర్తతో ఒక మాటన్నాడు, 'దయచేసి నాతో కలిసి మోకరించి వీరిప్పుడున్న ఈపరిస్థితిని బట్టి దేవునికి మనం ముగ్గరం స్తుతులు చెల్లించుదాం' అని అన్నాడు. 'దేవుడు మీ జీవితంలో ఏదో అద్భుతమైనది చేయబోతున్నాడని నాకు అనిపిస్తున్నది' అని చెప్పి, బైబిల్‌లోని కొన్ని వాక్యాలను వారికి చూపించి, వాటిని అండర్‌లైన్ గీసుకునేలా చేశాడు. తద్వారా ఆ సేవకుడు, భార్యభర్తలిద్దరు

అంతర్వాణి

మోకరించి, దేవుడిని స్తుతించడం ఆరంభించారు. తర్వాత ఆ సేవకుడు ఆమెపై చేతులుపెట్టి ప్రార్థన చేసాడు. ఆ అమ్మాయి కళ్లు తెరచి చూచి చాలా ఆశ్చర్యపోయింది. యేసుప్రభువు నన్ను ముట్టి స్వస్థపరిచాడు అంది. **'నీవు ఇశ్రాయేలు చేయు స్తోత్రముల మీద ఆసీనుడవైయున్నావు' (కీర్తనలు 22:3)** అవును దేవుని స్తుతించినపుడు దేవుని సన్నిధి, దేవుని శక్తి మన దాపునకు రావడంలో విడ్డూరమేమీ లేదు. ఆయన నిజానికి మన స్తుతుల మధ్య నివసించి, సంచరించే దేవుడైయున్నాడు. మనం దేవుని స్తుతించినప్పుడు ఆయన ఎలా అద్భుత కార్యం చేస్తాడో తెలియజెప్పే చక్కని దృష్టాంతం 2 దినవృత్తాంతాలు 20వ అధ్యాయంలో వుంది. యెహోషాపాతు యూదా రాజుగా వుండేవాడు ఒకరోజు అతడు తన చిన్న రాజ్యాన్ని బలమైన శత్రురాజ్య సేనలైన మోయాబీయులు, అమ్మోనీయులు, మెయోనీయులు దండెత్తి వచ్చి చుట్టుముట్టి వుండడం కనుగొన్నాడు. తన అల్పరాజ్యమైన యూదయ తన స్వశక్తితో వారిని ఎదుర్కొనలేదని గ్రహించిన యెహోషాపాతు రాజు దేవునికి ఎలుగెత్తి మొర్రపెట్టుకున్నాడు. **'మా దేవా! మా మీదికి వచ్చిన గొప్ప సైన్యముతో యుద్ధం చేయుటకు మాకు శక్తి చాలదు. ఏమి చేయుటకును మాకు తోచదు. నీవ మాకు దిక్కు' అని అతడు ప్రార్థించాడు (2 దిన 20:12).** యెహోషాపాతు తనను భయపెడుతున్న ఆ దృశ్యాన్ని చూడకుండా కళ్లు గట్టిగా మూసుకొని అక్కడ అసలు శత్రువులే లేనట్లుగా నటించడం లేదు కానీ అతడు పరిస్థితిని గూర్చి జాగ్రత్తగా అంచనా వేసి, తన నిస్సహాయ స్థితిని గుర్తించి సహాయం నిమిత్తం దేవునివైపుకు తిరిగాడు.

అప్పుడు దేవుడు **'ఈ గొప్ప సైన్యమునకు మీరు భయపడకుడి జడియకుడి, ఈ యుద్ధము మీరు కాదు దేవుడే జరిగించును' అని యెహోషాపాతు రాజుతో సెలవిచ్చాడు (2దిన 20:15) 'మీరీ యుద్ధములో పోరాడనక్కర్లేదు.** ఊరకనే నిలుచుండి ప్రభువనుగ్రహించు రక్షణను చూడండి' ఎంత గొప్ప వాగ్దానం. దేవుడే అద్భుతం జరిగినప్పుడు యెహోషాపాతు ఎటువంటి స్థితిలో వుండాలని ఏమి చేయాలని దేవుడు కోరుతున్నాడో ఆలోచించండి.

\- మెర్లిన్ ఆర్.కెరథర్స్

రచనలకు ఆహ్వానం

మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు. మరి మీరు మహిళాభివృద్ధికి సంబంధించిన రచనలు, వారు ఎదుర్కొంటున్న సామాజిక, కుటుంబ సమస్యలు, ఆయారంగాల్లో వారు పొందుతున్న విజయాలపై మాకు రచనలు రాసి పంపండి. స్ఫూర్తిదాయక మహిళల గురించి విశేషాలను మాకు రాసి పంపండి. మా చిరునామా:

**ఎడిటర్, వార్త దినపత్రిక, చెలి విభాగం,
396, లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 50008**

ఇ మెయిల్:
cheli@vaartha.com

కానుక

◆ నిమ్మ తొక్కలు, నారింజ తొక్కలు పారవేయకండి. కుక్కర్‌లో, ఇడ్లీ పాత్రలో ఒక నిమ్మతొక్క వేసి వాటిని వాడారంటే లోపల చాలా వరకు క్లీన్ అయిపోతుంది. ❐

ఉల్లాసమైన మనస్సుకి


మనసు శరీరం అందంగా, ఉల్లాసంగా ఉండాలంటే మసాజ్ అవసరం. నేటి గందరగోళం, హడావిడి, టెన్షన్‌కి సరైన టైంకి తిండితిప్పలు, నిద్ర కరువై ఆడమగల జీవితాలు కాగితంపూలుగా మారాయి. మారుతున్నాయి కూడా. డబ్బున్నా సుఖశాంతులు లేవు. సౌందర్య పెంపుకోసం బ్యూటీపార్లర్స్ చుట్టూ తిరగక తప్పటం లేదు. అందుకే రకరకాల మసాజ్‌లు వచ్చాయి. థాయా మసాజ్ చాలా ప్రాచీన పద్ధతి. దీన్ని పాసివ్ యోగా అని కూడా అంటారు. ట్రైనింగ్ పొందిన వ్యక్తి కొన్ని శరీర పాయింట్స్, జాయింట్స్ దగ్గర శరీరాన్ని లాగి సాగదీస్తూ ఒక గంట మసాజ్ చేయటంలో శరీరంలో సకారాత్మక శక్తి, భావాలు వెల్లివిరుస్తాయని అనుభవజ్ఞులు చెబుతున్నారు.

జపాన్ మసాజ్ పద్ధతిని షాయ్‌స్తు అని అంటారు. థెరపిస్టు తన చేతివేళ్లతో, చేతుల్తో శరీరంలోని వివిధ భాగాల్ని పాయింట్స్‌ని మాలిష్ చేస్తుంది. ఇదొక రకం ఆక్యుప్రెషర్. మన నరాలపై దీని ప్రభావం పడి అలసట దూరం అవుతుంది. అరోమా థెరపీలో శరీరాన్ని వేడినూనెలో మర్దించి (మూలికల నూనెలు) వేడినీటి స్నానం చేయిస్తారు. బాత్ టబ్‌లో పూలని వెదజల్లుతారు. క్లియోపాత్రా మొదలు మార్లిన్ మన్రో దాకా ఈ థెరపీనే వాడారట.

ఇక బాలీద్వీపంలో చేసే మసాజ్‌లో థాయ్, జపాన్ పద్ధతుల్ని కలగలిపి వాడతారు. బాడీలోంచి విషమలినాల్ని తొలగిస్తుంది. స్వీడిష్ మసాజ్‌లో ఎముకలకు కూడా మంచి రిలాక్స్ అవుతుంది. ఎక్కువగా ఉన్న క్రొవ్వు తొలగిపోతుంది. ఎన్ని మసాజ్‌లు చేయించుకున్నా, ప్రకృతి సహజ తిండి, నిద్ర తప్పనిసరని అంటున్నారు నిపుణులు. ❐



ఆశాభోస్లేకు యశ్‌చోప్రా పురస్కారం


భారతీయ కళలను, సంస్కృతిని ప్రోత్సహించే కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి జాతీయస్థాయిలో ఎన్నోస్థాయిలో ఎన్నో సాంస్క'తిక కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రముఖ దర్శకనిర్మాత యశ్‌చోప్రాతో ఆయనది ఎనలేని బంధం. ఆ అనుబంధంతోనే యశ్‌చోప్రా తనువు చాలించిన తర్వాత సుబ్బరామిరెడ్డి ఫౌండేషన్ తరపున 2013 నుండి నేషనల్ యశ్‌చోప్రా స్మార అవార్డును సినీప్రముఖులకు అందజేస్తున్నారు.. ఈసారి 2017కి గానూ ఈ అవార్డును ప్రముఖ నేపథ్య గాయని దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మవిభూషణ్ ఆశాబోస్లేకు అందజేయనున్నారు.. శనివారం ముంబైలో సమావేశమైన టి.సుబ్బరామిరెడ్డి ఫౌండేషన్ జ్యూరీ సభ్యులు బోనీకపూర్, మాధుర్ భండార్కర్,హనీ ఇరానీ, పద్మినీకొల్హాపూరి, శ్రీమతి ఆశాభోస్లే పేరును నేషనల్ యశ్‌చోప్రా స్మారక అవార్డుకు ఎంపికచేశారు. గతంలో ఈ అవార్డును లతా మంగేష్కరర్, అమితాబ్‌బచ్చన్, షారూక్‌ఖాన్ అందుకున్నారు.. ఫిబ్రవరి 16న ముంబైలో ఈ అవార్డు ప్రదానం జరగనుంది.. మహారాష్ట్ర గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. అమితాబ్ బచ్చన్, అమీర్‌ఖాన్, షారూక్‌ఖాన్, శ్రీదేవి, జయప్రద తదితరలు పాల్గొనున్నారు. 1933లో జన్మించి ఆశాబోస్లే పదేళ్లప్రాయంలోనే నేపథ్యగాయనిగా తన కెరీర్‌ను ప్రారంభించారు. గడచిన 75 సంవత్సరాల్లో వందల చిత్రాల్లో వేలాది గీతాలు ఆలపించిన ఆశాబోస్లే రెండుసార్లు ఉత్తమ గాయనిగా జాతీయ అవార్డు అందుకోవటంతోపాటు గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోనూ చోటు దక్కించుకున్నారు..



యూత్‌కు కనెక్ట్ అయ్యే ఇంటిలిజెంట్



సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా సికె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై వివి వినాయక్ దర్శకత్వంలో సి.కల్యాణ్ నిర్మించిన చిత్రం ఇంటిలిజెంట్..ఈచిత్రం టీజర్‌ను నటసింహ నందమూరి బాలకృష్ణ శనివారం విడుదల చేశారు.. కార్యక్రమంలో హీరో సాయిధరమ్‌తేజ్, దర్శకుడు వివి వినాయక్, రచయిత ఆకుల శివ తదితరులు పాల్గొన్నారు.సహ నిర్మాతల్లో ఒకరైన సివిరావు స్వాగతం పలికారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, సికె బ్యానర్‌లో మా సి.కల్యాణ్‌గారు వివి వినాయక్ దర్శకత్వంలో నిర్మించిన నాలుగో సినిమాఇది అన్నారు. ఇండస్ట్రీ గర్వించదగ్గ దర్శకుడు వివి వినాయక్ ఆయన దర్శకత్వంలో మెగా ఫ్యామిలీ నుంచి మరో నట వారసుడు సాయిధరమ్‌తేజ్ హీరోగా రూపొందిన ఈచిత్రం టీజర్‌ను తనచేతులమీదుగా రిలీజ్ చేయటం సంతోషంగా ఉందన్నారు.. సికె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ తన సొంత బ్యానర్‌తో సమానం అన్నారు.. టీజర్ చాలా బాగుందని అన్నారు.. మెగా అభిమానులకు, ఇది నా బేనర్‌కాబట్టి నా అభిమానులకు, ముఖ్యంగా యూత్‌కి ఈసినిమా కనెక్ట్ అవుతుం దన్నారు.. సి.కల్యాణ్ మాట్లాడుతూ, తనకుచాలా పెద్ద హిట్ ఇచ్చిన హీరో బాలకృష్ణగారు, అలాగే గురవుగారి 150 వ సినిమాకు నిర్మాతయే అవకాశం ఆరోజు నాకు ఇచ్చారని, అది చాలా గ్రేట్ అని అన్నారు.. దర్శకుడు వివి వినాయక్ మాట్లాడుతూ, మేం అడగ్గానే బాలకృష్ణగారు రావటం ఈసినిమా సూపర్‌హిట్ అయిపోయిందన్న ఫీలింగ్ వచ్చేసిం దన్నారు. హీరో సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, ముందుగా బాలకృష్ణగారికి థ్యాంక్స్ అంటూ.. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటంలో బాలయ్యగారు ముందుంటారని అందరూ అంటారని, మా సినిమాకు ఆశీస్సులు అందించటానికి రావటంతో మరసారి అదిప్రూవ్ అయ్యిందన్నారు. కాగా ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఫిబ్రవరి 4న రాజమండ్రిలోని గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించనున్నట్టు తెలిపారు.

టీజర్ విడుదలలో బాలకృష్ణ

రిస్క్..అయినా నో కాంప్రమైజ్



గౌతమిపుత్ర శాతకర్ణితో విమర్శకుల మెప్పుకూడ పొందిన దర్శకుడు క్రిష్.. రూపొందిస్తున్న మణికర్ణిక షూటింగ్ ప్రస్తుతం బికవీర్‌లోని ఒక మార్మూల గ్రామంలో జరుగు తోంది.. ఇటీవలే జోడ్‌పూర్, హైదరాబాద్ షెడ్యూల్స్ పూర్తిచేసుకున్న ఈచిత్రంలో టైటిల్ రోల్ కంగనారనౌత్ పోషిస్తున్న సంగతి తెలిసిందే. గతంలోనే ఇందులో కత్తి యుద్ధంలో పాల్గొం టూ ముక్కుకు గాయం చేసుకున్న కంగనా దాన్ని లెక్కచేయకుండా తిరిగి కంటిన్యూ చేయటం అపుడు బాలీవుడ్ టాక్ ఆఫ్‌ది టౌన్‌గా మారింది.. ఇపుడు బికవీర్‌లో ఇంచుమించు అలాంటి రిస్క్ మరోసారి చేస్తోందట.. ప్రస్తుతం భయంకరమైన వర్షాలు కురుస్తున్నాయి.. ఎన్నడూ లేనంత దారుణంగా ఉష్ణోగ్రత పడిపోయిందట.. వెలుతురు రావటం కూడ మహా కష్టంగా ఉందట. అయినా కూడ షూటింగ్ అపే పరిస్థితి లేదు.. కారణం సెట్టింగ్స్‌తో పాటు కాల్‌షీట్స్ అన్ని ముందుగా ప్లాన్ చేసి పెట్టుకోవటమే. దాదాపు 60 రోజుల పాట జరిగిన వరుస షెడ్యూల్స్‌లో 30 రోజులు వెనుకవైపు చంటిబిడ్డను కట్టుకుని యుద్ధసన్నివేశాల్లో పగలు రాత్రి తేడా లేకుండా పాల్గొనటం కంగనా ఆరోగ్యం మీద బాగా ప్రభావం చూపించిందట.. రెస్ట్ తీసుకోవచ్చు కదా అంటే నవ్వి ఊరుకుంటున్న కంగనా.. సమ్మర్‌లో విడుదల చేసేందుకు వెనుకాడే సమస్యే లేదని అంటోంది.. ఈచిత్రం కథను రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ అందిస్తున్నారు. తెలుగు, తమిళ్‌లో మాత్రం ఇది డబ్బింగ్ వెర్షన్ రూపంలో రానుంది. ఝాన్సీలక్ష్మీ బాయ్ కథ ఆధారంగా రూపొందుతున్న ఈ మూవీని శాతకర్ణి కంటే ఎన్నోరెట్లు మెరుగ్గా రూపొందిస్తున్నానని క్రిష్ గర్వంగా చెబుతున్నారు..

'ఆపరేషన్ 2019'



శ్రీకాంత్, యజ్ఞశెట్టి హీరో హీరోయిన్లుగా ఆలివేలమ్మ ప్రొడక్షన్స్ పతాకంపై కరణం బాబ్జి దర్శకత్వంలో ఆలివేలు నిర్మిస్తున్న చిత్రం 'ఆపరేషన్ 2019'..ఈచిత్రం టీజర్‌ఆవిష్కరణ రిపబ్లిక్‌డే సందర భంగా హైదరాబాద్‌లోనిర్వహించారు.. రెబల్‌స్టార్ కృష్ణంరాజు టీజర్‌ను విడుదలచేశారు.. శ్రీకాంత్ తనకు తమ్ముడుగా సింహగర్జనలో నటించాడని, ఆ తర్వాత నాన్నకుపెళ్లి చిత్రంలో కొడుకుగా నటించాడని అన్నారు. తనుమంచి నటుడి కాదు మంచి మనసున్న వ్యక్తి కూడ అన్నారు. నటుడు శివకృష్ణ మాట్లాడూత, శ్రీకాంత్ ఎంత మంచి నటుడో అందరికి తెలిసిందేనని అన్నారు. ఇందులోనాకు కూడ మంచి క్యారెక్టర్ ఇచ్చారన్నారు..

సమంతో పాఖ్యానం



అక్కినేని నాగచైతన్యతో పెళ్లికి ముందు వాళ్లిద్దరి పర్సన్ విశేషాలను ఎప్పటికపుడు తెలియజేస్తూ వచ్చింది.. తెలంగాణ చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన తర్వాత హ్యాండ్లూమ్ డ్రస్సులను పబ్లిసిటీ చేస్తూ ఎన్నో పోస్టులు సోషల్ మీడియాలో షేర్ చేసింది. పెళ్లితర్వాత కొన్నాళ్లు సినిమాలకు బ్రేక్ ఇచ్చి మళ్లీ యాక్టింగ్‌లో బిజీగా అయ్యింది.. షూటింగ్‌లో భాగంగా సౌత్ మొత్తం ఫ్లైట్లలో చుట్టేసో ంది.. ఈ మధ్యజర్నీ సమయంలో తీసుకున్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది.. అంతేకాకుండా అభిమానులకు ఉపదేశం లాంటిది కూడ ఇచ్చింది.. పోరాటంపై నమ్మకం ఉంచండి... అదృష్టం కోసం వెతుక్కుంటూ ఆగిపోకండి.. అనే అర్థం అవచ్చేలా తన అభిప్రాయాన్ని అందరికీ షేర్ చేసింది.. చివరి క్షణం వరకు పోరాడి నిలువు అంటూ అందరిలో మంచి స్ఫూర్తినిచ్చే వాఖ్యలు పెట్టింది.. ఇవి అభిమానులను ఎంతగానే ఆకట్టుకుంటున్నాయి.

మరో మాస్ మూవీ



నీ కోసం , వెంకీ , దుబాయ్ శీను వంటి హిట్ సినిమాలు రవితేజ, శీను వైట్ల కాంబినేషన్‌లోవచ్చాయి.. మళ్లీ వీరిద్దరుకలిసి సినిమా చేయబోతున్నారు.. ఏప్రిల్ నుంచి వీరిసినిమా ప్రారంభం కానుంది.. మైత్రి మూవీ మేకర్స్ ఈసినిమాను నిర్మించబోతున్నారు.. త్వరలో ఈసినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది.. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన స్క్రిప్టు వర్క్ జరుగుతోంది.తమన్ ఈసినిమాకు సంగీతం అందించనున్నారు.. ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకు ంటున్న ఈసినిమా మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్క బోతోంది.. రవితేజ ప్రస్తుతం కల్యాణ్ కృష్ణ దర్శకత్వంలో నేల టికెట్ సినిమా చేస్తున్నారు..

నెల్లూరి పెద్దారెడ్డి



సిద్ధి విఘ్నేశ్వరా క్రియేషన్స్ పతాకంపైదర్శకుడు వీజే రెడ్డి రూపొందిస్తున్న చ్రిరం నెల్లూరి పెద్దారెడ్డి.. సిహెకచ్ రఘునాధరెడ్డి నిర్మాత, సతీష్‌రెడ్డి, మైర్యాఇ, ముంతాజ్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రభాస్‌శ్రీను, అంబటి శ్రీను ,సమ్మెటగాంధీ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. గురురాజ్‌సంగీతంఅందిస్తున్నారు.. ఆచిత్రం ఆడియో విడుదలను హైదరాబాద్ ఫిలించాంబర్‌లో నిర్వహించారు.. సీనియర్ దర్శకుడు సాగర్, రేలంగి నరసింహారావు ముఖ అతిథులుగా హాజరయ్యారు.బిగ్‌సిడిని ఆవిష్కరించిన అనంతరం వీజె రెడ్డి మాట్లాడారు.. పల్లె వాతావరణంలో ఆహ్లాదకరమైన కథాకథనాలతో సాగుతుందన్నారు. నెల్లూరు నంఉచి ఖమ్మంజిల్లా సీతారాంపురం అనే గ్రామానికి వలస వచ్చిన పెద్దారెడ్డి అనే వ్యక్తి కథ ఇది అన్నారు..



న్యూఫొటో లుక్: దీక్షాపంత్

ఉపాధి రంగంలో ఐదు లక్షల కొలువులు

ఉత్పత్తి, ఆర్థికరంగం, ఎఫ్‌ఎంసిజి ఇ-కామర్స్ కీలకం



ముంబయి, జనవరి 27: పెద్దనోట్ల రద్దు (డిమో), జిఎస్‌టి అమలువల్ల దెబ్బతిన్న ఉపాధి కల్పన తిరిగి 2018లో రికవరీ అవుతుందని నియామకాల సంస్థలు పేర్కొంటున్నాయి. సిబ్బంది, ఎగ్జిక్యూటివ్ నియామకాల సంస్థలు కొత్త కొలువులకు తమకు కంపెనీలు సిఫారసులు చేస్తున్నట్లు వెల్లడిస్తున్నాయి. విభిన్నరంగాల్లో ఈ ఏడాది ఐదులక్షలమందికి పైగా ఉపాధి కల్పించే అవకాశం ఉంది. ఉత్పత్తిరంగం, స్టాఫింగ్, విద్యుత్, యుటిలిటీ, టెక్నాలజీ, ఇ-కామర్స్, ఆర్థికరంగసేవలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారాలు, ఎఫ్‌ఎంసిజి, ఫార్మా, హెల్త్‌కేర్ జీవశాస్త్రవిభాగాల్లో ఈ నియామకాలుంటాయని సంస్థలు చెపుతున్నాయి. ఆర్థికవ్యవస్థలో స్థిరత్వం చోటుచేసుకోవడం, 2018లో కొంతమేర ఉపాధిపై ఆశలు పెరుగుతున్నాయని రాండ్‌స్టడ్ ఇండియా ఎండిసి సిఇఒ పాల్ డూపియస్ వెల్లడించారు. కొత్త కొలువలపరంగా ఐటి, ఉత్పత్తిరంగం, ఫార్మా, విద్యుత్‌రంగాల్లో ఈ ఏడాది 3.75 లక్షల కొత్త ఉద్యోగాలు రావచ్చని అంచనా వేసారు. ఉత్పత్తి రంగపరంగా ఈ ఏడాది రెండు లక్షల సంఘటిత రంగ కొలువులు వస్తాయని, రక్షణరంగం, భారీ పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్ అసెంబ్లింగ్ యూనిట్లు ఎక్కువ సంఖ్యలో వస్తున్నాయి, అలాగే ఈ రంగాల్లో పరిశోధన అభివృద్ధి విభాగాలు కూడా పెరుగుతున్నందున ఇంజనీర్లు, వృత్తినిపుణులకు మంచి గిరాకీ లభిస్తుందని అంచనా వేసింది. పునరుత్పత్తి విద్యుత్ రంగంలో 20వేల వరకూ సాంకేతిక ఉద్యోగాలు వస్తాయని అంచనా. సోలార్, పవనవిద్యుత్ రెండింటితో పాటు పంపిణీరంగంలో కూడా ఉంటాయని అంచనా. ఐటిరంగపరంగా 1.5 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయి. సైబర్‌సెక్యూరిటీ, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాల్లో ఈ కొలువులు ఉంటాయని అంచనా. భారత్‌లోని ఔషధరంగ పరిశ్రమల్లో ఐదువేలవరకూ వృత్తినిపుణుల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఆర్‌అండ్‌డి రంగానికే ఎక్కువ ప్రాధాన్యం ఉంది. సిబ్బంది నియామకంలో కీలకమైన గ్జైఫెనో సంస్థ ఆర్థికరంగ సేవలపరంగా 2018లో 2.65 లక్షల వరకూ కొత్త కొలువులు రావచ్చని అంచనా. ఇక ఫిన్‌టెక్, ఎన్‌బిఎఫ్‌సిలు కూడా 1.25 లక్షల కొత్త ఉద్యోగాలు ప్రకటించనున్నాయని, వీటిలో టెక్నాలజీ, సేల్స్ వృత్తి నిపుణులకు మంచి డిమాండ్ ఉంటుందని అంచనా. ఇ-కామర్స్ పరంగా చూస్తే 60వేలకుపైగా ఉద్యోగాలు వస్తాయని అంచనా. బహుళజాతి సంస్థలు ఎక్కువ భారత్‌వైపు దృష్టి సారిస్తున్నాయి. ఐటిసేవల్లో మంచి డిమాండ్ ఉంది. ఇక ఎఫ్‌ఎంసిజి, వినియోగరంగ కంపెనీల్లో కూడా 20వేలకుపైబడిన ఉద్యోగాల డిమాండ్ ఉందని, ప్రత్యేకించి రెండు, మూడోతరం నగరాల్లో ఈ డిమాండ్ ఎక్కువ ఉంటుందని అంచనావేసారు. చిన్న, హైపర్ స్థానిక వ్యాపారాల్లో కొత్త సంవత్సరంలో నియామకాలు పెరుగుతాయని అంచనా. వర్క్‌నియర్‌బై ఆన్‌లైన్‌జాబ్ సంస్థ వ్యవస్థాపకులు అశిష్ అగర్వాల్ మాట్లాడుతూ గత ఏడాది 15వేల ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చినా పెద్దనోట్ల రద్దు చిక్కులు తెచ్చిందన్నారు. తిరిగి కోలుకుందని ఈ రంగంలో రెండులక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇక టీమ్‌లీజ్ సేవలసంస్థ సహవ్యవస్థాపకులు రితు పర్ణచక్రవర్తి మాట్లాడుతూ క్యాంపస్ నియామకాలు ఈ ఏడాది 10-20శాతం పెరుగుతాయన్నారు. గత మూడేళ్ల నుంచి మందగమనంతో ఉన్న ఈ నియామకాలు అక్టోబరు నవంబరుల నుంచి పెరుగుతాయని అన్నారు. ఐఐఎంలలో 30శాతం పెరుగుతుందని, అహ్మదాబాద్, బెంగళూరు, కోల్‌కతాల్లో ఎక్కువ ఉంటుందన్నారు. ఎన్‌ఎంఐఎంఎస్, ఐఐఎం ట్రిచి, ఎస్‌ఐబిఎంల వంటి వాటినుంచి 20శాతం నియామకాలు పెరుగుతాయని అన్నారు. ఐఐటిల నుంచి 25శాతానికి మించిన ఆఫర్లు వచ్చాయని, కీలకరంగాలైనుత్పత్తి, పెట్రోలియం,మౌలికవనరులు, మైనింగ్ రంగాల్లోఎక్కువ ఉంటాయని అంచనా వేసారు. సైబర్ సెక్యూరిటీ అనలిస్టులకు మంచి డిమాండ్ ఉంది. నెట్‌వర్క్ అనలిస్ట్, మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్, క్లౌడ్ ఇంజినీర్, టెక్నికల్ సపోర్టు స్పెషలిస్టు, అసెస్ మెంట్ మేనేజర్ వంటి కీలక పోస్టులకు ఎంతో డిమాండ్‌ఉందని కాంప్‌టిఐఎ ఇండియా రీజినల్ డైరెక్టర్ ప్రదీప్తోచక్రవర్తి వెల్లడించారు.

స్టాక్ మార్కెట్లకు రికార్డుల మోత!

ముంబై, జనవరి 27: గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్టాక్ మార్కెట్లకు సెలవు. దీంతో డెరివేటివ్ సిరీస్ ముగింపు రోజు 25నే గత వారం కూడా ముగిసింది. దీనితో గతవారంలో దేశీయ స్టాక్ మార్కెట్లు సరికొత్త గరిష్టాల రికార్డులను సాధించాయి. మార్కెట్ చరిత్రలో తొలిసారి సెన్సెక్స్ 36,000పాయింట్ల మైలురాయిని అందుకోగా, నిఫ్టీ 11,000పాయింట్ల మార్క్‌ను సులభంగా అధిగమించింది. గతవారం సెన్సెక్స్ 59పాయింట్లు (1.5శాతం పెరిగి 36,050వద్ద నిలవగా, నిఫ్టీ 175పాయింట్లు (1.6శాతం) పెరిగి 11.070వద్ద స్థిరపడింది. అయితే చిన్న షేర్లలో అమ్మకాలదే పైచేయి కావడంతో బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్ ఇండెక్స్ కేవలం 0.4శాతం లాభపడగా, స్మాల్‌క్యాప్ 0.6శాతం తిరోగమించింది. ఎన్‌ఎస్‌ఇ జనరవరి డెరివేటివ్స్ గత 22నెలల్లోనే అత్యధిక రిటర్నులు ఇచ్చిన సిరీస్‌గా నిలిచింది. జనవరి సిరీస్‌లో నిఫ్టీ 579 పాయింట్లు (5.5 శాతం) పెరగ్గా, బ్యాంక్ నిఫ్టీ సైతం 1950 పాయింట్లు (7.6శాతం) దూసుకెళ్లడం విశేషం. సెన్సెక్స్ షేర్లలో ప్రైవేట్ రంగంలోని యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బ్యాంకు 4శాతం చొప్పున పెరగగా, కొటక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంకు దాదాపు 3శాతం పెరిగాయి. ఇతర దిగ్గజాలలో ఒఎన్‌జిసి దాదాపు 8శాతం దూసుకెళ్లగా, టిసిఎస్, కోల్ ఇండియా, ఆర్‌ఐఎల్, ఎల్‌అండ్‌టి 5-3శాతం మధ్య ఎగశాయి. భారతీఎయిర్‌టెల్ 9శాతం నష్టపోగా, విప్రో, టాటామోటార్స్, ఏసియన్ పెయింట్స్ 5-3శాతం మధ్య పతనమయ్యాయి.

మార్కెట్ల దిశా నిర్దేశానికి బడ్జెట్ కీలకం



సార్వత్రిక బడ్జెట్‌తో మార్కెట్లకు దిశానిర్దేశం

వచ్చేవారం దేశీయ స్టాక్ మార్కెట్లకు అత్యంత కీలకంగా నిలవనుంది. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్ స్టాక్ మార్కెట్లలో ట్రెండ్‌ను నిర్దేశించనుంది. ఫిబ్రవరి 1నఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రకటించనున్నారు. దీంతో అటు ఇన్వెస్టర్లు, ఇటు ట్రేడర్ల కళ్లన్నీ బడ్జెట్‌పైనే నిలవనున్నట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. ఈ ఏడాది ఆరు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనుండడంతో బిజెపి ప్రజారంజక బడ్జెట్‌కు తెర తీయవచ్చన్న అంచనాలు వెలువడుతున్నాయి. అయితే ప్రధాని మోడీ ఇటీవలే వృద్ధికి మాత్రమే ప్రాధాన్యమివ్వనున్నట్లు స్పష్టంచేశారు. సోమవారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనుండగా, మినీబడ్జెట్‌గా భావించే ఆర్థిక సర్వే విడుదల కానుంది. వెరసి తొలి దశ బడ్జెట్ సమావేశాలు జనవరి 29న ప్రారంభమై ఫిబ్రవరి 9న ముగియనున్నాయి. ఆదాయ పన్ను సహా ప్రత్యక్ష పన్నుల్లో చేపట్టనున్న మార్పులపై ప్రధానంగా ఇన్వెస్టర్లు దృష్టిసారించనున్నారు. ఇప్పటికే కార్పొరేట్ ట్యాక్స్ తగ్గింపునకు డిమాండ్లు పెరిగిన విషయం తెలిసిందే. ఐటి, ఆటో, రియల్టీ తదితర పలు రంగాలు పన్ను రాయితలను కోరుతున్నాయి వచ్చేవారుం పలు బ్లూచిప్ కంపెనీలు ఈ ఏడాది మూడవ త్రైమాసిక ఫలితాలు విడుదల చేయనున్నాయి. అక్టోబరు-డిసెంబరు పనితీరును ప్రకటించనున్న కంపెనీలలో హెచ్‌డిఎఫ్‌సి, టెక్ మహీంద్రా, ఐడిఎఫ్‌సి 29న, ఐటిసి 30న, ఐసిఐసిసబ్యాంకు, ఎల్‌అండ్‌టి, వేదాంతా, ఎన్‌టిపిసి 31న, బజాజ్ ఆటో, హిండాల్కో 2న ఉన్నాయి. జనవరి నెలకు వాహన విక్రయ గణాంకాలు వెల్లడికానుండడంతో వచ్చేవారం ఆటో రంగ కౌంటర్లు వెలుగులో నిలిచే అవకాశముంది. స్పెషాలిటీ కెమికల్స్ సంస్థ గెలాక్సీ సర్ఫక్టెంట్స్ పబ్లిక్‌ఇష్యూ సోమవారంనుంచీ మొదలు కానుంది. వచ్చే మంగళ, బుధవారాల్లో అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమీక్షను చేపట్టనుంది. డిసెంబరు పాలసీ సమీక్షలో ఫెడ్ వడ్డీరేట్లను 0.25 శాతం పెంచిన సంగతి తెలిసిందే. దీంతో ఫెడ్ ఫండ్స్ రేట్లు ప్రస్తుతం 1.25-1.5శాతంగా కొనసాగుతున్నాయి. అటు కేంద్ర బడ్జెట్, ఇటు ఫెడ్ పాలసీ సమీక్ష వంటి కీలక అంశాలతోపాటు ఇప్పటికే 71డాలర్లకు చేరిన బ్రెంట్ చమురు ధరలు వంటి పలు అంశాలు దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇకపై ట్రెండ్‌ను నిర్దేశించనున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

భారీ పన్ను సంస్కరణలకు జైట్లీ సంకేతం

న్యూఢిల్లీ, జనవరి 27: భారీ పన్ను సంస్కరణలపై కేంద్ర ప్రభుత్వం హింట్ ఇచ్చింది. విప్లవాత్మక పన్ను సంస్కరణలను తీసుకురానున్నామని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ శనివారం ప్రకటించారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించి నేషనల్ కస్టమ్స్ డే సందర్భంగా ఆర్థిక మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మరోవైపు జనవరి 29న పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సోమవారం, జనవరి 29 మధ్యాహ్నం, ఈ ఏడాది ఆర్థిక సర్వే ఆఫ్ ఇండియా పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నామని ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ శనివారం ట్విటర్‌లో వెల్లడించారు. కాగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆదివారం సమావేశం కానున్నారు. దేశాధ్యక్షుడు రామనాథ్ కోవింద్ తొలిసారి పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. 2019 ఎన్నికలకుముందు బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎప్రభుత్వానికి చివరిబడ్జెట్ సమావేశాలు. దీంతో ఈసమావేశాలపై తీవ్రఉత్కంఠ నెలకొంది.



అటల్ పెన్షన్ యోజనలో సరళీకృత చెల్లింపులు

న్యూఢిల్లీ, జనవరి 27: ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అటల్ పెన్షన్ యోజన (ఎపివై) పథకం లబ్ధిదారులకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై పేమెంట్ బ్యాంక్స్, స్మాల్ ఫైనాన్స బ్యాంకుల్లో కూడా ఈ సామాజికపథకం లబ్ధిని పొందొచ్చని తెలిపింది. ఎపివై ఖాతాదారుల సౌకర్యార్థం ఈ వెసులుబాటును కల్పించినట్లు ఆర్థికమంత్రిత్వశాఖ వెల్లడించింది. ఎపివై పథకంపై పంపిణీ ఇప్పటికే ఉన్న ఛానెల్స్ బలోపేతం చేయడానికి, కొత్తగా చెల్లింపులు బ్యాంకులు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులను చేర్చినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో సామాన్యులకు కూడా పెన్షన్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చిన ఈ సామాజిక భద్రతా పథకం అటల్ పెన్షన్ యోజన ఫలితం పొందవచ్చని తెలిపింది. దీనిప్రకారం ఆర్‌బిఐ అనుమతి లభించిన పేమెంట్ బ్యాంకులు, ఇతర చిన్న ఫైనాన్స్ సంస్థల ద్వారా ఈ పథకం లబ్ధిదారులు పెన్షన్ పొందవచ్చు. ప్రస్తుతం 11చెల్లింపు బ్యాంకులు, 10స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆమోదం లభించినట్లు తెలిపింది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో 2018, జనవరి 15న చిన్న బ్యాంకులు, చెల్లింపు బ్యాంకులతో న్యూఢిల్లీలో నిర్వహించిన ఒక ఓరియంటేషన్ సమావేశంలో ఈ పథకం అమలుపై చర్చించినట్లు వెల్లడించింది.



ఆటోవాలాలకోసం 'బి-ట్యాగ్' కొత్తయాప్



బెంగళూరు, జనవరి 27: క్యాబ్ సర్వీసులుతమకు పోటీగా వస్తుండడంతో బెంగళూరు ఆటోవాలాలు ఓ నిర్ణయానికి వచ్చారు. సరికొత్త యాప్‌తో రంగంలోకి దిగేందుకు సిద్ధమైపోయారు. బి-ట్యాగ్ పేరిట ఓ యాప్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నారు. టాక్సీడ్రైవర్ యూనియన్ అసోసియేషన్‌లు ఇందుకు మద్దతు ప్రకటించడం విశేషం. యాప్ రూపకల్పన సంస్థ బీ-ట్రాన్స్‌పోర్ట్ సొల్యూషన్ చైర్మన్ ఎన్‌ఎల్ బసవరాజు ఈ విషయాన్ని వెల్లడించారు. 12యూనియన్లకు చెందిన 9వేల మంది ఆటోడ్రైవర్లు, ఇందులోసభ్యత్వం నమోదుచేసుకున్నారు. సిఐటియూ మద్దతు కూడా మాకేఉంది. త్వరలోనే బీ-ట్యాగ్ యాప్ సర్వీసులను ప్రారంభిస్తాం అని బసవరాజు పేర్కొన్నారు. క్యాష్‌లెస్ పేమెంట్ల అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యదర్శి సంపత్ మాట్లాడుతూ ఓలా, ఉబెర్‌లు ప్రయాణికులను తక్కువఛార్జీల పేరిటదారుణంగా మోసం చేస్తున్నాయి. ఈ ప్రభావం ఆటోవాలాలపై దారుణంగా పడుతోంది. కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి దాపురించింది. ఇకపై అలాంటిది కొనసాగకూడదనే ఈ నిర్ణయానికి వచ్చాం. త్వరలో దేశవ్యాప్తంగా ఆటో యూనియన్ల సమావేశం నిర్వహించి ఇతర నగరాల్లో కూడా ఇలా ప్రత్యేక యాప్‌ల రూపకల్పన ఆలోయన చేస్తాం అని అన్నారు. కాగా, 2014లోనే ఓలా ఆటో సర్వీసులను బెంగళూరు నగరంలో ప్రవేశపెట్టగా, మొన్నీమధ్యే ఉబెర్ సర్వీసులను ప్రారంభం చేసింది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	99
విత్ స్కిన్	(with skin)	144
స్కిన్‌లెస్	(Skinless)	163

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (28 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	380	Hyderabad
(రిటైల్ ధర రూ.4.40	(Retail Price Rs.4.40)	
విజయవాడ	380	Vijayawada
గోదావరి	380	Godavari
విశాఖపట్నం	402	Visakha
వరంగల్	382	Warangal
చిత్తూరు	383	Chittoor
చెన్నై	390	Chennai
ముంబయి	425	Mumbai
న్యూఢిల్లీ	400	New Delhi
కోల్‌కతా	413	Kolkata
బెంగళూరు	390	Bangalore
నమక్కల్	375	Namakkal

బులియన్ ధరలు

	27 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30690	30600
22 క్యారెట్లు (10గ్రా)99.5	28810	28720
వెండి .999 (కేజీ)	41977	42446
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30670	30580
22 క్యారెట్లు (10గ్రా)99.5	28790	28700
వెండి .999 (కేజీ)	41969	42464
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30700	30610
22 క్యారెట్లు	28820	28730
వెండి బార్ (కేజీ)	41985	42456
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30750	30650
22 క్యారెట్లు (10గ్రా)	28870	28770
వెండి (కేజీ)	41992	42482
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30700	30610
22 క్యారెట్లు (10గ్రా)99.5	28820	28730
వెండి .999 (కేజీ)	41977	42446
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30700	30610
22 క్యారెట్లు	28820	28730
వెండి బార్ (కేజీ)	41977	42446

సగటుజీవికి బడ్జెట్‌లో ధరలు తగ్గుతాయా?

న్యూఢిల్లీ, జనవరి 27: కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్‌పై వ్యాపార వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ నేతృత్వంలోని పూర్తిస్థాయి బడ్జెట్‌లో తమకెలాంటి రాయితీలు లభించనున్నాయోననే ఉత్కంఠ నెలకొంది. దీంతోపాటు తమకు కల్పించాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలపై పలు అంచనాలను వ్యక్తపరుస్తున్నాయి. పన్నులను తగ్గించాలని, స్థానిక తయారీదారులకు ప్రోత్సాహకాలను కల్పించాలని గృహోపకరణాల తయారీసంస్థలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి తద్వారా సరసమైన ధరలకు గృహోపకరణాలన్నింటినీ వినియోగదారులకు అందించాలంటున్నాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, హోమ్ అప్లైన్సెస్‌కు చెందిన పలు కంపెనీలు ఈ మేరకు తక్కువ పన్ను రేట్లు, రాయితీలు కల్పించాలని భావిస్తున్నాయి. ముఖ్యంగా పానసోనిక్, గోద్రెజ్ గృహోపకరణాలు, ఇంటెక్స్ ఫిలిప్స్ తదితర కంపెనీలు దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని పెంచాలని కోరుకుంటున్నాయి. అలాగే ఇంధన సామర్థ్య ఉత్పత్తుల ప్రోత్సహించాలని హోం అప్లైన్సెస్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీ కోరుకుంటోంది. ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు లాంటి ఉపకరణాలు ప్రస్తుతం విలాసవస్తువుల కిందికి రావని, ఈ నేపథ్యంలో వీటిని మరింత సరసమైన ధరల్లో



వినియోగదారులకు అందుబాటులోకి తేవాలని గోద్రెజ్ అప్లైన్‌సెస్ బిజినెస్ హెడ్ కమల్ నంది పేర్కొన్నారు. మరోవైపు స్థానిక తయారీదారులకు ప్రోత్సాహమిచ్చేలా దిగుమతులపైసుంకాన్ని పెంచాలని మరో సంస్థ పానసోనిక్ కోరుతోంది. స్మార్ట్ ఫోన్లు, టివిలు తదితర ఉత్పత్తులపై పెంచినట్టుగానూ గృహోపకరణాలపై కూడా బిసిడి(బేసిక్ కస్టమ్స్ డ్యూటీ) పెంచాలని పానసోనిక్ ఇండియా సిఇఒ మనీష్ శర్మ తెలిపారు. మొబైల్ ఫోన్ల తయారీలో ప్రస్తుతం ఉన్న జిఎస్‌టి 28శాతం నుంచి 12శాతానికి తగ్గించాలని ఇంటెక్స్ కోరుతోంది. మొబైల్ ఫోన్ల తయారీలో ఉపయోగించే అన్ని భాగాలపై ఉన్న అధిక జిఎస్‌టి రేట్లతో ఖర్చుపెరిగి భారతదేశంలో ఫోన్ల తయారీని దెబ్బతీస్తుందని ఇంటెక్స్ సిఇఒ రాజీవ్ జైన్ అభిప్రాయపడ్డారు. అలాగే అన్ని పూర్తిస్థాయి లైటింగ్ ఉత్పత్తులపై కస్టమ్స్ డ్యూటీ పెంచాలని ఫిలిప్స్ లైటింగ్ ఇండియా వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సుమిత్ జోషి చెప్పారు. మరోవైపు మరికొద్ది రోజుల్లో పార్లమెంటు ముందుకు రానున్న బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆర్థిక వృద్ధే ప్రధాన టార్గెట్ అని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటీవల స్పష్టం చేసినప్పటికీ రానున్న ఆరు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల నేపథ్యంలో బిజెపి సర్కార్ ప్రజాకర్షక బడ్జెట్‌తో వస్తోందన్న అంచనాలు భారీగా నెలకొన్నాయి.

ఆధార్ ఉన్నా మొబైల్ పోర్టబిలిటీ

న్యూఢిల్లీ, జనవరి 27: ఆధార్ కార్డును ఎప్పటికప్పుడు నవీకరించుకోవడం ఉపయోగకరం. కార్డులు చిన్నచిన్న తప్పులుంటే సరిచేసుకునే విషయంలో అశ్రద్ధ చేయవద్దు. అత్యవసరమైనప్పుడు ఆదరాబాదంగా మార్చుకునేందుకు ఇటీవల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిలో ఆధార్ తీసుకునే సమయంలో లింక్ చేసిన మొబైల్ నంబర్ ఒకటి, దీంతో ఆధార్‌లో పేరు మార్చుకోవాలన్నా, తప్పులు సరిచేసుకోవాలన్నా మీ మొబైల్‌కే నాలుగు అంకెల ఒటిపి కోడ్ వస్తుంది. ఆ ఒటిపి సమర్పించాకే మీ పేరు మారుతుంది. అయితే మీ ఇంటి వద్ద కూర్చొని ఆన్‌లైన్‌లో ఆధార్ వెబ్‌సైట్‌లో మొబైల్ నంబరు మార్చటం తెలుసుకుందాం. ఆన్‌లైన్‌లో, మీరు ఇంతకు ముందే మీ మొబైల్ నంబర్ ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసి ఉంటే నాలుగు అంకెల ఒటిపి పనిచేస్తుంది. ఆఫ్‌లైన్‌లో, ఒకవేళ మీరు మొదటిసారి మీ మొబైల్ నంబర్‌ను నమోదు చేసుకుంటే, మునుపటి నమోదు చేసిన మొబైల్ నంబర్ వాడుకలో లేని సందర్భంలో ఇది వర్తిస్తుంది. మార్చుకునేందుకు ఆధార్ కేంద్రం వద్దకు వెళ్లాల్సి ఉంటుంది. ఆధార్ స్వీయ నవీకరణ -సేవ పోర్టల్, ఒటిపి బాక్స్ కింద కనిపిస్తుంది. అక్కడ మీ మొబైల్‌కు వచ్చిన ఒటిపిని ఎంటర్ చేయాలి. కొత్తగా మీ వివరాలు నమోదు చేసుకోవటానికి



కొత్త పేజీలోకి తీసుకెళుతుంది. అక్కడ మీ పేరు, జండర్, చిరునామా, మొబైల్ నంబర్, పుట్టినతేదీ, ఇ-మెయిల్ ఐడీలను నమోదు చేయవచ్చు. వివరాలు మొత్తం నమోదు చేసిన తర్వాత కొత్త మొబైల్ నంబరును నమోదు చేసి అప్‌డేట్ బటన్ మీద క్లిక్ చేయాలి. ఇది మీ కొత్త సంఖ్యను ప్రదర్శించే కొత్త పేజీకి తీసుకెళుతుంది. దీంతోమీరు ఆధార్‌కు అనుసంధానం చేసిన మొబైల్ సంఖ్యను మార్చుకున్నట్టే.

100% విదేశీ పెట్టుబడులకు 'ఐడియా' దరఖాస్తు

న్యూఢిల్లీ,జనవరి 27: టెలికాం ఆపరేటర్ ఐడియా సెల్యులర్ సంస్థలో విదేశీప్రత్యక్షపెట్టుబడులను నూరుశాతం పెంచుకునే ప్రతిపాదనలతో ప్రభుత్వానికి దరఖాస్తుచేసింది. పారిశ్రామిక విధివిధానాలు, ప్రోత్సాహక సంస్థ డిఐపిపికి పంపిన దరఖాస్తులో 100శాతం ఎఫ్‌డిఐను ఐడియాలోనికి తీసుకువచ్చే లక్ష్యంతో ఉన్నట్లు కంపెనీ పెట్టుబడులప్రణాళికను వివరించింది. ప్రస్తుతం విదేశీ ఇన్వెస్టర్లు సంస్థలో 27శాతం వాటాతో ఉన్నారు. కంపెనీ వాటాదారుల శాతానికి అనుగుణంగా విదేశీ నివ్వెస్టర్ల వాటాఉంది. టెలికాం కంపెనీల్లో 100శాతం ఎఫ్‌డిఐను ప్రభుత్వం అనుమతించడంతో ప్రస్తుతం ఉన్న 49శాతం పరిమితిని ఆటోమేటిక్‌రూట్‌లో అనుమతిస్తోంది. అంతకుమించిన పెట్టుబడులను ప్రభుత్వ అనుమతితో తీసుకోవాల్సి ఉంటుంది. ఐడియా సెల్యులర్ తన టెలికాం బిజినెస్‌ను బ్రిటిష్ టెలికాం మేజర్‌వొడాఫోన్ ఇండియాతో విలీనంచేయాలని చూస్తోంది. ట్రాయ్‌కు ఉన్న వివరాలప్రకారంచూస్తే ఐడియా వొడాఫోన్ సంయుక్తంగా 40 కోట్ల మంది చందాదారులున్నారని, వీరంతావిలీనం భారత్‌లోనే అతిపెద్దకంపెనీగా అవతరిస్తుందని వెల్లడించింది.

కార్పొరేట్ రంగంలో విలీనం కొనుగోళ్ల జోరు

ఏడాదిలో 54.7 బిలియన్ డాలర్ల లావాదేవీలు

న్యూఢిల్లీ, జనవరి 27: టెలికాం, విద్యుత్‌రంగాల్లో కొనుగోళ్లు పెరగడంతో గత ఏడాది కార్పొరేట్‌రంగంలో విలీనాలు కొనుగోళ్ల డీల్స్ 54.7 బిలియన్ డాలర్లవరకూ జరిగినట్లు అంచనా. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే స్వల్పంగా తగ్గాయి. 2016 ఆర్థికసంవత్సరంలో 59.7 బిలియన్ డాలర్లవరకూ విలీనాలు కొనుగోళ్లు ఉన్నాయి. మెర్జర్‌మార్కెట్ నివేదిక ప్రకారం టెలికామ్ రంగంలో 12.4 బిలియన్ డాలర్ల విలువైన విలీనాలు జరిగాయి. ప్రత్యేకించి వొడాఫోన్, ఐడియా విలీనంప్రతిపాదనలే కీలకం. టెక్నాలజీ, ఆర్థికరంగ సేవలు, విద్యుత్‌రంగాల్లోనే భారీ ఎత్తున వివిధసంస్థల కొనుగోళ్లు లేదా విలీనాలు జరిగినట్లు అంచనావేసింది. ఈ మూడు రంగాల్లో విలువలపరంగాను, సంఖ్యాపరంగా కూడా ఎక్కువ డీల్స్ జరిగాయని అంచనా. ఎస్సార్ ఆయిల్‌ను రష్యా రాస్‌నెఫ్ట్‌కు ఆగస్టులో 12.9బిలియన్ డాలర్లకు విక్రయించింది. ఈ డీల్‌ను కూడా కలిపితే మొత్తం 67.6 బిలియన్ డాలర్లవరకూ ఉంటుందని అంచనా. టెలికాం రంగం కీలకంగా పనిచేసింది. ఈ రంగంలో విలీనాలు కొనుగోళ్ల విలువ 28.4 రెట్లు పెరిగి 718 మిలియన్ డాలర్ల నుంచి 20.4 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే ప్రతిపాదనలు కూడా మూడు నుంచి 11కు పెరిగాయి. మొత్తం డీల్ విలువల్లో 37.2శాతం టెలికాం రంగానికే ఉంది. అంతకుముందు ఏడాది కేవలం 1.2శాతం మాత్రమే వాటాతోఉందని మెర్జర్ మార్కెట్ నివేదిక ఉటంకించింది. రిలయన్స్‌జియో 3.7 బిలియన్ డాలర్లతో ఆర్‌కామ్ నుంచి స్పెక్ట్రమ్ కొనుగోలు చేయడమే. విద్యుత్,మైనింగ్,యుటిలిటీ రంగాలు కొంత తగ్గుముఖంతో ఉన్నాయి. 69.4 శాతం క్షీణించి 44 డీల్స్‌తో 5.3బిలియన్ డాలర్ల విలువైన డీల్స్ జరిగాయి. అయితే ఈ డీల్స్‌లో ఎస్‌ఆర్ ఆయిల్స్ రాస్‌నెఫ్ట్ 12.9 బిలియన్ డాలర్ల డీల్‌కలపలేదు. ఇక ముంబైలో రిలయన్స్ ఇన్‌ఫ్రా నుంచి ముంబయి విద్యుత్ పంపిణీ వ్యవస్థను 1.9 బిలియన్ డాలర్లకు కొనుగోలుచేయడమే కీలకం. మొత్తం 31 డీల్స్‌లో 30 డీల్స్ విద్యుత్‌వే ఉన్నాయి. 23 డీల్స్ పునరుత్పత్తి విద్యుత్‌రంగపరంగా ఉన్నట్లు తేలింది. మొత్తం విలువ రెండువందలకోట్ల డాలర్లుగా ఉన్నాయి. 2022 నాటికి 175 గిగావాట్ల పునరుత్పత్తి విద్యుత్ సాధించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ డీల్స్‌జరిగాయి. ఆర్థిక రంగ సేవల్లో 34.3శాతం పెరిగి 5.1 బిలియన్ డాలర్ల నుంచి 6.9 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అయితే డీల్స్ సంఖ్యామాత్రం 45 నుంచి 40కి తగ్గింది. ఇండస్ ఇండ్‌బ్యాంక్ భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ సంస్థను 240 కోట్లకు కొనుగోలు చేయడమే కీలకం. ఎన్‌బిఎఫ్‌సిలు, బీమా కంపెనీలు 2018లో మరింత పటిష్టంగా ఉంటాయని అంచనా. మదర్‌సన్‌సుమి 731 మిలియన్ డాలర్లతో ఫిన్‌ల్యాండ్‌కు చెందిన పికెసి గ్రూప్‌ను కొనుగోలు చేసింది. దేశీయంగాచూస్తే ముందు ఏడాది 195 డీల్స్ 30.3 బిలియన్ డాలర్లతో కొనుగోళ్లు జరిగితే ఈ ఏడాది తగ్గాయి. 23.5 బిలియన్ డాలర్లతో 187 డీల్స్‌జరిగాయి. ఇక టాప్ మూడు డీల్స్ ఎక్కువగా దేశీయంగా జరిగినవి టెలికాం రంగంలోనే ఉన్నాయి. 5.4బిలియన్ డాలర్ల విలువైన డీల్స్‌జరిగాయి. ఎక్కువగా ఈ విలీనాలు కొనుగోళ్లపరంగా చూస్తే అమెరికా కంపెనీలు ఎక్కువ ఉన్నాయి. మొత్తం 66 లావాదేవీల్లో 8.9 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాయి. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 102. 4శాతం పెరిగాయి. చైనా రెండోస్థానంలో ఉంది. 2016తో పోలిస్తే 56 రెట్లు పెరిగి 1.4 బిలియన్‌డాలర్లు పెట్టుబడులు పెట్టింది.



బ్రిటన్‌లో రెండు భారత్ గ్రూపుల మధ్య ఘర్షణ

సానుకూల, వ్యతిరేక గ్రూపుల ప్రదర్శనలు


లండన్‌లోని భారత్ హైకమిషన్ కార్యాలయం ముందు ఘర్షణలకు దిగిన వ్యతిరేక,సానుకూల గ్రూపులు

లండన్, జనవరి 27: భారత్‌లో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తే అదేరోజు లండన్‌లోని భారత్ హైకమిషన్ కార్యాలయం ముందు భారత్ వ్యతిరేక,సానుకూల గ్రూపులు ఘర్షణలకు తలపడ్డాయి. భారత్‌వ్యతిరేక మూకలు జాతీయ పతాకాన్ని చించివేసి, కాళ్లకిందవేసి తొక్కి పెడుతూ తమ ఆగ్రహావేశాలను వ్యక్తంచేస్తే సానుకూల భారతీయులు మాత్రం వ్యతిరేకులపట్ల నిరసన తెలుపుతూ నినాదాలుచేసారు. ఇక పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండటంతో పోలీసుల జోక్యం అనివార్యం అయింది. లండన్‌లోని అనేక ప్రాంతాల్లో భారతీయ పతాకాలను చించివేసి కాళ్ల కిందవేసి తొక్కడం కనిపించిందని వార్తా మాధ్యమాలు ప్రకటించాయి. ఇక భారత్ వ్యతిరేక బ్లాక్‌డే నిరసనను లార్డ్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాశ్మీర్‌కు స్వేచ్ఛ, ఖలిస్తాన్‌కు స్వేచ్ఛ, అస్సాంకు స్వేచ్ఛ, స్వేచ్ఛాయుత నాగాలాండ్, మణిపూర్‌కు స్వేచ్ఛవంటి నినాదాలతో ఐదు ప్రచార వ్యాన్‌లను ప్రారంభించతలపెట్టారు. సెంట్రల్ లండన్‌లో ఈ వ్యాన్‌లు తిరుగుతాయి. మధ్యాహ్నం హైకమిషన్ ఎదుట ఈవ్యాన్‌లు వచ్చిచేరడంతో సానుకూల, వ్యతిరేకవాదులమధ్య ఘర్షణ తారస్థాయికి చేరింది. ఖలిస్తాన్ ఆజాదీ, ఆర్ఎస్ఎస్ ఉగ్రవాదులువంటి పేర్లతో ఆందోళనకారులు భారత్‌కు వ్యతిరేక, సానుకూల నినాదాలు చేసారు. హిందూత్వవాదులుమాత్రం వందేమాతరం, మోడీమోడీ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేసారు. ఇండియా సొసైటీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో భారత్ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జయుషా వెల్లడించారు. వ్యతిరేక గ్రూప్ మాత్రం కావాలనే నిరసన ప్రదర్శనలకు దిగిందని చెపుతున్నారు. గత ఏడాది నవంబరులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగాకూడా ఈ రెండు వేర్పాటువాద గ్రూపులు డౌనింగ్ స్ట్రీట్ బయట ప్రదర్శనలు చేసాయి. తన నిరసన ప్రదర్శనల్లో లార్డ్ అహ్మద్ మాట్లాడుతూ తమ వాహనాలు ఇతర ప్రాంతాల్లోకూడా తిరుగుతాయని, భారతీయసంతతి ప్రజలు ఎక్కువగాఉండే బర్మింగ్‌హామ్, మాంచెస్టర్ ప్రాంతాలకుసైతం వెళతాయని, వచ్చే ఏప్రిల్‌లో ప్రధాని మోడీ బ్రిటన్ పర్యటనవరకూ కొనసాగుతాయని వెల్లడించారు. భారత్‌లో జరుపుకుంటున్న గణతంత్ర దినోత్సవం వేడుకలు కేవలం హిందూత్వవాదాన్ని విస్తరించేందుకేనని ఆయన అన్నారు. హిట్లర్ తరహాలో మైనార్టీలను చూస్తు అవమానిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బ్రిటన్‌లోజరుగుతున్న లార్డ్‌అహ్మద్ ప్రచారంపై భారత్ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి తన నిరసన తెలిపింది. యాంటీ ఇండియా గ్రూపులు ప్రభుతాన్ని, ప్రభుత్వ ఆస్తులను సైతం వినియోగించుకోవడం, లండన్ ట్యాక్సీలు, బస్సులు లేదా బిల్‌బోర్డులను ప్రభుత్వ ఆస్తులపై రాయడంవంటివాటిపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి సందేశాలను విస్తృత ప్రచారం చేయకూడదని వాదించింది. బ్రిటన్‌లో తరచూ జరుగుతున్న ఇలాంటి భారత్ వ్యతిరేక ప్రదర్శనలపై తన వాణిని భారత్‌వినిపిస్తూనే ఉంది. బర్మింగ్‌హామ్ మండలి ఈ ఏడాదిలో ఇలాంటి ర్యాలీ నిర్వహణకు అనుమతిని నిరాకరించింది. బుర్హాన్‌వాని అనే ఉగ్రవాది వర్ధంతి సందర్భంగా ర్యాలీ తీయబోతే బ్రిటన్ అందుకు నిరాకరించింది. భారత్ వాటనిని కాశ్మీరీ మిలిటెంట్ కావడంతో ఎదురుకాల్పుల్లోచనిపోయాడు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో జన్మించిన లార్డ్ అహ్మద్ బ్రిటన్‌లో పెరిగారు. 2012లో లేబర్ పార్టీనుంచి సస్పెండ్ అయ్యారు. తదనంతరం పార్టీకి రాజీనామా చేసా రు. ఆతర్వాత అమెరికా అధ్యక్షుడు బరాక్‌ఒబామా ను పట్టుకుంటే పదిమిలియన్ పౌండ్ల బహుమతి ఇస్తామనిప్రకటించాడన్న వార్తలుకూడా వెలువడ్డా యి. అయితే వీటిని అహ్మద్ ఖండించారు.

సీట్ల కేటాయింపులో బిజెపి చౌకబారు రాజకీయం

రాహుల్‌కు ఏడో వరుస కేటాయింపుపై కాంగ్రెస్ ధ్వజం


మోడీ రాహుల్

న్యూఢిల్లీ, జనవరి 27: అధికారపక్ష పాలకులు అహంకారంతో అనుసరిస్తున్న ధోరణలు ప్రజలకు తెలుస్తున్నాయని కాంగ్రెస్ పార్టీఅధికార ప్రతినిధి రణదీప్ సూర్జేవాలా ఆరోపించారు. తమ పార్టీ అధినేత, ప్రదాన ప్రతిపక్షం అధినేతకు ఆరవ వరుసలో సీట్లు కేటాయించడంద్వారా బిజెపి చౌకబారు రాజకీయాలు చేస్తోందని ఆయన విమర్శించారు. గణతంత్రదినోత్సవ వేడుకల్లో ముందు రాహుల్‌కు నాలుగో వరుసలో కేటాయించిన ప్రభుత్వం చివరకు ఆయనకు ఏడో వరుసలో సీటును కేటాయించారు. రాజ్యసభలోప్రతిపక్ష నాయకుడు గులాంనబీ ఆజాద్ సీటుపక్కనే ఆయనకు సీటు కేటాయించడంపై ప్రతిపక్ష పార్టీ అధినేతను కించపరిచే లక్ష్యంతోనే బిజెపి ఈవిధంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం చౌకబారు రాజకీయాలు అందరికీ తెలుస్తున్నాయన్నారు. గతంలో అనుసరించిన అన్ని సాంప్రదాయాలను అధికార పాలకులు అహంకారంతో పక్కపెట్టి ప్రతిపక్ష నేతలను కించపరుస్తున్నారని అన్నారు. మావరకూ మాకు రాజ్యాంగపరంగా జరుగుతునన ఈ వేడుక కీలకమని అందుకే తాము మౌనం వహించామన్నారు. మాజీ ప్రధాన మంత్రులు హెచ్‌డి దేవేగౌడ, మన్మోహన్ సింగ్‌లకు ముందు వరుసలో సీట్లు కేటాయించారని, కేంద్ర మంత్రులు స్మృతి ఇరానీ, తావర్ చంద్ మలట్‌లకుసైతం వారికి వెనుక వైపునే సీట్లు కేటాయించారని సూర్జేవాలా విమర్శించారు. ముందు రోజుకూడా కాంగ్రెస్‌నేతలు గాంధీని కించపరిచేవిధంగా వ్యవహరించారని, అన్నారు. అయితే ప్రభుత్వంమాత్రం హోంమంత్రిత్వశాఖ పంపించిన వారంట్ ఆఫ్ ప్రెసిడెన్స్ ఆధారంగానే సీట్లకేటాయింపు జరిగిందన్నారు. వాస్తవానికి కీలకప్రతిపక్ష అధినేతకు వారంట్‌లో సీట్ల కేటాయింపు లేదని వెల్లడించింది. ప్రతిపక్ష పార్టీ నేతకు ప్రోటోకాల్ ప్రకారం ఏడో వరుసలో ఇచ్చామని, ఇతర ఎంపిలకు 21వ వరుసలో ఇచ్చామని అన్నారు. అయితే వాస్తవానికి గత ఏడాదివరకూ సోనియా గాంధీకి ముందువరుసలోనే సీటు కేటాయించారు. గత ఏడాదిలాగే ఈ ఏడాది కూడా బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు ముందు వరుసలోనే సీటు కేటాయించారు.

140 మంది ఎఐఎడిఎంకె నేతలపై బహిష్కరణ వేటు



చెన్నై, జనవరి 27: అధికారంలోని ఎఐఎడిఎంకె పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలపై పార్టీ కాంచీపురం సెంట్రల్ యూనిట్‌కు సంబంధించి 53 మందిని బహిష్కరించింది. ముఖ్యమంత్రి పళనిస్వామి, డిప్యూటీ పన్నీర్‌సెల్వమ్‌లు శనివారం మరో 140 మంది పార్టీ నాయకులను సస్పెండ్ చేసారు. పార్టీ ట్యూటికోరిన్ జిల్లాకు సంబంధించి నాయకులు, క్రియాశీలక కార్యకర్తలను బహిష్కరించినట్లు వెల్లడించారు. పార్టీకి చెందిన ఈ ఇద్దరు నాయకులు వివిధ సంస్థాగత యూనిట్లలో పనిచేస్తున్న మొత్తం 144 మందిని బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ ప్రాథమిక సూత్రాలనుసైతం ఉల్లంఘించారని, పార్టీగౌరవానికి భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్నందున వీరిపై క్రమశిక్షణ వేటు వేయక తప్పలేదని పన్నీర్‌సెల్వం వెల్లడించారు. ఈ బహిష్కృత నేతలతో ఎలాంటి సాన్నిహిత్యం పెంచుకోవద్దని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆదేశాలు జారీచేసారు. పళనిస్వామి, పన్నీర్‌సెల్వం వర్గాలు విలీనం అయిన తర్వాత పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెపుతూ వచ్చారు. డిసెంబరు 21వ తేదీ జరిగిన ఆర్‌కెనగర్ ఉప ఎన్నికల్లో శశికళమేనల్లుడు టిటివి దినకరన్‌కు అనుకూలంగా పనిచేసారన్న అభియోగాలపై లెక్కకుమించిన సంఖ్యలో బహిష్కరణ వేటు వేస్తున్నారు. కొంతమందినేతలను పార్టీలోని కీలకపదవుల్లో ఉన్నవారిని కూడా బహిష్కరించారు. వీరంతా దినకరన్‌కు అనుయాయులుగా ఉన్నారన్న ఆరోపణలే కీలకం. శుక్రవారం కూడా53 మందిని బహిష్కరించిన అధికారపక్షం శనివారం మరికొందరిపై వేటువేసింది. ఎఐఎడిఎంకె ట్రేడ్ యూనియన్ విభాగం అన్నాథోజిం "సంఘ పెరావాయి (ఎటిపి)కి చెందినవారుగా పార్టీ నేతలు ప్రకటించారు.

నౌషేరాలో పాకిస్థాన్ కాల్పులు

నౌషేరా (జమ్ముకాశ్మీర్), జనవరి 27: సరిహద్దుల్లో ఉద్రిక్తతలను మరింత రెచ్చగొడుతూ పాకిస్థాన్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాలనుసైతం ఉల్లంఘించి గ్రామాలపై కాల్పులకు తెగబడుతోంది. జమ్మూకాశ్మీర్ ప్రాంతంలోని నౌషేరాలో పౌరుల నివాసాలు ఉన్న ప్రాంతాల్లో కాల్పులు జరిపింది. ఈ ప్రాంతంలో అనేక ఇళ్లు ఈ కాల్పులకు ధ్వంసం అయినట్లు అధికారులు వెల్లడించారు. ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. నౌషేరా జిల్లా ఆసుపత్రికి ఆతడిని తరలించారు. గడచిన కొన్ని రోజులుగా నిరంతరాయంగా కాల్పులు, మోర్టార్లతో దాడులుచేస్తున్నారు. ఇదే తంతు కొనసాగితే ఆ ప్రాంతాల ప్రజలను సమీపంలోని ఇతర శిబిరాలకు తరలిస్తామని నౌషేరా సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ అబ్దుల్ సత్తార్ వెల్లడించారు. సరిహద్దు భద్రతా దళం డిజి కెకెశర్మ అట్టారి వాఘా సరిహద్దుల్లో మాట్లాడుతూ ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలవల్లనే గణతంత్ర దినోత్సవం రోజు రెండువైపులా మిఠాయిలు పంచుకునే కార్యక్రమాన్ని రద్దుచేసినట్లు తెలిపారు. పరిస్థితిలో మార్పువస్తే.. రానున్న రోజుల్లో ఈ సాంప్రదాయం పునరుద్ధరిస్తామన్నారు. బిఎస్ఎఫ్, పాకిస్తాన్ రేంజర్స్ తరచూ స్వాతంత్ర్య దినోత్సవం, దీపావళి, ఈద్ ఇతర పండుగల సందర్భంగా మిఠాయిలు పంచుకుంటుంటారు. ఇటీవలి కాలంలో పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందాలను యధేచ్ఛగా ఉల్లంఘిస్తోందని శర్మ వెల్లడించారు. బిఎస్ఎఫ్‌పరంగా ఎన్నడూ కాల్పుల విరమణను ఉల్లంఘించలేదని అన్నారు.

అంతర్జాతీయ సరి హద్దు, వాస్తవాధీన రేఖ వెంబడి పాకిస్థాన్ తరచూ కాల్పులకు తెగబడుతోందని ఆయన అన్నారు. పంజాబ్‌లో కంచెవేసిన 533 కిలోమీటర్ల పొడవునా బిఎస్ఎఫ్ పహారా నిర్వహిస్తోంది.



'బడ్జెట్'కోసం అఖిలపక్షంతో స్పీకర్ సమావేశం


స్పీకర్ లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్

న్యూఢిల్లీ, జనవరి 27: బడ్జెట్ పార్లమెంటు సమావేశాలు 29వ తేదీనుంచి ప్రారంభించనున్న దృష్ట్యా లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ సోమవారం అన్ని పార్టీల లోక్‌సభాపక్ష నేతలతో సమావేశం నిర్వహించనున్నారు. కొన్ని సందర్భాల్లో లోక్‌సభలో ప్రతిపక్షాలు అధికారపక్షంపై నిప్పులుచెరిగే అవకాశం ఉంది. ట్రిపుల్ తలాఖ్‌తోసహా కొన్ని అంశాలపై ప్రతిపక్షం పట్టుబట్టే అవకాశం లేకపోలేదు. ప్రభుత్వంకూడా ఇదేతరహా సమావేశాన్ని సోమవారం నిర్వహిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్య క్షతన ప్రతిపక్షంలోని ఉన్నతస్థాయి నేతలందరూ ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేశంలోనే తాము లేవనెత్తనున్న అంశాలపై అధికారపక్షం నిర్ణయాన్ని కూడా వారు ప్రశ్నించనున్నట్లు సమాచారం. జనవరి 29వ తేదీ సమావేశం ప్రారంభిస్తారు. ఫిబ్రవరి 9వ తేదీతోముగుస్తుంది. ఈ రోజుల్లోనే ప్రభుత్వం ముందుగా ఆర్థిక సర్వేను పార్లమెంటులో 29న ప్రవేశపెడుతుంది. కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటవ తేదీ ప్రవేశపెడుతున్నట్లు ముందుగానే ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ వెల్లడించారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉభయ సభలనుద్దేశించి చేసే ప్రసంగంతో పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అవుతాయి. ప్రభుత్వ అజెండా అభివృద్ధి, ప్రజల సాధికారత, ప్రత్యేకించి వెనుకబడినతరగతులు, బలహీనవర్గాల అభ్యున్నతే ప్రధాన అంశాలుగా రాష్ట్రపతి ప్రసంగం ఉంటుందని అంచనా. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం తన చిట్టచివరి పూర్తిస్థాయి బడ్జెట్‌ను పార్లమెంటుకు ప్రవేశపెడుతున్నది. 2019లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రవేశపెడుతున్న ఈ బడ్జెట్‌పై ప్రజల్లో భారీ ఆశలే ఉన్నాయి. కీలకమైన బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగేందుకు వీలుగా పార్లమెంటు సాంప్రదాయాలను అనుసరించి లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ అన్నిప్రతిపక్ష, అధికారపక్ష నేతలతో సమావేశం నిర్వహిస్తున్నారు.

బిజెపిపై ఎదురు దాడికి ఏకమౌతున్న ప్రతిపక్షం

రేపు ఢిల్లీలో మరోసారి సమావేశం



ముంబయి, జనవరి 27: భారతీయ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలన్నీ మళ్లీ ఏకం అవుతున్నాయి. ముంబైలో రాజ్యాంగ పరిరక్షణ పేరుతో నిర్వహించిన మార్చ్ తర్వాత సోమవారం ఢిల్లీలో మరోసారి సమావేశం అవుతామని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ వెల్లడించారు. రాజ్యాంగంపై ఎన్‌డిఎ దాడిచేస్తోందని వారు విమర్శించారు. ముంబయిలో జరిగిన మార్చ్‌తో అనేకమంది ప్రతిపక్షాల నాయకులు వచ్చి చేరారు. వామపక్ష పార్టీలతోసహా బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ కలిపి ఒకే ప్లాట్‌ఫామ్ ఏర్పాటుచేస్తున్నాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సైతం బిజెపికి వ్యతిరేకంగా ఈ కూటమి పనిచేయాలని నిర్ణయించింది. శరద్ పవార్‌తోపాటు సిపిఎం నుంచి సీతారామ్ ఏచూరి, జెడియు నుంచి శరద్ యాదవ్, సిపిఐ నుంచి డిరాజా, గుజరాత్ పటీదార్‌నేత హార్దిక్ పటేల్, టిఎంసి నుంచి దినేష్ త్రివేది, కాంగ్రెస్ నుంచి సుశీల్ కుమార్ షిండేసైతం ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద మీడియాతో మాట్లాడుతూ భావసారూప్యత కలిగిన పార్టీలన్నీ 29న జరిగే సమావేశానికి రావాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణపై తాము తమ వాణిని వినిపించకపోతే దేశానికి ఎంతో ద్రోహం చేసినవారమవుతామని అన్నారు. కేంద్ర మాజీ మంత్రులు, ప్రతిపక్షా పార్టీల నాయకులు సోమవారం దేశ రాజధానిలో మరోసారి సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఒక ప్రత్యేక కారణంపై భావసారూప్యత కలిగిన పార్టీలన్నీ ఏకం అవుతున్నాయని, రాజ్యాంగ పరిరక్షణకు వీరంతా ముందుకువస్తారని పవార్ వెల్లడించారు. ఎన్‌సిపి నాయకులు ప్రఫుల్ పటేల్, డిపి త్రిపాఠి, మాజీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్‌నేత పృథ్వీరాజ్ చవాన్, మాజీ ఎంపి రామ్ జెత్మలానివంటివారు పాల్గొన్నారు. అధికార పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులపైసైతం దాడి జరుగుతోందని అన్నారు. చ వాన్ మాట్లాడుతూ ప్రభుత్వం నియంతృత్వ ధోరణు లవైపు వెళుతోందని, ప్రజాస్వామ్యంలో ఉన్న అన్ని వర్గాలు కూడా సమైక్యంగా బిజెపి నియంతృత్వ పోకడలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

అంతరిక్షంలోకి చైనా 60 విడియో ఉపగ్రహాలు



బీజింగ్, జనవరి 27: చైనా ప్రభుత్వం 2020 నాటికి 60కి పైగా హైరిజొల్యూషన్ జిలిన్-1 విడియో ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించాలని నిర్ణయించింది. హైరిజొల్యూషన్ ఆప్టికల్ రిమోట్ సెన్సింగ్ సెటిలైట్స్ స్వతంత్రంగా చైనాలోనే అభివృద్ధిచేసారు. చాంగ్‌గ్వాంగ్ శాటిలైట్ టెక్నాలజీపరంగా వాణిజ్యపరమైన వినియోగానికిగాను వీటిని ప్రయోగిస్తారు. ప్రస్తుతం చైనా పదికి పైగా జిలిన్-1 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది. 2015 అక్టోబరులో నాలుగు జిలిన్-1 వాణిజ్య ఉపగ్రహాలు అంతరిక్షంలోకి ప్రయోగించింది. గత ఏడాది జనవరిలో కూడా జిలిన్-1 విడియో 03 ఉపగ్రహాన్ని జిలిన్-1 విడియో, 4, 5, 6 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది. అలాగే నవంబరులో కూడా మరికొన్ని ఉపగ్రహా లను పంపించింది. 2018 జనవరిలో కూడా జిలిన్-1 విడియో 7,8 ఉపగ్రహాలను ప్రయోగిం చింది. రిమోట్ సెన్సింగ్ గణాంకాలను సమీ కరించేందుకు ప్రభుత్వానికి అవసరమైన సమా చారం సేకరించి పారిశ్రామిక వినియోగదారుల కోసం మరో ఎనిమిది ఉపగ్రహాలను ప్రయోగిస్తు న్నట్లు చైనా అధికార వార్తా ఏజెన్సీ గ్జిన్‌హువా వెల్లడించింది.

కర్ణాటక మేనిఫెస్టో రూపకల్పనకు రాహుల్ ఆదేశం



న్యూఢిల్లీ, జనవరి 27: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ ప్రజా మేనిఫెస్టోను రూపొందించాలని పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పార్టీ నేతలను ఆదేశించారు. ప్రజలకు చేరువ అయ్యేవిధంగా పలు పథకాలు ప్రారంభించాలని సూచిస్తూ గుజరాత్‌లో పార్టీ అనుసరించిన విధంగా మేనిఫెస్టో రూపకల్పనలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాదిలోనే కర్ణాటక ఎన్నికలకు వస్తుండటంతో దక్షిణాదిలో ఈ రాష్ట్రంపై బిజెపి కూడా పట్టుబిగిస్తోంది. సీనియర్ కాంగ్రెస్‌నేత వీరప్ప మొయిలీకి ఈ మేనిఫెస్టో రూపకల్పన బాధ్యతలు అప్పగించారు. పోలింగ్‌కు ముందే ఈ మేనిఫెస్టోను రూపొందించి విడుదల చేయాలని కూడా రాహుల్ పార్టీ అధ్యక్షులకు విజ్ఞప్తి చేసారు. కర్ణాటక ప్రజల అభిమతానికి చేరువగా కాంగ్రెస్ మేనిఫెస్టో ఉండాలని సూచించారు. కాంగ్రెస్ అన్నివర్గాల నుంచి ఇందుకు సంబంధించిన సమాచారం సేకరించాలని కోరారు. ఐఎసిసి కర్ణాటక ఇన్‌ఛార్జి మధుగౌడ్ యాష్కీ ఈ వివరాలను వెల్లడించారు. టెలికాం పారిశ్రామికవేత్త శ్యామ్ పిట్రోడా కూడా గుజరాత్‌లోని ఐదు నగరాల్లోని నివాసితులతో ముచ్చటించారు. వదోదర, అహ్మదాబాద్, రాజ్‌కోట్, జామ్‌నగర్, సూరత్ నగరాల్లోని ప్రజలతో మాట్లాడి రెండు దశల ఎన్నికలకోసం మేనిఫెస్టో రూపకల్పనకు ఉపక్రమించారు. విద్య, ఆరోగ్యం, చిన్న మధ్య తరహా పరిశ్రమలు, ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణ అంశాలే కీలకంగా అప్పట్లో మేనిఫెస్టో రూపకల్పన జరిగింది. అలాంటి మంచి విధానమే ప్రజల ఆశలు మనకు తెలిసేలా చేసిందని, నాయకులు కార్యాలయాల్లో కూర్చోవడం మాని మేనిఫెస్టో ముసాయిదా రూపకల్పనకు ముందుకు రావాలని సూచించారు. కర్నాటక పార్టీయూనిట్ సామాజిక ఆర్థికరంగాలపై ఎక్కువ దృష్టిపెడుతుందని, రాష్ట్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. సిద్ధరామయ్య ఆధ్వర్యంలోని కర్ణాటక ప్రభుత్వం పనితీరు ఈ ఐదేళ్లలోను మంచిపేరు సంపాదించుకుందని, క్షీర్‌భాగ్య, అన్నభాగ్య, కృషిభాగ్య, ఇందిరా వస్త్రభాగ్య, ఇందిరాకేంటీన్ ఇతర పథకాలు ప్రజలకు చేరువ అయ్యాయని అన్నారు. 224 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల తేదీలను ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రచారంమాత్రం ఇప్పటినుంచే హైవోల్టేజీ స్థాయిలో జరుగుతోంది. కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలనేతలు అప్పుడే ప్రచారం ముమ్మరం చేసారు. దక్షిణాదిలో కర్నాటక రాష్ట్రం ముక్కోణపు పోటీ ఎదుర్కొంటుందని చెప్పాలి. మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ ఆధ్వర్యంలోని జనతాదళ్ సెక్యులర్ కూడా ఈ రాష్ట్రంలో మూడో అతిపెద్ద పార్టీగా ఇతర పార్టీలకు గట్టి పోటీ ఇస్తున్నది.

రక్షణరంగానికి 716 బిలియన్ డాలర్లు



వాషింగ్టన్, జనవరి 27: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రక్షణరంగంకోసం ఈసారి బడ్జెట్‌లో 716 బిలియన్ డాలర్లు ప్రతిపాదించారు. ఫిబ్రవరిలో ప్రవేశపెడుతున్న కొత్తబడ్జెట్‌లో ఈమొత్తం కేటాయించాలని పార్లమెంటుకు నివేదించినట్లు అమెరికా మీడియా ఉటంకించింది. ఈ మొత్తం గత బడ్జెట్‌తో పోలిస్తే ఏడు శాతం పెరిగింది. ఈ ప్రతిపాదనలను అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించాల్సి ఉందని వాషింగ్టన్‌పోస్ట్ ప్రస్తావించింది. అమెరికా రక్షణవ్యవస్థ పెంటగాన్ వార్షిక బడ్జెట్‌ను కవర్‌చేస్తుందని, ప్రస్తుతం యుద్ధాలు జరిగేప్రాంతాల వ్యయాన్ని కూడా వీటిలో ఉన్నట్లు చెపుతున్నారు. అలాగే అమెరికా అణ్వాయుధ సామగ్రి నిర్వహణకు కూడా ఈబడ్జెట్‌లోనే కేటాయింపులు జరిపారు. అమెరికా రక్షణమంత్రి జిమ్ మ్యాట్టిస్ ఆదేశ రక్షణర ంగవ్యూహాన్ని గతవారమే ఆవిష్కరించారు. ఈప్రణాళికలోనే అమెరికా మిలిటరీశక్తిసామర్థ్యాలను మరింత పెంచాలనినిర్ణయించారు. యుద్ధ తంత్రం పరంగా అమెరికా మిలిటరీ సామర్థ్యం కొంతమేర తగ్గిందన్న అభిప్రాయం వ్యక్తంచేసారు. కేవలం అరకొర నిధుల కారణంగానేనని ఆయన పేర్కొన్నారు. రక్షణ రంగ వ్యయంలో పెంపువల్ల ట్రంప్ మిలిటరీ సామర్థ్యంపై ఎక్కువ దృష్టిపెట్టినట్లు కనిపిస్తోంది. నౌకాదళం పెంపు, సైనికదళాలను కూడా మరింత పెంచాలని చైనా అధికార వార్తాసంస్థ గ్జిన్‌హువా సైతం ఉటంకించింది. అయితేరక్షణరంగానికి దీర్ఘకాలికంగా వ్యయంపెంపు కేటాయింపులవల్ల రానున్న కాలంలో ఆర్థికలోటును పెంచుతుందని సెనేట్‌ప్రముఖులు హెచ్చరిస్తున్నారు.

ఓటమి భయంతోనే పరోక్షంపై దృష్టి

ముందస్తు పంచాయతీ ఎందుకన్న సబిత



రంగారెడ్డి జిల్లా ఆర్‌డివో కార్యాలయాల ముందు జరిగిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సబితారెడ్డి

రంగారెడ్డిజిల్లాప్రతినిధిజనవరి27(ప్రభాతవార్త) దొడ్డి దారిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించి అధికారం సొంతం చేసుకొనే ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నాలను తిప్పి కొట్టాలని రా ష్ట్ర మాజీ హోంశాఖమంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పి సబితాఇంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను పరోక్షంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను భగ్నం చేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆర్‌డివో,ఎమ్మార్వో కార్యాలయాల ముందు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శనివారం ధర్నాలు నిర్వహించారు. సబితాఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు మరికొన్ని నెలలు సమయం ఉండగానే ముందుస్తు ఎన్నికలంటు, పరోక్ష ఎన్నికలంటు ప్రజలను భయభ్రాంతులు చేసి అధికార దుర్వినియోగంతో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో లబ్ధిపొందాలనే ప్రయత్నాలు చేసున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని సబితారెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టుమని నాలుగు సంవత్స రాలు కూడా గడవక ముందే ఎన్నికలంటేనే భయపడుతున్నారని ఆమె ఎద్దేవ చేశారు. దమ్ము ధైర్యం లేకనే కేసీఆర్ గ్రామ పంచాయతీ ఎన్నికలను నేరుగా నిర్వహించకుండా పరోక్ష ఎన్నికలంటు పంచాయతీ రాజ్ వ్యవస్థలో మార్పుల పేరుతో పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టడానికి శ్రీకారం చుడుతున్నారని, పరోక్ష ఎన్నికల వల్ల గ్రామాల్లో పాలన పరంగా అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆమె ఆరోపించారు. పరోక్ష ఎన్నికల కారణంగా రాజకీయ వ్యవస్థ అస్థిత్వం కోల్పుతుందని ఆమె అభి ప్రాయపడింది. రాజకీయ పిరాయింపులు, అవినీతి అక్రమాలతో శాంతి భద్రతలకు విఘాతం కల్గుతుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గత నాలుగేళ్ల పాలనలో గ్రామ పంచాయతీలకు నిధులు, విధులు ఇవ్వకుండా మన ఊరు మన ప్రణాళిక, గ్రామ జ్యోతి వంటి పథకాలు ఆర్భాటంగా ప్రారంభించి ఆచరణలో మాత్రం నాయా పైస కూడా ఖర్చు చేయకుండా, గ్రామ పంచాయతీలకు ఇవ్వవల్సిన టిడిఎస్‌లు కూడా చెల్లించని దౌర్భాగ్య పరిస్థితి టిఆర్ఎస్ కల్పించిందన్నారు. ఇక రానున్నా రోజుల్లో టిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు సమయత్తం కావాలని ఆమే పిలుపు నిచ్చారు. ఏ సమయంలో ఎన్నికలు వచ్చిన ప్రజలు సిద్ధంగా ఉండాలని రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీవేనని మళ్ళీ కాంగ్రెస్ పథకాలను ప్రజల వద్దకు తీసుక పోతామని ఇంటింటికి అన్ని పథకాలు అందజేస్తామని సబితాఇంద్రారెడ్డి ప్రకటించారు. జిల్లా పరిధిలోని చేవేళ్లలో వెంకటస్వామి ఆర్‌డివో కార్యాలయం ముందు జరిగిన కార్యక్రమంలో పాల్గొని పరోక్ష ఎన్నికలు వద్దు అంటు వినతి పత్రం అందజేశారు. మహేశ్వరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బోక్క నర్సింహ్మారెడ్డి, జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ ఎనుగు జంగారెడ్డి, పార్టీ నాయకులు ఎం శివమూర్తి, కె రఘుమారెడ్డి పాల్గొన్నారు.



చల్లూరులో జరిగిన మాటూరి నర్సయ్యగౌడ్ స్మారక క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, చిత్రంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టిఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

చల్లూరులో మాటూరి నర్సయ్యగౌడ్ స్మారక క్రికెట్ పోటీలు

హైదరాబాద్,27 జనవరి,ప్రభాతవార్తఆలేరు నియోజకవర్గంలోని చల్లూరు గ్రామంలో మాటూరి నర్సయ్యగౌడ్ స్మారక రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి.

ఈ పోటీలను శనివారం ప్రభుత్వ ఛీఫ్ విప్ గొంగిడి సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర బిసి కమిషన్ స భ్యుడు ఈడిగ ఆంజనేయులుగౌడ్, టిఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొంగిడి సునిత, ఏర్రోళ్ల శ్రీనివాస్, ఈడిగ ఆంజనేయులుగౌడ్, దూసరి శ్రీనివాస గౌడ్‌లు పోటీల ప్రారంభసూచికగా సరదాగా కొంతసేపు బ్యాటింగ్, బౌలింగ్ చేసి అందర్ని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో చ ల్లూరు గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, టి.పియూ.యస్ రాష్ట్ర అధ్యక్షుడు గందం రాములు, మాటూరి నర్స య్యగౌడ్ కుమారులు ఎం.రాజయ్య, ఎం.వెంకటేష్, ఎం.శ్రీనివాస్, టిఆర్ఎస్ నేతలు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

నిర్బంధం నుంచి సౌదీ ప్రిన్స్ అల్వాలీద్ విడుదల



ప్రిన్స్ అల్వాలీద్

దుబాయి,జనవరి 27: సౌదీ అరేబియా బిలియనీర్ యువరాజు అల్వాలీద్ బిన్ తలాల్ ఎట్టకేలకు నిర్బంధంనుంచి విముక్తిపొందారు. ఆయన కుటుంబసభ్యులు ప్రిన్స్ ఇంటికి వచ్చినట్లు తెలిపారు. రెండునెలలపాటు సౌదీ ప్రభుత్వం ఆయన్ను కస్టడీలోనికి తీసుకుని అవినీతి ఆరో పణలపై నిర్బ:ధం విధించింది. రియాద్‌లోని రిట్స్ కార్ల్‌టన్ హోటల్‌లో ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ కొద్దిరోజుల్లోనే తాను విడుదలవుతానని పేర్కొ న్నారు. శుక్రవారం ప్రిన్స్‌తోపాటు అనేకమంది బిలియనీర్ బిజినెస్‌మెన్‌ను కూడా విడుదల చేయనున్నట్లు తెలిసింది. సౌదీవ్యాప్తంగా బిజినెస్ రాజకీయ నేతలపై వచ్చిన ఆరోపణల పర్వంకేసులను ముగించాలన్న నిర్ణయంతో వీరందరికీ విముక్తి లభించింది. గడచిననవంబరునుంచి ప్రిన్స్ అల్వాలీద్ ఇక్కడి రిట్జ్‌హోటల్‌లోనే నిర్బంధంలో ఉన్నారు. ఆయనతోపాటు కొన్ని డజన్లమంది సీనియర్ అధికారులు, బిజినెస్‌మెన్‌ను కూడా సౌదీ ప్రభుత్వం అదుపులోనికి తీసుకుంది. క్రౌన్స్‌ప్రిన్స్ మహ్మద్ బిన్ సాల్మాన్స్ చమురు సంపన్న సౌదీ అరేబియాలో ఆయన ఆధిపత్యం పునరేకరించేదిశలోభాగంగానే ఈ అరెస్టులు జరిగాయని అప్పట్లోప్రచారం జరిగింది. ఈ వారంలోనే అటార్నీ జనరల్ 90 మంది నిర్బంధంలో ఉన్నవారిని విడుదలచేసామని, వారిపై ఉన్న అభియోగాలు ఉపసంహరించుకు న్నట్లు వెల్లడించారు. ఇతరులు నగదు, రియల్‌ఎస్టేట్, ఇతర స్థిరాస్తి వ్యాపారాలు వారిస్వేచ్ఛ మేరకు నిర్వహించుకోవచ్చని అన్నారు. అధికార యంత్రాంగం అదుపులో ఇప్పటికీ మరో 95మంది ఉన్నారు. వీరిలో కొందరిపై విచారణ సాగుతోంది. అయితే కొందరు అధికార యంత్రాంగంతో ఒప్పందాలు చేసుకోవడం ద్వారా బైట పడ్డారు. వారిలో ఎంబిసి టెలివిజన్ నెట్‌వర్క్ చైర్మన్ వలీద్ ఆల్ ఇబ్రహీమ్ కూడా ఉన్నారు. ఇలాంటి ఒప్పందాలతో సౌదీ ప్రభుత్వానికి సుమారు 100 బిలియన్ డాలర్లవరకూ సమకూరుతుందని అంచనా. చమురుధరలు కొంతకాలం క్రింతవరకూ భారీగా తగ్గడంతో సౌదీ ఖజానాకు నిధులు తక్కువ కావడంతో సౌదీ అవినీతి, ఇతర ఆరోపణలున్న వారందరిపైనా చర్యలకు ఉపక్రమించింది. ఇందులోభాగంగానే సౌదీ యువరాజును సైతం అదుపులోనికి తీసుకుంది. ప్రస్తుతం 60ఏళ్ల వయసున్న ప్రిన్స్ అల్వాలీద్‌పై మనీలాండరింగ్, లాంచాల ఎర, అధికారులను బెదిరించడం వంటి అభియోగాలు నమోదుచేసారు. తన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ కింగ్‌డమ్ హోల్డింగ్‌కంపెనీని పూర్తిగా తన అదుపులోనే ఉంచుకోగిగానని, ప్రభుత్వానికి ఎలాంటి అప్పగింతలు చేయలేదన్నారు. గల్ఫ్‌దేశాల కుబేరుల్లో ఫోర్బ్స్ మ్యాగజైన్ అల్వాలీద్‌ను ప్రకటించింది. ఆయన సంపద 17 బిలియన్ డాలర్లవరకూ ఉన్నట్లు వెల్లడించింది. ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ట్విట్టర్‌ఇంక్, సిటీగ్రూప్ ఇంక్ వంటి బహుళజాతి కంపెనీలతోపాటు అంతర్జాతీయ టాప్ హోటళ్లు పారిస్‌లోని జార్జిఫైవ్, న్యూయార్క్ ప్లాజా హోటళ్లలో పెట్టు బడులన్నాయి. తనపై ఎలాంటి అభియో గాలులేవని, తనకు ప్రభుత్వం మధ్య చర్చలు జరిగాయని, ఇవన్నీ మరికొద్దిరోజుల్లోనే సమసి పోతాయని అన్నారు. తాను సౌదీని విడిచి వెళ్ల బోనని, సౌదీ తన మాతృదేశమని, తన కుటుంబం పిల్లలు, మనుమలు ఇక్కడే ఉన్నారని, తనకు స్థిరాస్తులు సైతం ఇక్కడే ఉన్నాయని ఆయన అన్నారు.

హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పురలో 3 కోట్ల 53 లక్షల పాతనోట్లను పట్టుకున్న పోలీసులు

చార్మినార్, జనవరి 27 ప్రభాతవార్త : రద్దు అయిన పాత నోట్ల రూపాయలను మార్చటానికి వాహనంపై తీసుకెళ్తున్న నలుగురు వ్యక్తులను బహదూర్‌పుర పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రెండు కోట్ల యాభై లక్షల పాత ఐదు వందలు, వెయ్యి రూపాయల నోట్లతో పాటు మారుతి వా ్యన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం దక్షిణ మండలం డిసిపి వి.సత్యనారాయణ పురానీహవేళిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. కర్ణాటకలోని రాజాజ్ నగర్‌కు చెందిన పి.అమిత్ బాగడి 27.వృత్తి రీత్యా ఎలక్ట్రికల్ గూడ్స్ వ్యాపారి. అతనికి కర్ణాటకలోని కొంత మంది కలిసి మావద్ద పాత ఐదు వందలు,వెయ్యి రూపాయల రూపాయలు నోట్లు రెండు కోట్ల యాభై మూడు లక్షలు వరకు ఉన్నాయని,కొత్త నోట్లు మార్చాలని కోరారు. వారి వద్ద నుంచి పాతనోట్లు తీసుకున్న అమిత్ బాగాడి వారం రోజులు క్రితం నగరంలోని బేగంబజార్‌కు వచ్చాడు. బేగంబజార్‌కు చెందిన తమ బంధువైన కె.మురారీలాల్ 57,ఎ.విష్ణుబారి 28,పాతబస్తీ శాలిబండ ప్రాంతానికి చెందిన కాతారాం రాజు 47లో కలిసి పాతనోట్లను మార్చటానికి అమిత్ బాగాడి పథకం వేశాడు. రిజర్వు బ్యాంక్ పాతనోట్లను మార్చుకోవటానికి



విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తున్న దక్షిణ మండలం డిసిపి వి.సత్యనారాయణ

ఇచ్చిన సమయం దాటి పోయింది. అయినప్పటికి నిబంధనలకు విరుద్ధంగా ఈ నలుగురు కలిసి శుక్రవారం రాత్రి టిఎస్ 09ఇడబ్ల్యు 5853 నెంబరు గల మారుతీ వ్యాన్‌లో రెండు కోట్ల యాభై మూడు లక్షల రూపాయలను తీసుకుని పాతబస్తీ బహదూర్‌పుర నుంచి హసన్‌నగర్ వైపు వెళుతున్నారు. అదే సమయంలో బహదూర్‌పుర చౌరస్తా వద్ద తనిఖీలు పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కాగా అతి వేగంగా వెళ్తున్న మారుతీ వ్యాన్‌ను పోలీసులు నిలిపి చూడగా సంచులలో 2 కోట్ల 53 లక్షల రూపాయలు పాతవి ఐదు వందల నోట్లు 7508, వెయ్యి నోట్లు 21546 లభించాయి. పోలీసులు అమిత్ బాగాడి, మురారీ లాల్, విష్టుబారి, రాజులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విలేకర్ల సమావేశంలో దక్షిణ మండలం అడిషనల్ డిసిపి మహ్మద్ గౌస్ మొహియుద్దీన్, చార్మినార్ ఎసిపి బి.అంజయ్య, బహదూర్‌పుర ఇన్‌స్పెక్టర్ ఖలీల్‌పాషాతో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్... త్రిపుర,మేఘాలయల్లో ఎన్నికల వోరు

న్యూఢిల్లీ,జనవరి 27: ఈశాన్యరాష్ట్రాలైన మేఘాలయ, త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల జాబితాలను కాంగ్రెస్ పార్టీ శనివారం విడుదలచేసింది. మేఘాలయ ముఖ్యమంత్రి ముకుల్‌సంగ్మా రెండుస్థానాలనుంచి పోటీ చేయాలనినిర్ణయిం చుకున్నారు. పార్టీ మేఘాలయకు సంబంధించి మొత్తం57 మంది అభ్యర్థులను ఎంపికచేసింది. అలాగే త్రిపురలో 56 మంది అభ్యర్థులనుప్రకటించింది. ఈ రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాల సంఖ్య 60చొప్పున ఉండగా పార్టీ పరంగా మొత్తంగా 57 మంది అభ్యర్థులకు మించి విడుదలచేయలేదు. కాంగ్రెస్‌పార్టీ మేఘాలయలో తిరిగి అధికారంలోనికి రావాలని చూస్తుండగా వామపక్షం ఆధ్వర్యంలో 25 ఏళ్లపాటు కొనసాగుతున్న త్రిపురలో ఈ సారి అధికారం కైవసం చేసుకునేదిశగా వ్యూహం అమలుచేస్తోంది. ప్రస్తుత జాబితాప్రకారం మేఘాలయ ముఖ్యమంత్రి సోంగ్సక్, అంపథి నియోజకవర్గాలనుంచి పోటీచేయనున్నారు. త్రిపుర వచ్చేనెల 18వ తేదీ ఎన్నికలు జరుగుతుండగా నాగాలాండ్ మేఘాలయ రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27వ తేదీ ఎన్నికలు జరుగనున్నాయి.

అంగన్‌వాడీలకు అందని సన్నబియ్యం

దొడ్డుబియ్యంతోనే చిన్నారులకు వంటావార్పు


ప్రభుత్వం ప్రకటించినా అమలు చేయని దుస్థితి

వచ్చే నెల వస్తాయని దాటవేస్తున్న ప్రాజెక్టు అధికారులు

త్వరగా అమలు చేయాలని స్థానిక నాయకుల డిమాండ్

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త : నగరంలోని అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ప్రకటించిన హామీలకే పరిమైతుందని నాణ్యత లోపించిన సరుకులతోనే చిన్నారులు, గర్భిణీలకు వంటవార్పు చేయాల్సి వస్తుందని అంగన్‌వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అందజేసిన సరుకులు కూడా సకాలంలో సరఫరా కావడం లేదని వాపోతున్నారు. హైదరాబాద్ జిల్లాలో ఐదు ప్రాజెక్టుల పరిధిలో 838 అంగన్‌వాడీ సెంటర్లు, రెండు మిని సెంటర్లు ఉన్నాయి. వాటిలో సుమారుగా 1700మంది పనిచేస్తూ జీవితం గడుపుతున్నారు. నిత్యం ఉదయం పది గంట నుంచి మధా ్యహ్నం రెండు గంటలవరకు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో సుమారు 80వేల మంది గర్భిణీలు, చిన్నారులు ఉన్నారు. రోజు తల్లులకు బియ్యం 150 గ్రామలు, చిన్నారులకు 75గ్రాములు, కూరగాయలు 20గ్రాములు, పాలు తల్లులకు 30గ్రామలు, చిన్నారులకు 15గ్రాములు, నూనె 16గ్రాములు అందజేస్తామని, ఇన్నింటికి రోజుకూ తల్లులకు రూ.2.50పైసలు, చిన్నారులకు రూ.1.75 చొప్పన ప్రభుత్వం చెల్లుస్తుందని వెల్లడిస్తున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పగ్గాలు చేపట్టిన తరువాత అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం అందజేస్తామని ఘనంగా ప్రకటించారు. కానీ ప్రారంభంలోనే కొన్ని సెంటర్లకు మాత్రమే సన్నబియ్యం సరఫరా చేసి ఎప్పటిలాగే మళ్లీ దొడ్డు బియ్యం అందజేస్తున్నారని పేర్కొంటున్నారు. అంతేగాకుండా గత ఆరునెలల నుంచి దొడ్డు బియ్యం, మంచినూనె, గ్రుడ్లు మాత్రమే వస్తున్నాయని, కందిపప్పు, శనగలు, బాల అమృతం పిండి రావడంలేదంటున్నారు. సరుకుల తగ్గిన కేంద్రాల్లో వంటచేసి అక్కడే పౌష్టికారం అందజేయాలని ఆదేశాలు జారీచేశారు. కూరగాయలు, పాలు, పండు స్వంత డబ్బులో కొనుగోలు చేసి నెలంతా వండిపెట్టిన తరువాత బిల్లు పెట్టుకుంటే ఖాతాలో నగదు వేస్తామని పేర్కొనడంతో తామంతా అప్పులు చేసి కేంద్రాల వద్ద వంటచేసి వడ్డిస్తున్నామని, అయిన ఖర్చుచేసి తీసుకొచ్చి సరుకులకు బిల్లు మాత్రం రెండునెలకొసారి ఇస్తున్నారని మండిపడుతున్నారు. మూడునెలకోసారి జీతాలు, ఆరునెలకోసారి భవనాలు అద్దెలు ప్రభుత్వం నుంచి వస్తుండటంతో తాము ముందుగా చెల్లించి ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు. స్థానికంగా రాజకీయ నాయకులు ప్రభుత్వం చిన్నారులకు, గర్భిణీలకు సన్నబియ్యం సరఫరా చేస్తుంటునే దొడ్డుబియ్యంతో వంటచేస్తున్నారని సెంటర్ల వద్దకు ఆందోళన చేస్తున్నారని, ఒకపక్క ప్రభుత్వ అధికారులతో, మరొపక్క రాజకీయ నాయకులతో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహించలేకపోతున్నామని మథనపడుతున్నారు. చిన్నారులు, బాలింతలు దొడ్డుబియ్యం అన్నం వడ్డిస్తే తమకు వద్దని సన్నబియ్యం అన్నమే అందజేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెబుతున్నారు. అంగన్‌వాడీ టీచర్లగా విధులు నిర్వహించడం తలకు మించిన భారంగా మారిందని వాపోతున్నారు. ప్రభుత్వం గడించిన ఏడాదిలో వేతన రూ.4500 ఉంటే, అదనంగా రూ.3వేల పెంచి కొంత ఆర్ధికంగా ఆదుకున్నా, నిత్యం సరుకులు కొనుగోలు చేసి వంటచేయడంతో మళ్లీ పాత అప్పుల తిప్పలు తప్పడలేదంటున్నారు. ఇటీవల కాలంలో సిఎం అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను తెలుసుకుని జీతాలు రూ.7500నుంచి రూ.10,500వరకు పెంచింది హర్షించదగ్గ విషమేనని, కానీ అద్దెల భవనాలు, నెలవారీగా వేతనాలు, బిల్లులు చెల్లించే విషయాలను కూడా పరగణలోకి తీసుకుంటే తమకు ఇన్ని కష్టాలు ఉండవని వెల్లడిస్తున్నారు.

అంతరాష్ట్ర చైన్ స్నాచర్‌ను అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న కమీషనర్, నిందితుడి వద్ద స్వాధీనం చేసుకున్న సొత్తు

గచ్చిబౌలి, జనవరి 27 ప్రభాతవార్త సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో వరుస చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న అంతరాష్ట్ర చైన్ స్నాచర్‌ను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. చాకచక్యంగా వ్యవహరించిన సైబరాబాద్ పోలీసులు ఘరానా దొంగ అమోల్‌ను అరెస్ట్ చేసి దాదాపు 15లక్షల రూపాయల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. గతంలో పలు రాష్ట్రాల్లో దొంగతనాలకు పాల్పడిన అమోల్ నగరంలో వరుసగా చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడ్డాడు. ఈకేసుకు సంబంధించిన వివరాలను శనివారం కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైబరాబాద్ కమీషనర్ సందీప్ శాండిల్యా వెల్లడించారు. మహారాష్ట్రలోని పర్భానీ జిల్లా ఖానాపూర్ పరిధిలోని యశ్వంత్‌నగర్‌కు చెందిన అమోల్ బాబా సాహెబ్ షిండే(24) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అమోల్ తోబుట్టువులు జీవితంలో ఉన్నతంగా స్థిరపడగా ఇతను మాత్రం పదో తరగతి వరకు చదువుకొని చెడు వ్యసనాలు, దురలవాట్లు, చెడు స్నేహాలతో దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. విలాసవంతమైన జీవితం కోసం, సులభంగా డబ్బు సంపాదించడం కోసం చైన్ స్నాచింగ్‌లను చేయసాగాడు. 2013వ సంవత్సరంలో మహారాష్ట్రలోని పర్భానీ జిల్లాలో గొలుసు దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లాడు. అనంతరం 2014 జైలు నుంచి బయటకు వచ్చిన అమోల్ బుద్ధి మారకపోగా తన మకాంను ఔరంగాబాద్‌కు మార్చాడు. అక్కడ సైతం వరుసగా నాలుగు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడి అక్కడి పోలీసులకు చిక్కడంతో మరోసారి జైలుకు వెళ్లాడు. జైలు నుంచి విడుదలైన అనంతరం మరోసారి మహారాష్ట్ర లాతూర్‌లో 5స్నాచింగ్‌లు చేసి లాతూర్ పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లాడు. ఇక్కడ జైలులో అమోల్‌కు సంజయ్ హకానీ యాదవ్‌తో పరిచయం కాగా అతని ద్వారా హైదరాబాద్ గురించి తెలుసుకున్నాడు. తెలుగు వారు ఎక్కువగా బంగారు ఆభరణాలు ధరిస్తారని హకానీ చెప్పడంతో అమోల్ చూపు హైదరాబాద్‌పై పడింది. జైలు నుంచి విడుదలైన తరువాత అతని స్నేహితుడి పేరు మీద ఓ ద్విచక్రవాహనాన్ని కొనుగోలు చేసి గత సంవత్సరం ఆగస్టులో హైదరాబాద్‌కు వచ్చాడు. అప్పటి నుంచి సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మియాపూర్, చందానగర్, కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డాడు. తాను దొంగతనం చేయాలనుకున్న ప్రాంతాన్ని ముందుగా రెక్కీ నిర్వహించడంతో పాటు మహిళలు, వృద్ధులు ఎక్కువగా తిరిగే ప్రాంతాలను దొంగతనాలకు ఎంచుకుంటాడు. వరుసగా 17 స్నాచింగ్‌లను ఒకే తరహాలో చేయడంతో ఇక్కడి ప్రజల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తం కాగా పోలీసులు సైతం అమోల్ కోసం భారీ ఎత్తున గాలింపు చేపట్టారు. సిసి కెమెరాల ద్వారా అమోల్ చిత్రాన్ని సేకరించిన పోలీసులు విశ్వసనీయ సమాచారంతో కెపిహెచ్‌బిలో అరెస్ట్ చేశారు. విచారణలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 28స్నాచింగ్‌లకు పాల్పడినట్లు అంగీకరించాడు. ఇతని వద్ద 15లక్షల రూపాయల విలువ చేసే 47తులాల బంగారం, ద్విచక్రవాహనాన్ని స్వాదీనం చేసుకున్న పోలీసులు నిందితుడిపై పిడి యాక్ట్ పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. వరుస స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులను కమీషనర్ అభినందించారు.

ఆరుబిర్యానీ హోటళ్లకువాల్‌స్ట్రీట్‌జర్నల్ గుర్తింపు



హోటల్ యాజమాన్యాలను సత్కరిస్తున్న దృశ్యం

హైదరాబాద్,జనవరి 27: తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో అత్యుత్తమ బిర్యానీ హోటళ్లుగా ఆరు హోటళ్లను గుర్తించి అంతర్జాతీయపత్రిక వాల్‌స్ట్రీట్‌జర్నల్ ప్రకటించడం రాష్టానికి గర్వకారణమని తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి పేర్కొన్నారు. తాఖ్‌ఫలక్‌నుమాప్యాలెస్, ప్యారడైజ్, దిస్పైసీవెన్యూ, షాదాబ్, బహార్‌రెసారెంట్, షాగౌస్‌లను వాల్‌స్ట్రీట్ జర్నల్ అత్యుత్తమబిర్యానీ హోటళ్లుగా గుర్తించి ప్రత్యేక వ్యాసం రాసింది. ఈ సందర్భంగా శనివారం తాజ్ ఫలక్‌నుమాలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి అజ్మీరాచందూలాల్ ముఖ్య అతిధిగా ఈ హోటల్ యాజమాన్యాలలను సత్కరించారు.

సుప్రసిద్ధ ఫుడ్ కన్సల్టెంట్, విమర్శకులు సంకల్ప్‌విష్ణు వాల్‌స్ట్రీ ట్‌జర్నల్ విలేకరిని తీసుకుని నగరం మొత్తం బిర్యానీటూర్ నిర్వహించారు. ఈ టూర్‌లో సంబంధిత సంస్థ పాత్రికేయుడు గుర్తించిన ఆరుహోటళ్లను ఉటంకించారు. ఈ సభలో ఎంఎల్‌సి చీఫ్ విప్ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, హోటల్స్ అసోసియేషన్ కార్యదర్శి బి.జగదీష్‌రావు, కోశాధికారి ఎన్‌కెరమణమూర్తి, గ్రేటర్ అధ్యక్షుడు కె.అశోక్‌రెడ్డి, కార్యదర్శి ఎన్‌కృష్ణమూర్తి, కోశాధికారి నరేంద్రకుమార్ అసోసియేషన్‌ఛైర్మన్ ఎంఎస్ నాగరాజు తదితరులు పాల్గొ న్నారు. ఇదేసభలో అసోసియేషన్‌తరపున కొత్త డైరీలు, కేలండర్‌లను సంఘప్రతినిధులు మంత్రిచే తులమీదుగా ఆవిష్కరించారు.

ఇన్ఫెక్షన్ బారిన చిన్నారులు!

నిలోఫర్ ఆస్పత్రి నియోనటాల్ వార్డులో సిబ్బంది నిర్లక్ష్యం

మూడు రోజులుగా నిలోఫర్ ఆస్పత్రిలో మార్చని బెడ్‌షీట్లు

అధికారులు పట్టించుకోవడంలేదని చిన్నారుల బంధువులు ఆరోపణలు

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: నగరంలోని ప్రముఖ చిన్నపిల్లల సర్కారు దవాఖాన నిలోఫర్‌లో ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిలోఫర్ ఆస్పత్రిలోని నియోనటాల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ వార్డులో గత నాలుగు రోజులుగా దుప్పట్లు మార్చట్లేదని రోగుల తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో పిల్లలు ఇన్ఫెక్షన్ బారినపడి అనారోగ్యం పాలవుతున్నారు. నిరుపేద చిన్నారులకు చికిత్స అందించే నిలోఫర్ ఆస్పత్రిలో అపరిశుభ్రత రాజ్యమేలుతోందని, మూడురోజులుగా ఆస్పత్రిలోని బెడ్‌షీట్స్ మార్చడం లేదని చిన్నారుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బెడ్‌షీట్లు మార్చకపోవడంతో అస్వస్థతతో చికిత్స పొందుతున్న చిన్నారులకు ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉందని వారి తల్లి దండ్రులు, బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. వార్డుల్లో కనీసం డాక్టర్లు, నర్సులు కూడా అందుబాటులో లేరని వారు తీవ్రంగా తప్పు బట్టారు. ఈ విషయమై ఆర్ఎంఓకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, దీంతో చికిత్స కోసం వచ్చిన చిన్నారులు అనేక అవస్తలు పడు తున్నా రంటూ వారు ఆందోళకు దిగారు. అత్యవసర వై ద్యానికి దూర ప్రాంతాల నుంచి నిలోఫర్ ఆస్పత్రికి చిన్నారులను వారి తల్లిదండ్రులు తీసుకొస్తారు. ఇక్కడ వచ్చే వారికి సరైన సదుపాయాలులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మలమూత్ర విసర్జనకు మరుగుదొడ్లు, నైట్ షెల్టర్ లాంటివి ఇక్కడ లేక పోవడంతో ప్రజలు సమస్యలను ఎదు ర్కొంటున్న పరిస్థితి. శనివారం ఔట్‌పేషెంట్ విభాగంలో 200 రోగులు నమోదుకాగా ఇన్‌పేషెంట్లు 900 కేసులు, నియోనటాల్ వార్డులో 150 కేసులు నమోదయ్యాయి.

పరిస్థితిని చక్కదిద్దాం....డా.మురళీకృష్ణ నిలోఫర్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా ఎక్కడా వ్యవహరించలేదు. శుక్రవారం ఒక్క రోజే బెడ్‌షీట్లను మార్చలేదు. పరిస్థితిని చక్క దిద్దాం. గత మూడు రోజులుగా నియోనటాల్ ఇంటె న్సివ్ కేర్ యూనిట్ విభాగంలోని వార్డుల్లో బెడ్ షీ ట్లు మార్చలేదని వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు. వార్డుల్లో సరి పడా సిబ్బందిని ఏర్పాటు చేశాం.

పెరిగిపోతున్న గృహనిర్మాణ వస్తువుల వ్యయం

వ్యాపారుల సిండికేట్ దందాతో సామాన్యుడికి తప్పని తిప్పలు

పరిస్థితులను బట్టి ధరల్లో మార్పుచేస్తున్న వైనం

హైదరాబాద్,డిసెంబరు 8,ప్రభాతవార్త: నగరంలో మధ్యతరగతి కుటుంబాలు ఇల్లు కట్టుకోవడం కష్టంగా మారింది. ఓవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకోవడంతో నిర్మాణ సామాగ్రి ధరలు కూడా పెరిగిపోతూన్నాయి. సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఇంటి నిర్మాణం ఇప్పుడు పెద్ద భారంగా మారింది. అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనాలనుకునే వారిపైనా ప్రభావం పడుతోంది. స్టీల్,సిమెంట్ కంపెనీలు డిమాండ్‌కు సరిపడా ఉత్పత్తి చేయకపోవడం వల్ల ధరలు పెరుగుతున్నాని నిర్మాణ దారులు అంటున్నారు. గత రెండు వారాల క్రితం ఉన్న నిరా ్మణ సామాగ్రి ధరలకు ప్రస్తుత ధరలకు భారీ వ్యత్యాసం ఏర్పడింది. పెరిగిన రియల్ భూములను క్యాష్ చేసు కునేందుకు ఆయా సంస్థలు సిద ్ధమవుతున్నాయి.సిమెంట్,స్టీల్ ధరలతో పాటు ఇటుకల ధరలను కూడా పెంచేశారు. ఆయా కంపెనీలు సిండికేట్‌గా ఏర్పడి పరిస్థితులను బట్టి రేట్లు మారుస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గ్లోబల్ సిటీగా రూపుదిద్దుకుంటున్న మహానగరంలో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తగిన వాతావరణం ఏర్పడటంతో పలు విదేశీ కంపెనీలు ముందుకు వస్తున్నాయి. రియల్ రంగానికి తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రాయితీలు మౌళిక సదుపాయాల కారణంగా ఊహించని విధంగా కొత్త ప్రాజెక్ట్‌లు నగరానికి వస్తున్నాయి. అయితే సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఇంటి నిర్మాణం ఇప్పుడు పెద్ద భారంగా మారింది. పెరిగిన ధరలతో నిర్మాణదారులు బెంబేలెత్తి పోతున్నారు. ప్రత్యేకించి నిర్మాణదారులు అపార్ట్‌మెంట్ ధరలు పెంచేస్తున్నారు. సామాగ్రి



ధరలు పెరగడం వల్లనే ప్లాట్ల ధరలు పెంచాల్సి వస్తుందని వారంటున్నారు. నగరంలో అపార్ట్ మెంట్‌లు, విల్లాల కల్చర్ బాగా పెరిగిపోయింది. అందుకు తగ్గట్టుగా నిర్మాణాలు కూడా పుంజు కున్నాయి. వీటితో పాటు ప్రభుత్వం నిరి ్మస్తున్న డబుల్‌బెడ్‌రూం ప్రాజెక్ట్‌ల నిరా ్మణం కూడా నిర్మాణ సామాగ్రి పెరగటానికి కారణమని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఉత్పత్తి అయ్యే సిమెంట్, స్టీల్‌లో అధికంగా ప్రభుత్వం ప్రాజెక్ట్‌లకు సరఫరా జరుగుతుంది. దీంతో ఇతర ప్రైవేట్ సంస్థలు,వ్యక్తిగత నిర్మాణాలకు సామాగ్రి కొరత ఏర్పడుతుందని వ్యాపారులు చెబుతున్నారు.

ప్రాజెక్ట్‌లు, వ్యక్తిగత నిర్మాణాలకు సంబంధించి గ్రేటర్ పరిధిలో రోజుకు మూడు దాదాపు లక్షమెంట్రిక్ టన్నుల సిమెంట్ వినియోగం అవుతుండగా, గత రెండు మూడు వారాల నుండి అది సగానికి సగం పడిపోయిందన్నారు.

ధరలతో దడ...

సిమెంట్ ధన విషయానికొస్తే ఒక్కోబ్యాగ్‌కు రూ.10పెరిగినట్లు నిర్మాణదారులు చెబుతున్నారు. రెండు వారాల క్రితం రూ.275 నుంచి 290 పలికిన సిమెంట్ ధర ప్రస్తుతం రూ.290 నుండి 350కి చేరింది. ఇకస్టీల్ ధరల విషయానికొస్తే టన్ను స్ట్ ీల్ ధర రెండు వారాల క్రితం 42వేలు కాగా ప్రస్తుతం 45వేల రూపాయలకు చేరింది. అదేవిధంగా రెండు వారాల క్రితం ఇటుక ధర 5.50కాగా ప్రస్తుతం రూ.6.50కి అమ్ముతున్నారు. నిర్మాణ దారులకు ఊరట కలిగించే విషయం ఏమిటంటే ఇసుక ధరలు తగ్గాయి. గత నెల రోజు క్రితం టన్ను ఇసుక 1600 రూపాయలు కాగా ప్రస్తుతం 1250కి చేరింది. ఇళ్ల నిర్మాణంలో అతి ముఖ్యమైన స్టీల్,సిమెంట్,ఇటుకల ధరలు మాత్రం పెరిగిపోతున్నాయి. ఈపరిస్థితికి కారణం నిర్మాణాలకు అవసరమైన సామాగ్రి లభ్యం కాకపోవడమేనని నిర్మాణరంగ నిపుణులు అంటున్నారు. కొన్ని కంపెనీలు కావాలనే ధరలు పెంచేందకు కృత్రియ కొరత సృష్టిస్తున్నాయని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అంటున్నారు. ప్రస్తుతం గ్రేటర్ పరిధిలో దాదాపు లక్షప్లాట్లు అమ్మకానికి సిద్దంగా ఉన్నాయని,ధరల్లో పెరుగుదల వల్ల కొన్ని రోజులుగా అమ్మకాలు నిలిచిపోయినట్లు మరో రియల్‌వ్యాపారులు వెల్లడిస్తున్నారు.

కెసిఆర్ అహంకారాన్ని తగ్గించుకోవాలి: మంద కృష్ణమాదిగ డిమాండ్

సైఫాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: ముఖ్య మంత్రి కెసిఆర్‌కు, కుటుంబానికి అహంకారం పెరి గిందని, తగ్గించుకోవాలని, ఆయనకు భయపడేది లేదని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హెచ్చరించారు. తెలంగాణ సమాజం అహంకారం భరించలేదని, తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ నోరుపా రేసుకున్నారని, దళితులను నమ్మించి మోసం చేశారని ఆయన విమర్శించారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఎమైందని, ఎస్సీ, ఎస్టీ నిధులు దారిమళ ్ళింపు జరిగిందని, మంత్రి వర్గంలో ఒక్కరికి కూడా స్థానంలో లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దళితుల సమస్యలపై ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడవలసిన బాధ్యత మీడియాపైన ఉందని, పౌర హక్కులను రక్షించు కుందామని, ప్రస్తుతం పౌర హక్కుల కెసిఆర్ జేబులో ఉన్నాయని, మీడియాలోని కొన్ని యాజ మాన్యాలపై కెసిఆర్ నియంతగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఫిబ్రవరి మాసంలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని, గతంలో కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళాలనే అంశాలపై ఈ నెల 29న అఖిల పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి (టి-పిసిసి), ఎల్.రమణ (టి-టిడిపి), డా.కె.లక్ష్మణ్ (బిజెపి), చాడ వెంకటరెడ్డి (సిపిఐ), తమ్మినేని వీరభద్రం (సిపిఎం), ప్రజా గాయకుడు గద్దర్ పాల్గొంటారని, వారి సూచనల మేరకు కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరుగుతుందని కృష్ణమాదగ వివరించారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం 24 సంవత్సరాలుగా శాంతియుతంగా ఉద్యమాన్ని నిర్వహించడం జరిగిందని, అలాగే వికలాంగుల డిమాండ్ల సాధన కోసం ఇతరుల డిమాండ్ కోసం

ఆనేక ఉద్యమాలు నిర్వహించనప్పటికి శాంతి భద్రతలకు భంగం కలిగించలేదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మిలీనియం మార్చ్ సందర్భంగా ఆనేక విధ్యాంసులు జరిగినాయని, కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు, కార్యకర్తలపై ఆనేక కేసులను పోలీసులు పెట్టడం జరిగిందని, కాని కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులను పోలీసులు అరెస్టు చేయలేదని, కార్యకర్తలను అరెస్టు చేసి జైలుకు పంపారని, పోలీసు అధికారులు మాత్రం చట్టం అందరికి సమానమేనని ప్రకటించారని, అయితే ఈ చట్టం కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావుకు వర్తించదా ? అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ఇచ్చిన హామీ కోసం తాను దీక్ష చేస్తానని ప్రకటిస్తే ప్రభుత్వం ఎక్కడ అనుమతి ఇవ్వలేదని, చివరికి తన



బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రసంగిస్తున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు నేత మందకృష్ణ

కార్యాలయంలో దీక్షకు కుర్చోన్న ఒక నిమషంలోనే అరెస్టు చేసి 20 రోజులపాటు జైలుకు పంపారని, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌కు మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారంకు అనుమతి ఇచ్చారని, ఇదేక్కడి న్యాయమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ప్రశ్నించడమే నేరమైందని, ఉన్నత వర్గాలకు మాత్రం కేసులు ఉండవని, దళితులకు మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని ఆరోపించారు. ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపేది పాలకులు చేసిన తప్పులను కప్పి పుచ్చు కునేందుకేనని ధ్వజమెత్తారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వంద రోజుల్లో చట్టబద్ధత కల్పింస్తామని బిజెపి ప్రకటించిందని, ఇంకా వంద రోజులు పూర్తి కాలేదా ?, 1500 రోజులు గడిచాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసి విమర్శించారు. బిజెపి నేతలు దీనదయాళ్‌శర్మను ఆదర్శంగా తీసుకుంటారని ఆయన స్పూర్తికి కట్టుబడి వర్గీకరణ చేయాలని కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో నర్సుల కొరత

ఖాళీల భర్తీపై దృష్టి సారించని సర్కార్

17 వేల పడకలకు ఉన్నది 5 వేల మందే

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దు తున్నామని గొప్పలు చెబుతున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రాథమిక స్థాయిలో సిబ్బంది నియామకంపై ఏమాత్రం శ్రద్ధ వహించడం లేదు. ప్రతీ ఏటా ఒక్కో పథకాన్ని ప్రవేశపెడుతున్నప్పటికీ వాటి అమలుకు తగిన విధంగా సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఉన్న వారిపై అధిక భారం పడుతోంది. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రాథమిక స్థాయిలో నర్సులు కీలకపాత్ర పోషిస్తారు. గత ఏడాది నుంచి ప్రభుత్వం మాతా,శిశు సంరక్షణ, ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీల సంఖ్యను పెంచే లక్ష్యంగా అమ్మ ఒడి కేసీఆర్ కిట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో నర్సులపై అధిక పనిభారం పడుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిబంధనల ప్రకారం...జనరల్ వార్డు అయితే 1:6, అదే ఐసీయూలో అయితే 1:1 నిష్పత్తిలో నర్సులు రోగులకు అందుబాటులో ఉండాలి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో బోధనాసుపత్రులతో కలిపి 17 వేల పడకలు ఉన్నాయి. అయితే, నర్సులు మాత్రం కేవలం 5 వేల మంది మాత్రమే అందుబాటులో ఉన్నారు. అంటే ఇంకా ప్రభుత్వ ఆసుపత్రులలో నర్సులు దాదాపు 12 వేల మంది దాకా అవసరం. రాష్ట్రంలోని ప్రముఖ ఆసుపత్రులలోని ఒకటైన గాంధీ ఆసుపత్రిలో 800 మంది స్టాఫ్, 200 మంది హెడ్ నర్సులు ఉండాలి. ఇందుకు బదులుగా అక్కడ కేవలం 190 మంది నర్సులు మాత్రమే రోజూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. దాదాపుగా 15 బెడ్లకు ఒక నర్సు చొప్పున ఉన్నారు. దీంతో తమకు పనిభారం పెరిగి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని నర్సులు ఆందోళన చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో ప్రభుత్వ వైద్యులు, సీనియర్ వైద్యులు తమ విధులను నర్సులకు అప్పగించి వెళ్లిన సంఘటనలు సైతం గతంలో ఎన్నో వెలుగు చూశాయి. ఇలాంటి పరిస్థితులలో అనుకోని పరిస్థితులలో రోగులు మరణించినప్పుడు లేదా మరే ఇతర అనుకోని సంఘటన జరిగినప్పుడు వైద్యాధికారులు, వైద్యులు విధులలో ఉన్న నర్సులనే బాధ్యులను చేయడం జరిగింది. త్వరలోనే భారీ సంఖ్యలో ఖాళీగా ఉన్న నర్సుల పోస్టులను భర్తీ చేస్తామని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి ప్రకటించారు. వీటిని టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించారు. అయితే, వీటికి సంబంధించిన నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల అవుతుందనే దానిపై నేటికీ స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో గురువారం గాంధీ ఆసుపత్రిలో సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రారంభించడానికి వచ్చిన మంత్రి లక్ష్మారెడ్డిని అక్కడి నర్సులు అడ్డుకున్నారు. ఇక్కడ స్టాఫ్ కొరత తీవ్రంగా ఉందనీ, ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పుడు భర్తీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసపత్రులలో పనిచేస్తున్న నర్సుల సమస్యలు ఇలా ఉండగా, ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సులకు ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలు కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్టాఫ్ నర్సు పోస్టును నర్సింగ్ అధికారిగా మార్చాలని ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే, కనీస వేతనంగా నెలకు రూ. 20 వేలు చెల్లించాలని ఆదేశించింది. దీనిపై రాష్ట్రప్రభుత్వం ఇప్పటికీ అనుబంధ ఉత్తర్వులు జారీ చేయలేదు. అలాగే, తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచీ పెండింగ్‌లో ఉన్న నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు ఇప్పటికీ పూర్తి కాలేదు. ఇక ఒప్పంద ప్రాతిపదికన ప్రవేటు ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సులకు కేవలం నామమాత్రపు వేతనాలు మాత్రమే అందుతున్నాయి. ఇదిలా ఉండగా, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న డిమాండ్‌తో తెలంగాణ-ఏపీ నర్సింగ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో భారీ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నర్సింగ్ ఆధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీను రాథోడ్, నేతలు రమేష్‌కుమార్, సుస్మిత, శుభలక్ష్మి, లక్ష్మణ్, సుధాకర్, మధురాజు, మోహన్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో నర్సులే కీలక పాత్ర పోషిస్తారనీ, అలాంటి నర్సుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు దృష్టి సారించక పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నర్సింగ్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చూడాలనీ, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సులకు కనీస వేతనం అమలయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

పశ్చిమాసియామూడుదేశాల్లో ప్రధానిమోడీ పర్యటన



న్యూఢిల్లీ,జనవరి27: పశ్చిమాసియాలో మూడు దేశాల్లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటించనున్నారు. గల్ఫ్‌ప్రాంతంలోని పాలస్తీనా,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్‌దేశాల్లో ప్రధాన మంత్రి వచ్చేనెల రెండునుంచి తొమ్మిదివ తేదీవరకూ పర్యటిస్తారు. 2014లో బాధ్యతలు స్వీకరించిన తర్వాత పాలస్తీనాకు మోడీ మొట్టమొదటి పర్యటనగా వచ్చేనెలలో వెళుతున్నారు. అలాగే పాలస్తీనా రాజధానిగా వ్యవహరిస్తున్న రామల్లాహ్‌లో కూడా పర్యటిస్తారు. గత ఏడాది మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించిన తర్వాత రామల్లాహ్‌కు రావడం కూడా ఇదే మొదటిసారి అవుతుంది. ఇజ్రాయిల్‌ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఆరురోజుల భారత్ పర్యటన అనంతరం పాలస్తీనా పర్యటన ఖరారయింది. ఈ రెండుదేశాలతో దౌత్యసంబంధాలు ఏర్పడి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా మోడీ పాలస్తీనా పర్యటనచేస్తున్నట్లు వెల్లడించింది. గతంలో భారత్‌కు వచ్చిన పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్‌కు కూడా మోడీ విందునిచ్చారు. భారత్,ఇజ్రాయిల్,పాలస్తీనా విధానాలు వేటికవే స్వతంత్రంగా ప్రత్యేకంగా ఉంటాయని చెప్పేందుకే ఈపర్యటనఅని విదేశాంగ శాఖ వెల్లడించింది. బెంజమిన్ నెతన్యాహు భారత్‌లోపర్యటించినా, ఇజ్రాయిలీ దౌత్య వేత్తలు తమ నిరసనను భారత్‌కు తెలియజేసినా సరే ఇజ్రాయిల్ రాజధానిగా జెరూసలెంగానిర్ణయిస్తూ డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించడాన్ని బారత్‌వ్యతిరేకించింది. ఇక మోడీ తన పర్యటనలో పాలస్తీనాతోపాటు సౌదీఅరేబియాలో జరుగనున్న ప్రపంచ ప్రభుత్వాల సదస్సుకు హాజరవుతున్నారు. ఈ సదస్సుకు ఆయన గౌరవ అతిథి హోదాలో వస్తున్నారు. ఎమిరేట్స్‌కు మోడీ రెండో పర్యటన అని విదేశాంగశాఖ వెల్లడించింది. 2015 ఆగస్టులో మోడీ ఒకసారి యుఎఇ పర్యటించారు. ఇక తన పర్యటనలో చివరిగా మోడీ ఓమన్‌దేశంలో పర్యటిస్తారు. హిందూమహాసముద్ర కార్యాచరణ కమిటీలో భారత్‌కు కూడా సభ్యత్వం ఉన్నందునమోడీ ఓమన్‌పర్యటనకువెళుతున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఓమన్‌రెండు దేశాలు కూడా భారత్ ఆర్థిక వ్యవస్థకు ఎంతో కీలకంగా ఉంటాయి. లెక్కకుమించిన సంఖ్యలో భార తీయులు ఈరెండుదేశాల్లో ఉపాధిపొందుతూ వారు తమ రాబడులను భారత్‌లోని తమకుటుంబాలకు పంపిస్తున్నారు. పెట్టుబడులపరంగా కూడా యుఎఇ భారత్‌కు మూలవనరుగా నిలిచింది.

'30న రెండు నిమిషాల మౌనం అందరూ పాటించాలి'

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్తఈనెల 30వ తేదీన ఉదయం 11 గంటలకు దేశ స్వా తంత్ర్య కోసం పోరాడిన సమరయోధుల జ్ఞాపకార్థం దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలు ఉద్యోగులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించాలని రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ కోరింది.

ఈ సమయంలో రోడ్లపై ట్రాఫిక్‌ను కూడా ఎక్కడికక్కడ నిలిపివేసి అందరూ మౌనం పాటించాలని కేంద్ర హోంశాఖ ఉత్తర్వుల మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ అన్ని శాఖలకు ఆదేశాలు జారీ చేసింది.

టిప్పుసుల్తాన్ పెయింటింగ్ సబబే

-అసెంబ్లీ నుండి తొలగించాలని బిజెపి డిమాండ్

న్యూఢిల్లీ,జనవరి27,ప్రభాతవార్తగత ఏడాది గుజరాత్ ఎన్నికల ప్రచారంలో దేశాన్ని ఒక ఊపు ఊపిన టిప్పు సుల్తాన్ ఉత ్సవాల అంశం మళ్లీ ఢిల్లీ అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఇటీవల ఢిల్లీ ప్రభుత్వం గౌరు దర్శన్ సింగ్‌తో 70మంది దేశ భక్తుల చిత్రాలను గీయించింది. అందులో టిప్పుసుల్తాన్ చిత్రపటం ఉండటంతో సభలో బిజెపి వ్యతిరేకతను తెలియచేసింది. దేశంలో హిందువుల ఊచకోతకు కారణమైన వ్యక్తులను దేశభక్తులని పేర్కొంటూ చిత్రాలు గీయించటం చిత్రంగా ఉందని కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని విమర్శించింది. అయితే స్పీకర్ రామ్ నివాస్ గోయల్ బిజెపి ఆరోపణలను తొసిపుచ్చారు. రాజ్యాంగాన్ని రచించే సమయంలో లభ్యమవుతున్న పత్రాల ఆధారంగా ఆనాడు రాజ్యాంగ కర్తలు టిప్పుసుల్తాన్‌ను దేశభక్తుడుగా గుర్తించి తగిన స్థానాన్ని ఇచ్చారన ్న ప్రభుత్వ వాదనతో ఏకీభవించారు. రాజ్యాంగంలో 144వ పేజీలో ఆయన చిత్రాన్ని కూడా ఉంచారని, ఢిల్లీ ప్రభుత్వం చిత్రాలు గీయించి ఢిల్లీ అసెంబ్లీలో ఉంచటంలో ఎలాంటి ఆక్షేపణ లేదని అన్నారు. బిజెపి నేతలకు విహెచ్‌పి,ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లు మాత్రమే దేశ భక్తులుగా సంస్కృతి సంప్రదాయాలకు రక్షలకులుగా భావిస్తారని ఆప్ నేతలు విమర్శించారు. బిజెపి కొందరి ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన వారిని దేశభక్తులుగా పేర్కొంటూ కొన్ని పేర్లను సూచించిందని ప్రభుత్వం ఒప్పుకోలేదని ఆప్ నేతలు తెలిపారు.

దావోస్ పర్యటన విజయవంతం

గ్లోబల్ టెక్నాలజీ, లోకల్ సొల్యూషన్-కృత్రిమ మేధస్సుపై

ప్రసంగించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్తసాంకేతిక పరిజ్ఞానంతో స్థానిక సమస్యలను పరిష్కరించే విషయంలో కృషి చేయాలని పరిశ్రమ శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొన్న మంత్రి గ్లోబల్ టెక్నాలజీ, లోకల్ సొల్యూషన్-కృత్రిమ మేధస్సు అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాంకేతిక పరిష్కారాలకు సంబంధించి అంశాలపై దృష్టి సారించాలన్నారు. దీనికి సంబంధించి డేటాను రూ పొందించుకోవాలన్నారు. స్థానికంగా ఉన్న ప్రాంతాలకు ఇది ఎంతగానో ఉపయో గపడు తుందన్నారు. అయితే దీనికి సంబంధించి శిక్షణ ఇవ్వాల్సి న అవసరం ఉందని, సరైన డాటా ఉంటే ఎంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమాచార సేకరణ సంబంధించి ప్రభుత్వాలు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవాలన్నారు. దీని ద్వారా ప్రభుత్వాలు మరింత మెరుగవుతాయన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రారంభించిన ఓపెన్‌డాటా పాలసీని వివరించారు. 2016లో తెలంగాణ ప్రభుత్వం ఓపెన్‌డాటా పాలసీని ప్రవేశపెట్టిందన్నారు. ప్రస్తుతం 50శాతానికి పైగా ప్రజలకు ఇది అందుబాటులో ఉందన్నారు. బహిరంగ సమాచార విధానం, దాని పారదర్శకతకు మాత్రమే కాదని, సేకరించిన డాటా విధానం ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు.

డేటాను హ్యాక్ చేస్తుంటాయని, వీటిని గుర్తించి సమస్యను పరిష్కరించే దిశగా రాష్ట్రాలు తగిన పరిష్కారం చూసుకోవాలన్నారు.

దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్ర పంచంలోని అతి పెద్ద వ్యాపార నాయకులను కలిసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్నో సంస్థలకు ఇది ఒక వేదిక అన్నారు. ఈ పర్యటన ఎంతో విజయవంతమైందని మంత్రి పేర్కొన్నారు. టెక్ మహీంద్ర వరంగల్‌లో తన కేంద్రాన్ని నెలకొల్పడానికి ఒప్పుడకోవడమే ప్రధాన కారణమన్నారు. ద్వితీయ శ్రేణి నగరాలను ఐటి సెక్టారును అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలు సాధించా యన్నారు. ఈ సందర్భంగా టిఎస్ఐపాస్ విధానం గురించి వివరించినట్లు తెలిపారు. తెలంగాణాలో పెట్టుబడికి అవకాశాలను వివరించినట్లు తెలిపారు. స్థానిక నైపుణ్యాలను గుర్తించడానికి, ప్రపంచ వ్యాప్తంగా స్థానిక సంస్థలకు పనిచేయడానికి ప్రజలకు సహాయం చేయడానికి ప్రభుత్వాలపై ఆధా పడాల్సి న అవసరం ఉంటుందని, అందుకే ఈవిషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతో మంచి ఫలితాలు ఉంటాయన్నారు. దీనికి సాంస్కృతిక, ప్రాంతీయ, భాషా వ్యత్యాసాలను స్థానిక పరిష్కారాలను కనుగొంటే ఫలితాలు వస్తాయన్నారు. కాగా దావోస్ పర్యటన విజయవంతమైందని మంత్రి పేర్కొన్నారు.

ఫిబ్రవరి 21నుండి మార్చి వరకు టెట్ పరీక్షలు

మంత్రి గంటా శ్రీనివాసరావు

అమరావతి, జనవరి27 ప్రభాతవార్త:వచ్చే నెల ఫిబ్రవరి 5నుండి 15వరకు జరగాల్సిన టెట్ పరీక్షను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండసారి వాయిదా వేసింది. ఫిబ్రవరి 21వ తేదీ నుండి మార్చి 31 వరకు టెట్ పరీక్షలను నిర్వహించ నున్నామని రాష్ట్ర మానవవనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు శనివారం ఒ ప్రకటన విడుదల చేశారు. పరీక్షకు సన్నద్ధం అయ్యేందుకు మరింత సమయం కావాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నుండి అభ్యర్థనలు అధికంగా వస్తుండ టంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, ఈ క్రమంలోనే వాయిదా వేయడం ద్వారా విద్యార్థులు మరింతగా చదువు కునేందుకు ఈ నిర్ణయం దోహదం చేస్తుందని అ న్నారు. డిఎడ్‌లో చేరిన 2016-18విద్యా సంవ త్సరం విద్యార్థులు వారికి కూడా అర్హత కల్పించా లని అభ్యర్థించడం, డిఎడ్, బిఇడీ చదివిన బిటెక్ విద్యార్థులకు టెట్ అర్హత కల్పించడం జరి గిందన్నారు. భాషా పండితులకు సంబంధించిన ప్రశ్నా పత్రాన్ని ప్రత్యేకంగా రూపొందించాలని వారు అభ్యర్థించడం, డిగ్రీలో టెట్ పరీక్షల అర్హత మార్కులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆయా కేటగిరీలకు సంబంధించిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వుండేందుకు టెట్ పరీక్షను గతంలో జనవరి 17న జరగాల్సినపరీక్షను ఫిబ్రవరికి వాయిదా వేసామని మంత్రి తెలిపారు. ఇప్పుడు మరోసారి విద్యార్థుల అభ్యర్థన మేరకు వాయిదా వేయడం జరిగిందని అన్నారు.

పొలానికి కరెంటు - రెండు పులుల బలి

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం - విభేదాలతో బయటపడ్డ సమాచారం - కౌలు రైతు అరెస్టు, కేసు నమోదు



మీడియాతో మాట్లాడుతున్న అటవీశాఖ అధికారి గురుప్రసాద్

కడప/కాశినాయన, జనవరి 27, ప్రభాతవార్త: అపర్కాలను కష్టించి పండించిన పంటను అడవి పందుల నుంచి కాపాడుకోవడానికి ఓ కౌలు రైతు తన పొలం చుట్టూ కంచె వేసి దానికి కరెంటు వైర్లను అమర్చాడు. రాము అనే వ్యక్తిని పంటకు కావలదారునిగా పెట్టుకున్నాడు. అరటిచెట్లు ఏపుగా పెరిగి మొగ్గ వచ్చే సమయంలో అడవి పందులు దాడి ఎక్కువైంది. పంటను కాపాడు కోవడానికి తీసిన కరెంటు వైర్లకు రెండు పులులు తగులుకుని మృత్యువాతపడ్డాయి. ఈ సంఘటన కడప జిల్లా కాశినాయన మండలం వరికుంట్ల గ్రామ పొలాల్లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పెనుమల కొండయ్యకు చెందిన 20 ఎకరాల పొలాన్ని అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా యల్లనూరు గ్రామం కొత్తపల్లెకి చెందిన నరసప్పనాయుడుకు మూడు సంవత్సరాల పాటు కౌలుకు ఇచ్చాడు. సదరు కౌలు రైతు నరసప్ప నాయుడు ఆ పొలంలో అరటితోట పంటను సాగు చేశాడు. నిత్యం అటవీప్రాంతం దగ్గర కావడంతో అడవి జంతువులు పంటను ధ్వంసం చేస్తూ వచ్చాయి. పంటను కాపాడుకోవడానికి ఆ కౌలు రైతు పొలం చుట్టూ కరెంటుతీగను ఏర్పాటు చేశాడు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి రేయిం బవళ్ళ శ్రమించి పెంచుకున్న పంట అడవిజం తువుల పాలవుతుండడంతో ఆ పంటను కాపాడు కోవడానికి కరెంటు తీగలను లాగినట్లు తెలిసింది. గత ఏడాది డిసెం బరులో అటువైపుగా వచ్చిన ఓ పులి కరెంటు షాక్‌కు గురై మృతి చెందింది. గమనించిన కౌలురైతు నరసప్పనాయుడు గుట్టు చప్పుడు కాకుండా పొలంలోనే ఉన్న బావిలో పడవేశాడు. తిరిగి నాలుగు రోజుల కిందట మరో పులి కరెంటు షాక్‌కు గురై మృతిచెందింది. సదరు పులిని కూడా కౌలు రైతు, కావల దారునితో కలిసి పొలంలోనే పాతిపెట్టాడు. ఈ విషయం ఇద్దరిమధ్యే గోప్యంగా ఉండిపోయింది. ఏమైందో ఏమో కౌలురైతు, కావలదారునికి మధ్య విభేదాలు భగ్గుమనడంతో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఉలిక్కిపడ్డ అటవీశాఖ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అందిన సమాచారం మేరకు అటవీశాఖాధికారులు బావిలో మృతిచెం దిన పులిని గుర్తించారు. పులి చనిపోయి నెల కావ స్తున్నందున కళేబరం పూర్తిగా దెబ్బతిందని, వయ స్సు నిర్ధారించలేకపోయామని అటవీ అధికారులు తెలిపారు. ఇటీవలే చనిపోయి పాతిపెట్టిన పులిని వెలికి తీశారు. ఈ పులికి రెండు సంవత్సరాల వయస్సు ఉంటుందని అటవీ అధికారులు నిర్ధా రించారు. ఫారెస్టు అధికారులు శుక్రవారం కౌలు రైతు నరసప్పనాయుడును అరెస్టుచేసి కేసు నమోదు చేసినట్లు డివిజనల్ ఫారెస్టు అధికారి గురుప్రసాద్ తెలిపారు. ఈ సంఘటన స్థలానికి ఫారెస్టు రేంజర్ సుబ్బరామిరెడ్డి, బీట్ ఆఫీసరు సుబ్బరా యుడు,గార్డు ఆంజనేయులు పాల్గొన్నారు.

రూ.2,900కోట్ల అంచనాతో శ్రీవారి వార్షిక బడ్జెట్ తయారీ



తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆదాయం ప్రపంచంలోని మరేదేవుడికి లేదంటే అతిశయోక్తిలేదు. అందునా శ్రీవారికి నిత్యం వచ్చే విరాళాలు, కానుకలు లెక్క లేనివి. ఈ నేపథ్యంలో టిటిడి 2018-19 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను రూపొందించారు. పెరిగిన శ్రీవారి ప్రసాదాల ధరలతో 2,900కోట్ల రూపాయలు అంచనాగా టిటిడి అధికారులు బడ్జెట్ ప్రతిపాదనలు తయారుచేశారు. గత ఏడా దికంటే ఈ ఏడాది 42కోట్లు రూపాయలు ఆదా యవనరులను అదనంగా సమకూర్చుకునేలా రూపొందించారు. టిటిడి ధర్మకర్తలమండలి లేకపోవడంతో ఈ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రభు త్వ ఆమోదానికి పంపారు. టిటిడి ఏడాదికేడాది 200నుంచి 300కోట్లరూపాయలు పెరగడం ఆన వాయితీ. గత ఏడాది ఎదరైన ఆర్థిక అసమాన తలు,నోట్లమార్పిడి పరిస్థితుల్లో కేవలం 42కోట్ల రూపాయలకు పరిమితంచేసినట్లు తెలుస్తోంది. రోజువారీలో హుండీ ఆదాయం కూడా హెచ్చు తగ్గులుగా వుంది. ఒక్కోరోజు 1.20 కోట్లరూపా యలు, కొన్నిరోజులు 3కోట్లరూపాయలవరకు చేకూరుతోంది. రిజర్వుబ్యాంకు వడ్డీ రేట్లను తగ్గించడంతో ఈ బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రభావం చూపింది. అయితే రానున్న ఆర్థికసంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలకంటే ఎక్కువగానే ఆదాయం రాబట్టుకోవాలని టిటిడి అధికారులు యోచి స్తున్నారు. ఇందుకోసం విఐపి బ్రేక్‌టిక్కెట్ల ధర లను అమాంతంగా పెంచేందుకు చూస్తు న్నారు. ప్రస్తుతమున్న ధరలను పెంచితే టిటిడి ఆదాయం పెరిగే అవకాశం వుంది. ప్రభుత్వం ఆమోదం పొందితే ఫిబ్రవరి రెండవ వారంలో టిటిడి వార్షిక బడ్జెట్‌ను ప్రకటించనున్నారు.

వెంకన్న దర్శనానికి 12గంటలు

తిరుమల,జనవరి 27 ప్రభాతవార్తప్రతినిధి: వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో కలియు గవైకుంతం ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారింది. లక్షలాదిమంది భక్తులు రావడంతో తిరుమలలో గదులు కేటాయించే పద్మావతి అతిధి గృహం, సిఆర్‌వో, టిబి కౌంటర్ తదితర ప్రాం తాల్లో గదులకోసం బారులుతీరారు. దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తిరుమలకొండకు చేరుకున్నారు. పెరిగిన భక్తుల రద్దీతో శనివారం సాయంత్రానికి కనీస సౌకర్యాలు పొందడం కోసం అవస్థలు పడుతున్నారు. వెంకన్న దర్శనానికి వైకుంతం-2లో అన్నికంపార్టుమెంట్లునిండిపోయి దర్శనానికి 12గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 53,849వేలమంది భక్తులు స్వామివారిని దర్శిం చుకున్నారు. పెరిగినభక్తులతో తిరుమల కొండ కిటకిటలాడుతోంది. భక్తులు సమర్పించిన హుండీ కానుకల్లో రూ.2.26కోట్లు ఆదాయం వచ్చింది.

టిడిపిలో చేరి మూడు నెలలయినా

దూరం దూరంగానే కిషోర్‌కుమార్ రెడ్డి

పార్టీ సమావేశాలకు గైర్హాజరు -తూతూ మంత్రంగా జన్మభూమి చేసి హైదరాబాద్ పయనం



కిషోర్ కుమార్ రెడ్డి

తిరుపతి, ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి సోదరుడు కిషోర్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరి మూడు నెలలు అయి నా, పార్టీకి దూరం దూరంగా ఉంటున్నారు. పీలే రు నియోజకవర్గానికి పార్టీకి నాయకత్వం వహి స్తున్న కిషోర్ కుమార్ రెడ్డి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదనే విమర్శ ఉంది. నిజానికి ఆయ న పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. జన్మభూమి మా ఊరు కార్య క్రమాన్ని జనవరి రెండవ తేదీ నుంచి చేపట్టి, కొన్నాళ్ల తరువాత ఆయన హైదరాబాద్‌కు వెళ్లిపోయినట్లు తెలు స్తోంది. తన సోదరుడు కిరణ్‌కుమార్ రెడ్డి కనుసైగల్లోనే ఉంటున్న కిషోర్ కుమార్ రెడ్డి తెలు గుదేశం పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉం డటానికి కారణాలు ఏమైనా ఉన్నాయా అనే ప్రశ్న తలెత్తుతోంది. నియోజకవర్గానికి నాయకత్వం వహించే ప్రతి ఒక్క నాయకుడు, ఆయా నియో జకవర్గం నాయకులతో నెలకు ఒక సారి సమా వేశం కావాల్సి ఉండగా, ఈ సమావేశాన్ని కిషోర్ కుమార్‌రెడ్డి నిర్వహించడం లేదు. అదే విధంగా పార్టీ సమన్వయ కమిటీ సమావేశానికి హాజరు కావడం లేదు. రెండు రోజులక్రితం తిరుపతిలో పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. దీనికి ఇన్‌చార్జి మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా మంత్రి అమరనాథ్ రెడ్డిలతో పాటు ఎంపీ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. అయితే ఈ సమావేశానికి కూడా కిషోర్‌కుమార్ రెడ్డి హాజరుకాలేదు. ఇదిలా ఉండగా పీలేరు నియోజకవర్గంలో పార్టీ రెండుగా చీలిపోయినట్లు తెలుస్తోంది. కిషోర్ కుమార్ రెడ్డి తనతో పాటు వెళ్లిన అనుచర వర్గానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అప్పటికే తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు మండి పడే పరిస్థితికి వచ్చింది. కిషోర్ కుమార్ రెడ్డికి పార్టీలో చేరిన వెంటనే, నియోజకవర్గం ఇన్‌చార్జి పదవి ఇవ్వడాన్నికూడా జీర్ణించుకోలేక పోతున్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పడమట మండలాల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతల కొరత ఉన్నందు వల్ల, కిషోర్‌కుమార్ రెడ్డిని ప్రోత్సహించినట్లు తెలుస్తోంది. చిత్తూరుజిల్లాలోని పడమట మం డలాల్లో రెడ్డి సామాజికవర్గానికిచెందిన నాయకులు లేరనే చెప్పవచ్చు. దీంతో ముఖ్యమంత్రి, కొత్తగా పార్టీలో చేరిన కిషోర్‌కుమార్ రెడ్డికి ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చినట్లు సమాచారం. దీంతో పాటు కిషోర్ తండ్రి అమరనాథ రెడ్డి, చంద్రబాబు నాయుడుల మధ్య మంచి సఖ్యత ఉండేది. చంద్రబాబునాయుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్పుడు కిషోర్ తండ్రి అమరనాథ రెడ్డి నుంచి మంచి ప్రోత్సాహం ఉండేదని తెలుస్తోంది. అయితే చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీలోచేరిన తరువాత, వీరిద్దరి మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. తరువాత కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ దూరం మరిం తగా పెరిగింది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కుదేలవడంతో పాటు, కిరణ్‌కుమార్ రెడ్డి పెట్టిన సమైక్యాంధ్ర పార్టీకి ఆదరణ లేక పోవడంతో, కిషోర్ కుమార్ రెడ్డి తన సోదరుడి అనుమతితోనే తెలుగుదేశంలో చేరారు. పార్టీలో చేరినా, ఆయన తెలుగుదేశంలో ఇమడలేక పోతున్నారనేది పార్టీలో కొంత మంది అభిప్రాయం. కిషోర్ కుమార్ రానున్న ఎన్నికల లోపు పార్టీలో తన స్థానాన్ని నిలుపుకుంటారో లేదో అనే సందేహం వారిలో కలుగుతోంది. అయితే కిషోర్ సన్నిహిత వర్గాల కథనం మేరకు త్వరలోనే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారని తెలియజేస్తున్నారు.



చిన్నారులకు మెమొంటోలను బహుకరిస్తున్న దృశ్యం

తిరుపతిలో వైభవంగా రాయలసీమ బాలోత్సవాలు

తిరుపతి,జనవరి 27ప్రభాతవార్త: రాయలసీమరం గస్థలి, శ్రీకృష్ణదేవరాయల నాటకోత్సవాలు తిరు పతి మహతి కళాక్షేత్రం హోరెత్తుతోంది. చిన్నా రుల నృత్యాలు,నాటకప్రదర్శనలు అద్భుతంగా ఆకట్టుకుంటున్నాయి. రాయలసీమరంగస్థలి శ్రీకృ ష్ణదేవరాయల 27వ నాటక నృత్యోత్సవాలు తిరు పతి మహతి ఆడిటోరియంలో రెండవరోజు పలు కళాప్రదర్శనలు జరిగాయి. తెలుగురాష్ట్రాల నుంచి విచ్చేసిన చిన్నారుల కళాకారులు రకరకాల నృ త్యాలతో,నాటకాలతో ఆహుతులను ఆకట్టుకు న్నా రు. విశాఖపట్నంకు చెందిన కళాబృందం ప్రద ర్శించిన జానపదబృందం,కుమారి ప్రజ్ఞ కూచి పూడినృత్యం, ఏలూరుకుచెందిన హర్షిత కూచి పూడి నృత్యం, కాకినాడకుచెందిన మానసప్రియ శాస్త్రీయబృందనృత్యంఆహుతులను అలరించాయి. కళాకారులైన చిన్నారులను రాయల సీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి,కార్య దర్శికెఎన్‌రాజ మెమొంటోలను బహుకరించారు.

కుమారస్వామి ఆలయం వద్ద భోళాశంకరుని దర్శనం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భీష్మఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు జరుపుతున్న దృశ్యం

శ్రీకాళహస్తి,జనవరి 27 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లాలోని ఆలయాల్లో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఈ దివ్యక్షేత్రంలో ధార్మిక కార్యక్రమాల ప్రతి నెల ఒక్కొక్కటి చొప్పున నిర్వ హించటం ఆనవాయితి. శనివారం ఉదయం ఆల యంలోని అలంకార మండపంలో సోమాస్కంద మూర్తి అయిన భోళాశంకరుని దేవేరి జ్ఞాన ప్రసూ నాంబ అమ్మవారిని అలాగే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని చక్కగా అలంకరించారు. సప్పరాల్లో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహిం చారు. ఆనంతరం తేరువీధి, నెహ్రూ వీధి, సిని మావీధి, బాబూ అగ్రహారంల మీదుగా కుమార స్వామి ఆలయం వద్ద మండపాల్లో ప్రతిష్టించారు. ఏడాదిలో ఒక్క సారి మాత్రమే ఆక్కడకు స్వామి అమ్మవార్లు వస్తారు. అనంతరం ఊరేగింపుగా మళ్ళీ ఆలయానికి చేరారు. ఈ కార్యక్రమాల్ని ఆలయ ఇఓ డి.బ్రమరాంబ ఆదేశాలతో ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శనం నిర్వహించారు.

చక చకా శివరాత్రి పనులు: కాళహస్తీశ్వరాలయంలో చక చకా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పనులు సాగుతున్నాయి. ఈ ఏడాది అధికారుల పర్యవేక్షణలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నందువల్ల అధికారులు అప్రమత్తంగా ఆలస్యం జరగకుండా చక చకా పనులు సాగిస్తున్నారు.

కోటి విలువైన జామాయిల్ కలప అన్యాక్రాంతం



కాంచెరువులో మిగిలి ఉన్న జామాయిల్ కలప

నెల్లూరు(ఉదయగిరి,) జనవరి27 ప్రభాతవార్త: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఉదయగిరి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని పలు వనసంరక్షణ సమితిల్లో సుమారు కోటి రూపాయల విలువైన జామాయిల్ కలప అన్యాక్రాంతమైంది. దీన్ని రక్షించాల్సిన ఆశాఖ సిబ్బంది నిర్లక్ష ంగా వ్యవ హరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈరేంజ్ పరిధిలో 52 వనసంరక్షణ సమితిలను సుమారు ఇరవయ్యేళ్ళ క్రితం ఏర్పాటు చేశారు. వాతావరణంలో సమతుల్యత దెబ్బతినకుండా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ దారిద్ర్య రేఖకు దిగు వనున్న కుటుంబాలకు ఆర్థిక చేయూత ఇవ్వాలన్న లక్ష్యంగా ఈ సమితిలను ఏర్పాటు చేశారు. సాముదాయక అటవీయాజమాన్యం పేరుతో వనాలను పెంచి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వనసంరక్షణ సమితిలకు 50శాతం అందించే ఉద్దేశ్యంతో విఎస్ఎస్‌లను ఏర్పాటు చేశారు. రేంజ్ పరిధిలోని సీతారామపురం, ఉదయగిరి, దుత్త లూరు, వరికుంటపాడు, వింజమూరు, మర్రిపాడు మండలాల్లోని విఎస్ఎస్‌ల్లో సుమారు 2వేల హెక్టార్ల విస్తీర్ణంలో 1999లో జామాయిల్ మొక్కలు నాటారు. ఇవి ఏపుగా పెరిగి నేలరాలి పోతున్నాయి. వీటికి ఆలనాపాలనా లేనందున నిత్ యం వేలాది రూపాయల కలపను కొందరు దొంగతనంగా తీసుకెళుతున్నారు. ఇప్పటికే పలు విఎస్ఎస్‌ల్లో అక్రమంగా నరికిన చెట్ల మొదళ్ల ఆనవాళ్ళు దర్శనమిస్తున్నాయి. సంబంధిత శాఖ నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. సుమారు 16ఏళ్ళుగా శ్రమించి పెంచిన జామాయిల్‌ను విక్రయించనందున తమకు రావాల్సిన ఆదాయం కూడా దక్కలేదని విఎస్ఎస్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు దొంగలు రాత్రిపూట కలపను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తు న్నారు. ఇటీవల అటవీశాఖ ఆదేశాల మేరకు మోడల్ విఎస్ఎస్‌ల్లో కొంతమేరకు చెట్లను నరికి వాటిని డ్రస్సింగ్ చేసి నిల్వ ఉంచాలని ఆదే శించారు. దాంతో విఎస్ఎస్ సభ్యులు కాంచెరువు, వెంకటంపేట విఎస్ఎస్‌ల్లో జామాయిల్ చెట్లను నరికి డ్రస్సింగ్ చేసి ఉంచారు. ఇక్కడి బీట్‌ఆఫీసర్ నిఘా పెంచకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో నాలుగు రోజుల క్రితం నిల్వ ఉంచిన 70శాతంకుపైగా జా మాయిల్ మాయమైంది. సంబంధిత ఉన్నతాధికా రులు దృష్టి సారించి విఎస్ఎస్‌ల్లో ఉన్న జామాయిల్ కలపకు రక్షణ కల్పించాలని సభ్యులు కోరుతున్నారు. ఈవిషయమై అటవీఅధికారులను "ప్రభాతవార్త" వివరణ కోరగా జామాయిల్ కలప అన్యాక్రాంతమైనట్లుగా తమ దృష్టికి వచ్చిందని, విచారించి చర్య తీసుకుంటుమన్నారు.

మార్చి 13న కేంద్ర ప్రభుత్వ కార్మిక సంఘాలు పార్లమెంట్ ముట్టడి

- రైల్వే యాక్ట్ అప్రెంటీస్‌లను క్రమబద్దీకరించాలి

గుంతకల్లురైల్వే, జనవరి 27 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఆలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానా లకు నిరసనగా మార్చి 13న పార్లమెంటును ముట్టడిస్తున్నట్లు దక్షణమధ్య రైల్వే మజ్దూర్ యూ నియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ శంకర్‌రావు వెల్లడించారు. కేంద్ర ఎన్‌డిఏ ప్రభుత్వం కార్మిక, శ్రామిక వ్యతిరేకవిధానాలను ఆలంభిస్తోందని.. కేంద్ర ఏడవ వేతన సిఫార్సులు అమల్లో జరిగిన అసమానతలను తొలగించి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం స్థానిక రైల్వే ఆఫీసర్స్ గెస్ట్‌హౌస్‌లో విలేకర్లతో మాట్లాడుతూ రైల్వేలో రెండులకు పైగా ఖాళీలు ఉన్నాయని.. వాటిని భర్తీ చేయకుండా ప్రమా దాలు సంభవించినప్పుడు కార్మికులను బాధ్యులు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రైల్వే బడ్జెట్‌ను, కేంద్ర బడ్జెట్‌లో వీలినం చేయడం ద్వారా ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచిపోయాయని.. పెండింగ్ ప్రాజక్టులకు తగిన నిధులు రావడం లేదని తెలిపారు. నూతన పెన్షన్ విధానాన్ని తక్షణం రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని రైల్వే వర్క షాపులలో శిక్షణ పొందిన యాక్ట్ అప్రెంటీస్‌లను క్రమబద్దీకరించి ఖాళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకర్ల సమావేశంలో డివిజనల్ కార్యదర్శి ఎస్. విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శులు బాలజీసింగ్, కెయండి. గౌస్, స్టేషన్ బ్రాంచు చైర్మన్ జాఫర్‌ఖాన్ తదిత రులు పాల్గొన్నారు.

శ్రీశైల డ్యాం భద్రతపై భరోసా ఏది?

- కలవర పెడుతున్న 6,7 క్రస్టు గేట్ల ప్లంజ్ గొయ్యి - నేడు నిపుణుల కమిటీ పరిశీలన

కర్నూలు, జనవరి 27, ప్రభాతవార్త: ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో సాగు,తాగునీటితో పాటు విద్యుత్ అవసరాలను తీర్చుతుంది శ్రీశైలం ప్రాజెక్ట్. అయితే ఈ ప్రాజెక్ట్ భద్రతపై అనుమానం నెలకొంది. రెండు ప్రభుత్వాలు వీటి భద్రతను గాలికి వదిలివేశాయి. ఏనాడు ముంచుకొస్తున్న ముప్పుపై స్పందించింది లేదు. శ్రీశైలం క్రస్టు గేట్ల ముందు భాగంలో ఏర్పడ్డ గొయ్యి, దాని పరిమాణం ఏటా పెరుగుతుండటంతో భవిష్యత్‌లో ప్రాజెక్ట్‌కు ముప్పు పొంచి ఉందని నిపుణులు అంటున్నారు. అప్రమత్తం కాకపోతే భవిష్యత్తులో ప్రాజెక్ట్ పునాదులు దెబ్బతినే అవకాశం వుంది. వివరాల్లోకి వెళితే...కర్నూలు,తెలంగాణ సరిహా ద్దున నల్లమల అటవీ ప్రాంతం సున్నిపెంటకు 8 కి.మీ దూరంలో అతిపెద్ద హైడ్రో ఎల్కక్ట్రికల్ ప్రాజెక్ట్ శ్రీశైలం. క్రిష్ణానదిపై 1963లో నిర్మాణాలు ప్రారంభమై 1984లో పూర్తి చేశారు. ఈ ప్రాజెక్ట్ లో 308 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో సముద్ర మట్టానికి 300 మీటర్ల ఎత్తున నిర్మిం చారు. 512 మీటర్ల పొడవు, 143.26 మీటర్ల మందంతో 12 రేడియల్ క్రస్టు గేట్లతో రాతికట్ట డంతో నిర్మాణం జరిగింది. డ్యాంలో పేరుకు పోయిన చెత్తచెదరాన్ని తరలించేందుకు రెండు స్లూయిస్ గేట్లను నిర్మించారు. అయితే డ్యాం దిగువ ప్రాంతంలో నీరు వస్తున్న సమయంలో స్లూయిస్ గేట్ల ద్వార నీటిని దిగువకు వదిలేందుకు ఉపయోగపడుతుంది. మొదట్లో శ్రీశైలం ప్రాజెక్ట్‌గా పిలువబడే ఈ ప్రాజెక్ట్ ఆతర్వాత నీలం సంజీవరెడ్డి సాగర్‌గా పేరు మార్చారు. 1998లో

సంవత్సరం	లోతు అడుగుల్లో	సర్వే చేసిన సంస్థలు
1985-1994	60 అడుగులు	ప్రాజెక్ట్ ఇంజనీర్స్ సంస్థ
2000 సం..	75 అడుగులు	జాతీయ సముద్ర పరిజ్ఞాన సంస్థ, గోవా
2001 సం..	90 అడుగులు	సెంట్రల్ వాటర్ కమిషన్,ఢిల్లీ,
2006 సం..	90 అడుగులు	ప్రాజెక్ట్ ఇంజనీర్స్ సంస్థ
2009 సం..	90 అడుగులు	జాతీయ సముద్ర పరిజ్ఞాన సంస్థ,గోవా
2012 సం..	98 అడుగులు	జాతీయ సముద్ర పరిజ్ఞాన సంస్థ,గోవా

ప్రాజెక్ట్‌లోకి 8.64.200 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో నీటిని దిగువకు వదిలారు. ప్లంజ్‌పూల్ ప్రాంతంలో నీటి ఒత్తిడికి గురై గొయ్యి ఏర్పడింది. అప్పట్లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఒషనోగ్రఫీ గోవా నుంచి వచ్చిన ప్రత్యేక బృందం 1999 మేనెలలో గొయ్యి పడ్డ ప్రాంతంలో నీటి అడుగున వీడియో చిత్రీకరించి కొన్ని సూచనలు చేశారు. 2009 అక్టోబర్ నెలలో వచ్చిన వరదలకు ప్లంజ్‌పూల్‌లో ఏ మేరకు నష్టం జరిగిందో అంచనా వేసేందుకు మే 2012లో మరొకమారు ఎన్ఐఓ గోవాకు చెందిన టీం బృందం నీటి అడుగున వీడియో గ్రఫీ తీసి 6,7 గేట్లకు దిగువన 200 మీటర్ల దూరంలో పెద్ద గొయ్యి ఏర్పడినట్లు గుర్తించారు. ఈ గొయ్యి సుమారుగా 98 అడుగుల లోతు ఉన్నట్లు నిర్ధారించారు. అప్పటి నుంచి అప్రమత్తమైన అధికారులు గొయ్యిలోతును వీడియో గ్రఫీ తీయించి రూపొందించిన నివేదికను అభిప్రాయం తెలుసుకునేందుకు సెంట్రల్ వాటర్ కమిషన్ ఢీల్లికి పంపుతున్నారు. 1994 నుంచి 2012 వరకు లోతు 38 అడుగులు పెరిగినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. జాతీయ సముద్ర పరిజ్ఞాన సంస్థ బృందాలు, నిపుణుల బృందాలు ఈ లోతును పరిశీలించేందుకు భూ గర్భంలోని గొయ్యిని వీడియోగ్రఫీతో పాటు ఫోటోలు,లోతు కొలతలపై నివేదికలు సమర్పించారు.

నేడు గొయ్యిని పరిశీలించనున్న గోవా నిపుణుల బృందం

ప్రతి యేడాదిలాగే శ్రీశైల ప్రాజెక్ట్ ప్లంజ్ పూల్ గొయ్యి పరిశీలనకు గోవా నుంచి ప్రత్యేక బృందం మూడురోజుల క్రితం శ్రీశైలానికి చేరుకుంది. ఇప్పటికే ప్రాజెక్ట్ పరిసరాల్లో పరిస్థితులను ఈ బృందం పరిశీలించింది. లోతు పరిశీలనకు ప్రత్యేకంగా కొలమాన మీటర్లను ఈ బృందం వినియోగిస్తుంది. ఆ తర్వాత వచ్చే మార్చి, ఏప్రిల్ మాసంలో ఈ బృందంలోని సభ్యులు ప్రత్యే కంగా ఆక్సిజన్ మాస్కులు ధరించి శ్రీశైలం ముందు భాగంలో గొయ్యి పెరుగుదలను అంచనా వేయనున్నట్లు ఈ బృందం నిపుణుల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ బృందం సభ్యులు ఆదివారం డ్యాం ముందు భాగంలో ప్రత్యేకంగా పరిశీలించనున్నట్లు తెలిసింది.

మహాత్మాగాంధీ విగ్రహాన్ని కూల్చేయత్నం

అట్టుడికిన పారసాంబ గ్రామం పోలీసులున్నా బేఖాతరు

పలాస, జనవరి 27, ప్రభాతవార్త: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలో గల 6వ వార్డులో గల కొత్తపారసాంబ గ్రామంలో 2015 అక్టోబర్ 2వ తేది మహాత్మాగాంధీ జయంతి రోజున గాంధీ విగ్రహాన్ని గ్రామంలో అవిష్కరించారు. అ వార్డు కౌన్సిలరు లోడగల కామేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ చేతుల మీదుగా అవిష్కరణ జరిగింది. ఇదిలావుండగా గ్రామానికి చెందిన రోణంకి అప్పారావు శనివారం మధ్యాహ్నం మహాత్మాగాంధీ విగ్రహాన్ని కూల్చేం దుకు ప్రయత్నించాడు. దీనితో పారసాంబ గ్రామం అట్టుడికినట్లైంది. ఈ విషయం తెలుసుకున్న కాశీ బుగ్గ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకు



న్నారు. చెంతనే పోలీసులు ఉన్న ప్పటికి బేఖా తరు చేసి అప్పా రావు విచక్షణార హితంగా విగ్రహాన్ని కూల్చే ప్రయత్నం చేసాడు. గ్రామస్తులు, అప్పా రావుకు పోలీసులు సర్ధిచెప్పడంతో కూల్చివేత తాత్కాలి కంగా నిలిచింది.

తిరుపతిలో నకిలీకరెన్సీ మాయలోడు!

న్యాయవాది ముసుగులో దొంగనోట్ల చలామణి



నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

తిరుపతి, జనవరి 27 ప్రభాతవార్త: న్యాయదేవత సాక్షిగా పదిమందికి నీతివాక్యాలుచెప్పాల్సిన ఓ న్యాయవాది డబ్బులకు ఆశపడి దొంగనోట్లు చలా మణిచేస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. మాయ లోడు వేషంలో మరో వ్యక్తిని భాగస్వామిగా చేసి కీలకంగా దొంగనోట్లు మార్పిడితో దోచుకుం టు న్నారు. గత రెండుసంవత్సరాలకాలంనుంచి ఈ వ్యాపారంచేస్తున్నట్లు పోలీసులు సమా చారమి చ్చారు. ఈ మాయలోళ్ళ సంఘటనకు సంబం ధించి శనివారం సాయంత్రం తిరుపతి ఈస్టు పోలీసుస్టేషన్ ఆవరణలో ఈస్టు ఇన్‌ఛార్జి డిఎస్పీ సుధాకర్‌రెడ్డి మీడియాకు వివరాలను వెల్లడిం చారు. కడపజిల్లా రాజంపేట రుద్రపల్లికి చెందిన రామచంద్రారావు న్యాయవాది గా వృత్తిని కొనసాగిస్తున్నాడు. ఈ పథకంలో రాజంపేటకు చెం దిన నాగా హరిప్రసాద్‌ను భాగ స్వామ్యం చేశాడు. వీరిద్దరూ కలసి 500 రూపాయలు నోట్లు దొంగవి చలామణి చేసేందుకు పథకంతో శనివారం ఉదయం తిరుపతికి చేరారు. అందిన సమా చారంతో ఇన్ ఛార్జి డిఎస్పీ సుధాకర్‌రెడ్డి నేతృ త్వంలో సిఐ శివప్రసాద్, ఎస్ఐలు ప్రవీణ్, షేక్‌షావలీలు సిబ్బందితో అక్కడకు వెళ్ళారు. దొంగనోట్లు మార్పిడికోసం వచ్చిన వారితో చర్చించేప్రక్రియలో వారిని పట్టుకున్నారు. 2లక్షలు రూపాయలు అసలు కరెన్సీకి 5లక్షలు రూపా యలు దొంగనోట్లు మార్పిడి చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్ల డైంది. ఈ మేరకు న్యాయవాది రామచంద్రరావు, భాగస్వామి హరిప్రసాద్‌లను అరెస్టుచేశారు. వారి వద్దవున్న 17,500 రూపా యలు నగదుతోబాటు 1.80 లక్షలరూపాయలు అసలుకరెన్సీ నగదును, తిరుపతిచెన్నారెడ్డికాలనీలో నివాసముంటున్న రా మచంద్రరావు ఇంట్లోనుంచి 4.80లక్షలు రూపా యలు దొంగనోట్లును స్వాధీనం చేసుకున్నారు.

ఆధార్ ప్రక్రియలో సరళీకరణ అత్యంత అవసరం

ప్రజాపంపిణీ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి జార్ఖండ్ ప్రభుత్వం ఎంతగా ప్రయత్నిస్తున్నా ఆకలి మంటలతో మరొకరు ప్రాణాలు కొల్పోయిన దుర్ఘటన వెలుగులోకి వచ్చింది.ఆధార్ బయోమెట్రిక్ విధానం అమలులో తలెత్తిన సమస్యలే దీనికికారణం అన్న చర్చ మరోసారి తెరమీదకు వచ్చింది. పకూర్‌జిల్లాకు చెందిన 32 ఏళ్ల గిరిజన మహిళ లుఖిముర్మ్ గత వారం రోజులుగా ఆహారం లేక పస్తులతో అలమటించిందని ఆమె బంధువులు, ఆందోళనకారులు ఆరోపించారు. ఈ మెమృతితో జార్ఖండ్ రాష్ట్రంలో ఆకలి చావుల సంఖ్య గత నాలుగు నెలల్లో ఆరుకు చేరింది. మృతురాలి కుటుంబానికి గత నాలుగు నెలలుగా ప్రజాపంపిణీ వ్యవస్థ కింద ఆహారధాన్యాలు అందడం లేదు ఎందుకంటే లుఖిముర్మ్ చేతివేలి ముద్రలు 'ఇ-పాస్' (ఎలెక్ట్రానిక్ పాయింట్ ఆఫ్‌సేల్) సాధనం గుర్తించ లేదు. మృతురాలు లుఖీ ఒక్కరే కుటుంబానికి పెద్దదిక్కు. ఆమె పై మరో ముగ్గురు ఆధార పడి బతుకుతున్నారు. మంగళవారం రాత్రి ధౌవడంగల్ గ్రామంలో తన ఇంటిలోనే లుఖీ మృతి చెందింది. నెల రోజుల క్రితం ఆమె జబ్బు పడడంతో పనికి వెళ్లడం మానేసింది. రేషన్ షాపు బయట ఆహార ధాన్యాలు కొనుక్కోడానికి మాదగ్గర డబ్బులు సరిపోవడం లేదు. నాచేతి వేలిముద్రలు సరిపోక డీలర్ తీసుకోవడం లేదు. అందుకే డీలర్ సరకులు ఇవ్వడం లేదని లుఖి సోదరి 13 ఏళ్ల పూలిన్ ముర్మ్ చెప్పింది. లుఖి , పూలిన్ ఇద్దరూ అమ్మమ్మతో ఉంటున్నారు. వీరి తల్లి దండ్రులు కొన్నేళ్ల క్రితమే చనిపోయారు. ఆధార్ బయోమెట్రిక్ ధ్రువీకరణ లేక ఇలాంటి దుర్ఘటనలు దేశంలో మారుమూల ప్రాంతాల్లో ఎన్నో జరుగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం ఏం చేయాలో ఆలోచించడం లేదు. ఆధార్ అందరికీ పూర్తిగా అందుబాటు లోకి వచ్చే వరకు ఎలాంటి ప్రత్యామ్నాయ పద్ధతులు అవలంబిస్తే బాగుంటుందో ప్రభుత్వమే చొరవ తీసుకోవాలి.

మొత్తం 125 కోట్ల భారతీయుల్లో 111 కోట్ల మందికి ఆధార్‌కార్డులు జారీ అయినట్టు వివరాలు చెబుతున్నాయి. అయితే ఆధార్ కార్డులు లభ్యంకాని బడుగు పేదవర్గాలకు రేషన్ సరుకులు తిరస్కరించడంతో చివరకు ఆకలి చావులు సంభవిస్తున్నాయిని మీడియా కథనాలు ప్రసారమవుతున్నాయి. గూగుల్ సర్వే ప్రకారం దేశంలో తలదాచుకోడానికి గూడులేని 78 మిలియన్ మంది ప్రజలు ఉన్నారని తేలింది (ఇందులో 11 మిలియన్ మంది వీధి బాలలు ఉన్నారు.) దినవారీ కనీసం రూపాయిపావలా అయినా సంపాదన లేని దారిద్ర్యం అనుభవిస్తున్న వారు 276 మిలియన్ మంది ఉన్నట్టు అంచనా 60 ఏళ్లు పై బడిన వయోవృద్ధులు 104 మిలియన్ మంది "డి.జిటల్ ఇండియా" లో బయోమెట్రిక్ ఆధారాలు సరిగా లేక అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. వీరు కాక బలహీనులైన పెన్షన్‌దారులు లేదా అనారోగ్య బాధితులు ఏటా పెన్షన్ జీవిత ధ్రువీకరణ సమయంలో బయోమెట్రిక్ అధికార ధ్రువీకరణ విఫలమై కుంగుతున్నారు. అయితే ఈ నేపథ్యంలో డిజిటల్ ఇండియాలో 450 మిలియన్ మంది కి ధ్రువీకరణ అవకాశాలు ప్రత్యామ్నాయ మార్గాలు ఎన్నో ఉన్నాయి. వీరిలో సగానికి సగం మందికి సరైన నివాస చిరునామా లేక పోవడం,లేదా బయోమెట్రిక్ ధ్రువీకరణ సమయంలో వెలిముద్రల గుర్తింపు వైఫల్యం తదితర సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రపంచం మొత్తం మీద ఉగ్రవాద చర్యలు, దొంగ నోట్ల చెలామణి,బ్లాక్ మనీ వంటి నేరాలు ఎక్కు వగా చెలరేగుతున్న సమయంలో జాతీయభద్రత కల్పించడంలో "ఆధార్ కార్డు' కీలక పాత్ర వహిస్తుందన్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. ఆధార్ కార్డుకు సంబంధించి వ్యక్తిగత వివరాల గోప్యత, ఇతర వివరాలు భద్రత సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ వివరాలు ఎక్కడా బయటకు పొక్కకుండా ఉండడానికి అదనంగా భద్రతా చర్యలు తీసుకొంటున్నారు.

వన్‌టైమ్ పాస్‌వర్డు (ఒ టి.పి) అనుసంధానం తో ముఖాన్ని గుర్తించే పద్ధతిని అమలు చేస్తునారు. దీంతోపాటు వేలిముద్రల గుర్తింపు ,కంటి పాపను స్కానింగ్ చేయడం వంటి ప్రకియలను జులై1 నుంచి ప్రారంభించ నుండడం వయోవృద్ధులకు ఊరట కలిగిస్తుంది. ఈ ప్రక్రియ అమలులోకి వస్తే బయోమెట్రిక్ గుర్తింపు వైఫల్యాలకు అవకాశం ఉండదు. ముఖ్యంగా ఆధార్‌ను పెన్షన్లకు, ఆస్పత్రి అడ్మిషన్లకు డిస్చార్జిలకు, బ్యాంకు అకౌంట్లకు, మొబైల్ ఫోన్లకు, ఎరువుల సబ్సిడీలకు ,రేషన్‌కార్డులకు అనుసంధానం చేయడం పేదప్ర జలకు ఇబ్బందులు కలిగిస్తోంది. ఎవారైనా చనిపోతే వారి అంత్యక్రియలు జరిపించేందుకు 'ఆధార్ ' కార్డు కావాలని కొన్ని శ్మశాన వాటికల్లో అడుగు తున్నట్టు కుడా వార్తలు వస్తున్నాయి. ఆధార్ అంటే బయోమెట్రిక్ కార్డు వ్యవస్థ. డెబిట్ లేదా క్రెడిట్ కార్డుల మాదిరి చిప్ తో కూడిన స్మార్టుకార్డు కాదు. మిలటరీ జవానులు లేదా ఎక్స్‌సర్వీస్ సిబ్బంది ఉపయోగించే హెల్త్‌స్కీమ్ కార్డు కాదు.ఎవరి పది వేళ్లలో 20 శాతం అయినా ధ్రువీకరణకు చిక్కితే ఆధార్ కార్డు లభిస్తుంది.దీంతోపాటు రెండుకళ్లలో కంటిపాపలను స్కాన్‌చేస్తారు.ఆ వ్యక్తి ఫోటో కూడా తీస్తారు. ఈ విధమయిన బయోమెట్రిక్ డేటా సేకరణకు కావలసిన సమర్ధమయిన వ్యవస్థ ఇంటర్నెట్ ద్వారా సమాచారం సేకరించడం లో కీలకపాత్ర వహిస్తుంది. ఈ వివరాలను భద్ర పరుస్తారు. అయితే ఆధార్ కార్డు ఉన్నప్పటికి, 20 శాతం డేటాను గ్రహించ గలిగినప్పటికీ 50 శాతం పైగా డేటా గ్రహించడం తప్పనిసరి చేశారు. అయితే అవసరమైన సమయాల్లో వేలిముద్రల గుర్తింపు వైఫల్యం కావచ్చు. ఎందుకంటే వేలిముద్రల డేటా 50 శాతం కన్నా తక్కువ గానే ఉంటుంది. ప్రస్తుతం బ్యాంకులు , ఆస్పత్రులు, రేషన్, దుకాణాలు, మొబైల్ ఫోన్ షాపులు, మొదలైనవన్నీ ఫింగర్ ప్రింట్ మెషిన్లనే వాడుతున్నాయి. అత్యంత ఖరీదైన రెటీనా స్కాన్ (కంటి పాప స్కాన్) యంత్రాలను వినియోగించడం లేదు. ఇవి అనుకున్నంత ఖరీదైనవి కావు. ముఖగుర్తింపు మెషిన్లు బ్రిటన్ ఎయిర్ పోర్టులో అమర్చారు.సాధారణంగా ఒక మెషిన్ ఖరీదు రూ.2 కోట్లు.ప్రాధమికంగా వీటి పని తీరును పరిశీలించగా అత్యంత ఆధునిక యంత్రాలయినప్పటికి 30 శాతం పైగా వైఫల్యాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ పరిస్థితి కచ్చితంగా మెరుగు పడుతుంది. ఆధార్ కార్డు వినియోగం తప్పని సరి చేస్తూ సుప్రీం కోర్టు కూడా మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే 'ఆధార్' పూర్తిగా భద్రత కలిగించేదిగా వినియోగం లోకి వచ్చే వరకు ఈ లోగా బడుగు పేద వర్గాలకు ఊరట కలిగించే మధ్యంతర చర్యలేవి? అన్న ప్రశ్న ఎదురవుతోంది. మొదట ఇంటర్నెట్‌కు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి. ప్రపంచ ప్రమాణాల స్థాయికి తగ్గట్టు డేటా సేకరణలో ,భద్రతలో ,విధానాలు అభివృద్ది చేయాలి. నిరుపేదలు, స్థిరనివాసాలు లేని బలహీన వర్గాలకు సమీపాన గల బ్యాంకులు లేదా పోస్టాఫీసులనే చిరునామాగా ఆధారం చేసుకుని ఉచితంగా ఆధార్ కార్డులు అందించాలి. 2022 నాటికి వీరందరికి గృహాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున అంతవరకు పోస్టాఫీసులు, బ్యాంకులే వీరికి చిరునామా కావాలి. రేషన్ సరుకుల పై ఆధారపడిన వారికి పాత పద్ధతి ప్రకారం ఫోటోతో కూడిన రేషన్ కార్డు పుస్తకాల పైనే నిత్యావసరాలు సరఫరా చేయాలి.రాను రాను వయోవృద్ధుల సంఖ్య పెరుగుతోంది. వీరికి అనారోగ్య సమస్యలు ఎక్కువ. బయోమెట్రిక్ విధానం వైఫల్యం కావడం సహజమవుతోంది. కుటుంబానికి వేరే ఆధారం ఉండదు. అటువంటి వారికి ఆస్పత్రుల్లో అడ్మిషన్లు, బ్యాంకు లావా దేవీలు, పెన్షన్లు పంపిణీ,బీమా కంపెనీల విషయాల్లో సులువుగా వీరికి పనులు జరిగేలా వన్‌టైమ్ పాస్ వర్డ్ (ఒటిపి) విధానాలతో సంబంధం లేకుండా పెన్షన్ లైఫ్ సర్టిఫి కెట్లకు సంబంధించిన రాత పూర్వక ఫారాల పాత పద్ధతిని అనుసరించ వచ్చు. లేదా డిజిటల్ ఆధార్ స్మార్ట్ కార్డులు ఇవ్వాలి. వ్యక్తి గత ఫోటోలు, పుట్టిన తేదీ, పుట్టుమచ్చలు, ఎత్తు పొడుగులు, తలపైన వెంట్రుకల రంగు, కళ్ల రంగు, మొదలైనవి నమోదుచేసుకుని స్మార్టుకార్డులు ఇవ్వాలి. ఈ ప్రతిపాదనలన్నీ అమలు చేస్తే అత్యధిక జనాభాగల భారత దేశంలో " ఆధార్ తప్పనిసరి" అన్న సమస్యలు కొంతవరకునా తీరుతాయి.

-వార్త రిసెర్చ్ డెస్క్

మొత్తం 125 కోట్ల భారతీయుల్లో 111 కోట్ల మందికి ఆధార్‌కార్డులు జారీ అయినట్టు వివరాలు చెబుతున్నాయి. అయితే ఆధార్ కార్డులు లభ్యంకాని బడుగు పేదవర్గాలకు రేషన్ సరుకులు తిరస్కరించడంతో చివరకు ఆకలి చావులు సంభవిస్తున్నాయిని మీడియా కథనాలు ప్రసారమవుతున్నాయి. గూగుల్ సర్వే ప్రకారం దేశంలో తలదాచుకోడానికి గూడులేని 78 మిలియన్ మంది ప్రజలు ఉన్నారని తేలింది.



మహాదాయిలో ప్రధాని జోక్యం అవసరం

కర్ణాటక సిఎం సిద్దరామయ్య



బెంగలూరు విధానసౌధలో శనివారం జరిగిన అఖిలపక్షం సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సిద్దరామయ్య, తదితరులు

బెంగళూరు,జనవరి 27,(ప్రభాతవార్త): ఉత్తర కర్ణాటక ప్రాంత ప్రజలకు త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు గోవా లోని మహదాయి నదీ నుంచి జలాలను కర్ణాటకకు విడుదల చేసేందుకు ప్రధాని మోదీ జోక్యం చేసుకోవాలని కోరుతూ శనివారం బెంగళూరులో ముఖ్యమంత్రి సిద్దరామయ్య అధ్యక్షతన సమావేశమైన అఖిలపక్షం సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి విలేకరులకు తెలియజేశారు. రాష్ట్ర ప్రజల దాహార్తిని తీర్చేందుకు దేనివరకైనా వెళతామని చెప్పారు. మహదాయి న్యాయపంచాయతీ మండలి కూడా ఈ జలవివాదాన్ని మూడురాష్ట్రాలు చర్చలద్వారా పరిష్కరించుకోవాలని సూచించిందన్నారు. రాష్ట్రానికి వెంటనే మహదాయి జలాలను విడుదల చేయాలని కోరుతూ తాను ఇప్పటికే గోవా సిఎం మనోహార్ పరిక్కర్‌కు లేఖ రాశాను. దీనికి ఇంతవరకు జవాబురాలేదు. గోవా సిఎం లేదా మహారాష్ట్ర సిఎం చొరవతీసుకుని మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటుచేస్తే నేను ఎలాంటి బేషజాలకు పోకుండా సదరు సమావేశంలో పాల్గొంటామని సిద్దరామయ్య చెప్పారు. ఆలోపు ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రధాని మోదీ జోక్యం చేసుకోవాలని కోరతామన్నారు. ప్రధాని సమయం ఇస్తే కర్ణాటక నుంచి మరోసారి అఖిలపక్షాన్ని ఢిల్లీకు తీసుకువెళ్లి మనవి చేస్తామన్నారు. గోవా ముఖ్యమంత్రికి నేను గత నవంబర్ 22న రాసిన లేఖకు ఇప్పటికైనా జవాబువస్తే వెంటనే గోవాకు వెళ్లి మనోహర్ పరిక్కర్‌తో మాట్లాడుతానని తెలిపారు. ఇదే సందర్భంలో గోవాలోని కాంగ్రెస్‌పార్టీ నాయకత్వంతో కూడా చర్చించి సమస్యకు త్వరిత పరిష్కారం కోరతామన్నారు. కాగా బెంగళూరులో జరిగిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న బిజెపి ప్రతినిధివర్గం శాసనసభ ఉభయసభల ప్రతిపక్ష నాయకులు జగదీశ్ షెట్టర్,కెఎస్. ఈశ్వరప్ప మాట్లాడుతూ మహదాయి సమస్యను తెమల్చకుండా ముఖ్యమంత్రి సిద్దరామయ్య దీనిని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా జోక్యంతో గోవా సిఎంను, కర్ణాటక బిజెపి నాయకులను ఒక్కచోటకు చేర్చి చర్చించి మహదాయి నీరు ఇస్తామని గోవా సిఎం చేత లేఖ రాయించారు.. ఈలేఖను బిజెపి అధ్యక్షుడుకు మాత్రమే గోవా సిఎం పంపారు. సదరు లేఖ ఆధారంగా కర్ణాటక తదుపరి చర్యలకు చొరవ తీసుకుని ఉంటే సమస్య ఎప్పుడో ముగిసిపోయేదని బిజెపి నాయకులు వాదిస్తున్నారు. ఒక్క బిజెపి పార్టీ మినహా మిగతా పార్టీలు అన్నీ సిఎంకు బాసటగా నిలిచాయి. అఖిలపక్షాన్ని ఢిల్లీకు తీసుకువెళ్లి ప్రధానికు మనవి చేయాలని తీర్మానం చేశారు. సమావేశంలో సిపిఐ, సిపిఎం, రాజ్యరైతుసంఘం, సర్వోదయపార్టీ, జనతాళ్‌ఎస్, జనతాదళ్ యు పార్టీలు, కళసాబండూరి పోరాటం చేస్తున్న రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బిజెపి పార్టీల రాజకీయానికి మహదాయి జలవివాదం బలి:

మహదాయి నదీజలాల కోసం ఈనెల 25న కర్ణాటక బంద్ జరిగింది. ఈ బంద్‌కు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు మద్దతుపలికారు. బంద్‌లో పాల్గొన్నారు. కాగా సదరు వివాదాన్ని రాష్ట్ర ఎన్నికల నేపధ్యంతో ముడిపెట్టి అటు కాంగ్రెస్‌పార్టీ ఇటు భారతీయజనతాపార్టీ పావులు కదుపుతోంది. ఒకవంక ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ధార్వాఢ ప్రాంతంలో వందలాది రైతులు 1000రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నారు. అయినా సమస్య ఒక కొలిక్కి రాలేదు. మహదాయి నదీ నుంచి ఎవరు ముందుగా నీటిని విడుదల చేయిస్తే వారికే వచ్చే విధానసభ ఎన్నికల్లో మద్దతు లభిస్తుందన్న ఒకే ఒక్క కారణంతో రెండు పార్టీలు దీనిని పొసగకుండా కొనసాగిస్తున్నాయి. వివాదానికి మీరంటే మీరు కారణమంటూ రెండుపార్టీల నేతలు విమర్శలు చేసుకుంటూ ప్రజలతో చెలగాటం ఆడుతున్నారు. గత విధానసభ ఎన్నికల్లో బిజెపి ఉత్తరకర్ణాటక ప్రాంతం జిల్లాల నుంచి పెద్దఎత్తున ఎంఎల్‌ఎలను గెలుచుకుంది. ఈసారి కమలపక్షం నాయకులు ఎలాగైనా చక్రం తిప్పాలని మహదాయి సమస్యను జీవంతంగా ఉండేలా చూసుకున్నారు. మహారాష్ట్ర గోవా ల్లో బిజెపి అధికారంలో ఉంది. ప్రధాని తలచుకుంటే కర్ణాటకకు క్షణాల్లో మహదాయి జలాలను విడుదల చేయించవచ్చు. ఇప్పటికిప్పుడు ఇలాంటి ఆదేశాలకు జీవంపోస్తే అది ఎక్కడ కాంగ్రెస్‌పార్టీకు వరదానం అవుతుందో అన్న శంక బిజెపి నాయకులను వేధిస్తోంది. ఎలాగూ మరో మూడునెలల్లో కర్ణాటక ఎన్నికలు జరుగుతాయి. ఆలోగా ప్రధాని నోటి వెంట మహదాయి జలాలను విడుదల చేయిస్తున్నామంటూ ఒక ప్రకటన చేయిస్తే తమకు ఎన్నికల్లో లాభం చేకూరుతుందన్న అభిప్రాయం వీరిలో నెలకొంది. అందుకోసమే యడ్యూరప్పకు గోవా సిఎం లేఖ రాశారు. దానినే ఈ ఎన్నికల్లో ఒక ఆయుధంగా వాడుకోవాలసి బిజెపి తలచింది. వాస్తవంలో ఇది కార్యరూపం ధరించే ఆస్కారం లేదు. గోవా సిఎం తమ రాష్ట్రం నుంచి జలాలను విడుదల చేసే ముందు సదరు విషయాన్ని కర్ణాటక ముఖ్యమంత్రికి లేఖద్వారా తెలియజేసి ఉండాల్సి ంది. అలా కాకుండా ఒక పార్టీ అధ్యక్షుడుకు లేఖ రాయటం అదీ బిజెపి పరివర్తన యాత్రలో ఈలేఖను యడ్యూరప్ప చదవటం చర్చనీయాంశం అయ్యింది. బిజెపి నాయకులు ఈలేఖాస్త్రం పట్టుకుని కర్ణాటక ప్రభుత్వం మహదాయి వాటర్ ట్రిబ్యూనల్ ముందు వాదిస్తే ఫలితం ఉండేదని చెబుతోంది.

కాంట్రాక్టు వ్యవస్థతో శ్రమదోపిడీ

2 లక్షల సిబ్బందికి అరకొర వేతనాలే !

క్రమబద్ధీకరణకు చట్టం చేయాలన్న ఆర్.కృష్ణయ్య


విద్యానగర్, జనవరి 27, ప్రభాతవార్త: ప్రభుత్వ శాఖల్లోని కాంట్రాక్టు ఉద్యగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. అర్థగణాంకశాఖలో పనిచేస్తున్న ఎంపిఎస్‌ఓల శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అర్థగణాంకశాఖ కాంట్రాక్టుసూపర్ వైజర్స్ అసోసియేషన్ సమావేశం శనివారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ మండల ప్రణాళిక, గణాంక (ఎంపిఎస్‌ఓ) అధికారులు ఆర్.కృష్ణయ్యకు ఒక వినతిపత్రం అందచేశారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ అధికారంలోకవ వస్తే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది విధులను వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు. ఔట్‌సోర్సింగ్ కారణంగా ఉద్యోగులకు అరకొర వేతనాలే వస్తున్నాయని, పైగా శ్రమదోపిడీ జరుగుతుందని చెప్పారు. న్యాయ వివాదాలు తలెత్తకుండా అసెంబ్లీలో చట్టం చేసి దోపిడీ వ్యవస్థను నిర్మూలించాలని డిమాండ్ చేశారు. 2008 నుంచి నిబద్ధతతో పనిచేస్తున్న ఎంపిఎస్‌ఓల వేతనాన్ని 21 వేలకు పెంచాలని, పంటకోత ప్రయోగాలలో ప్రమాదం ఉన్నందున ఉద్యోగులకు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఎంపిఎస్‌ఓలకు ఇహెచ్‌ఎస్, పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ర్యాగ అరుణ్, గుజ్జ కృష్ణ, గుజ్జ రమేష్, భూపేష్‌కుమార్, గడ్డం వెంకటేష్, సిలుములు అశోక్, టిఆర్ చందర్, సూపర్‌వైజర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్యాంకుమార్, ప్రధాన కార్యదర్శి ఎండి మన్సూద్, కె.శ్రీనివాస్, శ్యాం, కె.ప్రభు, రామారావు, శివకళ్యాణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

29న రాష్ట్ర సదస్సు

తెలంగాణ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి సదస్సు జనవరి 29న రవీంద్రభారతిలో జరుగనుంది. కాంట్రాక్టు సిబ్బంది సమస్యలు, క్రమబద్ధీకరణపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ఇందులో ఖరారు చేస్తామని, బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ తెలిపారు.

లియోనియాలో ప్రారంభమైన అంతర్జాతీయ జీవకణ సదస్సు

శామీర్‌పేట, జనవరి 27, ప్రభాతవార్త: ఐదు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ జీవకణ సదస్సు లియోనియా రిసార్టులో ప్రారంభమైంది. నోబుల్ అవార్డు గ్రహీత మార్టిన్ చాల్ఫి విచ్చేసి ప్రారంభించారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలలోని బొమ్మరాసిపేట్ గ్రామ సమీపంలో ఉన్న లియోనియా రిసార్టులో హైదరాబాద్‌కు చెందిన సెంటర్‌ఫర్ సెల్యూలార్ మైక్రోబయాలజీ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవకణ సదస్సు కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జీవిలో జీవకణాలవృద్ధి జరిగే ప్రక్రియలను కంటితో చూచి చదవటానికి గ్రీన్ ఫ్లోరో సెంట్ ప్రొటిన్ రిసర్చ్ ఈ పరిశోధన ఉపయోగ పడుతుందన్నారు. నోబుల్ అవార్డును తెచ్చిపెట్టిన ఈ రిసర్చ్ గురించి ఆయన వివరించారు. వైరస్ ఏ విధంగా అభివృద్ధి జరుగుతుంది, వాటికి గల కారణాలు తెలుసుకోవటానికి ఈ సదస్సు దోహద పడుతుందన్నారు. ఈ సదస్సులో ప్రపంచంలోని 30దేశాలకు చెందిన 200మంది ఇన్‌స్టూట్ నుంచి 1200మంది శాస్త్రవేత్తలు, పరిశోధకులు, స్కాలర్లు విద్యార్థులు విచ్చేశారన్నారు. ఈ సదస్సును మన దేశంలోనే సిసిఎంబి తొలిసారిగా పూర్తి స్థాయిలో నిర్వహిస్తుందన్నారు. ప్రపంచ దేశాల శాస్త్రవేత్తలు జీవకణాలపై చేస్తున్న పరిశోధనలు ఒక్కొక్కరు ప్రదర్శించనున్నారని అన్నారు. ఐపిఓసిబి అధ్యక్షులు సత్యజిత్‌మేయర్, ఐఎస్‌సిబి అధ్యక్షులు జగత్ కె రాయ్ పాల్గొన్నారు. తొలిసారిగా భారతదేశంలో నిర్వహిస్తుందని, ప్రతి నాలుగు సంవత్సరాల కోసారి ఒక్కో దేశంలో నిర్వహిస్తుందన్నారు. ఈ ప్రదర్శనలో పరిశోధనల గురించి సవివరంగా తెలియజేయనున్నారు. మేడ్చల్ జిల్లా అంతర్జాతీయ జీవకణ సదస్సుకు వేధికగా మారింది. దీనిలో అంతర్జాతీయ కాంగ్రెస్ సెల్ బయోలాజీ ఐసిసిబి సదస్సులో ఐఎఫ్‌సిబి అధ్యక్షులు నౌబుటాక హిరోకవా పాల్గొని జ్యోతిని వెలిగించారు. ఆదివారం జరిగే సదస్సుకు కేంద్ర సహాయ మంత్రి సుజనాచౌదరి విచ్చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిద దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు పాల్గొంటున్నారు.



బొమ్మరాసిపేట్ లియోనియా రిసార్టులో సదస్సును ప్రారంభించి మాట్లాడుతున్న నోబుల్ అవార్డు గ్రహీత మార్టిన్ చాల్ఫి

ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లుపై జెపిసి సిఫారసులు ఎప్పుడు?



న్యూఢిల్లీ,జనవరి 27: కేంద్రప్రభుత్వం చట్టరూపంలోనికి తీసుకురావాలనియోచిస్తున్న ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లు సంయుక్త పార్లమెంటరీ కమిటీ సిఫారసులు ఇచ్చేందుకు మరికొంత వ్యవధి తీసుకునే అవకాశం ఉంది. జాయింట్ పార్లమెంటరీ కమిటీ కాలపరిమితి ఏప్రిల్ ఆరవ తేదీతోముగుస్తున్నప్పటికీ మరింత వ్యవధిని కోరే అవకాశం ఉందని కమిటీ సభ్యులు కొందరు వెల్లడించారు. కమిటీ ఇప్పటివరకూ రెండుసార్లుమాత్రమే సమావేశం అయింది. బడ్జెట్ సమావేశాల చివరిరోజుతో ఈ కమిటీ కిఇచ్చిన గడువు పూర్తవుతున్నా మరింకొంతకాలం పొడిగించాలని కమిటీ కోరుతున్నది. ప్యానెల్‌సభ్యులు ఒకరు మాట్లాడుతూ కేంద్రం తాము లేవనెత్తిన సందేహాలను నివృత్తిచేయలేదని, వివిధ చట్టసంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థలు ఈ బిల్లుపై స్పందించిన ఇతర వర్గాల ప్రశ్నలకు కేంద్రం వివరణ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఈబిల్లుపై ఆసాంతం మళ్లీ పరిశీలనచేయాల్సి ఉందని అన్నారు. ఈ బిల్లులో భారీ మార్పులుచేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం, సంబంధిత ఏజెన్సీలనుంచి వచ్చిన సందేహాలను నివృత్తిచేయాల్సి ఉందని,అన్నింటికీ కేంద్రమే వివరణ ఇవ్వాల్సి ఉందన్నారు. కేంద్రం నుంచి వచ్చే వివరణలకోసమే ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ,నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్స్, క్రెడిట్‌సొసైటీస్, ఇన్సాల్వెన్సీ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా, సొసైటీఆఫ్ ఇన్సాల్వెన్సీ ప్రాక్టీషనర్స్ ఇండియా, నేషనల్ అలయన్స్ఆఫ్ పీపుల్స్‌మూవ్‌మెంట్స్,అహ్మద్‌నగర్‌జిల్లాఅర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుల సంఘం, ఆలిండియా రిజర్వుబ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఈ బిల్లుపై ఇప్పటికే ప్యానెల్‌ముందు తమ వాదనలు, సందేహాలు వినిపించాయి. అలాగే అనేక మందిప్రజలు, సంఘాలు, విభిన్నవర్గాల ప్రతినిధులు కూడా ఇప్పటికీ ప్యానెల్‌ముందుకు రావాలనికోరుతున్నారని జా యింట్ పార్లమెంట్ కమిటీ తరపున వారి వాదనలనుసైతం వినవాల్సి ఉందని అన్నారు.

బడ్జెట్‌సమావేశాల చివరిరోజులోపు తమ నివేదికలను అందించలేకపోవచ్చని ప్యానెల్‌కమిటీ సభ్యుడు స్పష్టంచేసారు. బడ్జెట్‌సమావేశాలు జరుగుతున్న తరుణంలోనే జాయింట్‌ప్యానెల్ మరిన్ని సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. అలాగే ఈ బిల్లుపై ప్యానెల్ సభ్యుల్లో కూడా భిన్నవస్వరాలు వినిపిస్తున్నాయి. బ్యాంకుల పరంగా భారతీయరిజర్వుబ్యాంకుసైతం కొన్ని అభ్యంతరాలను లేవనెత్తింది. ప్రతిపక్ష సభ్యులు ఈ బిల్లును తిరస్కరిస్తుండగా బిజెపి మాత్రం ఈ సమావేశాల్లోనే ఏకాభిప్రాయసాధనతో బిల్లును ఆమోదింపచేసుకోవాలని అవిరళ కృషిచేస్తోంది.

పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలం: కాంగ్రెస్

నగరంలో నిరసన ర్యాలీ ఎన్డీఎ దిష్టిబొమ్మ దగ్ధం

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టింది. డీజిల్, పెట్రోల్ ధరలతో పెరగడంతో అన్ని వర్గాలపై భారం పడుతోందని, జీఎస్టీ పరిధిలోకి తీసుకువరావాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత దేప బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలో నిరసన ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బాస్కర్‌రెడ్డి దేశంలో ఎప్పుడు లేనంతగా రికార్డు స్థాయిలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని, ఇప్పటికే అధికర ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులకు, పేద ప్రజలు తీవ్ర భారం పడుతోందన్నారు. పెట్రోల్, డీజిల్‌లను జీఎస్టీ పరిధిలోని తీసుకువస్తే గణనీయంగా ధరలు తగ్గే అవకాశం ఉందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో నిత్యవసర వస్తువుల, కూరగాయలు, పళ్లు ఇలా అన్నింటిపై ప్రభావం చూపుతోందన్నారు. రోజువారి ధరల నియంత్రణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఒక రోజు 5పైసలు తగ్గితే మరో రోజు 30పైసలు పెరుగుతోందన్నారు. చమురు రాష్ట్రాలకు ప్రత్యేకంగా పన్ను విధించే అవకాశం ఉండడంతో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో ధర ఉందన్నారు. నరేంద్రమోడీ సారధ్యంలో ఎన్డీఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 25సార్లకు పైగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్‌రెడ్డి, పున్న గణేష్, ధన్‌రాజ్‌గౌడ్ , మధు, దేవేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ నగరంలోని నిరసన ర్యాలీ నిర్వమిస్తున్న కాంగ్రెస్ నేతలు

ఫిబ్రవరిలో ఎమ్మెల్యేలకు కొత్త ఇళ్లు

నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,జనవరి 27 ప్రభాతవార్త: నూతనంగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే నివాస గృహాలను ఫిబ్రవరిలో ప్రారంభం చేస్తామని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. శనివారం హైదర్‌గూడలో నూతనంగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్వార్టర్స్ పనులను మండలి చైర్మన్ స్వామి గౌడ్, స్పీకర్ మధుసూదనచారి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్, అసెంబ్లీ సెక్రటరీ నర్సింహచార్యులుతో కలిసి పనులను పరిశీలించారు. పనుల ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటమన్నారు. మొత్తం 120 ఎమ్మెల్యే క్వార్టర్,120 సర్వెంట్ క్వార్టర్ కాగా మరో 36స్టాఫ్ క్వార్టర్ నిరాణంలో ఉన్నాయని, అందులో 70 ఎమ్మెల్యే క్వార్టర్స్ పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన 50 క్వార్టర్స్ వచ్చే నెలలో పూర్తి చేస్తామని, ఇప్పటివరకు రూ.132.73కోట్లకు గాను రూ.118.15కోట్లు ఖర్చు అయినట్లు చెప్పారు. అదే విదంగా మొదటి అంతస్తు నుంచి 7అంతస్తువరకు 70 నివాసాలు ఉండడా, వాటిలో నీటిసరఫరా, మురుగునీటి కనెక్షన్లు, నిర్మాణ పనులు పూర్తిగా అయినట్లు వివరించారు. 8వ అంతస్తులో 10 ఉండగా అందులో క్లినింగ్, మిగతా పనులు పురోగతి ఉన్నాయని, 9అంతస్తులో 10నిర్మాణం చేస్తుండగా పనులు పూర్తిగా సానిటరీ పని పురోగతిలో ఉన్నాయన్నారు. 10 నుండి 12వ అంతస్తులో 30 నివాసాలు ఉండగా పని చివరిలో దశలో ఉందని, కప్‌బోర్డు, సానిటరీ ,కిటికి గ్రిల్స్ పని పురోగతిలో ఉందని వివరించారు.



శనివారం ఎమ్మెల్యే నివాస గృహ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రితుమ్మల

కొత్త బడ్జెట్ 2లక్షల కోట్లు!



- ఎన్నికల 'రంగు'తో తయారు
- జనరంజకంగా మిగిలేనా?
- అప్పుల నుంచి మినహాయింపు
- శాఖలవారీగా సమీక్షలు పూర్తి

వి.ఎ.నారాయణ /అమరావతి

వచ్చే ఆర్థిక సంవత్సరం నిమిత్తం మార్చి మొదటి వారంలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కూర్పులో ఎన్నికలనే దృష్టిలో పెట్టుకొని జనరంజక బడ్జెట్‌గానే రూపొందిస్తున్నారు.... రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు మొదలై ప్రతి ఏడాదిలోటును పూడ్చుకొంటు వస్తోంది. 2014-15లో రూ.14,242.58 కోట్లు లోటు కాగా, 2015-16లోరూ.7,299.79కోట్లు లోటు చేరింది. 2015-16లోనే రూ.196.50 కోట్లు లోటుకాగా, 2016-17లో రూ.98.98కోట్ల లోటును క్రమేపి తగ్గించారు. అయినా రాష్ట్రాభివృద్ధికోసం ఇప్పటివరకు రూ.2.16లక్షల కోట్లమేరకు అప్పులు చేయకతప్పలేదు. ఈఅప్పుకూడా ప్రభుత్వం ఏర్పడిన 2014లోనే రూ.1.20లక్షల కోట్లు అప ్పచేశారు. అప్పులన్నీ బడ్జెట్‌లోకి రాకుండా గత పదిరోజులుగా శాఖలవారీగా సంబంధిత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు నేతృత్వంలో రూపుదిద్దుకొంది. త్వరలో సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికారమే ధ్యేయంగా పెట్టుకొని ప్రజారంజక కార్యక్రమాలకు పెద్దపీఠవేయడానికి రెండు లక్షల కోట్లతో గత పదిరోజులుగా సంక్షేమ శాఖల నుంచి కసరత్తు ముగింపు దిశకు చేరుకొంది. ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు వివిధ చెల్లింపుల కోసం రూ.52,000కోట్లు భారీగా బిల్లులు పేరుకొని పోయాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం కేవలం జాతీయ సగటు కంటే రాష్ట్ర వృద్ధిరేటు రెండంకెల స్థాయిలోఉందని అధికారులు వెల్లడిం చారు. ఒక పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికే రాష్ట్ర ప్రభుత్వం రూ.12వేల కోట్లు ఖర్చుచేసినా జాతీయ ప్రాజెక్టు పేరుకే తప్పా కేంద్రం చెల్లింపుల్లో మడత పేచీలు పెడుతూ కాలయాపన చేస్తోంది.

2018-19 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.1,56,999కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది.అయితే వివిధ పథకాల క్రింద వివిధ రూపాల్లో రూ.16,270కోట్ల్లను తిరిగి చెల్లింపుల నిమిత్తం తాత్కాలికంగా అప్పుతెచ్చుకొని సంబంధిత సంస్థలకు చెల్లింపులు చేయడం నేరం. రాష్ట్ర బడ్జెట్ ప్రకారం ఎఫ్ఆర్‌బీఎం నిబంధనల ప్రకారం రాష్ట్ర స్థూలఉత్పత్తిలో మూడు శాతం మించి ప్రతి ఆర్థిక సంవ త్సరంలో అప్పుచేయరాదు.అయితే రాష్ట్ర విభజన పుణ్యమాని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేని కారణంగా అప్పులకు వడ్డీలు పెరిగిపోయి రాష్ట్రానికి పెనుభారంగా మారినా కేవలం రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తుతో అప్పులు పెంచుకొంటూ పోతుంది. ఇటీవల జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమం పుణ్యమా అని ప్రజలనుంచి వచ్చిన వినతులతో వేలకోట్ల రూపాయలు ప్రభుత్వంపై భారం పడింది. ఇక వాటర్ గ్రిడ్‌లద్వారా రూ.15,730కోట్లు, ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఎ.కింద రూ.1100కోట్లు వ్యయం చేరుకోనున్నది. ఇక ప్రాజెక్టుల అనుసంధానం నిమిత్తం రూ.80వేలకోట్లు వ్యయ అంచనాలతో తాత్కాలికంగా తయారుచేశారు. ఈ వ్యయంలో కేంద్రంపై కొంతమేరకు ఆధారపడాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లోకేంద్రం ఏమాత్రం భరిస్తుందో చెప్పలేము. రాష్ట్ర ప్రభుత్వం కాస్తో, కూస్తో వ్యయం మోయాల్సి ఉంటుంది. ఇక అమరావతిలో రాజధాని నిర్మాణానికి రూ.9,991కోట్లు అవసరం, ఈ తరహాలో రోడ్లు, పరిశ్రమలు నెలకొల్పడానికి రూ.11,000కోట్లకు ప్రణాళిక లను రూపొందించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి 2014నుంచి ఇప్పటివరకు రూ.2.16 కోట్లు అప్పులు తెచ్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

ఫిబ్రవరి 1నుంచి
పోలవరం కాంక్రీట్ పనులు

రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

ఆసక్తి కనబరిచిన దావోస్ 50సంస్థలు

2ఎంఒయులు, 25ద్వైపాక్షిక సమావేశాలు

ఏపిలో ఇన్నోవేషన్ వ్యాలీ: సిఎం చంద్రబాబు



శనివారం ఎపి సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

అమరావతి, జనవరి27 ప్రభాతవార్త: రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా నాలుగు రోజులపాటు సాగిన సిఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతంగా జరిగింది. ఈ పర్యటనలో రెండు ఎంఒయులు జరిగినట్లు, 25ద్వైపాక్షిక సమావేశాలు, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించి 50 సంస్థలు 'మెడ్‌టెక్ ఇన్నోవేషన్ సెంటర్' లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఆసక్తి వ్యక్తీకరణ లేఖలు) ఇచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. దావోస్ పర్యటన ముగించుకుని వచ్చిన సందర్భంగా వెలగపూడి సచివాలయం 1వ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్ సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం ఆయన విలేకరులతో మాట్లాడారు. టెక్నాలజీలో, రియల్ టైమ్ గవరె ్నన్స్(ఆర్టీజీ)లో ముందున్న ఏపీలో ఇన్నోవేషన్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. శ్రీకాకుళం నుంచి కర్నూలు వరకు ఇన్నోవేషన్ వ్యాలీగా అభి వృద్ధి చేస్తామన్నారు. ఇందుకు సీఐఐ (కాన్ఫెడ రేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) కూడా సహక రిస్తుందన్నారు. దావోస్ పర్యటన విజయ వంతంగా జరిగి నట్లు తెలిపారు. ప్రపంచంలోని మేధావులు, పారిశ్రామికవేత్తలను ఒక వేదికపైకి తీసుకు వచ్చే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు దావోస్‌లో జరిగిందన్నారు. తాను ఇప్పటి వరకు 14సార్లు ఈ సదస్సుకు వెళ్లాలని చెప్పారు. 20ఏళ్ల తరువాత భారత ప్రధాని ఈ సదస్సుకు హాజరయ్యారన్నారు. ప్లీనరీలో మాట్లాడిన తొలి భారత ప్రధాని నరేంద్రమోడీ అని తెలిపారు. 4వ పారిశ్రామిక విప్లవం, టెక్నాలజీ, వ్యాపారం, పరిశ్రమలు తదితర రంగాలకు సంబంధించి కొత్తకొత్త అంశాలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.

భారత్ అత్యంత శక్తివంతమైన దేశం

భారత్ అత్యంత శక్తి_వంతమైనదేశం, ఇక్కడ అవకాశాలు ఎక్కువ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో స్ట్రాంగ్, ఇక్కడ ఇంగ్లీష్ మాట్లాడేవారు అధికంగా ఉండటంతో పాటు అతిపెద్ద మార్కెట్ కలిగి ఉందని అందువల్ల ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని చెప్పారు. దావోస్‌లో భారత్, ఆంధ్రప్రదేశ్ ఆకర్షణీయంగా నిలి చాయని, తాము ముఖ్యమైన అన్ని అంశాల్లో పాల్గొన్నా మని చెప్పారు. యుపీఎల్ లిమిటెడ్ కంపెనీ గ్లోబల్ సీఈవో జై షరోఫ్‌తో సమావేశ మైనట్లు తెలిపారు. వర్షం పడకపోయినా సాగునీటికి ఉపకరించే ఒక ఉత్పత్తిని యూపీఎల్ సంస్థ రూపొందించినట్లు తెలిపారు. భూమిలోని నీటిని గ్రహించి క్షామం ఏర్పడిన సందర్భంలో నెమ్మదిగా నీటిని విడుదల చేసే ఉత్పత్తి ఇదని, దీనిని మన రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టడానికి వారిని ఏపీకి ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని, పెట్టుబడులు రాబట్టడానికి, పరిశ్రమలను ఏర్పాటుకు ఎంతో కృషి చేయడంతోపాటు కష్టం, తెలివితేటలు, అధికారులు, ఉద్యోగుల నిబద్ధతతో పనిచేయడం వల్ల రెండంకెల వృద్ధి రేటు సాధించామని, వ్యవసాయ రంగంలో అద్వితీయమైన వృద్ధి రేటు సాధించామన్నారు.

బొడ్డుపల్లి శ్రీనివాస్‌ది ముమ్మాటికీ రాజకీయ హత్యే

ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం: ఉత్తమ్

నయీం తరహా హత్యలు, బెదిరింపులకు పాటుపడుతున్న ఎమ్మెల్యే వీరేశంను ఎన్‌కౌంటర్ చేయాలి: విహెచ్

నాకేం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత: కోమటిరెడ్డి

హత్యకేసులో నింధితులను చర్యలు తీసుకోవాలని డిజిపికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు



శనివారం హైదరాబాద్‌లో డిజికి మహేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న పిసిసి చీఫ్ ఉత్తమ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: నల్గొండలో హత్యకు గురైన మున్సిపల్ చైర్మన్ భర్త బొడ్డుపల్లి శ్రీనివాస్ హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్‌చేశారు. శనివారం ఉత్తమ్ నేతృత్వంలో మండలి విపక్షనేత షబ్బీర్‌అలీ, మాజీ టిపిసిసి అధ్యక్షులు వి.హనుమంతరావు, సిఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, గీతారెడ్డి, ఎమ్మెల్సీలు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టిపిసిసి కోశాధికారి గూడురు నారాయణరెడ్డి తదితర నేతలతో కూడిన కాంగ్రెస్‌పార్టీ బృందం డిజిపి మహేందర్‌రెడ్డిని కలిసి హత్య కేసుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ నల్గొండ మున్సిపల్ చైర్మన్ భర్త, కాంగ్రెస్ నేత బొడ్డుపల్లి శ్రీనివాస్‌ది రాజకీయ హత్యఅని టిఆర్ఎస్ నేతలే హత్య చేశారని ఆరోపించారు. మూడునాలుగు నెలల నుంచి నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో సహా టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌ను టిఆర్ఎస్‌లో చేరాలని బెదిరించారని, వినకపోవడంతోనే హత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. వీరేశం చేసిన బెరింపులులు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎమ్మెల్యే వీరేశం క్రిమినల్ చర్యలకు పాల్పడుతున్నారని డిజిపికి వివరించామని తెలిపారు. గతంలో శ్రీనివాస్ భద్రత కావాలని ఎస్పిని, పోలీసు ఉన్నతాధికారులను కోరినా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. శ్రీనివాస్ హత్యకేసులో దోషులపై వెంటనే చర్య తీసుకోవాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి భద్రత పెంచాలని, మాజీ ఎమ్మెల్యే లింగయ్యకు భద్రత పెంచాలని డిజిపిని కోరినట్లు చెప్పారు. శ్రీనివాస్ హత్య కెసిఆర్ ప్రభుత్వం హత్యా రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఘటనపై సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విహెచ్ మాట్లాడుతూ హత్యా రాజకీయాల కోసం తెలంగాణ రాలేదని విమర్శించారు. బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యపై సమగ్ర విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. నయీం తరహాలో ఎమ్మెల్యే వీరేశం బెదిరింపులకు పాల్పడుతున్నారని, వీరేశంను ఎన్‌కౌంటర్ చేయాలన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ వేముల వీరేశం వల్లే శ్రీనివాస్ హత్యజరిగిందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి అండ చూసుకుని వీరేశం బెదింరింపులు హత్యలు చేయిస్తున్నారని ఆరోపించారు. తనకు, మాజీ ఎమ్మెల్యే లింగయ్యకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్‌పై విమర్శలు చేయడానికి టిఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలన్నారు. న్యాయం జరుగకపోతే కోర్టుకు వెళతామన్నారు. చంపుకుంటూ పోతే కత్తులే మిగులుతాయన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తమ సహనాన్ని పరీక్షించ వద్దన్నారు. తనకు ప్రాణ హాని ఉందని, బుల్లెట్ ప్రూఫ్ వాహనం కల్పించాలని, 4ప్లస్ 4 గన్‌మెన్‌లతో భద్రత పెంచాలని కోరారు. తనకు ఏం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత వెంకట్‌రెడ్డి అన్నారు.

అధికారం రాకపోయినా రైతుకు అండగా ఉంటా

అAWmల్లాను దత్తత తీసుకుంటా

జనసేన అధినేత పవన్ కల్యాణ్



అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త: రైతు రాజులా వుండాలి కాని బానిసలా కాదని... రైతుకు అండగా నిలవడమే జనసేన లక్ష్యమని ఆపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. శనివారం మధ్యాహ్నం నగరంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో అనంతపురం జిల్లా కరవు పరిష్కారానికి రైతు ప్రతినిధుల సూచనలు, సలహాలు సేకరించేందుకు గాను ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో పవన్ మాట్లాడారు. జిల్లాలో ఛల్..ఛలోరే..ఛల్ అనే పేరుతో మూడు రోజుల యాత్రను తలపెట్టిన ఆయన అందులో భాగంగా ఏర్పాటు చేసిన ఈసమావేశంలో మాట్లాడారు.

రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలే

కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: నగరంలో డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయని దుకాణదారులు, వ్యాపారసంస్థలు తోపుడుబండ్ల వ్యాపారులపై జరిమానాలు విధించనున్నట్లు కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2018పై జోనల్, డిప్యూటీ కమిషనర్లు, మెడికల్ అధికారులు, ఇంజనీర్లతో సన్నాహకాలకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చెత్తను వేయకుండా తమ దుకాణాలు, వాణిజ్య సంస్థల నుంచి వచ్చే చెత్తను ప్రత్యేకంగా వేయడానికి డస్ట్‌బిన్‌లను విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అయినప్పటికీ డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసుకోకుండా రహదారులపై చెత్తవేసేవారికి నగదు జరిమానాలను విధించాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. జిహెచ్ఎంసి అధికారుల నివాసం ఉండే మున్సిపల్ వార్డులను ప్రత్యేకంగా దత్తత తీసు కుని వాటిలో జరిగే అభివృద్ధి, పారిశుధ్య కార్య క్రమాలను పర్యవేక్షించా లని సూచించారు. పలు మార్లు హెచ్చరించినప్పటికీ చెత్తను బహిరంగంగా తగలబెట్టే సంఘటనలు వస్తున్నాయని, చెత్తను తగలబెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నగరంల మహిళల కోసం ఏర్పాలు చేసిన షీ టాయి లెట్లలో మహిళా కేర్ టేకర్‌లను నియమించాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా సవరణ తదితర కార్య క్రమాల్లో ఔట్ సోర్సింగ్‌పై నియమించిన బూత్‌స్థాయి అధికారులు సంతృప్తి కరమ సర్వీసులను అందజేయలేదని, ఈనేపథ్యంలో బూత్ లెవల్ అధికారులుగా స్థానికంగా ఉండే పదవి విరమణ చేసిన అధికారులను నియమించాలని ఆదేశించారు. నగరాన్ని బహిరంగ మలమూత్ర రహిత నగరంగా ప్రకటించినందున ఇదే స్ఫూర్తితో స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో అగ్రస్థానంలో నిలిపే విధంగా త్రికరణ శుద్ధితో పనిచేయాలని పిలుపు నిచ్చారు.

వారం రోజుల్లోగా మన నగరం ఫిర్యాదుల పరిష్కారం

పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ఇటీవల నిర్వహించిన మన నగరం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో ఆర్థిక భారంలేని ఫిర్యాదులన్నింటిని వారం రోజు ల్లోగా పరిష్కరించి నివేదిక సమర్పిం చాలని కమి షనర్ పేర్కొన్నారు. ఆర్థిక సంబంధిత సమస్యలపై అంచనాలు రూపొందించి ఆమోదం కోసం పంపాలని తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణం సందర్భంగా వాటి నిర్వహారణకు బాధ్య తలను స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వాకర్స్ అసోసియేషన్‌లకు అప్పగించాలని తెలిపారు. భవన నిర్మాణ అనుమతులను నిబంధనల మేర 20రోజుల్లో జారీ చేయాలని, లేకపోతే ప్రతి రోజు రూ.1000చొప్పున సంబంధిత అధికారులు జరిమానాలు వేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తులు నిబంధనల ప్రకారం లేకపోతే వారం రోజుల్లోపే తిరస్క రించాలని స్పష్టం చేశారు. నగరంలో మరింత స్వచ్ఛత సాధించడానికి స్వచ్ఛత, మైజిహెచ్ఎంసి యాప్, మస్కిటోయాప్‌లను డౌన్‌లోడ్ చేయించే ప్రక్రియను కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్లు అద్వైత్‌కుమార్ సింగ్, రవికిరణ్, భాస్కారాచారి, మనోహర్, జోనల్ కమిషనర్లు హరి చందన, శ్రీనివాస్‌రెడ్డి, శంకరయ్యలు పాల్గొన్నారు.

బొడ్డుపల్లి హత్యతో టిఆర్ఎస్‌కు సంబంధం లేదు

నింధితులంతా కాంగ్రెస్ వారే!: టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



శనివారం మీడియాతో మాట్లాడుతున్న కర్నె ప్రభాకర్

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: నల్గొండ మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మీ భర్త బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యతో టిఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆపార్టీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ స్పష్టం చేశారు. టిఆర్ఎస్ఎల్పీలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌తో కల్సి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ ఏసంఘటన జరిగినా దాన్ని టిఆర్ఎస్ పార్టీకి ఆపాదించడం కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుల వ్యవహారశైలి రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టించేవిధంగా ఉన్నాయన్నారు. నేరెళ్లలో ప్రమాదశాత్తూ లారీ కింద పడి చనిపోయిన ఘటన ఖమ్మం జిల్లాలో కుటుంబ కలహాల వల్ల జరిగిన హత్య నుంచి మొదలు తాజాగా నల్గొండ జిల్లాలో జరిగిన బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యవరకూ కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్‌కు అంటగడుతూ తమ నీచబుద్ధిని చాటుకుంటున్నారనీ కర్నె ధ్వజమెత్తారు. హతుడు బొడ్డుపల్లితో టిఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఆయన కా ంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుంగు శిష్యుడని, ఇప్పుడు ఆయన హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రాంబాబు, మల్లేష్, శరత్‌లు కోమటిరెడ్డి శిష్య బృందంలో సభ్యులని ఆయన పేర్కొంటూ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జనారెడ్డి, విహెచ్ తదితరులు నల్గొండ వెళ్లి శవరాజకీయాలకు తెరలేపారన్నారు. ఈఘటనతో నకిరకేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డిలకు సంబంధం ఉందని అసత్య ఆరోపణలు చేస్తున్నారని, చివరకు సిఎం కేసిఆర్ బాధ్యత అని మాట్లాడటం వారి మనసుల్లో ఉన్న దుర్మార్గపు ఆలోచనలకు నిదర్శమన్నారు. నేరచరితులకు స్నేహహస్తం అందించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనన్నారు. వీరేశం ఫోన్‌కాల్స్ 6 నెలల లిస్ట్‌ను బయటకు తీయాలని కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై కర్నె స్పందిస్తూ ఆయనతోపాటు కోమటిరెడ్డికి సంబంధించిన ఏడాది ఫోన్ కాల్‌లిస్టును బయటకుపెట్టి ఎవరెవరు సంభాషించారో బయటపెట్టాలన్నారు. అవసరమైతే న్యాయ విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.

2018-19 విద్యాసంవత్సరానికి అఫ్లియేషన్ల పొందిన కాలేజీల్లో జాబితా ప్రకటించిన తర్వాతే అడ్మిషన్లు తీసుకోండి: ఇంటర్ బోర్డు

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: తెలంగాణలోని ప్రైవేటు ఇంటర్ కాలేజీల్లో 2018-19 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పొందే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆయా కాలేజీల్లో అఫ్లియేషన్లను ఇంటర్ బోర్డు ప్రకటించిన తర్వాతనే..అడి ్మషన్లను తీసుకోవాలని ఇంటర్‌బోర్డు కార్యదర్శి ప్రకటించారు. ఏప్రిల్‌లో రాష్ట్రంలోని ప్రభుత్వ నిబంధనల మేరకు ఉన్న కాలేజీలను ఖరారు చేసి జాబితాను బోర్డు ప్రకటిస్తుందని ఆయన పేరొ ్కన్నారు. ఈలోపుగా ఆయా కాలేజీలు వాటి పరిధిలో నిర్వహించే హాస్టళ్లను కూడా బోర్డు అధికారులు తనిఖీలు చేసి నిబంధనల మేరకు కాలేజీలు. హాస్టళ్లు ఉన్నాయా? వాటిల్లో విద్యార్థుల కొరకు నిర్దేశిత సౌకర్యాలు ఉన్నాయా? లేదా? పరిశీలస్తుందన్నారు. అడ్మిషన్ల ప్ర క్రియకు ముందే ఈ ప్రక్రియను పూర్తిచేస్తామన్నారు. ఈవిద్యా సంవత్సరం ప్రారంభంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ షెడ్యూల్‌ను ప్రకటిస్తామని..అప్పుడే అఫ్లియేషన్లను పొందిన కాలేజీల జాబితాను కూడా ప్రకటిస్తామని వాటికి అనుగుణంగానే తల్లిదండ్రులు తమ పిల్లలను ఆయా కాలేజీల్లో అడ్మిషన్లు చేయాలని ఇంటర్‌బోర్డు కోరింది. ఒకవేళ అడ్మిషన్ షెడ్యూల్ ప్రకటించకముందే ఏ కాలేజీలో చేరినా, వాటిని అమోదించమని కార్యదర్శి స్పష్టం చేశారు.

చట్టాలను మార్చి ప్రశ్నించే గొంతును అణచివేస్తారా?

సోషల్ మీడియాపై ఆంక్షలు హక్కుల ఉల్లంఘనే

స్వేచ్ఛను అడ్డుకోవడం నియంతృత్వమే

సిఎం కెసిఆర్‌పై దాసోజు ఫైర్

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రశ్నించే గొంతును అణచివేసేందుకు సోషల్ మీడియాలో వ్యతిరేక ప్రచారాలను అడ్డుకునేందుకు పోలీసు చట్టంలోని 506,507సెక్షన్‌లకు మార్చి దురంహంకార, నియంతృత్వ, ఆదిపత్య దోరణతో అణచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్ ఆరోపించారు. శనివారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌కు రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం లేదని, రాష్ట్రంలో కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం భావప్రకటన స్వేచ్ఛను అణచివేసి, ప్రశ్నించే గొంతును నొక్కేయాలని చూస్తుందని, కాంగ్రెస్ పార్టీ దీన్ని అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే సహించలేక పోవడం దారుణమని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి పెట్టులాంటిదని అన్నారు. పాలకులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజాస్వామ్య వ్యవస్థకే విఘాగం కలుగుతుందన్నారు. ప్రభుత్వాలు, పార్టీలు ఉంటాయి పోతాయని, ముఖ్యమంత్రులు వ్యక్తులు వస్తారు పోతారని కానీ వ్యక్తిగత ఎజె ండాతో శాశ్వత వ్యవస్థలను నాశనం చేసే హక్కు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు లేదన్నారు. ప్రభుత్వానికి తోటమాలిలా వ్యవహరించాల్సి న సిఎం ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కుదరదని అన్నారు. అయినా తప్పులు చేయడం కోర్టులతో మొట్టి కాయలు వేయించుకోవడం సిఎం కెసిఆర్‌కు అలవాటైందన్నారు. 506, 507 సెక్షన్‌లను మార్చే చేసే అధికారం రాష్ట్ర ప్రభు త్వానికి లేదన్నారు. పిల్లికళ్లు మూసుకుని పాలు తాగితే ఎవరూ చూడరనుకున్నట్లు కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అఘాయిత్యాలు చర్యలు ఎవరూ ప్రశ్నించకూడదనుకోవడం సరికాదని హితవు పలికారు. సోషల్ మీడియా దేశంలోనే గొప్ప మార్పులకు కారణమైందని అన్నారు. ఢిల్లీలో యువతిపై జరిగిన హత్యాచర ఘటన సామాజిక మాధ్యమం ద్వారా జరిగిన పోరాటంవల్లే నిర్భయ చట్టం రూపకల్పన జరిగిందన్నారు. 2014లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం రూపం తీవ్రరూపం దాల్చడంతో పటు రాష్ట్రం అవతరించడంలో సోషల్ మీడియా కీలకపాత్ర పోషిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగిన తరువాత కూడ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపిందన్నారు. నేరెళ్లలో దళితులపై ఇసుక మాఫియా దాడి, ఖమ్మం జిల్లాలోగిరిజన రైతులకు సంకెళ్లు లాంటి, మంథనిలో దళిత బిడ్డ మధుకర్ హత్య, భూపాల జిల్లాలో గుర్తికోయలను ఇళ్లను కూల్చి బట్టలిప్పి కొట్టి పైశాచికత్వం ప్రదర్శించడం, నకిరెకల్ ఎమ్మెల్యే అధికారులను బెదిరించడం వంటి అనేక ఉదంతాలు సోషల్ మీడియాలో ద్వారానే బయట పడ్డాయని వివరించారు. నాలుగో స్థంభంగా ఉండా ల్సి న మీడియాపై బెదిరింపులకు పాల్పడుతూ సామాన్యుల చేతిలో పాశుపతంగా మారిన సోషల్ మీడియాను గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆంధ్రా పాలకులకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వస్తే గొప్పదంటూ పొగిడిన సిఎం, తన అక్రమాలను వ్యతిరేక విధానాలను, టిఆర్ఎస్ వాగ్ధానాలను అమలుచేయడం లేదని ప్రశ్నిస్తే నేడు అణచి వేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్దంగా వ్యవహరించ కుండా అసెంబ్లీలో చర్చించకుండా ఇష్టా రాజ్యంగా మార్చే హక్కులేదన్నారు. ఇప్పటికే ఢిల్లీ కోర్టు, మహారాష్ట్రలో శ్రియాసింఘాల్ దాఖలు చేసిన కేసులో జస్టిస్ చలమేశ్వర్, నారిమన్‌లు రాక్షస చట్టం అని కొట్టి వేసిందనిగుర్తు చేశారు. చట్టం ఇంత స్పష్టంగా చెబుతున్నా కెసిఆర్ ఇష్టం వచ్చి నట్లు చేస్తానంటే మరోమారు కోర్టు చేతిలో మొట్టి కాయలు తప్పవని హెచ్చరించారు. కెసిఆర్ ఉద్యమ సమయంలో ఇష్టాను సారంగా మాట్లాడా రని, నేడు తెలంగాణ వచ్చాక చట్టాలు మార్చి మరీ గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్‌పార్టీ బెదరేదిలేదని శ్రవణ్ హెచ్చరించారు.

భవనంపైనుంచి పడి మహిళ మృతి

పెంచుకున్న కుక్క కారణంగానే ప్రమాదం జరిగిందని మృతురాలి భర్త

అల్లుడే తమ కూతుర్ని పోట్టన పెట్టుకున్నాడు: మృతురాలి బంధువుల ఆరోపణ

మలేషియన్ టౌన్ షిప్, జనవరి 27 ప్రభాతవార్త: అనుమా నాస్పద స్థితిలో ఓ ఇల్లాలు భవనం పై నుంచి పడి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి శ్రీనిధి గార్డెన్ అపార్టుమెంట్‌లో సాయిప్రసాద్ ముదిరాజ్ కుటుంబం నివాసం ఉంటుంది. సోమాజీగూడలోని రాజేష్ బండారి కుమార్తె లాడ్లి ముదిరాజ్ (24) 2015 లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం సాయిప్రసాద్ ఓ ప్రైవేటు సంస్థలో టెంకాలర్ పని చేస్తున్నాడు. లాడ్లి ఆమేజాన్ సంస్థలో పని చేస్తుంది. శుక్రవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో సాయిప్రసాద్ అతని సోదరి సుధారాణి, లాడ్లి, భవనం ఐదో అంతస్తుకు పెంపుడు కుక్కతో కలిసి చేరుకున్నారు. సరదగా మాట్లాడుతుండగా లాడ్లి భవనం రేలింగ్ పై కూర్చునేందుకు ప్రయత్నించగా అదే సమయంలో తమ పెంపుడు కుక్క లాడ్లి పైకి దూకగా ఈ క్రమంలో లాడ్లి భవనం పై నుండి కిందపడిందని, సాయిప్రసాద్ అతని సోదరి సుధారాణి తెలిపారు. వెంటనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. లాడ్లి తండ్రి రాజేష్ బండారి మాత్రం తమ కూమార్తె చావుకి అల్లుడే కారణం అంటూ పోలీసులకు ఫిర్యాదు చేయగా నింధితుడు సాయిప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు

ఐపిఎల్ తొలి రోజు వేలంలో

ఫిట్‌నెస్, హిట్టింగ్ చేసే ఆటగాళ్లపైనే మొగ్గు

మళ్లీ టాప్ లేపిన బెన్‌స్టోక్స్
రికార్డు ధర దక్కించుకున్న కెఎల్ రాహుల్, మనీశ్ పాండే
ప్రారంభ ధరకే పరిమితమైన యువరాజ్, గంబీర్, హార్భజన్
వేలంలో కనిపించిన ధోని మార్క్

పోతుగంటి వెంకట రమణ/ స్పోర్ట్స్ ప్రతినిధి:

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-11 సీజన్‌లో భాగంగా బెంగుళూరులోని ఐటిసి గార్డెనియా వేదికగా తొలి రోజు వేలం శనివారం నిర్వహించారు. వేలంలో వెయ్యికి పైగా ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకున్నప్పటికీ బిసిసిఐ మాత్రం 578 ప్లేయర్లకు మాత్రమే అనుమతినిచ్చింది.ఈసారి ఫిట్‌నెస్, హిట్టింగ్ చేయగల సామర్థ్యం ఉన్న ఆటగాళ్లపైనే ఎక్కువగా ఫ్రాంచైజీలు మొగ్గుచూపాయి.





తొలి రోజు వేలంలో సీనియర్లకు అనుకున్న ధర రాకపోగా, ఊహించని రీతిలో యువ ఆటగాళ్లు భారీ స్థాయిలో ధర పలికింది.గత ఏడాది తరహాలోనే ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు బెన్‌స్టోక్స్ రూ.12.5కోట్లకు అమ్ముడు పోగా, తర్వాత స్థానంలో కెఎల్ రాహుల్ రూ.11కోట్లు, మనీశ్ పాండే రూ.11కోట్లు రికార్డు ధర దక్కించుకున్నారు. ఆస్ట్రేలియా హిట్టర్ క్రిస్‌లిన్ రూ.9.6కోట్లు, మిచెల్ స్టార్క్ రూ.9.4కోట్లు, మాక్స్‌వెల్ రూ.9కోట్లు తర్వాత స్థానాల్లో నిలిచారు.పేలవ ఫామ్, ఫిట్‌నెస్ లేమి కారణంగా టీమిండియా చోటు కోల్పోయిన యువరాజ్ సింగ్ రూ.2కోట్ల ప్రాథమిక ధరకే పంజాబ్‌కి అమ్ముడుపోగా...పేలవ ఫామ్‌తో ఉన్న టీ20 విధ్వంసక హిట్టర్ క్రిస్‌గేల్, కివీస్ హిట్టర్ మార్టిన్ గప్టిల్,భారత టెస్టు ఓపెనర్ మురళీ విజయ్, ఇంగ్లాండ్ ఆటగాడు జోరూట్, హాసీమ్ ఆమ్లా తదితర క్రికెటర్లు అమ్ముడుపోని ఆటగాళ్ల జాబితాలో చేరిపోయారు.

మళ్లీ టాప్ లేపిన బెన్‌స్టోక్స్...



ఇంగ్లాండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ మళ్లీ ఐపిఎల్ వేలంలో కళ్లుచెదిరే ధరకి అమ్ముడు పోయాడు. గత ఏడాది అత్యధిక ధర రూ.14.5కోట్లతో బెన్‌స్టోక్స్‌ని రైజింగ్ పూణె సూపర్ జెయింట్స్ దక్కించుకోగా...బెంగుళూరు వేదికగా శనివారం జరిగిన వేలంలో రూ.12.5కోట్లకి రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. ఫిక్సింగ్ కారణంగా 2016, 2017 సీజన్లలో రాజస్థాన్ నిషేధానికి గురవగా...ఆ స్థానంలో పూణె జట్టు టోర్నీలోకి వచ్చిన విషయం తెలిసిందే. గత ఏడాది మద్యం సేవించి నైట్‌క్లబ్ ఎదుట ఓ వ్యక్తిని గాయపరిచిన కేసులో ఇరుక్కొన్న బెన్‌స్టోక్స్ ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు (ఈసిబి) తాత్కాలిక నిషేధం విధించి...మ్యాచ్‌లు కూడా ఆడించడం లేదు. అయితే...ఐపిఎల్ మాత్రం ఆడుకోవచ్చని ఇటీవల వెసులుబాటు కల్పించడంతో....ఈ ఏడాది వేలంలోకి స్టోక్స్ వచ్చాడు. అయితే...కేసు విచారణ సాగుతుండటంతో అతనిపై ఫ్రాంచైజీలు ఆసక్తిని కనబర్చకపోవచ్చని అంతా భావించారు. కానీ...రూ.2కోట్ల ప్రాథమిక ధరతో వేలంలోకి వచ్చిన ఈ స్టార్ ఆల్‌రౌండర్ కోసం ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి.

ప్రారంభ ధరకే పరిమితమైన సీనియర్లు యువరాజ్,గంబీర్,హార్భజన్....



రిటెన్షన్ జాబితాలో అట్టిపెట్టుకోకుండా వేలానికి కొంతమంది సీనియర్లు అన్ని జట్లు వదిలేశాయి. అయితే పాత జట్లు చెల్లించిన ధరలు ప్రస్తుత ధరలకు ఏ మాత్రం పోలిక లేకుండా పోయింది సీనియర్ ప్లేయర్ల పరిస్థితి. ఐపిఎల్ 11 సీజన్ ఆటగాళ్ల వేలంలో టీమిండియా సీనియర్లకు ధరల విషయంలో తీవ్ర నిరాశ ఎదురైంది. భారీ ధర పలకకున్నా, వారి స్థాయికి తగ్గట్లుగా రూ.4 నుంచి రూ.5కోట్ల వరకు ధర వస్తుందని కొందరు ఆటగాళ్లు భావించారు. హార్భజన్ సింగ్, గౌతం గంభీర్, యువరాజ్ సింగ్‌లను పాత ఫ్రాంచైజీలు తీసుకోకపోవడంతో పాటు వారి కొత్త యాజమాన్యాలు కనీస ధరలకే కొనుగోలు కావడం గమనార్హం. 10 సీజన్లు ముంబై ఇండియన్స్‌కు ఆడిన హార్భజన్ సింగ్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.2కోట్లకు, సన్‌రైజర్స్ స్టార్ ప్లేయర్ యువరాజ్ సింగ్‌ను కింగ్స్ ఎలెవన్ పంజాబ్ రూ.2కోట్లకు సొంతం చేసుకున్నాయి. కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ఐపిఎల్ ట్రోఫీలు అందించిన గౌతమ్ గంభీర్‌ను ఢిల్లీ డేర్‌డెవిల్స్ రూ.2.8కోట్లకు కొనుగోలు చేసింది. గతేడాది భారీ ధర ఉన్న అజింక్యా రహానెను రాజస్థాన్ రాయల్స్ జట్టు రూ.4కోట్లకు కొనుగోలు చేసింది. విదేశీ ఆటగాళ్లలో దక్షిణాఫ్రికా క్రికెటర్ డుప్లెసిస్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.1.6కోట్లకు, బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.2కోట్ల ధరకు తీసుకుంది. గతేడాదితో పోల్చితే ఈ 11వ సీజన్‌లో చాలా మంది సీనియర్ ఆటగాళ్ల ధరలు తగ్గుముఖం పట్టాయి. అయితే కొద్ది మందికి మాత్రం మునుపటి కంటే అనూహ్యంగా భారీ ప్యాకేజీలతోనే కొనుగోలు అవుతున్నారు.

క్రిస్‌గేల్‌కు చుక్కెదురు....



మొదటి రోజు వేలంలో వెస్టిండీస్ స్టార్ ఆటగాడు క్రిస్ గేల్‌కు చుక్కెదురైంది. క్రిస్‌గేల్ కనీస ధర రూ.2కోట్లు ఉండగా, అతన్ని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయడానికి ముందుకు రాలేదు. టీ20ల్లో ఘనమైన రికార్డు ఉన్న గేల్‌కు అత్యధిక మొత్తం దక్కుతుందని తొలుత భావించారు. కాగా అనూహ్యంగా గేల్‌ను పక్కకు పెట్టారు. అదే క్రమంలో జో రూట్, మురళీ విజయ్, హాషీమ్ ఆమ్లా, మార్టిన్ గప్టిల్, జేమ్స్ ఫాల్కనర్, పార్థీవ్ పటేల్, జానీ బెయిర్‌స్టోలను సైతం కొనుగోలు చేయడానికి ఎవరూ ఆసక్తి చూపలేదు. దాంతో వీరంతా ఈసారి ఐపిఎల్‌కు దాదాపు దూరమయ్యారనే చెప్పాలి. ఒకవేళ ఆదివారం చివరి రోజు వేలంలో ఆయా ఆటగాళ్లకు నిర్ణయించబడి ఉన్న కనీస ధర కంటే తక్కువ మొత్తానికి ఫ్రాంచైజీలు కొనుగోలు చేయడానికి ముందుకొచ్చిన పక్షంలో మాత్రమేవారు ఐపిఎల్‌లో ఆడే అవకాశం ఉంటుంది.

వేలంలో కనిపించిన ధోని మార్క్....



రెండేళ్ల నిషేధం తర్వాత మళ్లీ ఐపిఎల్‌లోకి పునరాగమనం చేస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ టోర్నీలో తనదైన మార్క్ చూపించేందుకు ఉవ్విళ్లూరుతోంది. ఇప్పటికే మహేంద్రసింగ్‌ధోని,సురేశ్ రైనా, రవీంద్ర జడేజాలను అట్టిపెట్టుకున్న చెన్నై ఫ్రాంచైజీ.. .బెంగుళూరు వేదికగా జరుగుతున్న ఐపిఎల్‌వేలంలో తెలివిగా వ్యవహరిస్తోంది. మహేంద్రసింగ్ ధోనికి బెస్ట్ ఫ్రెండ్‌గా ఉన్న డ్వేన్‌బ్రావోని రూ.6.4కోట్లకి, రూ.1.6కోట్లకి డుప్లెసిస్‌ని చెన్నై ఫ్రాంచైజీ రైట్ టూ మ్యాచ్ ద్వారా మళ్లీ దక్కించుకుంది. రూ.2కోట్ల ప్రాథ మిక ధరతో బ్రావో వేలంలోకి వచ్చాడు. గత కొంత కాలంగా భారత వన్డే, టీ20 జట్టులో చోటు కోల్పోయిన రవిచంద్రన్ అశ్విన్ రూ.7కోట్లకి పంజా బ్‌జట్టు ఎగురేసుకుపోవడంతో ప్రాథమిక ధర రూ.2కోట్లతో వేలంలోకి వచ్చిన స్పిన్నర్ హార్భజన్ సింగ్‌ని అదే ధరకి చెన్నై దక్కించుకుంది. అతనితో పాటు రూ.4కోట్లతో ఆల్‌రౌండ్ షేన్ వాట్సన్‌ని, రూ.7.8కోట్లతో కేదార్ జాదవ్‌ను చెన్నై ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. మహేంద్ర సింగ్ ధోని సూచన మేరకు సురేశ్ రైనా, రవీంద్ర జడేజా, డుపె ్లసిస్,డ్వేన్‌బ్రావోలని మళ్లీ ఫ్రాంచైజీఅట్టిపెట్టుకోవడం, రైట్‌టూమ్యాచ్‌పద్ధతులద్వారాదక్కించుకున్నట్లు తెలుస్తోంది.

పరువు నిలుపుకొన్న టీమిండియా

మూడో టెస్టులో సఫారీలపై కోహ్లీసేన విజయం...
చివరి రోజు విజృంభించిన భారత్ బౌలర్లు...



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: దక్షిణాఫ్రికా గడ్డపై భారీ అంచనాల మధ్య అడుగుపెట్టిన భారత్ పేలవ ఆటతీరుతో సిరీస్‌ను చేజార్చుకున్నా...చివరి టెస్టులో పట్టుదలతో గెలిచి పరువు నిలుపుకుంది. జోహెన్స్‌బర్గ్ వేదికగా జరిగిన భారత్-దక్షిణాఫ్రికా చివరి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో 241 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 177 పరుగులకు పరిమితమైంది. ఆతిథ్య జట్టును 63 పరుగుల తేడాతో ఓడించింది. గెలుపు అవకాశాలే లేని స్థితిలోంచి బయటపడి విజయం సాదించడం అనూహ్యమే. బౌలర్లు మహ్మద్ షమీ 5, బుమ్రా 2, ఇషాంత్ శర్మ 2 వికెట్లు తీసి కోహ్లీసేనకు ఘన విజయం అందించారు. దక్షిణాఫ్రికాలో డీన్ ఎల్గర్ (240 బంతుల్లో 9ఫోర్లు, ఒక సిక్సర్‌తో 86 నాటౌట్), ఆమ్లా (140బంతుల్లో 5ఫోర్లతో 52 పరుగులు) రాణించారు.డీన్ ఎల్గర్ చివరి వరకు ఒంటరి పోరాటం చేసినా ఓటమి నుంచి జట్టుని తప్పించలేకపోయారు. తాజా విజయంతో భారత జట్టు సిరీస్ క్లీన్‌స్వీప్ ప్రమాదం నుంచి బయటపడగా...మూడు టెస్టుల సిరీస్‌ని 2-1తో దక్షిణాఫ్రికా కైవసం చేసుకుంది. బుధవారం ఆరంభమైన ఈ టెస్టు మ్యాచ్ నాలుగు రోజుల్లోనే ముగియడం విశేషం.

చివరి రోజు ఆట సాగిందిలా...

ఓవర్‌నైట్ స్కోరు 17/1తో శనివారం రెండో ఇన్నింగ్స్‌ని కొనసాగించిన దక్షిణాఫ్రికా జట్టు...డీన్ ఎల్గర్, హాసీమ్ ఆమ్లా (140 బంతుల్లో 5ఫోర్లతో 52 పరుగులు) జోరుతో అలవోకగా గెలిచేలా కనిపించింది. వీరిద్దరూ రెండో వికెట్‌కి 119 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ దశలో హాసీమ్ ఆమ్లాని ఇషాంత్ శర్మ ఔట్ చేయగా...తర్వాత వచ్చిన ఎబి డివిలియర్స్ (6), డుప్లెసిస్ (2), డికాక్ (0), ఫిలాండర్ (10) వరుసగా పెవిలియన్ బాట పట్టారు. అయితే ఒక ఎండ్‌లో డీన్ ఎల్గర్ క్రీజులో పాతుకుపోయి వికెట్ల వేటకి అడ్డుకట్ట వేసేందుకు విశ్వ ప్రయత్నం చేసినా...మరో ఎండ్ నుంచి భారత బౌలర్లు వికెట్లు తీస్తూ సఫారీలపై ఒత్తిడి పెంచారు. దీంతో ఒకానొక దశలో 144/3తో మెరుగైన స్థితిలో కనిపించిన దక్షిణాఫ్రికా చివరికి 177 పరుగులకే కుప్పకూలిపోయింది.

మూడో టెస్టు జట్ల స్కోరు....

టాస గెలిచిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 187 పరుగులకు ఆలౌటవగా...దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 194 పరుగులు చేసింది. దీంతో ఏడు పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆడిన భారత్ 247 పరుగులకి ఆలౌటవగా...దక్షిణాఫ్రికా 177కే ఆలౌటయ్యింది. దీంతో 63 పరుగుల తేడాతో భారత్ గెలిచింది.

వేలంలో కోట్లు పలికిన యువ క్రికెటర్లు

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: ఇండియన్ ప్రీమియ ర్ లీగ్ (ఐపిఎల్) తొలి రోజు వేలంలో అండర్ 19 జట్టుకు ఆడుతున్న యువ క్రికెటర్లు రికార్డు ధరలకే అమ్ముడు పోయారు. స్వదేశీ క్రికెటర్లతో పాటు విదేశీ క్రికెటర్లు కూడా పెద్ద మొత్తంలో పలకడం విశేషం.న్యూజిలాండ్ వేది కగా ప్రస్తుతం జరుగుతో న్న అండర్-19 ప్రపంచ కప్‌లో అద్భుత ప్రదర్శన చేస్తోన్న ఫా స్ట్ బౌలర్ కమలేష్ నాగర్‌కోటి అత్యధి కంగా రూ.3.2కోట్లు పలికాడు. వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ సొంతం చేసుకుంది. ఇక, అండర్ ్లకు సొంతం చేసుకుంది. ఇక వెస్టిండీస్ యువ క్రికెటర్ జోఫ్రా ఆర్చర్ కోసం హైదరాబాద్, రాజస్థాన్ జట్లు తీవ్రం గా పోటీ పడ్డాయి. అయితే చివరకు రాజస్థాన్ రాయల్స్‌జట్టు రూ.7.2కోట్లకు సొంతం చేసుకంది.

ప్రపంచ జట్టుకు కెప్టెన్‌గా ఉన్న పృథ్వీషాను వేలంలో ముంబై ఇండియన్స్ దక్కించుకుం టుందని అంతా భావించారు. అయితే అనూ హ్యంగా అతడిని ఢిల్లీ డేర్‌డెవిల్స్ రూ.1.2కోట

కృనాల్ పాండా - ముంబై ఇండియన్స్ - రూ.8.8కోట్లు
సూర్య కుమార్ యాదవ్ - ముంబై ఇండియన్స్ - రూ.3.2కోట్లు
దీపక్ హుడా - సన్‌రైజర్స్ హైదరాబాద్ - రూ.3.6కోట్లు
రికీ భూయి - సన్‌రైజర్స్ హైదరాబాద్ - రూ.20లక్షలు
నితీశ్ రానా - కోల్‌కతా నైట్‌రైడర్స్ - రూ.3.4కోట్లు
శుభమాన్ గిల్ - కోల్‌కతా నైట్‌రైడర్స్ - రూ.1.8కోట్లు
అంబటి రాయుడు - చెన్నై సూపర్ కింగ్స్ - రూ.2.2కోట్లు
విజయ్ శంకర్ - ఢిల్లీ డేర్ డెవిల్స్ - రూ.3.2కోట్లు
రాహుల్ తెవాటియా - ఢిల్లీ డేర్ డెవిల్స్ - రూ.3కోట్లు
హార్షల్ పటేల్ - ఢిల్లీ డేర్ డెవిల్స్ - రూ.1.2కోట్లు
మయాంక్ అగర్వాల్ - కింగ్స్ ఎలెవన్ పంజాబ్ - రూ.కోటి
నాగర్ కోటి - కోల్‌కతా నైట్ రైడర్స్ - రూ.3.2కోట్లు
శుభ్‌మన్ గిల్ - కోల్‌కతా నైట్ రైడర్స్ - రూ.1.8కోట్లు
ఇషాంక్ జగ్గి - రాజస్థాన్ రాయల్స్ - రూ.20లక్షలు
రాహుల్ త్రిపాఠి - రాజస్థాన్ రాయల్స్ - రూ.3.4కోట్లు
జోఫ్రా ఆర్చర్ - రాజస్థాన్ రాయల్స్ - రూ.7.2కోట్లు


కృనాల్ పాండ్యా


జోఫ్రా ఆర్చర్

తొలి రోజు వేలంలో రూ.321.10కోట్లు ఖర్చుచేసిన ఫ్రాంచైజీలు

78మంది ఆటగాళ్ల కొనుగోలు

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: ఐపిఎల్ 11వ సీజన్ వేలంలో శనివారం ఫ్రాంచైజీలు తొలి రోజు అన్నీ కలిపి రూ.321.10కోట్లు ఖర్చు చే సి 78మంది ఆటగాళ్లను కొనుగోలు చేశాయి. అందులో 29 మంది విదేశీయులే ఉండటం విశేషం. వేలంలో ప్రీతిజింతా నేతృత్వంలోని కింగ్స్ ఎలెవన్ పంజాబ్ పోటాపోటీగా ఆటగాళ్లను కొనుగోలుచేసింది. రాజస్థాన్ రాయ ల్‌స అత్యధికంగా రూ.23.50కోట్లు వెచ్చించి 9మందిని కొనుగోలు చేసింది. అందులో ఐదుగురు విదేశీయులే ఉన్నారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్...

సన్‌రైజర్స్ మనీశ్ పాండేను రూ.11కోట్లకు, రైట్ టు మ్యాచ్ ద్వారా ఆఫ్గాన్ సంచలన స్పిన్నర్ రషీద్ ఖాన్‌ను రూ.9కోట్లకు తీసుకుంది. శిఖర్ ధావన్‌ను రూ.5.2కోట్లకు, కీపర్ వృద్ధిమాన్ సాహాను రూ.5కోట్లకు కొనుగోలు చేసింది. సిద్దార్ కౌల్‌ను రూ.3.80కోట్లకు, దీపక్ హుడాను రూ.3.60కోట్లకు, సయ్యద్ ఖలీల్ అహ మ్మద్‌ను రూ.3కోట్లకు, కేన్ విలియమ్సన్‌ను రూ.3కోట్లకు, కార్లోస్ బ్రాత్‌వైట్‌ను రూ.2కోట్లకు, షకిబ్ అల్‌హసన్‌ను రూ.2 కోట్లకు, యూసఫ్ పఠాన్‌ను రూ.1.9కోట్లకు, బసిల్ థంపిని రూ.95లక్షలకు, టీ నటరాజన్‌ను రూ.40లక్షలకు, రికీ భుయ్‌ని రూ.20లక్షలకు కొనుగోలు చేసింది.

చెన్నై సూపర్‌కింగ్స్...

బెంగుళూరు ఆటగాడు కేదార్ జాదవ్‌ను చెన్నై రూ.7.8కోట్లకు కొనుగోలు చేసింది.డ్వేన్ బ్రావోను రూ.6.4కోట్లకు,కర్ణశర్మను రూ.5కోట ్లకు, షేన్ వాట్సన్‌ను రూ.4కోట్లకు, అంబటి రాయుడిని రూ.2.2 కోట్లకు, డుప్లెసిస్‌ను రూ.1.60కోట్లకు, ఇమ్రాన్ తాహి ర్‌ను రూ.కోటికి, హార్భజన్‌ను రూ.2కోట్లకు కొనుగోలు చేసింది.

ఢిల్లీ డేర్ డెవిల్స్...

పంజాబ్ వీరుడు మాక్స్‌వెల్‌ను రూ.9కోట్ల భారీ ధరకు ఢిల్లీ జట్టు కొనుగోలు చేసింది. కోల్‌కతాను విజేతగా నిలిపిన గంబీర్‌ను రూ.2.80కోట్లకు, రబాడను రూ.4.20కోట్ల కు, అమిత్ మిశ్రాను రూ.4కోట్లకు, విజయ్ శంకర్‌ను రూ.3.2కోట్లకు, రాహుల్ తెవతియాను రూ.3కోట్లకు,మహ్మద్ షమీని రూ.3కోట్లకు, కొలిన్ మన్రోను రూ.1.9కోట్లకు, జేసన్ రాయ్‌ను రూ.1.5కోట్లకు, పృథ్వీషాను రూ.1.2కోట్లకు, అవీశ్ ఖాన్‌ను రూ.70 లక్షలకు, హార్షల్ పటేల్‌ను రూ.20లక్షలకు ఢిల్లీ డేర్ డెవిల్స్ కొనుగోలు చేసింది.

కింగ్స్ ఎలెవన్ పంజాబ్...

యువరాజ్‌ను రూ.2కోట్లకు పంజాబ్ కొనుగోలు చేసింది. చెన్నై అశ్విన్‌ను రూ.7.60కోట్లకు, కెఎల్ రాహుల్‌ను రూ.11కోట్లకు, అరోన్ పించ్‌న, మార్క్‌స్టోయినిస్‌ను రూ.6.2కోట్లకు, కరణ్ నాయర్‌ను రూ.5.60కోట్లకు కొనుగోలు చేసింది. అంకిత్ రాజ్‌పుత్‌ను రూ.3కోట్లకు, డేవిడ్ మిల్లర్‌ను రూ.3కోట్లకు,మయాంక్ అగర్వాల్‌ను రూ.కోటికి పంజాబ్ వేలంలో దక్కించుకుంది.

కోల్‌కతా నైట్ రైడర్స్....

ఆస్ట్రేలియా హిట్టర్ క్రిస్‌లిన్‌ను కోల్‌కతా రూ.9.60కోట్లకు కొనుగోలు చేసింది. ఇంకా మిచెల్ స్టార్క్‌ను రూ.9.40కోట్లకు, దినేశ్ కార్తీక్‌ను రూ.7.40కోట్లకు, రాబిన్ ఊతప్పను రూ.6.40కోట్లకు,కుల్‌దీప్ యాదవ్‌ను రూ.5.80కోట్లకు, పీయూష్ చావ్లాను రూ.4.20 కోట్లకు, నితీశ్ రాణాను రూ.3.40కోట్లకు, కమలేశ్ నాగర్ కోటిని రూ.3.20కోట్లకు, శుభ్‌మన్ గిల్‌ను రూ.1.80కోట్లకు, ఇషాంక్ జట్టిని రూ.20లక్షలకు దక్కించుకుంది.

ముంబయి ఇండియన్స్....

హార్దిక్ పాండ్యా సోదరుడు కృనాల్‌ను ముంబయి ఏకంగా రూ.8.80కోట్లకు రైట్ టూ మ్యాచ్ ద్వారా తీసుకుంది. ఇషాన్ కిషన్‌ను రూ.6.20కోట్లకు, కీరన్ పొలార్డ్‌ను రూ.5.40కోట్లకు, కమిన్స్ రూ.5.40కోట్లకు, సూర్య కుమార్ యాదవ్‌ను రూ.3.20కోట్లకు, ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రూ.2.20కోట్లకు ముంబయి కొనుగోలు చేసింది.

రాజస్థాన్ రాయల్స్....

ఐపిఎల్‌లో పునరాగమనం చేసిన రాజస్థాన్ వేలంలోనే అత్యధిక ధరకు రూ.12.50కోట్లకు ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్‌సను తీసుకుం ది. సంజూ శాంసన్‌కు రూ.8కోట్లు, జోఫ్రా ఆర్చర్‌కు రూ.7.20కోట్లు చెల్లించనుంది. జోస్ బట్లర్‌ను రూ.4.40కోట్లకు, అజింక్యా రహానెను రూ.4.40కోట్లకు, డార్సీ షార్ట్‌ను రూ.4కోట్లకు, రాహుల్ త్రిపాటిని రూ.3.4 0కోట్లకు, స్టువర్ట్ బిన్నీని రూ.50లక్షలకు రాజస్థాన్ కొనుగోలు చేసింది.

రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు....

రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ క్రిస్ వోక్స్‌ను అధిక ధర రూ.7.40కోట్లకు కొనుగోలు చేసింది. యజువేంద్ర చాహల్‌ణు రూ.6కోట్లకు, ఉమేశ్ యాదవ్‌ను రూ.4.20కోట్లకకు, బ్రెండన్ మెక్‌కలమ్‌ను రూ.3.60కోట్లకు, నవదీప్ సైనీని రూ.3కోట్లకు, డికాక్‌ను రూ.2.80కోట్లకు, కొలిన్ డీ గ్రాండ్ హోమ్‌ని రూ.2.2కోట్లకు, మొయిన్ అలీని రూ.1.70కోట్లకు, మనన్ వోహ్రాను రూ.1.10కోట్లకు, కుల్వంత్‌ను రూ.85లక్షలకు, అనికేత్ చౌదరిని రూ.30లక్షలకు బెంగుళూరు కొనుగోలు చేసింది.

ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ విజేత వోజ్నియాకి

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా గ్రాండ్‌స్లామ్ ఓపెన్ టోర్నీలో రెండో సీడ్, డెన్మార్ క్ క్రీడాకారిణి వొజ్నియాకి కొత్త చాంపియన్‌గా అవతరించింది. ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల సింగి ల్స్ టైటిల్‌ను కరోలినా వోజ్నియాకి దక్కిం చుకుంది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాప్ సీడ్ సిమోన్ హాలెప్ (రుమేనియా)తో హోరాహోరీగా తలపడి విజయం దక్కించు కుని తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను సాధించింది. ఫైనల్‌లో వోజ్నియాకి 7-6(7/2), 3-6, 6-4తో గెలుపొందింది. దీంతో ఆస్ట్రేలియా గ్రాండ్ స్లామ్ టోర్నీ ఫైనల్‌కు చేరిన మొదటిసా రే టైటిల్‌ను సాధించిన క్రీడాకారిణిగా అరుదైన ఘనతను వొజ్నియాకి సొంతం చేసుకుంది. తొలి సెట్‌లో ఇరువురి మధ్య గట్టిపోటీ జరిగిం ది. ఒక దశలో ఇద్దరు 6-6తో సమంగా నిలిచా రు. సెట్ బ్రేక్‌లో వోజ్నియాకి హాలెప్‌పై పేచేయి సాధించింది. అయితే రెండో సెట్‌లో మాత్రం హాలెప్ ఎదురుదాడికి దిగడంతో వోజ్నియాకి తేలిపోయింది. దీంతో 3-6తో సెట్ కోల్పో యింది. ఇక విన్నర్ నిర్ణయించే మూడో సెట్ ఆధ్యంతం ఉత్కంఠగా సాగింది.మూడో సెట్‌లో వొజ్నియాకి విజృంభించి పదునైన సర్వీస్‌లను సంధించింది. దాంతో తడబాటుకు లోనైనా హాలెప్..వరుస పాయింట్లను కోల్పోయింది.72 నిమిషాల పాటు సాగిన చివరి సెట్లో 6-4తో వోజ్నియాకి సెట్‌ను, మ్యాచ్‌ను గెలుచుకుంది. వోజ్నియాకి ఇదే తొలి గ్రాండ్‌స్లామ్. హాలెప్‌కు మూడో గ్రాండ్ స్లామ్ ఫైనల్ కగా, మూడు సా ర్లు రన్నరప్‌గానే సరిపెట్టుకుంది. 2014, 201 7ల్లో ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన హాలెప్ విజే తగా నిలవకలేకపోయింది. మరోకవైపు 2009, 2014 సంవత్సరాల్లో యూఎస్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన వొజ్నియాకి టైటిల్ సాధిం చడంలో విఫలమైంది మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా గ్రాండ్‌స్లామ్ ఓపెన్ టోర్నీలో రెండో సీడ్, డెన్మార్క్ క్రీడాకారిణి వొజ్నియాకి కొత్త చాంపి యన్‌గా అవతరించింది. ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను కరోలినా వోజ్నియాకి దక్కించుకుంది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాప్ సీడ్ సిమోన్ హాలెప్ (రుమేనియా)తో హోరాహోరీగా తలపడి విజయం దక్కించుకుని తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను సాధించింది.

ఇండోనేసియా మాస్టర్స్ ఫైనల్స్‌కు సైనా



జకార్తా: ఇండోనేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. క్వార్టర్స్‌లో పివి సింధుపై రెండు వరుస గేముల్లో విజయం సాధించి సెమీస్‌కు చేరిన సైనా అదే జోరును కొనసాగించింది. థాయ్‌లాండ్ క్రీడాకారిణి, నాలుగో సీడ్ రచనోక్‌తో సెమీస్‌లో తలపడిన సైనా రెండు వరుస సెట్లలో విజయం సాధించింది. 49 నిమిషాల పాటు హోరాహోరీగా జరిగిన ఈ పోరు ఆద్యంతం నువ్వానేనా అన్నట్లు సాగింది. గాయం నుంచి కోలుకోని ఇటీవలే కోర్టులో అడుగుపెట్టిన సైనా ప్రత్యర్థి నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైనా ఏమాత్రం ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. చివరకు సైనా 21-19, 21-19తో మ్యాచ్‌ను గెలుచుకుని ఫైనల్‌కు దూసుకెళ్లింది. దీంతో ఏడాది పాల్గొన్న తొలి టోర్నమెంట్‌లోనే సైనా ఫైనల్ చేరడంతో భారత అభిమానుల్లో సంతోషం వ్యక్తమైంది. తైజు యింగ్-బింగ్ జియావో మధ్య జరిగే రెండ సెమీఫైనల్ విజేతతో సైనా ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో తలపడనుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.